ఫన్‌డే గత వారంతో ముచ్చటగా మొదలైన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

12-12-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 312, పేజీలు : 10+6 వెల : 6.50

తెలంగాణ నుంచి ఏపికి వచ్చిన వారి **స్థానికత పదేళ్లకు పొడిగింపు**

**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి జనసేన కసరత్తు**

2లో

## ఇంటి ముంగిటే

# పేదలకు వైద్యం

**250 మంది ప్రత్యేక వైద్యులు వాకిన్ ఇంటర్వ్యూల ద్వారా నియామకం**

**రూ. 125 కోట్లతో కర్నూలులో రాష్ట్రస్థాయి కేన్సర్ ఆసుపత్రి: సిఎం జగన్**



**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** పేదవాళ్ళకు నాణ్యమైన ఆధునీక వైద్యాన్ని ఇంటి ముంగిటనే అందించేందుకు తమ ప్రభుత్వం కార్యాచరణను చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.వైద్యరంగంలో ప్రభుత్వం తీసుకుని వస్తున్న అనేక సంస్కరణల అమలుపై సీఎం జగన్మోహనరెడ్డి ఉన్నతాధికారులకు కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసారు.ఈ సందర్భంగా అన్ని స్థాయిల ఆస్పత్రుల్లో వైద్యాధికారులు, పారా మెడికల్ వైద్య సిబ్బందిని సుమారు 48వేలవరకు నియమిస్తున్నట్లు తెలిపారు. పల్లెలు, పట్టణాలు,నగరాల్లో అన్ని స్థాయిల ఆస్పత్రుల్లో ప్రత్యేక వైద్యనిపుణుత(స్పెషలిస్టు)గల డాక్టర్లను నియమిస్తున్నారు.వీరిని పూర్తిగా ఒప్పంద పద్ధతిన తీసుకుంటారు. పట్టణ ప్రాంతాల్లో పనిచేసే వైద్యులకు నెలకు రూ.1.30లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వైద్యులకు నెలకు రూ.2లక్షలు, గిరిజన ప్రాంతాల్లో పని చేసే వైద్యులకు రూ.2.50లక్షలు అందిస్తారు.వైద్యులు డిమాండ్ చేసిన మేరకు వేతనాన్ని ఇవ్వాలని నిర్ణయించినట్లు సిఎం జగన్ వెల్లడించారు. వైద్యులకు వారికి ఎంత జీతం కావాలో అడిగే అవకాశం కల్పించారు.ఈ నెల 14 నుండి ఉదయం 10గంటల నుంచి అన్ని స్థాయిల పోస్టులకు నేరుగా మౌఖిక పరీక్షలు జరుగుతాయని తెలిపారు.ఈ పోస్టుల భర్తీకి సంబంధించి గరిష్ట వయోపరిమితిని 70 ఏళ్ల నిర్ణయించారు.

జనరల్ మెడిసిన్‌లో 51 మంది,రేడియాలాజీలో 34 మంది, అనస్టీషియాలో 34మంది, గైనకాలాజీలో 32మంది, ఈఎన్‌టిలో 14 మంది, ఆప్తాల్మాలజీ 16,పిడియాట్రిక్ (పిల్లల) వైద్యంలో 29 మంది, జనరల్ సర్జరీ విభాగంలో 20మంది, పాథాలాజీలో 7గురిని, డెర్మటాలాజీలో ముగ్గురు, ఎముకల వైద్య విభాగంలో 10మంది,ఫోరెన్సిక్ వైద్యంలో ఇద్దరిని, మైక్రోబయాలాజీలో ఒక్కరి వైద్యులను నియమిస్తారు.ఈ పోస్టుల కోసం విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో ఈ నెల 14వ తేది ఉదయంనుంచి వాకిన్ ఇంటర్వ్యూలు ఆరంభమవుతాయి. తొలిరోజు జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, డెర్మటాలాజీ, మైక్రో

≫5



ఆదివారం నాగ్‌పూర్‌లో వందేభారత్ రైలు ప్రారంభించి ప్రయాణీకులతో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

## ఆరో వందేభారత్ రైలు

**నాగ్‌పూర్‌లో ప్రారంభించిన ప్రధాని మోడీ**

**ముంబయి, డిసెంబరు 11:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్, ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ మధ్య ఆరవ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. మహారాష్ట్ర, గోవా పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం మోడీ నాగ్‌పూర్‌కు చేరుకున్నారు. కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ, రాష్ట్రగవర్నర్ భగత్‌సింగ్ కోష్యారీ, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌లు ప్రధాని

≫2

తుఫాను ప్రాంతాలకు

## భారీ సాయం

**బాధిత కుటుంబాలకు ఆర్థిక సహకారానికి నిధులు విడుదల చేసిన ప్రభుత్వం**

**విజయవాడ, డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని తుఫాను ప్రభావిత ప్రాంతాల బాధితులకు సహాయక చర్యలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.బాధిత కుటుంబాలకు ఆర్థిక సహకారంతో పాటు,నిత్యావసర వస్తువులను అందించేందుకు వీలుగా నిధులను విడుదల చేసింది. మండూస్ తుఫాను ఆరు జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ తుఫాను కారణంగా ఈదురు గాలులతో కూడిన భారీవానలకు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప తదితర జిల్లా భారీ నష్టం జరిగింది. తుఫాను కారణంగా కురిసిన భారీవర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. పలు చోట్ల అరటితోటలు, ఇతర పంటలకు తీవ్ర నష్టం జరిగింది,లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురికావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కొన్నిచోట్ల పాక్షికంగా వానలకు నాని ఇళ్లు దెబ్బతిన్నాయి. కడప జిల్లా ఒంటిమిట మండలంలో ఒక ఇళ్లు కూలిపోవడంతో పద్మావతి అనే మహిళ మరణించింది.ఈ కుటుంబానికి ప్రభుత్వం భారీగా నష్టపరిహారాన్ని అందించనున్నది.వర్షంతో నిరాశ్రయులైన వారికి ప్రభుత్వం పునరావాసం కల్పించింది. పునరావాస శిబిరాల్లో మంచి ఆహారంతో పాటుగా పలు మౌలిక సదుపాయాలు కల్పించారు.ఈ శిబిరాల్లో ఆశ్రయం పొందిన వారికి వర్షం తగ్గుముఖం పడుతుండటంతోను,వరద నీరు

≫2









సమావేశంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పక్కన మంత్రి ఉషశ్రీచరణ్, జెసి కేతన్‌గార్గ్, ఎమ్మెల్యేలు

## తుఫాను బాధితులకు సత్వర సాయం అందించండి

### చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పెద్దిరెడ్డి

**అనంతపురం, డిసెంబరు 11 ప్రభాతవార్త బ్యూరో:** తుఫానుబాధితప్రజలకు సత్వరమే సాయం అందించాలని చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల కలెక్టర్లను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించారు. మండూస్ తుఫాను కారణంగా రాయలసీమ జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో స్థానిక కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మూడు జిల్లాల కలెక్టర్లతో మంత్రులతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉషశ్రీ చరణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులతోపాటు జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ లిఖిత, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ మంజుల, ఉద్యాన అకాడమి చైర్మన్ నదీమ్, జడ్పీ సీఈఓ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారివారి జిల్లాల నుంచి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీశ, చిత్తూరు జిల్లా కలెక్టర్ హరి నారాయణన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ..పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు వెంటనే రూ.1000 ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకుల అందించాలన్నారు. పంట నష్టం, పశు నష్టంతోపాటు ఇతర ఆస్తినష్టం వివరాలను సమోదు చేయాలన్నారు. అన్ని ప్రాంతాల్లోనూ విద్యుత్‌అంతరాయం లేకుండాచూడాలని, దెబ్బతిన్న రోడ్లను తాత్కాలిక మరమ్మత్తులకు బదులుగా శాశ్వత పునరుద్ధరణ చేపట్టాలన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. మండూస్ తుఫానులో అధికారులు అప్రమత్తంగా పనిచేసారని అభినందించారు.

## విజయవాడలో వేలాది మంది విద్యార్థుల 5కె,10కె రన్

**విజయవాడ,డిసెంబర్11, ప్రభాతవార్తప్రతినిధి:** నడక ప్రాధాన్యత,క్యాన్సర్ సహా వివిధ సంక్లిష్ట వ్యాధుల నియంత్రణ అంశాలను వివరిస్తూ విజయవాడ వేలాది విద్యార్థులు 5కె,10కె రన్ నిర్వహించారు. విద్యార్థులు డ్రమ్స్, దస్తు వాయిద్యాలను వాయిస్తూ ఈ పోటీల్లో పాల్గొన్నారు.మంచి ఆరోగ్యానికి నడక మంచిదని వారు నినాదాలు చేసారు.నిత్యం ఉదయం,సాయంత్రం పూటల్లో వెసులుబాటు సమయాల్లో నడకను నిర్వహించాలని వారు ఈ సందర్భంగా వెల్లడించారు. కేన్సర్ లాంటి వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని,మంచి చికిత్సతో నివారణ పొందాలని వారు వెల్లడించారు.విజయవాడ నగర శివారుల్లో మణిపాల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈరన్స్‌ను నిర్వహించారు.ఈ రన్స్‌లో సుమారు నాలుగువేల మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నట్లు ఆ ఆస్పత్రి సంచాలకులు సుధాకర్ తెలిపారు.పలు రకాల వ్యాధుల నివారణకు రన్ చక్కటి జౌషధంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఒక ఈవెంట్‌గా ఈ రన్ నిర్వహించినట్లు తెలిపారు.ఈ రన్ ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ చిన్నతనం నుంచే తగిన శారీరక వ్యాయమం ఉంటే ఈ జబ్బులు దరి చేరవన్నారు.నడక,మంచి ఆహారం తీసుకోవడం ఆరోగ్యాన్నిస్తోందన్నారు.ఈవెంట్‌లో విజేతలకు ఆయన బహుమతులు అందించారు.

# సుస్థిర అభివృద్ధే మా అజెండా

## దేశానికి షార్ట్‌కట్ రాజకీయాలు పనికిరావు

### నాగ్‌పూర్ పర్యటనలోప్రధానిమోడీ



ఆదివారం నాగ్‌పూర్‌లో కళాకారులతో కలిసి ఢోల్ వాయిస్తున్న ప్రధాని మోడీ

**నాగ్‌పూర్, డిసెంబరు 11:** దేశానికి షార్ట్‌కట్ రాజకీయాలు అవసరంలేదని సుస్థిర అభివృద్ధి లక్ష్యాలే అవసరమవుతాయని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. కొన్ని పార్టీలు దేశ ఆర్థికవ్యవస్థను విచ్ఛిన్నంచేసే కుట్రలుచేస్తున్నాయని అన్నారు. 75 వేల కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం జరిగినసభలోప్రధాని మాట్లాడుతూ సంకుచిత విధానాలు అభివృద్ధి ప్రణాళికలను దూరం చేస్తాయని మోడీ గుర్తుచేసారు. గడచిన ఎనిమిదేళ్లలో దేశంలో మౌలికవసరుల వృద్ధి మానవతా దృక్పథంతోకూడా జరిగింది ఉండని అన్నారు. నాగ్‌పూర్ ముంబై సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టును ప్రారంభించారు. ఈప్రాజెక్టుద్వారా నాగ్‌పూర్‌నుంచి నేరుగా అహ్మద్‌నగర్ జిల్లాలతోని షిరిడి నగరాన్ని అనుసంధానంచేస్తుంది. అలాగే నాగ్‌పూర్ బిలాస్‌పూర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైలును కూడా ప్రారంభించారు. నాగ్‌పూర్ మెట్రోరైల్ ప్రాజెక్టును ప్రారంభించిన మోడీ అక్కడే అఖిలభారత వైద్యవిజ్ఞాన సంస్థను కూడా ప్రారంభించారు. అభివృద్ధిచెందిన భారత్ అంటేనే సమిష్టిస్ఫూర్తి సాధ్యం అవుతుందని, శక్తి, ప్రగతి, అభివృద్ధి అన్ని రాష్ట్రాల్లోను జరగాలన్నదే తమ అభిమతమన్నారు. ఎప్పుడైతే సంకుచిత స్వభావం వచ్చిందో అభివృద్ధిలో పరిమిత అవకాశాలు లక్ష్యాలు సాధించగలుగుతామని మోడీచెప్పారు. గడచిన ఎనిమిదేళ్లలో సబ్‌కా సాత్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ నినాదంతో ప్రజల వైఖరిని, ఆలోచనా విధానాలను కూడా సానుకూలంచేసుకోగలిగామని అన్నారు. అభివృద్ధి లక్ష్యసాధనలోభాగంగానే నాగ్‌పూర్‌లో ప్రాజెక్టులు ప్రారంభించామని, కొన్నింటికి శంకుస్థాపనలుచేసామన్నారు. షార్ట్‌కట్ రాజకీయాలు అవలంభించే నాయకులపట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు చెల్లించేసొమ్ముదు దోచుకునే వ్యక్తులను కంటకనిపెట్టాలని, కల్లబొల్లి హామీలతో అధికారంలోకి వచ్చేవారిని నమ్మవద్దంటూ పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి షార్ట్‌కట్ రాజకీయాలవల్ల సాధ్యం కాదని ఆయన చెప్పారు. కొన్ని రాజకీయపార్టీలు దేశ ఆర్థికవ్యవస్థను దెబ్బతీస్తున్నాయని, ప్రజలను వక్రదారిపట్టిస్తున్నాయని ఇలాంటి పార్టీలు, రాజకీయనేతల భరతం పట్టాలని ఆయన పేర్కొన్నారు.అన్ని రాజకీయ పార్టీలు, నాయకులు కూడా సుస్థిర అభివృద్ధిపై లక్ష్యం పెట్టాలని ఇలాంటి షార్ట్‌కట్ రాజకీయాలు మానుకోవాలని సూచించారు. సుస్థిర అభివృద్ధివల్లే మీరు ఎన్నికల్లో గెలవగలుగుతారన్నారు. అంతకుముందు పన్నుచెల్లింపుదారుల సొమ్ము అవినీతితో వృథాగా మారిందని, వోటుబ్యాంకు రాజకీయాలు కూడా తోడయ్యాయని అన్నారు. తమ ప్రభుత్వం ఆధునిక మౌలిక వసరులతో కూడిన అభివృద్ధి, భవిష్యత్ నిర్దేశిత ప్రాజెక్టులను చేపడుతోందని అన్నారు. ముందున్న ప్రభుత్వాలను మోడీ విమర్శిస్తూ మూడుదశాబ్దాలపాటు గోసిఖుర్గ్ డ్యామ్‌ప్రాజెక్టును జాప్యం చేసారనిఅన్నారు. డబుల్ ఇంజన్‌ప్రభుత్వం రాగానే గోసిఖుర్గ్‌ప్రాజెక్టును పూర్తిచేస్తున్నట్లు తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి బిజెపి ప్రధాన లక్ష్యమని, సుస్థిర అభివృద్ధి కారణంగానే గుజరాత్ అసెంబ్లీఎన్నికల్లో గెలిచామని మోడీ పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ స్కీం సామాజిక మౌలికవసరుల వృద్ధిలో కీలకమని, జన్‌ధన్‌యోజన ఆర్థికమౌలికవసరుల వృద్ధిలో కీలకమని అన్నారు. ఆదివారం సంకష్టహర్తి అని అన్ని మంచిపనులు కూడా గణేశుని ప్రార్థనతోనే ప్రారంభం అయ్యాయని చెప్పిన మోడీ ఈసందర్భంగా టేకి గణపతి బాప్పాకు ప్రణామాలు అని పేర్కొన్నారు. నాగ్‌పూర్ మెట్రోరైల్‌ప్రాజెక్టును ప్రారంభించి రైలులో కొద్దిదూరం ప్రయాణించారు. జీరోమైలునుంచి ఫ్రీడమ్ పార్క్‌వరకూ ఆ తర్వాత ఖాప్రి స్టేషన్లవరకూ ప్రయాణించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈసందర్భంగా ఎయిమ్స్ విద్యార్థులతోకూడా ముఖాముఖి నిర్వహించారు. రైల్వేప్రాజెక్టులో జీరోమైల్ స్టేషన్‌వద్ద ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు. హిందూ హృదయ సమారత్ బాలాసాహెబ్‌థాకరే మహారాష్ట్ర సమృద్ధి మహామార్గ్ అని ఈ మెట్రోరైలుకు పేరుపెట్టారు. మొత్తం 701 కిలోమీటర్ల నిడివికలిగిన ఈప్రాజెక్టు మొదటిదశ 520 కిలోమీటర్లపొడవున ఉంది. అలాగే నాగ్‌పూర్, అజ్ని రైల్వేస్టేషన్ల అభివృద్ధికి ఆయన శంకుస్థాపనచేసారు. నాగ్‌పూర్‌స్టేషన్‌లో పార్కింగ్, సీటింగ్ కెపాసిటీ, వేచి ఉండే విశాల ప్రదేశాలు తయారవుతాయి. 30 లిఫ్టులు, 31 ఎస్కలేటర్లు కూడా ఏర్పాటుచేస్తూ అంతర్జాతీయ స్థాయికి వృద్ధిచేస్తున్నట్లు రైల్వే అధికారులు మోడీకి వివరించారు. నాగ్‌పూర్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వన్ హెల్త్, నాగ్‌నది కాలుష్య నివారణ ప్రాజెక్టుకుకూడా ఆయన శంకుస్థాపనచేసారు. అలాగే రిమోట్‌తో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (సిపెట్)ను చంద్రాపూర్‌లో ప్రారంభించారు. సెంటర్‌ఫర్ రీసెర్చి మేనేజ్‌మెంట్ అండ్ కంట్రోల్ ఆఫ్ హిమోగ్లోబినోపతీస్ సంస్థనుకూడా వర్చువల్‌గా ప్రారంభించారు.

# భారీ సాయం

≫ తీయటంతో వారి ఇళ్లకు సురక్షితంగా చేర్చే పనిలో అధికారులు పడ్డారు.బాధిత కుటుంబాలకు వారికి కలిగిన నష్టాన్ని అనుసరించి రూ.1000 నుంచి గరిష్టంగా రూ.2000లు అందిస్తున్నారు.వారికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి బాధిత కుటుంబాలకు 25కిలోల బియ్యం,కేజీ కందిపప్పు, చింతపండు, ఉప్పు, లీటరు వంట నూనె, కారం, పసుపు వంటి వస్తువులు అందిస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్యసహాయక చర్యలు చేపట్టారు.వరద తీసిన నివాసిత ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లుతున్నారు.మూడు రోజుల పాటు మండూస్ తుఫాను ప్రజాజీవనానికి ఇబ్బంది కలిగించింది.ఆయా జిల్లాల్లోని నగరాల్లో జనం తుఫానుత ఇబ్బందులు పడ్డారు.ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరింది. ఇళ్లలోకి నీరు రావడంతో ఆయా కుటుంబాలు ఇబ్బందులు పడ్డారు.అధికారులు వారికి అవసరమైన సహాయక చర్యలు అందించడంతో పాటుగా వరద తగ్గుముఖం పట్టేంత వరకు పునారావాస కేంద్రాల్లో ఆశ్రయం కల్పించారు.వరద తగ్గుముఖం పట్టిన తరువాత వారందరిని వారి ఇళ్లకు తరిస్తున్నారు.ఈ ప్రాంతాల్లో గత రెండు రోజులుగా శెలవులు ప్రకటించిన విద్యాసంస్థలు సోమవారం నుంచి తెరుచుకుంటాయి, తుఫాను సహాయక చర్యలపై సిఎం జగన్ తరచు అధికారులతో ఇంట్రాక్ట్ అవుతున్నారు,తుఫానుకు దెబ్బతిన్న పంటల నష్టాన్ని తక్షణం అంచనా వేసి,బాధిత రైతులకు ఈనెల్లోనే నష్టపరిహారం అందించాలని సీఎం జగన్ అధికారులను అందించారు.పడిపోయిన చెట్లను తొలిగించాలని ఆదేశించారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:11/12/22

DAY - SINGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 749355
2nd Prize Rs.7000/- 66992
3rd Prize Rs.3500/-
04243 09498 12452 14129 21681
29931 33199 42407 43113 76661
4th Prize Rs.200/-
0083 1332 3436 6494 7963 8561 8782
9109 9239 9704
5th Prize Rs.100/-
0346 0884 0901 1050 1707 1708 3035
3804 4029 7542
6th Prize Rs.50/-
0001 0978 2494 3970 6024 7669 9202
0105 1072 2801 4288 6213 7741 9349
0153 1298 2899 4311 6288 7754 9480
0325 1322 2966 4383 6382 7845 9488
0369 1375 3083 4627 6464 7941 9585
0476 1647 3100 4764 6523 7975 9711
0504 1676 3118 4795 6638 8192 9803
0755 1742 3383 4895 6740 8443 9822
0804 1883 3431 5024 6862 8453 9841
0849 1975 3458 5111 6975 8653 9883
0868 2016 3512 5322 7016 8794
0907 2138 3537 5491 7072 8870
0934 2160 3632 5522 7213 8893
0939 2291 3842 5720 7365 9064
0957 2400 3933 5998 7606 9179

DAY - KUIL SERIES Dr No:164
1st Prize Rs.100000/- 958632
2nd Prize Rs.7000/- 29152
3rd Prize Rs.3500/-
00320 05324 18814 55984 56574
59531 72535 84098 87171 88250
4th Prize Rs.200/-
1119 1572 4484 4673 4679 5269 5332
6127 7100 9142
5th Prize Rs.100/-
2707 3194 3253 5385 6161 6297 6614
7372 7659 9538
6th Prize Rs.50/-
0193 1618 2947 4588 6026 7106 8952
0328 1690 3062 4656 6148 7127 9248
0330 1709 3070 4690 6176 7222 9343
0422 1818 3216 4834 6178 7317 9353
0509 1856 3230 4897 6376 7592 9372
0582 1952 3249 4957 6378 7660 9670
0933 2026 3544 5052 6406 7680 9687
0957 2035 3643 5059 6450 7969 9837
1149 2092 3661 5204 6457 8069 9887
1165 2107 3705 5343 6461 8117 9890
1183 2283 3856 5353 6616 8119
1318 2417 3976 5430 6617 8186
1501 2518 4059 5487 6618 8278
1549 2742 4375 5687 6926 8529
1560 2782 4431 6001 6927 8894

**ROSA DEER SILVER SUNDAY**
DrawDate on:11/12/22

DAY - ROSA SERIES Dr No:164
1st Prize Rs.100000/- 647471
2nd Prize Rs.7000/- 96311
3rd Prize Rs.3500/-
09781 23145 36925 41162 41375
49673 52567 70673 81870 91384
4th Prize Rs.200/-
0261 0742 1072 1335 1959 3512 3978
6251 6255 9368
5th Prize Rs.100/-
0243 0682 1068 3383 3405 4244 4425
7546 7680 9657
6th Prize Rs.50/-
0064 1357 3281 4409 6565 8064 9463
0121 1640 3300 4417 6574 8282 9496
0139 1673 3348 4460 6625 8354 9576
0250 1697 3497 4528 6664 8369 9597
0295 1740 3544 4959 6709 8377 9613
0766 1770 3638 5026 6926 8418 9663
0842 1884 3672 5149 7020 8636 9762
0931 2222 3688 5324 7262 8639 9800
0983 2228 3701 5413 7339 8758 9860
1029 2287 3872 5420 7397 8772 9871
1089 2514 4074 5965 7472 9166
1119 2786 4112 6191 7661 9272
1136 2940 4337 6282 7736 9293
1271 2977 4373 6389 7923 9372
1353 3156 4397 6391 8062 9377

DAY - DEER SERIES Dr No:164
1st Prize Rs.100000/- 415163
2nd Prize Rs.7000/- 43631
3rd Prize Rs.3500/-
02064 02876 52838 56938 57676
66043 68660 76691 79822 85815
4th Prize Rs.200/-
0002 0037 1408 2252 4973 6620 6795
7295 7892 8040
5th Prize Rs.100/-
0136 1032 3178 3651 3723 4103 6467
7234 8197 9957
6th Prize Rs.50/-
0068 2203 4165 5127 6535 7964 9051
0466 2347 4269 5406 6574 7970 9203
0640 2580 4340 5473 6818 8086 9318
0782 2749 4351 5475 6848 8097 9549
0798 2801 4397 5492 6855 8314 9552
0981 2888 4556 5522 6869 8426 9601
1162 3008 4566 5559 6892 8503 9629
1175 3052 4577 5749 6975 8523 9631
1448 3136 4758 6025 7039 8543 9890
1653 3184 4760 6081 7051 8572 9995
1748 3376 4853 6126 7302 8636
1757 3568 4930 6256 7430 8670
1776 3634 4935 6272 7528 8752
1956 3825 4938 6284 7704 8916
2008 3978 5081 6310 7809 9015

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:11/12/22

DAY - THANGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 851324
2nd Prize Rs.7000/- 36966
3rd Prize Rs.3500/-
02888 06555 10720 27020 72028
79108 80266 84390 85234 92544
4th Prize Rs.200/-
0429 0879 2679 2945 3154 5447 6218
8476 8592 8991
5th Prize Rs.100/-
0206 1561 2029 4038 4319 6957 7263
7953 7964 9585
6th Prize Rs.50/-
0215 1960 3404 4751 5989 7565 9136
0700 2048 3418 4808 6176 7608 9178
0953 2376 3468 4894 6183 7658 9333
0964 2417 3612 4957 6263 7933 9537
0976 2532 3650 5268 6289 8066 9639
1059 2668 3865 5320 6527 8390 9646
1060 2752 4045 5489 6532 8438 9651
1173 2758 4138 5616 6653 8544 9806
1195 2922 4150 5762 6660 8673 9838
1440 3003 4228 5794 6805 8682 9963
1522 3079 4307 5813 6985 8895
1758 3114 4478 5863 7074 8961
1808 3145 4541 5878 7105 8969
1820 3262 4685 5936 7353 9040
1862 3392 4703 5954 7429 9067

DAY - VAIRAM SERIES Dr No:23
1st Prize Rs.50000/- 256487
2nd Prize Rs.7000/- 81790
3rd Prize Rs.3500/-
13511 20662 21746 23863 48609
59745 78670 81197 90113 99489
4th Prize Rs.200/-
2318 2335 2442 2581 2627 3016 5079
5095 6734 9679
5th Prize Rs.100/-
2548 2705 3915 4423 4664 5028 6394
6923 7592 9921
6th Prize Rs.50/-
0081 1842 3506 4677 6266 7366 9509
0086 1901 3508 4680 6317 7507 9635
0341 1921 3648 4718 6405 7717 9674
0504 2271 3703 5153 6420 7967 9705
0637 2275 3720 5277 6491 8272 9731
0775 2337 3727 5348 6542 8290 9800
0797 2466 4131 5386 6623 8375 9846
0798 2655 4207 5688 6874 8772 9918
0901 2727 4266 5729 6879 9018 9970
0923 2824 4373 5782 6889 9189 9998
1187 2919 4450 5815 6983 9252
1488 3127 4603 5863 7078 9369
1588 3262 4612 5986 7202 9394
1599 3398 4614 6113 7295 9397
1708 3451 4667 6140 7345 9475

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:11/12/22

DAY - NALLANERAM SERIES Dr No:164
1st Prize Rs.50000/- 915800
2nd Prize Rs.7000/- 28980
3rd Prize Rs.3500/-
01777 12494 55069 68991 70542
75013 78502 95379 98758 99065
4th Prize Rs.200/-
0056 1454 1990 2896 3212 4721 5137
5451 7478 9541
5th Prize Rs.100/-
2385 3222 4095 4190 5239 6758 7916
8509 9601 9633
6th Prize Rs.50/-
0000 2243 3898 4810 5510 7441 9009
0070 2514 3913 4872 5545 7632 9198
0101 2518 3923 4873 5605 7648 9320
0161 2564 3939 4938 5647 7749 9324
0381 2715 3970 5027 5781 7849 9384
0390 2729 4023 5059 6025 8025 9501
0534 3153 4233 5092 6646 8267 9553
0577 3219 4264 5104 6661 8327 9555
0578 3229 4311 5112 6780 8363 9680
0686 3275 4414 5128 6791 8470 9845
0740 3568 4461 5139 6891 8498
0867 3665 4487 5155 7030 8657
1609 3706 4595 5235 7126 8828
1693 3712 4601 5341 7190 8889
2039 3860 4657 5497 7269 8992

DAY - MANI SERIES Dr No:23
1st Prize Rs.50000/- 849440
2nd Prize Rs.7000/- 74669
3rd Prize Rs.3500/-
01061 03554 04785 07483 07926
16921 23798 24510 45675 93964
4th Prize Rs.200/-
0125 0375 1152 4832 4856 6883 7275
8135 9021 9312
5th Prize Rs.100/-
2248 2571 2720 3205 3521 4951 5309
6286 7742 8430
6th Prize Rs.50/-
0122 1851 3395 5176 6402 7721 9270
0173 2012 3417 5248 6562 7725 9370
0348 2032 3551 5252 6812 7896 9447
0445 2221 3689 5327 6896 8013 9451
0574 2229 3915 5374 7002 8083 9612
0594 2363 3989 5414 7117 8094 9632
0652 2371 4003 5528 7218 8180 9822
0789 2652 4224 5545 7326 8255 9919
0799 2829 4423 5582 7479 8300 9941
0940 2929 4621 5791 7500 8363 9946
1072 2936 4648 5896 7502 8389
1182 2960 4739 6005 7552 8719
1370 3247 4847 6241 7605 9105
1373 3304 4922 6311 7631 9176
1677 3321 5165 6374 7666 9262

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:11/12/22

DAY - KUMARAN SERIES Dr No:164
1st Prize Rs.50000/- 759370
2nd Prize Rs.7000/- 27992
3rd Prize Rs.3500/-
19339 20460 27605 41448 55689
56197 61061 75159 82572 90842
4th Prize Rs.200/-
0224 1091 2409 3290 3387 5039 5113
6649 7080 9295
5th Prize Rs.100/-
1846 3794 3927 4058 5380 6570 7430
8161 9582 9698
6th Prize Rs.50/-
0354 2034 3284 4944 6508 8031 9316
0612 2194 3330 5018 6617 8135 9371
0757 2236 3494 5235 6657 8237 9452
0883 2319 3514 5311 6696 8482 9537
0983 2414 3631 5512 7160 8541 9622
0985 2466 3637 5650 7275 8586 9658
1033 2500 3828 6037 7377 8590 9683
1198 2506 3902 6075 7720 8619 9724
1204 2574 3913 6096 7723 8633 9898
1216 2580 4410 6118 7730 8663 9942
1287 2738 4514 6129 7734 8690
1310 2957 4750 6136 7780 8919
1763 3193 4768 6209 7841 9081
1909 3245 4808 6300 7949 9149
1917 3256 4837 6357 7952 9221

DAY - VISHNU SERIES Dr No:164
1st Prize Rs.50000/- 653812
2nd Prize Rs.7000/- 37137
3rd Prize Rs.3500/-
05305 17285 21595 36664 37341
44457 50583 53133 77784 95036
4th Prize Rs.200/-
0595 1040 2944 6408 6438 7005 7548
7862 9028 9778
5th Prize Rs.100/-
1024 1044 2892 4818 5420 6657 8964
8996 9001 9135
6th Prize Rs.50/-
0103 1365 2858 4542 6653 7634 9104
0149 1438 3039 4546 6816 7791 9173
0347 1830 3121 4704 6869 7892 9233
0350 1832 3368 5035 6908 8063 9310
0501 1854 3403 5281 6949 8112 9408
0571 2013 3463 5450 7272 8223 9468
0750 2095 3481 5714 7277 8250 9615
0794 2136 3609 5775 7296 8263 9725
0815 2219 3808 5850 7361 8270 9750
0872 2258 4142 6135 7387 8530 9890
0925 2378 4145 6147 7438 8620
1098 2501 4153 6331 7442 8707
1172 2591 4376 6426 7468 8734
1219 2630 4490 6464 7492 8944
1266 2683 4527 6565 7573 8962

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:11/12/22

SWARNALAXMI SERIES Dr No:164
1st Prize Rs.50000/- 735725
2nd Prize Rs.7000/- 57750
3rd Prize Rs.3500/-
13549 13960 24564 35439 46156
57213 68406 79417 81703 92697
4th Prize Rs.200/-
0553 2616 3610 4056 5948 6058 6633
7887 8303 9628
5th Prize Rs.100/-
0393 3039 4241 5800 6626 7023 7060
7472 9254 9703
6th Prize Rs.50/-
0010 1442 2952 4568 5226 7479 8532
0131 1563 3002 4599 5316 7508 8567
0334 1573 3291 4694 5372 7520 8604
0351 1728 3312 4696 5450 7534 8739
0394 1742 3682 4741 5566 7635 8835
0400 1776 3697 4882 5609 7679 9152
0588 1816 3928 4935 5851 7718 9260
0604 1838 4185 4936 6204 7730 9384
0677 1942 4215 5007 6219 8012 9577
0709 2149 4219 5039 6753 8019 9949
0977 2359 4290 5089 6759 8136
0981 2510 4415 5114 6873 8366
1123 2535 4479 5153 6922 8393
1173 2845 4520 5185 7087 8474
1379 2861 4535 5186 7343 8524

DAY - LION SERIES Dr No:23
1st Prize Rs.50000/- 178449
2nd Prize Rs.7000/- 89661
3rd Prize Rs.3500/-
12450 23299 45179 45916 56356
56835 67492 78592 89428 91272
4th Prize Rs.200/-
1008 2158 3000 3022 6859 6960 7287
7479 7536 7762
5th Prize Rs.100/-
0389 1955 2130 2183 2942 3134 3428
4447 4560 5288
6th Prize Rs.50/-
0172 1531 2792 4540 5931 6767 8582
0292 1675 3002 4541 5976 6927 8690
0347 1741 3086 4599 6042 6928 8706
0356 1752 3198 5056 6078 7133 8711
0448 1772 3304 5062 6128 7191 8837
0680 1891 3494 5063 6269 7364 8952
0820 1897 3539 5163 6366 7605 9294
0850 2052 3559 5267 6456 7683 9489
0857 2087 3788 5284 6503 8012 9662
1033 2127 3846 5546 6548 8159 9968
1081 2274 4094 5589 6676 8166
1227 2297 4253 5677 6682 8292
1242 2332 4284 5688 6700 8506
1419 2413 4390 5839 6725 8548
1497 2672 4495 5890 6766 8553

# ఆరో వందేభారత్ రైలు

≫మోడీకి స్వాగతం పలికారు. అనంతరం వందేభారత్ రైలుకు జెండా ఊపి ప్రధాని ప్రారంభించారు. నాగ్‌పూర్‌లో మెట్రో మొదటి దశను ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. ఫ్రీడమ్ పార్క్ స్టేషన్‌లో టికెట్ కొనుగోలు చేసిన ప్రధాని ఖాప్రీ వరకు మెట్రోలో ప్రయాణించారు. ట్రైన్ లోపల విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. రూ.6,700 కోట్లకు పైగా వ్యయంతో అభివృద్ధి చేయనున్న ఫేజ్ 2 పనులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ పర్యటనలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వన్ హెల్త్, నాగ్ రివర్ పొల్యూషన్ అబెట్‌మెంట్ ప్రాజెక్ట్‌లకు ప్రధాని శంకుస్థాపన చేస్తారని పిఎంవో ఓ ప్రకటనలో తెలిపింది. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, సెంటర్ ఫర్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ అండ్ కంట్రోల్ ఆఫ్ హిమోగ్లోబినోపతిని ప్రారంభిస్తారని వివరించింది.

## కేన్సర్‌ను ఎదుర్కోనే దిశలో అనేక నూతన ఆవిష్కరణలు

### 'మినిమల్లీ ఇన్వేసివ్ కేన్సర్ సర్జరీ' పుస్తకాన్ని ఆవిష్కరించిన గవర్నర్ బిశ్వభూషణ్

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** కేన్సర్‌ను సమర్దవంతంగా ఎదుర్కోనే దిశలో అనేక నూతన ఆవిష్కరణలు జరుగుతున్నాయని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యాఖ్యానించారు.ప్రాథమిక స్థాయిలో కేన్సర్‌ను గుర్తించగలిగితే నివారణ సులువైన మార్గమన్నారు.ఆదివారం అసోషియేషన్ ఆఫ్ మినిమల్ యాక్సెస్ సర్జన్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన "ఎ డే విత్ మాస్టర్ ఇన్ సర్జరీ డాక్టర్ పళనివేలు" కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు."మినిమల్లీ ఇన్వేసివ్ క్యాన్సర్ సర్జరీ' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ ఎక్కువగా మరణాలకు కేన్సర్ కారణంగా మారిందని, ధూమపానం, మద్యపానంతో సహా పర్యావరణ పరిస్థితులు కుడా కేన్సర్‌కు ప్రధాన కారణంగా ఉందన్నారు.నిరుపేదల వైద్యానికి ఉపకరించేలా పళనివేలు రూపొందించిన ఆధునిక శస్త్ర చికిత్సా పద్ధతులు అందరికి అందుబాటులో ఉండాలన్నారు.ప్రతిష్టాత్మకమైన డాక్టర్ బీసీ రాయ్ జాతీయ అవార్డును రెండుసార్లు అందుకున్న డాక్టర్ పళనివేలు ఘనత వైద్యరంగమంతా గర్విస్తోందన్నారు. క్యాన్సర్‌లో పరిశోధనలు చేయడం,వైద్యులకు శిక్షణ అందించడం,పేద ప్రజలను సంరక్షించడం,ఆధునిక ఆరోగ్య సంరక్షణ పొందలేని రోగులకు ఉచితంగా కేన్సర్ శస్త్ర చికిత్సలు చేయడం కోసం ఫౌండేషన్ ఏర్పాటు చేసి పళనివేలు ఎందరికో ఆదర్శ ప్రాయంగా నిలిచారన్నారు. ఇటీవల డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ద్వారా గౌరవ డాక్టరేట్ అందుకున్న ప్రపంచ ప్రపంచ ప్రఖ్యాత గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్,క్యాన్సర్ సర్జన్ డాక్టర్ పళినివేలు గౌరవార్ధం అసోషియేషన్ ఆఫ్ మినిమల్ యాక్సెస్ సర్జన్స్ ఇండియా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పి సిసోడియా,డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఉపకులపతి ఆచార్య శ్యామ్ ప్రసాద్,జీఇఎం ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ పళనివేలు, డాక్టర్ వర్గేష్, డాక్టర్ రెహమాన్,డాక్టర్ నరేంద్రరెడ్డి, డాక్టర్ పట్టాభి రామయ్య తదితరులు హాజరయ్యారు.

## తెలంగాణ నుంచి ఎపికి వచ్చిన వారి స్థానికత పదేళ్లకు పొడిగింపు

### ఎపి విజ్ఞప్తి మేరకు రాష్టపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 11:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన వారి స్థానికతను పదేళ్లకు పొడిగిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజా ఉత్తర్వులు జారీ చేశారు. విభజన తర్వాత తెలంగాణ నుంచి ఏపీకి తరలి వచ్చిన వారికి విద్య,ఉద్యోగాలకు సంబంధించి ఏడేళ్ల పాటు స్థానికతను కల్పించారు. ఈ మేరకు 2014లో అప్పటి రాష్ట్రపతి ఆదేశాలు ఇచ్చారు. అయితే ఏడేళ్ల గడువు పూర్తి కావడంతో,స్థానికతను మరో మూడేళ్లు పొడిగించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. దీనిపై స్పందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత ఆదేశాల్లో సవరణలు చేశారు. మరో మూడేళ్ల పాటు స్థానికత అమల్లో ఉండేలా తాజా ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్‌లో వెల్లడించింది

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి

# జనసేన కసరత్తు

### 32 నియోజకవర్గాల్లో కార్యనిర్వాహకుల నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు11:** తెలంగాణలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ తీవ్రంగా కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఇటీవల ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు జనసేన తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్ స్పష్టం చేశారు. పవన్ ఆదేశాల మేరకు ప్రస్తుతానికి 32 నియోజకవర్గాల్లో కార్యనిర్వాహకులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. సనత్‌నగర్‌కు మండపాక కావ్య, జూబ్లీహిల్స్‌కు ఎస్.రమేశ్, ముషీరాబాద్‌కు బిట్ల రమేశ్, కత్బుల్లాపూర్‌కు నందగిరి సతీశ్, కూకట్‌పల్లికి నడిగడ్డ నాగేంద్రబాబు సహా మంచిర్యాల, రామగుండం, నాగర్‌కర్నూలు, కొల్లాపూర్,ఖమ్మం, కొత్తగూడెం, హుజూర్ నగర్, వనపర్తి, సిద్దిపేట,హుస్నాబాద్,జగిత్యాల,స్టేషన్‌ఘన్‌పూర్, నర్సంపేట సహా 32 నియోజకవర్గాలకు కార్యనిర్వాహకులను ఎంపిక చేసినట్లు శంకర్‌గౌడ్ వివరించారు. వీరంతా వారికి కేటాయించిన నియోజకవర్గాల్లో పర్యటించి నివేదిక అందజేస్తారని, ఆ నివేదిక ఆధారంగా ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

## వారం - వర్జ్యం

12-12-2022 సోమవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి జ్యేష్ఠ
చవితి మ.03-20; పుష్యమి రా.09-06
వర్జ్యం లేదు
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శత్రువులు మిత్రులవుతారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**వృషభం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి.కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి.

**మిథునం:** ఆలోచనలు ఫలిస్తాయి. చిరకాల కోరిక తీరుతుంది. వ్యాపారులకు లాభం.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**సింహం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది.ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**కన్య:** శుభ వార్తలు వింటారు. సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు.

**తుల:** నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు.

**వృశ్చికం:** వివాదాలకు దూరంగా వుండండి. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**ధనుస్సు:** సామాన్యంగా ఉంటుంది. వృత్తి రంగాల్లో ఉన్నవారికి బాగుంటుంది.

**మకరం:** వృత్తి కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. చర్చలు వాయిదా.

**కుంభం:** నూతన వ్యక్తులతో పరిచయం. క్రీడాకారులకు సన్మాన యోగం.

**మీనం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. అధిక ఖర్చులుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 65.35 కోట్లు
మరణాలు-66.58 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 173
మరణాలు - 4

**తెలంగాణలో**
తాజా కేసులు- 2
మృతులు -0

# 'లడ్డూ' ప్రసాదం కోసం ఇబ్బందులు!





**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు...ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనాన్ని సామాన్యభక్తులకు సులభతరం చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం, స్వామివారి లడ్డూప్రసాదం పొందడం ప్రియంగా మార్చింది. కలియుగ ప్రత్యక్షదైవం దివ్యమంగళ రూపాన్ని దర్శించుకున్న భక్తులు అంతేపవిత్రంగా, ప్రియంగా తిరుమల లడ్డూప్రసాదాన్ని అందుకుంటారు. ఇప్పుడు లడ్డూల వితరణశాలలోని కౌంటర్లలో సిబ్బంది అంతంతమాత్రంగానే ఉండటంతో భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూలు సకాలంలో విక్రయించలేక పోతన్నారు. మరీ భక్తుల రద్దీ 90వేలమంది వరకు వుండటంతో ప్రతి భక్తుడు తమ వెంట కనీసం 10 లడ్డూలు (50 రూపాయల లడ్డూలు) తీసుకెళ్లడానికి సుముఖత చూపుతుంటారు. అయితే పోటులో పలు సమస్యలతో లడ్డూల తయారీ ఉత్పత్తి పెరగక పోవడం....రోజువారీగా 3.50లక్షల నుంచి 4లక్షల వరకు మాత్రమే లడ్డూలు తయారవుతండటంతో భక్తుల సంఖ్యకు తగినవి అందడం లేదు. ప్రస్తుతం వరుసగా రెండురోజులు రెండవశని,ఆదివారాలు సెలవులు రావడంతో తిరుమలకు భక్తులు భారీగా చేరుకున్నారు. శనివారం, ఆదివారం కూడా లడ్డూలను ఒక్కొక్క భక్తునికి 4 మాత్రమే విక్రయించారు. తెలుగురాష్ట్రాల నుంచేగాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆదివారం తిరుమలలో ఉన్నారు. స్వామి వారి దర్శనానంతరం లడ్డూలను అందుకునేందుకు కౌంటర్ల వద్దకు చేరుకుంటే విపరీతమైన రద్దీతో బాటు ఒక భక్తునికి 4లడ్డూలు మాత్రమే విక్రయించారు. అదనంగా మరికొన్ని లడ్డూలు అడిగినా సిబ్బంది ససేమిరా ఇవ్వలేమని భక్తులకు సమాధానం చెప్పారు. తిరుమలలో రోజువారీగా 4లక్షల వరకు లడ్డూలు తయారవుతున్నాయి. వెంకన్నను దర్శించుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తుండటంతో సరాసరి70వేల వరకు లడ్డూలు ఇలా జారీచేస్తున్నారు. మిగిలిన సుమారు 3.50 లక్షల వరకు లడ్డూప్రసాదాల్లో సరాసరి 50వేల లడ్డూలు విఐపి బ్రేక్ దర్శనాలు భక్తులు, ప్రముఖులు కొనుగోలుచేస్తున్నారనేది సమాచారం. 3లక్షల లడ్డూలను సామాన్యభక్తులు, మిగిలిన సేవలకు పాల్గొన్న భక్తులకు అందించాల్సి ఉండటంతో ఏడుకొండలపై భక్తుల రద్దీ పెరిగితే కొన్ని సందర్భాల్లో 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తున్నారు. ఆదివారం ఉదయం తిరుమలలోని లడ్డూకౌంటర్ల వద్ద పరిస్థితి ఇదే ధోరణి కనిపించింది. మొత్తం 60కౌంటర్లకుగాను సిబ్బంది కొరతతో సగానికిపైగా మాత్రమే కౌంటర్లలో డిప్యూటేషన్‌పై టిటిడి ఉద్యోగులు, శ్రీవారి సేవకుల సాయంతో పనిచేస్తున్నాయి. అనుభవం లేకపోవడంతో ఉద్యోగులు లడ్డూలను జారీచేయడం ఆలస్యమవుతోంది. దీంతో భక్తులు లడ్డూప్రసాదం కోసం బారులుతీరి నిలబడ్డారు. గతంలో లడ్డూకౌంటర్లను నిర్వహిస్తున్న ప్రైవేట్ ఏజెన్సీ సిబ్బందిని తొలగించడంతో ఈ సమస్యలు ఎదురవుతున్నాయి.

**అడిగినన్నిలడ్డూలు ఇవ్వరేం!**

వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవడం, భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూప్రసాదాల తయారీజరగడం లేదు. దీంతో రద్దీరోజుల్లో భక్తులు అడిగి నన్ని లడ్డూలను టిటిడి అందించలేకపోతోందని పలువురు భక్తులు అసహనం వ్యక్తంచేశారు. ఇప్పటికే అధునాతన బూందీ పోటులో ప్రస్తుతం 24 గంటలూ కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారు చేయగలుగుతున్నారు.

తిరుమల బూందీపోటులో అధునాతన సాంకేతికతను ఉపయోగించి రోజుకు సరాసరి 6లక్షల లడ్డూలు ఉత్పత్తి చేయాలని టిటిడి అధికారుల ఆలోచన. రద్దీకి తగ్గట్లు లడ్డూల ఉత్పత్తి లేకపోవడంతో ఆదివారం నాలుగు లడ్డూల కోసం వితరణశాలలో బారులు తీరిన భక్తుల పరిస్థితి వర్ణనాతీతంగా కనిపించింది.



## డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్‌పై భగ్గుమన్న తెలుగుయువత

### పోలీసులు అడ్డుకోవడంతో తిరుపతిలో ఉద్రిక్తత

**తిరుపతి, డిసెంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** మూడున్నరేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ,ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో డ్రగ్స్, గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారని తెలుగుయువత భగ్గుమంది. దీనిపై తీవ్ర స్థాయిలో తెలుగుయువత నాయకులు రవి నాయుడు, ఆర్‌పి శ్రీనివాసులు, కరణంసందీప్, కృష్ణయాదవ్ తదితరులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు చేతబట్టి వివేకానంద విగ్రహం వద్ద నిరసన చేపట్టేందుకు ప్రదర్శనగా వచ్చారు. ప్రభుత్వం వ్యతిరేకతపై నిరసనతో పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈస్టు డిఎస్పీ మురళీకృష్ణ ఆదేశాలతో అలిపిరి సిఐ అబ్బన్న ,పోలీసు సిబ్బంది అక్కడకు చేరుకుని ఆందోళన చేపట్టిన తెలుగు యువతను బలవంతంగా అరెస్టు చేశారు. వీరందరినీ అలిపిరి పోలీసుస్టేషన్‌కు తరలించారు. సమాచారం అందుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు అలిపిరి పోలీసుస్టేషన్ చేరుకుని అరెస్టు చేసిన వారిని విడుదల చేయించారు. ఈ సందర్భంగా తెలుగుయువత రాష్ట్రప్రధాన కార్యదర్శి రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోగా, యువత గంజాయి డ్రగ్స్‌కు బానిసలుగా మారిపోయారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురాలేని ముఖ్యమంత్రి డ్రగ్స్‌కు నిలయంగా మార్చేశారని ఆరోపించారు. డ్రగ్స్ సరఫరాచేసేవాళ్ళు యథేచ్ఛగా వ్యాపారాలు చేసుకుంటున్నారన విరుచుకుపడ్డారు. జగన్ పాలన ఈ రాష్ట్రానికి దురదృష్టకరమని ,ఇదేంకర్మ ఈ రాష్ట్రానికి అని వ్యాఖ్యానించారు.

## కపిలతీర్థం జలకళ!

### వరద ఉధృతితో పుణ్యస్నానాలు నిషేధం



**తిరుమల,డిసెంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** మాండూస్ తుఫాన్‌తో కురిసిన భారీ వర్షాలకు శేషాచలంకొండల్లోంచి వరదనీరు జోరుగా ప్రవహిస్తుండటంతో ఆధ్యాత్మికనగరం తిరుపతిలోని కపిల తీర్థం జలపాతం ఉధృతంగా పరవళ్లు ఎగసి పడుతున్నాయి. ఎత్తైన కొండలపైనుంచి జలపాతం వస్తుండటంతో కపిలతీర్థంలో భక్తులను పుణ్యస్నానాలకు అనుమతించలేదు. శేషాచలం కొండల్లో ఎన్నో ఔషధగుణాలున్న మొక్కలు, పుష్పాలు ఈ వరదనీటితో కలసి వస్తున్నాయి. ఈ నీటికి ఎంతో పవిత్రత ఉండటంతో కార్తీకమాసంలో అయ్యప్ప స్వామి భక్తులు పుణ్యస్నానాలాచరిస్తారు. ఇప్పుడు కపిలతీర్థం జలపాతం భక్తులకు కొత్త అందాలు మధురానుభూతిని కలిగిస్తోంది.

## రాష్ట్రంలో టిడిపి పని అయిపోయింది

### ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



**అనంతపురం, డిసెంబరు 11 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడో ముగిసిందని, ఆయన ఇంకా దింపుడుకల్లం ఆశతో ఉన్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. అనంతపురంలోని నడిమివంకలో సన్‌రైజ్ ఆసుపత్రి ప్రైవేట్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా ఈవ్యాఖ్యలు చేశారు. సజ్జల రామకృష్ణారెడ్డితోపాటు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వై.విశ్వేశ్వర్‌రెడ్డి ఉరవకొండ వైఎస్ఆర్‌సిపి నాయకులు మధుసూధన్‌రెడ్డి ఇద్దరు వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఇదేం ఖర్మ అని ప్రజలు భావించారు కనుకనే 2019 ఎన్నికల్లో టిడిపిని ఓడించారన్నారు. ప్రస్తుతం ఏపిలో 90 శాతం ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రభుత్వ పనితీరుపై ప్రజలు సానుకూలంగా ఉన్నారన్నారు. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వస్తానని పగటి కలలు కంటున్నారని, అది ఆయనకు కలగానే మిగులుతుందన్నారు. మంచి పాలనకు నిదర్శనం సిఎం జగన్ అన్నారు. రాజకీయ నేత ఎలా ఉండకూడదో చెప్పేందుకు చంద్రబాబు ఉదాహరణగా నిలుస్తారని అభిప్రాయ పడ్డారు. ఇదేం ఖర్మ అని ప్రజలు భావించారు కనుకే 2019 ఎన్నికల్లో టిడిపి ఓటమి ఏపిలో 90 శాతం ప్రజలకు సంక్షేమ పథకాలు అంతుతున్నాయన్నారు. ఎల్లోమీడియా ద్వారా ప్రభుత్వంపై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వైద్యరంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. ఏపిలో కొత్తగా మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామని ఆరోగ్యశ్రీ సేవలు విస్తరణ చేస్తున్నామని, వ్యాధులు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు జగన్ సర్కారు కృషి చేస్తోందన్నారు.

## తుఫాను బాధితులను తక్షణమే ఆదుకోవాలి

### రైతులకు నష్టపరిహారం అందించాలి: కింజరాపు అచ్చెన్నాయుడు

**మంగళగిరి, డిసెంబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మాండూస్ తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు.కోత కోసిన పంట వర్షాలకు తడిసి పాడైపోయింది.తుఫాను ప్రభావంతో చిత్తూరు, తిరుపతి,కడప,అనంతపురం,నెల్లూరు.గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి జిల్లాల్లో పంటలు పూర్తిగా పాడయ్యాయి.ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన పంటలను ఎన్యూమరేషన్ (పంట నష్టాన్ని అంచనా) చేపట్టాలని ఏపి టిడిపి అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికే కళ్ళాల్లో ఉన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేయడంలో అలసత్వం, నిర్లక్ష్యం వహించడం వల్ల వేలాది ఎకరాల్లో పంట నీట మునిగిందని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. కానీ ముఖ్యమంత్రి మాత్రం రైతుల సంక్షేమాన్ని పత్రికా ప్రకటనలు, ప్రసంగాలకే పరిమితం చేయడం దుర్మార్గం.రైతులు పట్ల ఏమాత్రం చిత్తశుద్ధిఉన్నా తక్షణమే ప్రభుత్వం రైతుల సంక్షేమంపై అన్నారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను అందించి రైతులను ఆదుకోవాలన్నారు.వర్షం నీటిలో పంట కొట్టుకుపోయిన ప్రాంతాల్లో రైతులకు ప్రభుత్వం పంటనష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.గతంలోనూ ప్రభుత్వ నిర్లక్ష్యానికి కడప జిల్లాలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 64మంది చనిపోయి వేలాది ఇళ్ళు,వందలాది ఎకరాల్లో పంట నాశనమైందన్నారు. నేటికీ ఆ బాధితులకు ప్రభుత్వం నయా పైసా సాయం అందించలేదని మండిపడ్డారు.ఇళ్లు కొట్టుకుపోయి కట్టుబట్టలతో నడిరోడ్డున పడిన కుటుంబాలకు నిలువనీడ ఆశ్రయం కల్పించలేదు. రైతులకు పంట నష్టాన్ని భర్తీ చేయలేదు.ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేయడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నాటినుండి వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందని చెప్పారు.ఫలితంగా రైతులు గత నాలుగేళ్లుగా నష్టాలను అనుభవిస్తూనే ఉన్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గతేడాది,ఈ సంవత్సరం నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి. లేకుంటే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరిస్తున్నామని అచ్చెన్నాయుడు అన్నారు.

## బేడి ఆంజనేయునికి కార్తీక అభిషేకం



**తిరుమల, డిసెంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై వెంకన్న ఆలయానికి ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయ స్వామికి ఆదివారం కార్తీకమాసం చివరిరోజు విశేష అభిషేకం జరిపించారు. ప్రతి ఏటా కార్తీకమాసం చివరి ఆదివారం స్వామివారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, గంధంతో తిరుమంజనం నిర్వహించి, సిందూరంతో విశేష అలంకరణ చేస్తారు. ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణలతో బేడి ఆంజనేయునికి భక్తుల సమక్షంలో ఈ అభిషేకం నిర్వహించి, ప్రసాద వితరణ చేశారు. అభిషేకం జరిగిన సమయంలో భక్తులు జైశ్రీరామ్, గోవిందనామాలతో స్మరించారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో వైఎస్సార్సీ అక్రమాలకు పాల్పడుతోంది

### అనర్హులను సైతం ఓటర్ల జాబితాలో చేర్చారు: యనమల రామకృష్ణుడు



**మంగళగిరి, డిసెంబరు 11, ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడుతోంది. ముసాయిదా ఓటర్ల జాబితాలో పెద్దఎత్తున జరిగిన అవకతవకలే ఇందుకు నిదర్శనం అని ఏపి శాసనమండలి ప్రతిపక్ష నాయకులు యనమల రామకృష్ణుడు విమర్శించారు.

ఒకే వ్యక్తి పేరు రెండు,మూడు సార్లు నమోదు అవడం,ఐదు,పది,ఇంటర్ చదివిన వారిని కూడా జాబితాలో చేర్చి పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వైఎసాసర్సీ మంత్రులు, ఎమ్మెల్యేలు వాలంటీర్లకు లక్ష్యాలు పెట్టి మరి అనర్హులతో ఓటర్ల జాబితా రూపొందించారని మండిపడ్డారు. వైఎస్సార్సీ అక్రమాలకు సహకరించి అధికారులు బలికావద్దు,అధికారులు నిబంధనల ప్రకారం వ్యవహరించి ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషిచేయాలని కోరారు.మేధావులు,విద్యావంతులు పాల్గొనే ఎన్నికలకు కూడా ఫ్యూడల్ ధోరణితో తీర్పును కొల్లకొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.శ్రీకాకుళం,విజయనగరం,విశాఖపట్నం నియోజకవర్గ పరిధిలో దాదాపు 10వేల మందికి పైగా అనర్హులను ఓటర్ జాబితాలో చేర్చారని మండిపడ్డారు. కడప, అనంతపురం, కర్నూలు, ప్రకాశం,నెల్లూరు,చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గాల పరిధిలోను భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు.అధికార పార్టీ తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఎన్నికల సంఘం ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

వాలంటీర్లను ఎన్నికల విధుల్లో ఉపయోగించవద్దని ఎన్నికల సంఘం ఆదేశాలు ఉన్నా అధికార పార్టీ లెక్కచేయడం లేదన్నారు.రాష్ట్రం మొత్తంలో దాదాపు 50వేల బోగస్ ఓట్లు నమోదయ్యాయి. ఎన్నికల సంఘం వెంటనే బోగస్ ఓట్లను గుర్తించి వాటిని తొలగించాలని యనమల రామకృష్ణుడు ఎన్నికల సంఘాన్ని కోరారు.వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొనకుండా కట్టడి చేయాలి,లేదంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుందని యనమల రామకృష్ణుడు ఆరోపించారు.

## రైతు భరోసా కేంద్రాలను పరిశీలించిన బ్రిటన్ డిప్యూటీ కమిషనర్

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం వ్యవసాయరంగంలో తీసుకుని వస్తున్న సంస్కరణలు మార్గదర్శకంగా ఉన్నాయని బ్రిటన్ డిప్యూటీ కమీషనర్ గారెత్ విన్ ఓవెన్ వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌జిల్లా నందిగామ,కంచికచర్లలో రైతుభరోసా కేంద్రాలు,అనుసంధాన అగ్రీటెస్టింగ్ ల్యాబ్‌లను ఆయన ఆదివారం పరిశీలించారు.వీటి ద్వారా వ్యవసాయరంగంలో కలుగుతున్న ప్రయోజనాలను స్థానిక శాసన సభ్యులు డాక్టర్ జగన్మోహనరావు బిటన్ డిప్యూటీ కమీషనర్ గారెత్ విన్ ఓవెన్‌కు వివరించారు.ఈ వ్యవస్థ తనను ఎంతగానో ఆకట్టుకుందని బిటన్ డిప్యూటీ కమీషనర్ గారెత్ విన్ ఓవెన్ వ్యాఖ్యానించారు. వ్యవసాయాన్ని బలోపేతం చేసే దిశలో సీఎం జగన్ రైతు భరోసా కేంద్రాలను అనుసంధానం బహుళ ప్రయోజన వ్యవస్థను అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు.

## రూ.8.17 కోట్లతో.. రాయదుర్గం-స్వామిహాళ్లి రైలుమార్గం

### హోస్పేట-బళ్లారిల మధ్య నాలుగంచెల నూతన రైలు మార్గం తుది సర్వేలు

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురంజిల్లా రాయదుర్గం- కర్ణాటకలోని స్వామిహళ్లీలతోపాటు గుంతకల్లు-హుబ్లీప్రధాన రైలు మార్గంలోని, హోస్పేట-బళ్లారిల మధ్య నాలుగంచెల నూతన రైలు మార్గం న ఇర్మాణపనులు చేపట్టేందుకు, తుది స్థల సర్వేలను నిర్వహజంచేందుకై రైల్వే శాఖ రూ.8.17 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. నైరుతి రైల్వే, హుబ్లీ డివిజన్ పరిధిలోని హోస్పేట-బళ్లారిల మధ్య ప్రస్తుతం ఉన్న డబ్లింగ్ రైలు మార్గానికి అదనంగా, మరో 65 కిలోమీటర్ల నాలుగంచెల నూతన రైలు మార్గాన్ని నిర్మించేందుకు తుది స్థల సర్వే పనులను చేపట్టేందుకు వీలుగా రూ.02 కోట్ల, 22 లక్షల, 78వేల, 307లను మంజూరుచేసింది. అలాగే అనంతపురం జిల్లాలోని రాయదుర్గం-కర్ణాటకలోని స్వామి హాళ్లిల మధ్య కొత్తగా నిర్మించినున్న 52 కిలోమీటర్ల నూతన రైలు మార్గం తుది స్థల సర్వే నిర్వహణకై అదనంగా మరో రూ.05 కోట్ల, 94 లక్షల, 52 వేల, 402 రూపాయలను కలిపి మొత్తం ఈ రెండు సెక్షన్లలో నిర్మించనున్న మొత్తం 117 కిలోమీటర్ల నూతన రైలు మార్గాల తుది స్థల సర్వే పనులకై రూ.08 కోట్ల 17 లక్షల, 30వేల, 709 రూపాయలను రైల్వే శాఖ మంజూరు చేసింది.

## వెంకన్నను దర్శించుకున్న విద్యేశతీర్థ శ్రీపాదులు



**తిరుమల, డిసెంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం ఉడిపి భండారికేరి మఠాధిపతి హెచ్‌హెచ్ విద్యేశతీర్థ శ్రీపాదులు శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న విద్యేశతీర్థ శ్రీపాదులు స్వామికి మహద్వారం వద్ద టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ పేష్కార్ శ్రీహరి, విజిఒ బాలిరెడ్డి స్వాగతం పలికి స్వామివారిదర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## శ్రీకాళహస్తి ఏడుగంగమ్మల జాతరకు సన్నాహాలు

### ఓ వైపు వర్షం, మరో వైపు ఏర్పాట్లు



**శ్రీకాళహస్తి, డిసెంబరు 11 ప్రభాతవార్త:** ఓ వైపు మాండూస్ తుఫానుతో ఎడతెరపి లేని వర్షాలు. మరో వైపు ఎముకలు కొరికే చలి జనాన్ని అతలాకుతలం చేస్తుంది, అయితే పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు నిర్వాహకులు సిద్ధం చేస్తున్నారు. ఓ వైపు ఆదివారం ఉదదయం నుంచి చెదురుమదురు వర్షాలు కురుస్తున్నా ఖాతరు చేయక నిర్వాహకులు గంగమ్మల స్థావరాల వద్ద పందిళ్ల ఏర్పాట్లు తలమునకలై ఉన్నారు.ఈ ఏడాది జాతరలో దేవస్థానం కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే నాలుగుమాడవీధులు,ముత్యాలమ్మగుడి వీధుల్లోవిద్యుత్ తోరణాలు ముస్తాబు చేసారు. ఆదివారం రాత్రి చాటింపుతో జాతరకు శ్రీకారం చుట్టారు. అయితే ఆదివారం సాయంత్రం నుంచి వర్షం పట్టుకుంది.

**మంచుకాలం జాతర:**

చలికాలం పుణ్యక్షేత్రంలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు యుద్ధ ప్రాతిపదికపై సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రతి ఏడాది జాతరకు వర్షం పడుతుందనే నమ్మకం జనాల్లో ఉండేది.ఈ నెల 13,14 తేదుల్లో జరిగే చాటింపు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.పందిళ్ల ఏర్పాటులో నిర్వాహకులు తలమునలకై ఉన్నారు.ఆధ్యాత్మిక క్షేత్రంగా దక్షిణకైలాసంగా భాసిల్లుతున్న శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతర అత్యంత వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి.

ఈనెల 13,14వ తేదీల్లో ఏడుగంగమ్మల జాతర అంగరంగ వైభంగా జరుగుతుంది. రాష్ట్రంలోనే శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహించే ఏడుగంగమ్మల జాతర అత్యంత ప్రసిద్ది చెందింది. ఎక్కడైనా జాతరలు వేసవికాలంలో నిర్వహించడం ఆనవాయితీ. అయితే శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతరకు శీతాకాలంలో డిసెంబరు మొదటి, లేదా రెండోవారంలో నిర్వహించడం ప్రత్యేకత. అంతేకాక జాతర అంటే మూలస్థానంలో అమ్మవారిని కొలువుదీర్చి పూజలు నిర్వహించి సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుంది.

అయితే గంగా జటాధరుడు కొలువుదీరిన దక్షిణకైలాసంలో గంగమ్మతల్లి ఏడు రూపాలుగా భక్తులకు దర్శనమిస్తూ ఏడు ప్రాంతాల్లో కొలువుదీరి భక్తజన కొంగుబంగారంగా భాసిల్లుతూ కోరిన కోర్కెలుతీర్చే అమ్మవారిగా విశ్వరూపిణిగా దర్శనమివ్వడం ఈ ఏడుగంగమ్మల జాతర ప్రత్యేకత. ఏడు గంగమ్మల జాతరకు ఆయా జాతర కమిటీలు ఏర్పడి పోటాపోటీగా గంగమ్మలను అలంకరించేందుకు చర్యలుతీసుకుంటున్నారు.

ఈనేపథ్యంలో ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ ప్రాంతాల్లో గంగమ్మ కొలువుదీరే మూలస్థానాలందు ప్రత్యేకంగా చలువపందిళ్ళు వేసి విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబు చేస్తున్నారు. అలాగే అమ్మవారు కొలువుదీరిన ఏడుగంగమ్మల ఆలయాన్ని ఇప్పటికే సర్వాంగ సుందరంగా రంగులతో తీర్చిదిద్ది ఆకర్షణీయంగా విద్యుత్ దీపాలతో వెలుగులు నింపారు. చలువపందిళ్ళు వేసి భక్తులకోసం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నారు. అలాగే ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో తమ తమ గంగమ్మలను ప్రత్యేకంగా విభిన్నంగా ఉండేలా భక్తులను ఆకట్టుకునేలా చేసేందుకు అమ్మవారి వాహనాలను రూపుదిద్దుతున్నారు. ఏర్పాట్లతో శ్రీకాళహస్తి పట్టణంలో జాతర సంబరాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఏడు గంగమ్మల ఆలయంలో ప్రత్యేక అలంకారాలు నిర్వహించారు.ఏడు స్థావరాల్లోని గంగమ్మలకు చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు.

## రాష్ట్ర భవిష్యత్తును దెబ్బతీసే దిశలో ప్రభుత్వ విధానాలు: కెవిపి రామచంద్రరావు



**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర బంగారు భవిష్యత్తును దెబ్బతీసే దిశలో ప్రభుత్వ విధానాలున్నాయని కాంగ్రెస్‌నేత,దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి అత్యంత సన్నిహితుడు కెవిపి రామచంద్రరావు ఆరోపించారు. రాష్ట్రంలో పరిపాలనా తీరును గమనిస్తుంటే తీవ్ర ఆవేదన కలుగుతుందన్నారు.ఆదివారం విజయవాడ నిర్వహించిన ఏపీ కాంగ్రెస్ సమన్వయ, రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో అనుసరిస్తున్న విధానాలు సరిగ్గా లేవన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం, సవరిం చిన అంచనాలకు అనుగుణంగా నిధుల విడుదల, విభజన హామీల అమలు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోర్టులు, స్టీల్ ప్లాంట్ నిర్మాణం తదితర అంశాల్లో సీఎం జగన్ పూర్తి మెతక వైఖరిని అవలంభిస్తున్నారన్నారు.ఈ హక్కుల సాధనలో జగన్ కేంద్రాన్ని నిలదీయక పోవడం, ఒక్క మాట మాట్లాడక పోవడం దారుణమన్నారు. రాష్ట్ర విభజన అనంతరం పరిస్థితులు రాష్ట్రంలో కాంగ్రెస్ నష్టం జరిగిన మాట నిజమేనన్నారు. అయితే పార్టీ క్రమంగా పుంజుకుంటుందన్నారు. రాష్ట్ర విభజన సందర్భంలో ఇచ్చిన హామీలకు తమ పార్టీ కట్టుబడి ఉందన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తొలి రోజే ఏపీ ప్రత్యేక హోదాపై సంతకం పెడతామని రాహుల్ గాంధీ ప్రకటించిన విషయాన్ని కెవిపి గుర్తు చేసారు.తాను కాంగ్రెస్ వాదనన్నారు.తనకు దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాజకీయ భవిష్యత్తును ఇచ్చిందని చెప్పారు.అధిష్టానం దిక్కరించ కూడదని, విమర్శించ కూడదని 1996లోనే తాను రాజశేఖరరెడ్డి ఒట్టు పెట్టుకున్నామన్నారు.తమ అడుగులు అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా పడ్డాయన్నారు.ప్రజా సంక్షేమానికి సిఎం జగన్ పూర్తి ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.సిఎం జగన్ తన విధానాలను మార్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ,పార్టీ నేతలు నరహరశెట్టి నరసింహారావు, రాజీవ్ రతన్ తదితరులు పాల్గొన్నారు.గతంలో కాంగ్రెస్ క్రియాశీలకంగా పనిచేసి తరువాత వైకాంగ్రెస్‌లో చేరిన మహిళా నేత ఖురీషేదా వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ చొరవతో తిరిగికాంగ్రెస్‌లో చేరారు.

వార్త

ఎంతగా ప్రచారం చేసినా
అధర్మం ధర్మం కాదు.
-మహాత్మాగాంధీ

# మాతృభూమిపై ఏదీ మమకారం?

ప్రపంచదేశాల్లో ఎక్కడ చూసినా మన భారతీయులు ఉంటారన్నది నిర్వివాదాంశం. ఎక్కువశాతం వీరిలో అమెరికా, ఫ్రాన్స్,బ్రిటన్, కెనడా, జర్మనీ వంటి దేశాల్లో మరీ ఎక్కువ ఉంటున్నారు. ఉన్నత విద్యలకోసం కొందరైతే, ఉన్నతవిద్యలతోపాటు ఆర్థికవనరులు మెండుగా లభించే ఉన్నత కొలువులకోసం మరికొందరు తమ మేధాసంపత్తిని తమతోపాటే విదేశాలకు వలస తీసుకెళుతున్నారు. భారత్‌లోని ప్రతి రాష్ట్రంనుంచి విదేశాల్లో ఏదో ఒక మూల స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటూ అక్కడే ఉండిపోతున్నారు.రానురాను మాతృభూమిపై ఉన్న అభిమానం, ప్రేమ సన్నగిల్లుతున్నాయన్నది అర్థం అవుతోంది. విదేశాలకు వెళ్లిన వారిలో కేవలం పదిశాతం మందిమాత్రమే మాతృభూమిపైనా, స్వగ్రామంపైనా శ్రద్ధచూపిస్తూ గ్రామ అభివృద్ధి, సామాజిక వికాసంలో పాలుపంచుకుంటున్నారు. కేంద్రవిదేశాంగశాఖ గణాంకాలను చూస్తుంటే వీసా కార్యాలయాలు ఈతరహా దరఖాస్తులతోనే అత్యంత రద్దీగా కనిపిస్తున్నాయి. వీటిలో అమెరికాకువెళ్లేవారి సంఖ్యే ఎక్కుగా ఉంటున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు. విదేశాలకు వెళ్లినవారు అక్కడే శాశ్వత నివాసాలను ఏర్పాటుచేసుకుని ఆయా దేశాలపౌరసత్వం పొందుతున్నారు. ఈ క్రమంలో తమ మాతృదేశం పౌరసత్వాన్ని వదులుకుంటున్న భారతీయుల సంఖ్య గణనీయంగా పెరుగుతూపోతోంది. గడచిన ఐదేళ్లలో లక్షలమంది ప్రవాసభారతీయులు తమ స్వదేశీ పౌరసత్వాన్ని వదులుకున్నట్లు సాక్షాత్తు విదేశాంగ శాఖమంత్రి లోక్‌సభలోప్రకటించారంటే మాతృభూమిపై ఉన్న ప్రేమ ఎంతమేర ఉందో అవగతం అవుతోంది. గడచిన ఐదేళ్లలో 1.83 లక్షలమంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారు. గత అక్టోబరు నెలాఖరు వరకూ చూస్తే మొత్తం 1.84లక్షలమంది తమ భారతీయ పౌరసత్వాన్ని వదులుకున్నారు. అదే ఐదేళ్లక్రితంచూస్తే 1.31 లక్షలమంది ఉన్నారు. 2017లో చూస్తే 1.42 లక్షలమంది ఉంటే 2018లో 1.33లక్షలు,తర్వాత ఏడాది 1.35 లక్షలుచొప్పున పౌరసత్వం వదులుకుంటున్న విదేశీ భారతీయులసంఖ్య పెరుగుతూపోతోంది. ఇక 2020లో 1.44 లక్షలు, తర్వాత 1.63 లక్షలు మాతృభూమి పౌరసత్వాన్ని త్యజిస్తే ఈ ఏడాది అక్టోబరునాటికి ఆసంఖ్య కాస్తా 1.84 లక్షలకు పెరిగిపోయింది. భారత్‌లోనే పుట్టి, భారత్‌లోనే పెరిగి, భారతీయ మూలాలతో ఉన్నత విద్యను అభ్యసించి విదేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడిపోవాలన్న ఆకాంక్ష రానురాను భారతీయ విద్యావంతుల్లో పెరుగుతున్నదనడానికి ఈ గణాంకాలు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తున్నాయి. వాస్తవానికి భారత్‌లోనే లక్షలు వేతనాలు కురిపించే కార్పొరేట్ కంపెనీలు కూడాఅత్యధికంగా ఉన్నాయి. వీటన్నింటికంటే విదేశాల్లో చదువుకుంటూ అక్కడే ఉద్యోగం చేస్తూ అక్కడే స్థిరనివాసం ఏర్పాటుచేసుకుని చుట్టంచూపుగా భారత్‌కు వచ్చి స్వగ్రామంలోని కుటుంబీకులను కేవలం పలకరించి వెళ్లిపోవడం నేటితరం భారతీయుల్లో ఎక్కువ కనిపిస్తోంది. ఇతరదేశాల నుంచి వచ్చి భారత సంస్కృతి సాంప్రదాయాలపట్ల గౌరవభావాలున్న విదేశీపౌరులు ఇక్కడ స్థిరపడేందుకు యోచనచేస్తుంటే మన భారతీయ యువతరం మాత్రంవిదేశాల్లో రెండు చేతులా ఆర్జించి అక్కడే బిలియనీర్లుగా ఎదిగిపోవాలన్న ఆకాంక్ష క్రమేపీ బలపడుతోంది. ఎదుగుదల అనేది సమర్థనీయమే.ఆర్థికవృద్ధి,స్వయంసమృద్ధి అనేది తప్పనిసరిగా అందరు తల్లితండ్రులు కోరుకోవాల్సిందే. బిడ్డలభవిష్యత్తు ప్రకాశి స్తుంటే ఏ తల్లితండ్రులకైనా అంతకంటే ఆనందం మరోటి ఉండదు.కానీ పూర్తిగా భారతీయ పౌరసత్వాన్నే త్యజించి విదేశీ పౌరసత్వంతోనే కొనసాగుతామనుకోవడం స్వదేశంపై ఉన్న ప్రేమాభిమానాలను చంపుకోవడమే. ప్రపంచంలో భారతీయులు అత్యధికంగా నివసించే నాలుగైదు దేశాలతోపాటు ఇపుడు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బెల్జియం,ఇతర అభివృద్ధిచెందిన యూరో పియన్‌దేశాలకు భారతీయ యువత పరుగులు పెడుతోంది. వీటిలో కొన్ని దేశాలయితే తమ మాతృభాషను విధిగా నేర్చుకుంటేనే అనుమతిస్తున్నాయి.అలాంటివాటిలో జర్మనీ ముందువరుసలో ఉంది. కొన్ని దేశాలు తమతమ ఆర్థిక పరిపుష్టిని మెరుగుపరుచుకునేందుకు విదేశాంగ విధానాలనుసవరించి మరీవీసాలు మంజూరు చేస్తున్నాయి.విద్యార్థులు, వ్యాపారులు,వృత్తినిపుణులు ఇలా ఏ రంగానికి చెందినవారికైనా రెడ్‌కార్పెట్ పరుస్తున్నాయి. ఇలాంటి దేశాలవైపు ఇపుడు భారతీయ యువత పరుగులుతీస్తోంది.అలాగే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం దినదినాభివృద్ధిచెందుతుండటంతో వృత్తి నిపుణులను విదేశీ బహుళజాతి కంపెనీలు పేరుపేరునా ఆహ్వానిస్తున్నాయి.వీటిలో అమెరికా,జర్మనీ,బ్రిటన్,ఫ్రాన్స్, కెనడా వంటిదేశాలు ముందువరుసలో ఉన్నాయి. కరెన్సీ మారకం విలువల్లో మన రూపాయి తక్కువగా ఉండటం, ఆయా దేశాల కరెన్సీలు ఎక్కువ విలువలు చూపించడంతో ముందు ఆర్థిక పరిపుష్టికోసమే భారతీయ యువత విదేశాలవైపు ఎక్కువ ఆకర్షితులవుతున్నారు.తమ సంపాదనతో కుటుంబాన్ని ఆర్థిక ప్రగతివైపు మళ్లించడం కూడా మంచిదే. ఇలా విదేశాలకువెళ్లే వారిలో గల్ఫ్‌దేశాలకు ఎక్కువ వెళుతున్నారు. కువైట్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్‌ఎమిరేట్స్,ఖతార్ దేశాల్లో ఉపాధి పొందుతున్న భారతీయులు మిలియన్లకొద్దీ ఉన్న మాట నిజమే. దినసరి కార్మికుల నుంచి ఉన్నతస్థాయి కొలువులవరకూ వెళ్లి పదోపరకో వెనకేసుకుని వస్తున్నారు. దీనివల్ల భారతీయ బ్యాంకులకు విదేశీ జమలు కూడా పెరుగుతున్నాయి. అయితే సంపాదనపరంగా భారత్‌కంటే మెరుగ్గా ఉందని భావిస్తున్న నేటితరం తిరిగిరావడానికి ఆసక్తి చూపించడంలేదు. ఇలాంటి వారిపట్ల పౌరసత్వాన్ని వదులుకోకూడదన్న నిర్బంధ నిబంధన ఉంటే తప్ప మాతృభూమిని విస్మరించకూడదన్న భావన మన విదేశీ భారతీయుల్లో కనిపించదన్నది నగ్నసత్యం.



తప్పనిసరి లేదా లాభదాయకమైతే తప్ప ప్రభుత్వాలు తమ వాగ్దానాలు నిలబెట్టుకోవు.

నెపోలియన్



ప్రజలు మంచి పనులు చేయడానికి సులభంగానూ, చెడు పనులు చేయడానికి క్లిష్టంగానూ ఉండేదే మంచి ప్రభుత్వం.

గ్లాడ్‌స్టన్

## ప్రజావాక్కు



### ఆలోచనలో మరింత స్పష్టత రావాలి!

జనసేన అధినేత పవన్ కల్యాన్ ఇప్పటికి విఫల నేత ఎప్పటికీ కాదు అని తన రాజకీయ పయనంపై విశ్లేషించారు. వారు పూర్తికాలం రాజకీయాలకు పరిమితమయ్యే పరిస్థితి లేనప్పుడు ప్రస్తుతానికి పార్టీని బలోపేతం చేయడంపైనే దృష్టి సారించాలి.అలాగే ఆయనపార్టీని ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం చేస్తారా? లేక తెలంగాణలోకూడా క్రియాశీలం చేస్తారా?స్పష్టత రావాలి? ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే ప్రస్తుతం అధికార పార్టీని ఓడించాలనే పట్టుదలతో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండాలంటే ఆయన ఇతర పార్టీలతో పొత్తులకు వెళ్లక తప్పదు. దీనిపై పవన్ కల్యాణ్ స్పష్టత నివ్వాలి. ఎన్నికలకు సమయం దగ్గరపడుతుంది. బిజెపితో మిత్రపక్షంగా ఉన్నా ఏ అంశంపైనా కలిసి పనిచేస్తున్న దాఖలాలు లేవు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వేళపాళ లేని నీటి సరఫరా

నేడు పట్టణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మున్సిపల్ అధికారులు తాగునీటిని ప్రజలు నిద్రించేవేళల్లో ఇస్తున్నారు. ఉదాహరణకు గుంటూరు బ్రాడీపేట వంటి ప్రాంతాల్లో అర్ధరాత్రి 1.30 నుండి తెల్లవారుజామున 4.30 వరకు ఇస్తున్నారు. అర్ధరాత్రి మద్దెల దరువు అన్న సామెత వలె ఆ సమయాల్లో నిత్యం మేల్కొని ఉండటం కూడా అసాధ్యం కనుక వాడకందారులు, ఆ అర్ధరాత్రి మోటార్ స్విచ్ వేసి పడుకుంటే ఇటు చెంపదెబ్బ అటు గోడదెబ్బ అన్నట్లు ట్యాంకులు నిండి నీరు వృధాగా పోవటమేగాక అనవసర విద్యుత్ వినియోగం, కాలుష్యాలు కూడా పెరిగిపోతున్నాయి. కనుక ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్న ఈ అర్ధరాత్రి సమయాలను మార్చి ఉదయం, సాయంత్రం వేళల్లో నీటిని సరఫరా చేసే ఏర్పాట్లు చేయాలి.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### తూకాలలో మోసాలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించేషాపులలో తూకంలలో భారీ మోసాలు జరుగుతున్నాయి. దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు.ఒక కిలో కూరగాయలు కొన్న ఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారు పెట్టే తూకం బాట్లు కిలో ఉండడం లేదు. ఎల్రక్టానిక్ కాంటాలో కూడా మోసం చేయడం జరుగుతుంది.ఇకనయినా తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి నిఘా వేసి పట్టుకుని కేసులు నమోదు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### మహిళలకు ఏదీ రక్షణ?

మహబూబ్ నగర్‌జిల్లాలో గిరిజన బాలికపై జరిగిన గ్యాంగ్‌రేప్ సంఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. గత కొన్ని రోజులుగా మైనర్ బాలికలు, విద్యార్థినిలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు,ఆందోళన కలిగిస్తున్నాయి. మహిళలతోపాటు బాలికలకు కూడా రాష్ట్రంలో రక్షణ లేకుండాపోయింది. గత కొన్ని రోజులుగా స్త్రీలపై దాడులు, నేరాలు పెరిగాయని జాతీయ నేర గణాంకాలు కూడా వెల్లడించాయి. పాఠశాలల్లో విద్యార్థినిలపై ఉపాధ్యాయులు, ఇళ్లల్లో దగ్గరి బంధువులే నైతిక విలువలు, వావివరుసలు లేకుండా మైనర్లపై అసభ్యకరంగా ప్రవర్తించడం, అత్యాచారాలకు ప్రయత్నించడం లాంటి సంఘటనలు నిత్య కృత్యమయ్యాయి.ఇప్పటికైనా స్త్రీలు,బాలికలపై జరిగే దాడులు, అత్యాచారాలపై పోలీసులు కఠినంగా వ్యవహరించి కేసులు నమోదు చేసి నిందితులకు జైలు శిక్షపడేలా చేస్తేనే భవిష్యత్తులో వారిపై నేరాలు తగ్గుతాయి.

-పసునూరి శ్రీనివాస్, జగిత్యాలజిల్లా

### పేదల బియ్యం దళారుల పాలు

పేదలు కడుపు నిండా తినాలనే ఉద్దేశంతో రూపాయికే కిలో చొప్పున ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం రాష్ట్రంలో నిర్విఘ్నంగా పక్కదారి పడుతున్నది. పేదవాడి ముంగిట చేరి వారి ఆకలిని తీర్చాల్సిన పిడిఎస్ బియ్యం అక్రమరవాణా జోరుగాసాగుతున్నది.ప్రతినెలా రేషన్‌షాపులద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని స్థానిక కిరాణా షాపుల వారు, ఇతర చిరువర్తకులు లబ్ధిదారుల నుంచి చౌకగా కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు విక్రయిస్తున్నారు.కొందరు రేషన్ డీలర్లే లబ్ధిదారుల నుంచి బియ్యం తీసుకొని ఇతరప్రాంతాలకు తరలిస్తున్నారన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.రేషన్‌బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తున్నప్పటికీ ఈ ప్రక్రియను పూర్తిగా అరికట్టలేకపోతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అసత్యాలకు హద్దుండాలి!

నాకు పత్రికలు లేవు, టి.వి ఛానెళ్లు లేవు అని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ జి.వోలతో, క్విడ్‌పో లావాదేవీలతో వివిధ ఛానెళ్లలో పెట్టుబడులు పొందడంద్వారా నేరానికిపాల్పడినట్లు ఆయన మీద కేంద్ర నేర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టోరేట్ నమోదుచేసిన కేసులుదశాబ్దకాలంపైబడివిచారణలో ఉన్నాయి. ప్రస్తుతం ఆ అభియోగాల మొదటి ముద్దాయిగా ఆయన బెయిల్‌పై ఉన్నారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తడిసి మోపెడవుతున్న వైద్యభారం

*ప్రజలకు ఆరోగ్యం అందించే రాజ్యాంగం కల్పించిన హక్కు ఎండమావిగానే మారిపోతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా మహానగరాల్లో, పట్టణ కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, వైద్యకళాశాలల నిర్మాణం చేయడం అభినందనీయమే.కాని ఆదేస్థాయిలో గ్రామీణ, మండల, డివిజన్, జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ వైద్యాన్ని సకల సౌకర్యాలతో మెరుగుపరుస్తూ ప్రైవేట్‌రంగంలోని దోపిడీని కట్టడి చేసి రాజ్యాంగ స్ఫూర్తితో మానవీయ కోణంలో ప్రజల వైద్య ఆరోగ్యహక్కును పరిరక్షించాల్సిన తక్షణఅవసరాన్ని అమలు చేయాలి.ఇది పాలకుల ప్రాథమిక ప్రాధాన్యతగా భావించి వైద్య భారాన్ని తగ్గించి, నాణ్యమైన వైద్యాన్ని అందించాలి.*



మేకిరి దామోదర్

మనిషి అనారోగ్యంపాలైతే స్వస్థత చేకూర్చే వైద్య చికిత్సలో వైద్యుల, ఔషధాల, ఆస్పత్రుల, ల్యాబ్‌ల పాత్ర ప్రాధాన్యం చాలా విలువైంది. అందుకే వైద్యులను కనిపించే దైవంగా గౌరవించడం జరుగుతున్నది. ఇలాంటి వైద్యరంగంలోని తాజా స్థితిగతులను పరిశీలిస్తే వైద్యులు, ఔషధాలు, ఆస్పత్రులు, ల్యాబ్‌ల ధ్యేయం ధనార్జనే కావడం, ప్రభుత్వాల పర్యవేక్షణలేమి మూలంగా ప్రజలు దాచుకున్న సొమ్ము ఆస్పత్రుల పాలవుతుంది. నిబంధనలు పాటించని ల్యాబ్‌లు, గాడి తప్పిన వైద్యం, నకిలీ వైద్యులు, ఔషధాల కల్తీతో ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని ఈ మధ్య జరిగిన తనిఖీల్లో తేలింది. దేశంలో రాష్ట్రంలో ఏ మూల చూసినా నిబంధనలను తుంగలో తొక్కుతూ ప్రజారోగ్యానికి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నారు. ఆరోగ్యం పౌరుల ప్రాథమిక హక్కు అని రాసుకున్న భారత రాజ్యాంగ మౌలికస్ఫూర్తిని పరిరక్షించాల్సిన ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల ప్రజల ప్రాణాలు కాపాడవలసిన ఈ వ్యవస్థల చుట్టూ చీకటి కోణాలు కమ్ముకొని ఈ స్థితి దాపురించింది. ఇటీవలే గాంబియాలో 60మందికి పైగా పిల్లల మరణాలకు భారతదేశం నుంచి దిగుమతి చేసుకున్న దగ్గు మందులే కారణమన్న ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకటన, నకిలీ ఔషధాల వ్యాపారంతో అంతర్జాతీయంగా మనదేశం అప్రతిష్ట మూటకట్టుకుంది. అలాగే మన దేశంలో అల్లోపతి వైద్యుల్లో 57 శాతం వైద్యపరమైన అర్హతలు లేని వారేనని గణాంకాలు చాటుతున్నాయి. ఇలా ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో దోపిడీ, నకిలీ వైద్యులు, కల్తీ ఔషధాలు, అనుమతులులేని రోగనిర్ధారణ కేంద్రాల నిర్వహణలో ప్రజలు చెమటోడ్చి, కాయకష్టం చేసి దాచుకున్న సొమ్ము అంతా మనదేశంలోని ఆస్పత్రుల పాలు చేయాల్సి వస్తుంది. అదీ సరిపోకపోవడంతో అప్పులు చేసి కూడా వైద్య బిల్లులు కట్టాల్సి వస్తుంది. అంతేకాకుండా దేశవ్యాప్తంగా కేన్సర్ వైద్యానికి ఖర్చు అధికంగా అవుతుంది. ఒకసారి అనారోగ్యం బారినపడితే ఆస్పత్రుల ఖర్చు తడిసి మోపెడవుతుంది. తాజాగా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ విడుదల చేసిన జాతీయ ఆరోగ్య ముఖచిత్రం 2021ఈ అంశాలను వెల్లడించింది. ఇలా దేశంలోని అన్నిరాష్ట్రాల్లో జాతీయ స్థాయి వైద్య ఖర్చుల వివరాలు పేర్కొంది. తెలంగాణలో సగటున 77.7 శాతం ప్రజలు దాచుకున్న డబ్బులు వైద్యఖర్చులకు పెట్టాల్సి వస్తుంది. అదీచాలక అప్పులు కూడా చేయాల్సి వస్తుంది. ఇది ఇలావుంటే రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి ఆరోగ్య బీమా వర్తించకుండా 29 శాతం మంది దాకా ఉన్నారని, పట్టణాల్లో 50.3 శాతం మంది ఉన్నారని జాతీయ ఆరోగ్య ముఖచిత్ర గణాంకాల్లో తేలింది. ఆ మేరకు వైద్య చికిత్సల కోసం ఆస్పత్రుల్లో చేరితే ఒకరికి సగటున ఏడాదికి అదనంగా ఖర్చు ఇలా ఉంటుంది. తెలంగాణలోని ప్రభుత్వ వైద్యంలో రూ.6864 కాగా ప్రైవేట్‌లో రూ.26,461 అలాగే దేశవ్యాప్తంగా ప్రభుత్వ వైద్యంలో రూ.4,408 కాగా, ప్రైవేట్ వైద్యంలో రూ.22,031 అవుతున్నాయని తెలుస్తుంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నకిలీ వైద్యులు, కల్తీ ఔషధాలు, నిబంధనలు పాటించని ఆస్పత్రులు,ల్యాబ్‌లను తనిఖీలు పెంచి కట్టడి చేయాల్సి ఉంది. వెనువెంటనే ప్రజారోగ్యాన్ని పరిరక్షించడం వైద్యవ్యవస్థల్లోని అన్నిరంగాల్లో దోపిడీని నియంత్రించడం ప్రభుత్వాలు తక్షణ బాధ్యతగా భావించాలి. రాష్ట్రంలోని



ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో నిబంధనల ఉల్లంఘన, అనుమతులు లేకున్నా చికిత్సలు చేస్తున్న తీరుపై ప్రజల ఫిర్యాదుకు స్పందించిన మన రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖచే చేయించిన తనిఖీల్లో ప్రైవేట్ ఆస్పత్రుల్లో 37శాతం నిబంధనల ఉల్లంఘన, అనుమతులు లేని చికిత్సలు చేస్తున్నట్లు తేలింది. వీటిలో హైదరాబాద్‌లో అత్యధికంగా నమోదు కాగా, ఆ తర్వాత స్థానాల్లో కరీంనగర్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి, భద్రాది కొత్తగూడెం ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ప్రభుత్వ వైద్యాధికారుల లోపాయికారి సహకారం వీరికి కొనసాగుతున్నట్లు తేలింది.అంతేకాకుండా ముడుపులు ఇస్తే తనిఖీల తర్వాత అంతా యధాతథస్థితి కొనసాగిస్తున్నారని తెలుస్తుంది. ఇది ఇలావుంటే ఈ తనిఖీల్లో భాగంగా అనుమతులు లేకుండానే రోగనిర్ధారణ కేంద్రాలు, ల్యాబ్‌లు నిర్వహిస్తున్నట్లు తేలింది. వైద్యుని సూచనల మేరకు లేబొరేటరీలలో రక్త, మూత్ర తదితర పరీక్షలు చేయించుకోవాలి. అలా జరగడం లేదు. కనీస జాగ్రత్తలు పాటించకుండానే నమూనాలు సేకరిస్తున్నాయి. అధికశాతం ల్యాబ్‌ల్లో పరీక్షించేది సాంకేతిక సహాయకులే అని తెలుస్తోంది. నిపుణులైన వైద్యులే పరీక్షించి తుది ఫలితాలు ఇవ్వాలి. అలా కాకుండా స్పెషలిస్ట్ వైద్యుల సంతకాలు సాంకేతిక సహాయకులే చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల నుంచి డివిజన్ కేంద్రాలు, మండల కేంద్రాల్లో నిబంధనలను అన్ని అంశాల్లో తుంగలో తొక్కేశారని వైద్యఆరోగ్యశాఖ తనిఖీల్లో విస్తుపోయే వాస్తవాలు బయటపడ్డాయి. ల్యాబ్‌లలో వ్యాధి నిర్ధారణ అంత ఆషామాషి అంశం కాదు. మల, మూత్ర, రక్త తదితర పరీక్షలను నిర్వహించడంలో ప్రధానంగా స్పెషలిస్ట్ వైద్యనిపుణులు సేవలు అందించాల్సి ఉంటుంది. పాథాలజీ, బయోకెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, ఈ ముగ్గురు ఎంబిబిఎస్ అనంతరం మూడేళ్ల పిజి వైద్య విద్యస్పెషలైజేషన్ చేసిన వారు మాత్రమే మెరుగైన ఫలితాలు ఇవ్వగలరు. ల్యాబ్‌లలోనమూనాలు సేకరించడం దగ్గర నుంచి ఫలితాలు వెల్లడించే వరకు క్షణక్షణం రక్తకణాల్లో మార్పులు పరిశీలిస్తారు.మూత్ర నమూనాల్లో ఇన్ఫెక్షన్ కారక బ్యాక్టీరియాలను పరిశీలించి నిర్ధారణ స్పెషలిస్ట్ వైద్యులు మత్రమే సరైన విధంగా ఫలితాలను నిర్ధారించగలరు.కాని ల్యాబ్‌ల్లో సాంకేతిక సహాయకులే వారి సంతకాలు చేస్తున్నారు. ఒక్కోసారి తప్పుడు పరీక్షల వల్ల వైద్యులు తప్పుడు చికిత్సలు అందించడం జరుగుతుంది. కొన్నిసార్లు ప్రాణాలకే ముప్పు కూడా జరగవచ్చు. కాబట్టి నిబంధనల ప్రకారం రక్త, మూత్ర, మల పరీక్షల ఫలితాలను పాథాలజిస్ట్‌గాని, మైక్రోబయాలజిస్ట్ గాని ఇవ్వాలి. కొన్ని ల్యాబ్‌లు అలాంటి నిబంధనలు పాటించడం లేదు. ఇది ఎంత మాత్రం ఉపేక్షించే అంశం కానే కాదు.అంతేకాదు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ఏ వ్యాధి నిర్ధారణ పరీక్షకు ఎంతడబ్బు తీసుకోవాలో పెద్ద అక్షరాలతో బోర్డును అందరికీ కనబడే విధంగా ప్రదర్శించాలి. అలాంటిది ఎక్కడ జరగడం లేదు. సర్కారీ జీతం తీసుకుంటూ సర్కారీ వైద్యం అందించడం నిర్లక్ష్యం చేస్తూ వారి ధ్యాసంతా ప్రైవేట్ ప్రాక్టీస్‌పైనే కొనసాగిస్తున్నారు. సేవాభావం కొరవడింది. అందరూ కాదు వైద్యవ్యవస్థకు ప్రజారోగ్యానికి తూట్లు పొడుస్తూ ప్రైవేట్ సేవలో తరిస్తున్నారు. తక్షణమే దారితప్పిన వైద్యరంగాన్ని కఠినమైన చర్యలతో తనిఖీలు తీవ్రతరం చేసి నకిలీ వైద్యులను, కల్తీ ఔషధాలను, నిబంధనలను పాటించని ఆస్పత్రులను, ల్యాబ్‌లను గాడీలో పెట్టాలి. వైద్యమాఫియాను కట్టడి చేయకపోతే చేరువలోనే సమాజానికి పెను ప్రమాదం పొంచి ఉంది. ప్రజలకు ఆరోగ్యం అందించే రాజ్యాంగం కల్పించిన హక్కు ఎండమావిగానే మారిపోతుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా మహానగరాల్లో, పట్టణ కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు,వైద్యకళాశాలల నిర్మాణం చేయడం అభినందనీయమే.కాని అదేస్థాయిలో గ్రామీణ, మండల, డివిజన్, జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ వైద్యాన్ని సకల సౌకర్యాలతో మెరుగుపరుస్తూ ప్రైవేట్‌రంగంలోని దోపిడీని కట్టడి చేసి రాజ్యాంగ స్ఫూర్తితో మానవీయ కోణంలో ప్రజల వైద్య ఆరోగ్య హక్కును పరిరక్షించాల్సిన తక్షణఅవసరాన్ని అమలు చేయాలి.ఇది పాలకుల ప్రాథమిక ప్రాధాన్యతగా భావించి వైద్య భారాన్ని తగ్గించి, నాణ్యమైన వైద్యాన్ని అందించాలి. ●

# సమస్యల సుడి గుండంలో పాఠశాల విద్య?

ఆళ్ల రాజేందర్‌రెడ్డి

ప్రభుత్వ పాఠశాల విద్యలో అత్యధిక శాతం పాఠశాలలు నెలకొన్న గ్రామీణ విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఇందులో ప్రాథమిక విద్యారంగం పరిస్థితి నానాటికి తీసుకట్టుగా తయారవుతుంది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో గ్రామీణ విద్యార్థులు పోటీపడినిలదొక్కుకోవాలంటే ప్రాథమిక, సెకండరీ పాఠశాలల్లో విద్యలో నాణ్యతపెరగాలి. ఇప్పటికే వేలాది ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులే స్వచ్ఛందంగా ఆంగ్ల మాధ్యమం ప్రారంభించడం జరిగింది. కానీ ప్రభుత్వం అనుమతుల మంజూరీ సమయంలో ఎస్.ఎం.సి సభ్యులనుండి, ఉపాధ్యాయుల నుండి, గ్రామపంచాయతీల నుండి ఎలాంటి అదనపు సౌకర్యాలు అడగమని హామీ తీసుకుని అనుమతులు మంజూరి చేసింది. ఇది శోచనీయం.మరోవైపు ప్రైవేట్ పాఠశాలలు నర్సరీ నుండి ఆంగ్ల మాధ్యమంలో చేర్చుకోవడం వలన ప్రభుత్వ పాఠశాలల మీద తీవ్రమైన ప్రభావం చూపిస్తున్నది. కాబట్టి ప్రభుత్వపాఠశాలల్లో ప్రిప్రైమరీ తరగతులు ప్రారంభించవలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. మరోవైపు చాలాప్రాథమిక పాఠశాలలో ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేయడం వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదు. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల వెనుకబాటుకు అనేక కారణాలున్నాయి. సకాలంలో పాఠ్యపుస్తకాలు రాకపోవడం, విద్యార్థి, ఆర్థిక, కుటుంబ నేపథ్యం, కొన్ని ప్రాంతాల్లో విద్యార్థుల మాతృభాష కూడా అవరోధంగా మారుతున్నది. పాఠశాలలకు సరిపడా నిధులు సకాలంలో కూడా రాకపోవడం మూలంగా పాఠశాలలో అందమైన చిత్రాలు, బోధన ఉపకరణాలు,ఇతర సాధనాల ద్వారా డిజిటల్ విద్య అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధించడంలో ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. విడుదలైన నిధులు అధికభాగం విద్యుత్ బిల్లులచెల్లింపులకే సరిపోతున్నది. ప్రభుత్వ పాఠశాలల విద్యుత్ మీటర్ల కేటగిరిని మార్చి విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. మరోవైపు వివిధ కులవృత్తుల వారికి ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం పేద పిల్లల ప్రభుత్వ పాఠశాలల పట్ల మాత్రం వివక్ష చూపిస్తున్నది.సెకండరీ విద్యలో అధికభాగం పోస్టులు ప్రమోషన్ల ద్వారానే భర్తీ అవుతాయి. గత ఏడేళ్లపైగా పాఠశాల విద్యాశాఖలో పదోన్నతులు నాలుగు ఏళ్లగా బదలీలు లేకపోవడంతో ప్రధానోపాధ్యాయులు, విషయ బోధన ఉపాధ్యాయుల ఖాళీలు ఏర్పడ్డాయి.మరోవైపు ప్రభు త్వం ఇబ్బడిముబ్బడిగా గురుకులాలను పెంచడం మూలంగా ప్రాథమిక పాఠశాలల్లో ఐదోవ తరగతి నుండి, ఉన్నత పాఠశాలల నుండి కూడా విద్యార్థులు గురుకులాలకు వెళ్లడం మూలంగా గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో కొంత ప్రభావం కనిపిస్తోంది. ఇదే సమయంలో గురుకులాలలో కూడా సమస్యలు వెంటాడుతున్నాయి.సొంత భవనాలు లేకపోవడం,కనీసవసతులు లేకపోవడం మూలంగా గురుకుల విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురుకుల పాఠశాలలకు బదులు అంతకంటే తక్కువ బడ్జెట్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు కేటాయించి ఉంటే తక్కువ ఖర్చుతో గురుకుల తరహా సౌకర్యాలు,మెనూ గ్రామీణప్రాంత పాఠశాలలకు కల్పించవచ్చు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల్లోనే 20 లక్షలపైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.గురుకుల పాఠశాలల్లో కేవలం మూడులక్షల విద్యార్థులు మాత్రమే విద్య అభ్యసిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమానికి నిధులకొరత ఏర్పడుతోంది. వీటికి నిధులు సకాలంలో విడుదల చేయాలి.మన ఊరు -మన బడి పథకంకింద ఎంపిక చేసిన బడుల్లో నర్సరీనుండి తరగతులు ప్రారంభించాలి. తరగతికి ఒక టీచర్, ఒక హెడ్మాస్టర్‌ని ఇవ్వాలి. ప్రతి సంవత్సరం విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే విద్యవలంటీర్ల నియామక ప్రక్రియను ముగించి బళ్లు తెరిచే నాటికి వివిలను సిద్ధంగా ఉంచాలి. మధ్యాహ్నభోజన కార్మికుల వేతనాలు మూడువేల రూపాయలకు పెంచాలి. ●

# జి-20 సారథ్యంతో కొత్తశకం ఆరంభం!



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

శక్తిమంతమైన జి-20 దేశాల కూటమికి భారత్ అధికారికంగా సారథ్యం చేపట్టింది. దాంతో ఓ కొత్త శకం ఆరంభమైంది. విశ్వమాన కల్యాణం,సౌహార్దం,సౌశీల్యం, సౌభ్రాతృత్వం కాంక్షించే భారత్ తన కర్తవ్యాలను నిష్ఠతో నిర్వహించగలదన్న కూటమి ఏర్పాటు లక్ష్యాల కనుకూలంగా ప్రజల క్షేమం సంక్షేమం కోసం కృషి చేయాగలదన్న విశ్వాసం సర్వత్రా వ్యక్తం కావడం గొప్పవిషయం. సంక్షుభిత సమయంలో భారత్ ఈ బాధ్యతల్ని చేపట్టింది. ప్రపంచంలో అనేకానేక సమస్యలు, సంఘర్షణలు,ఉద్రిక్తతలు కొనసాగుతున్న సందర్భంలో హుందాగా, ఉన్నత ప్రమాణాలు కాపాడుతూ కదం తొక్కేందుకు సిద్ధమవడం ముదావహం. ప్రపంచ జనాభాలో ఆరవ వంతు భారతదేశంలో ఉన్నారు. ప్రజలే కేంద్రంగా,ప్రజాస్వామ్య పద్ధతిలో రాజ్యాంగబద్ధంగా పాలన కొనసాగిస్తున్న దేశంగా భారత్‌పై అపార గౌరవం, గురి మిగిలిన దేశాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సంగతి ఇటీవల కాలంలో మరింత స్పష్టంగా వ్యక్తమవుతోంది. అగ్రదేశాల నాయకుల మాటలు, కితాబులు ఇందుకు నిదర్శనం. భూగోళంలో వివిధ ప్రదేశాలలో రాజకీయ ఉద్రిక్తతలు, సంక్షోభాలు స్పష్టంగా కనిపిస్తున్న ఈ తరుణంలో భారత్ ఇచ్చిన వసుధైక కుటుంబమమే అన్న నినాదం అయస్కాంతంలా అందర్ని ఇటువైపు తిప్పింది. ఈ ఒక్క పరిణామంతో భారత శక్తియుక్తి ఏమిటో బహిర్గతమైంది. బానిసత్వం, నియంతృత్వం కాదు సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ, సాధికారత, సమున్నత, విలువలకై పరస్పర సహకారం కీలకమన్న భారత్ భావనకు ప్రపంచమిప్పుడు ప్రణమిల్లుతోంది. జి-20 కూటమిలోని అన్ని దేశాలను, వర్గాలను కలుపుకుని సమ్మిళిత అభివృద్ధికి బంగారు బాటలు వేసేందుకు భారత్ సమయాత్తమవుతోంది.అగ్ర దేశాలుగా భావిస్తున్న అమెరికా, చైనాలకన్నా భారత్ వర్తమానంలో అత్యంత వేగంగా అభివృద్ధి సాధిస్తోంది. దీన్ని అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ప్రకటించాయి. ఎన్నో రేటింగ్ సంస్థలు మదింపు వేసి చెప్పాయి. అలా జి-20 కూటమికి సారథ్య బాధ్యతలు స్వీకరించే అర్హతను ప్రపంచ ప్రముఖుల కితాబును ఎవరూ ప్రశ్నించేందుకు అవకాశం లేదు.ఆ ఆత్మవిశ్వాసం,ముందుచూపు దార్శనికత చేతల్లో స్పష్టంగా గోచరమవుతూ ఉంటే అంతర్జాతీయ సమాజం హర్షధ్వానాలు చేస్తోంది. ఇటీవల ఇండోనేషియా రాజధాని బాలిలో ఆ సన్నివేశం కళ్లకు కట్టింది.గతంలో ఎన్నడూ లేనంత విశ్వసనీయత, గౌరవం, నమ్మకం భారత్ పట్ల వ్యక్తమైన విషయం విస్మరించరానిది. ఒకే భూమి,ఒకే కుటుంబం, ఒకే భవిత అన్నభావన నినాదం ప్రపంచ నాయకుల్ని మంత్రముగ్దుల్ని చేస్తోంది. ఈ యుగానికి ఏది అవసరమో దాన్ని అందించే శక్తిసామర్థ్యాలు, సృజనాత్మకత భారత్





వద్ద దండిగా ఉన్నాయన్న సంగతి తోటి దేశాలు విశ్వసిస్తున్నాయి. సహకరించేందుకు ఉపక్రమిస్తున్నాయి. ఇదే కదానేడు కావలసింది! ఇదే కదా అందరు ఆశించేది! అంతర్జాతీయ సమస్యలకు పరిష్కారం చూపే సత్తా భారత్‌కు ఉందని కూడా విశ్వసించడం మరింత గొప్ప విషయం. ఆధిపత్యం, ఆర్థిక పెత్తనం, కుటిల బుద్ధితోగాక స్వచ్ఛమైన మానవీయ కోణం నుంచి ప్రపంచాన్ని వీక్షించి సమస్యల పరిష్కారాలకు మార్గం చూపడం,దాతృత్వ గుణంతో, మానవత్వ లక్షణంతో, ప్రేమ,ఆప్యాయతలతో ఆయా దేశాలను ఆదుకున్న, ఆదుకుంటున్న ఘనమైన చరిత్ర భారత్ సొంతం కావడం వల్ల జి-20 దేశాలే గాక ఇతర దేశాలు సైతం భారతదేశంవైపు ఆశగా చూస్తున్నాయి. వాస్తవానికిదో అపురూప, ఆనందకర సందర్భం. దీన్ని ప్రధాని కోరినట్టు అందరూ ఆస్వాదించాలి. భాగస్వాములు కావాలి. ఇంతకాలం ఏమి కోల్పోయామో గుర్తిస్తున్న అశేష ప్రజానీకానికి సంఘీభావం ప్రకటించాలి. 2023 సంవత్సరం చివరివరకు వివిధదేశాల నాయకులు, ప్రతినిధులు, ప్రముఖులు, నిపుణులు, కళాకారులు, ఎందరెందరో భారతదేశాన్ని సందర్శించనున్నారు. బహుశ మన తెలుగు రాష్ట్రాలలోనూ వారి పర్యటన ఉండవచ్చు. అందుకు సంబంధించిన నేపథ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అన్ని రాజకీయపార్టీలను, పక్షాలను ఇందులో భాగస్వాముల్ని చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. స్వచ్ఛందంగానూ, నిర్మలమైన హృదయాలతో విశ్వమానవ కల్యాణం కోసం చేపట్టిన ఈ పవిత్ర బృహత్ కార్యంలో పాల్గొని ప్రపంచానికి మన మూలాలు ఎక్కడున్నాయో చాటి చెపేందుకిది ఓ సువర్ణావకాశం. ఇంతకు క్రితం ఈ కూటమికి 17 దేశాలు సారథ్యం వహించి ఆర్థిక సుస్థిరత, పన్నుల క్రమబద్ధీకరణ,ఆయా దేశాల రుణభారం తగ్గింపు వంటి కీలక విషయాల్లో విజయం సాధించాయి. వాటి ఫలితాలు అందరూ అనుభవిస్తున్నారు. ఇప్పుడు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాల్సిన చారిత్రక అవసరం కనిపిస్తోంది. అందుకు సమర్థవంతమైన దార్శనికతగల భారత్ సారథ్యం అందించేందుకు సర్వసన్నద్ధమైంది. మన సమస్యల్ని, ఎదురయ్యే సవాళ్లను మనంగాక మరెవరో పరిష్కరించరు. ఆ తెలివిడి, స్పష్టత ఉన్నప్పుడు సహజంగానే వాటిని ఎదుర్కొనే ధైర్యంతోపాటు పరిష్కార పద్ధతులు, మార్గాలు వాటంతట అవే తెరుచుకునే అవకాశాలుంటాయంటారు. ఇప్పుడు భారత్ ఆ ఆశావహ దృక్పథం,దృక్కోణంతోనే ముందుకు కదులుతోంది. ప్రపంచంలోని 85శాతం జిడిపికి,75శాతం సరికొత్త ఉషోదయంతో భూపాలరాగం ఆలపిస్తోంది. నేల, నీరు, నిప్పు,వాయువు, ఆకాశం, ఈ పంచతత్వాలతో సమస్త జీవరాశి అనాదిగా మనుగడ సాగిస్తోంది. వాటి సంరక్షణకై సహృదయంతో ఈ కాలానుగుణంగా పాటుపడాలన్నది ప్రధాని నరేంద్రమోడీ పిలుపు ఇచ్చారు. ఈ తాత్త్విక చింతన వేల సంవత్సరాలుగా మన సంస్కృతిలో అంతర్భాగమై ఉందన్న విషయాన్ని సైతం ఆయన గుర్తుచేశారు. గతం పునాదిగా వర్తమాన ఆలోచనలతో భవిష్యత్‌ను ఉజ్వలంచేసుకోవడమే మానవ కర్తవ్యం. కలహాలకు, యుద్ధాలకు, అంతర్యుద్ధాలకు ఇది తరుణం కాదని ప్రతిఒక్కరు గుర్తించినప్పుడే తదనుగుణంగా వ్యవహరించినప్పుడే ప్రపంచం పరిమళిస్తుంది. ప్రజలు సుఖశాంతులతో విరాజిల్లుతారు.అందులో భాగంగానే జి-20కి శుభాకాంక్షలు పలకడమే గాక నిండు హృదయంతో సహకరించి అందులో పాల్పంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అంటే పొరపాటేం అవదు. ●

12-12Pg7exHMNWJQEFF:Layout 1 12/12/22 11:59 PM Page 1



# ఎన్నికల హామీలను మరిచారా సిఎం గారు?

## నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు: సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు నర్సింగరావు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,డిసెంబరు 11 ప్రభాతవార్త:** అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోపు కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని మరచారా జగన్‌రెడ్డీ అంటూ సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.నర్సింగరావు ప్రశ్నించారు.నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని,ఉద్యోగ,కార్మికులకు అండగా ఎప్పుడూ ఎర్రజెండా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.సిఐటియు తిరుపతి జిల్లా ప్రథమ మహాసభ వేడుకగా ఆదివారం ప్రారంభమయింది. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రామతులసి కళ్యాణమండపం వరకు ఎర్రజెండాలు చేతబట్టి కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ప్రారంభమయిన మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సింగరావు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నది కార్మికులేనని అన్నారు.సర్వసంపదను సృష్టించేది కార్మిక వర్గమేనని,అలాంటి వారి పట్ల నిర్బంధకాండను కొనసాగిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ధ్వజమెత్తారు.లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి సమ్మె చేయకూడదు..సంఘం పెట్టకూడదంటూ



మహాసభ ప్రారంభం సందర్భంగా పతాకావిష్కరణ చేస్తున్న మాజీ అధ్యక్షుడు పి.మోహన్,తదితరులు

కార్మిక వర్గాన్ని అణచివేసేందుకు సకల విధాలా ప్రయత్నించడం దుర్మార్గమన్నారు.నల్లచట్టాలను తీసుకొచ్చి రైతులపై ఆంక్షలు మోపితే ఏం జరిగిందో మరచిపోవద్దని కేంద్రాన్ని హెచ్చరించారు.సరళీకరణ విధానాల పేరుతో ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణ చేస్తోందని మండిపడ్డారు.200 ఏళ్ల చరిత్ర గల రైల్వేను ప్రైవేట్ పరం చేయడం,విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు సిద్ధమవడమే దీనికి నిదర్శనమన్నారు.ప్రభుత్వాలు మారుతున్నా కార్మికుల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.మోడీ అధికారంలోకి రాకముందు గ్యాస్ ధర 400 ఉంటే..దానిని 1200 రూ॥కు పెంచారన్నారు. ఇలాంటి తరుణంలో ఐక్యపోరాటాలు అవసరమని, ఉద్యోగ, కార్మిక,రైతు, యువత, విద్యార్థులు,ప్రజలు, మహిళలు ఆ దిశగా పోరాడాలని పిలుపునిచ్చారు.అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్‌కుమార్ మాట్లాడుతూ 90 శాతం మంది కార్మికులకు నేటికీ పిఎఫ్,ఇఎస్ఐ లాంటి సౌకర్యాలు అందలేదని,అయితే ఇటు ప్రభుత్వం,అటు లేబర్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం కడు శోచనీయమన్నారు. సిఐటియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని చెప్పి మూడున్నరేళ్లు పూర్తయినా సిఎం జగన్ ఇంతవరకు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.టిటిడి చైర్మన్‌గా ఉన్న ఆయన బాబాయి వైవి.సుబ్బారెడ్డి ఇప్పటికి పదిఇసార్లు ఉన్న కార్మికులనందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి,తీరా కార్పొరేషన్‌లో విలీనం చేస్తుండటం దారుణమన్నారు.ఈ మహాసభ సమావేశంలో సిఐటియు నేత కెఎన్ఎన్.ప్రసాద్,జిల్లా కోశాధికారి జి.బాలసుబ్రహ్మణ్యం, అంగేరి పుల్లయ్య,వందవాసి నాగరాజు, ఆర్.లక్ష్మి,టి.సుబ్రహ్మణ్యం,బాలాజి,మునిరాజు, ఆర్. వెంకటేష్, రమేష్, రాజేశ్వరి, జి.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.




జగ్గయ్యపేట పట్టణంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, ప్రజాసమస్యలపై రచ్చబండ ప్రదర్శనలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, పార్టీ నాయకులు

# ముఖ్యమంత్రి గారు ఉద్యోగులకు జీతాలెక్కడ?

## టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, డిసెంబరు 11, ప్రభాతవార్త :** జగన్మోహనరెడ్డి పరిపాలనలో అన్ని చోట్ల లోపాలేనని, కనీసం ఉద్యోగులకు జీతాలు కూడా సక్రమంగా చెల్లించలేని పరిస్థితులకు రాష్ట్రాన్ని దిగజార్చారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విమరి ్శంచారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని డాంగేనగర్‌లో ఆదివారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, ప్రజాసమస్యలపై రచ్చబండ ప్రదర్శనలో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ వైఫల్యాలపై ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వటం చేతకాని పాలకులు, తాము జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నామని ఎవరైనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే వారిని టార్గెట్‌చేస్తూ మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రిటైర్ అయిన వారు పెన్షన్లు రాక కుటుంబ పోషణకు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రం విడిపోయి ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా సరే ఉద్యోగులకు సమయానికి జీతాలు అందించటం జరిగిందన్నారు. ఉదో ్యగులపట్ల నాటి తమ ప్రభుత్వం ఎంతో సానుకూల దృక్పథంతో మెలుగుతూ వారి సంక్షేమానికి పెద్దపీట వేయటం జరిగిందని, పక్క రాష్ట్రాలతోపాటుగా పిఆర్‌సి అమలు చేసిందని వివరించారు. కాగా ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మైనేని రాధాకృష్ణ, సామినేని మనోహర్, పేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, గునుగు భాస్కరరావు, కెఎస్ఎన్ రెడ్డి, ఎం శ్రీనివాసరావు, కీసర నాగిరెడ్డి, షేక్ నాగుల్‌మీరా, వెనిగండ్ల పండు, మేడికొండ రాజబాబు, గుడిసే నాగేశ్వరరావు, దంతాల శ్రీను, బైపి ప్రసాదు, మైక్రోసాఫ్ట్ అస్లాం, జిఎస్‌కె తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ అభివృద్ధిలో ప్రభుత్వం విఫలం

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** దేశంలోనే ఆదాయార్జనలో 9వ స్థానం, అతిపెద్ద నగరాల్లో 3వ స్థానంలో ఉన్న విశాఖనగరం అభివృద్ధి విషయంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి పరచడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారతీయ జనతాపార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ఆరోపించారు. ఆదివారం బీచ్ రోడ్డులోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ కమీషన్ల కక్కుర్తికి రాష్ట్ర ప్రగతి బలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఐటి అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. విశాఖ అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం తీరు తదితర అంశాలపై 30 రోజుల్లో వైజాగ్ చార్జ్‌షీట్ విడుదల చేస్తామని ఆయన ప్రకటించారు. విశాఖ అభివృద్ధే అజెండాగా బీజేపీ ముందుకెల్తుందన్నారు. కొత్త కంపెనీలు రావడం అట్టుంచి ఉన్న కంపెనీలు ప్రభుత్వ తీరుకు భయపడి పారిపోతున్నాయన్నారు. ముఖ్యంగా విశాఖ ఐటి అభివృద్ధికి వీలుగా మౌలిక సదుపాయాలు లేక పోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తోందన్నారు. విశాఖ ఐటి సేజ్‌లో ఉన్న మూడు ఐటి హిల్స్ అభివృద్ధికి దూరంగా ఉన్నాయన్నారు. విశాఖ - నెల్లూరు జిల్లాల మధ్యలగల ప్రాంతంలో సుమారు 5 లక్షల మంది ఐటి ఉద్యోగులు వర్క్ ఎట్ హోం ప్రాతిపదికన పని చేస్తున్నారని, వీరు గాక లక్షల మంది యువత బెంగుళూరు కేంద్రంగా ఐటి కంపెనీల్లో పని చేస్తున్నారని వివరించారు. ఉద్యోగుల సౌకర్యార్థం ఇన్ఫోసిస్ వంటి సంస్థలు విశాఖలో కార్యకలాపాలు నిర్వహించడానికి ముందుకు వచ్చాయి తప్ప రాష్ట్ర

**30 రోజుల్లో.. ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ చార్జిషీట్**

**ఏపీలో ఐటీ అభివృద్ధి సున్నా!**

**విశాఖ నగర పరిధిలో రెండు టోల్ గేట్లు ఎందుకు ?**

ప్రభుత్వ ప్రోత్సాహం మాత్రం కాదన్నారు. ఉన్న కంపెనీలు ఇక్కడ నెలకొన్న ప్రతికూల పరిస్థితుల కారణంగా ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయని విమర్శించారు. రాయలసీమ జిల్లాల్లోని శ్రీ సిటీ ఎలక్ట్రానిక్స్ రంగంలో ఏవిధంగా అభివృద్ధి చెందిందో అంతకంటే విశాఖ ఐటి రంగంలో అభివృద్ధి చెందాల్సి ఉన్నా అందుకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం కరువవడం కారణంగా తిరోగమనంలో ఉందన్నారు. పారిశ్రామిక కంపెనీల్లా ఐటి కంపెనీల నుంచి ముడుపులు రాని కారణంగానే విశాఖలో ఐటి అభివృద్ధికి ప్రభుత్వం మోకాలడ్డుతోందన్నారు. మిలినియం టవర్స్ గత కొన్ని సంవత్సరాల నుంచి ఖాళీగా ఉంచారని ఆరోపించారు. ఐటి టవర్స్‌పై కూడా ప్రభుత్వం కన్నేసి కొన్నింటిని స్వాధీనం చేసుకోవడానికి యత్నించిందని ఆరోపించారు. ఆంధ్రా యూనివర్సిటీలో ఎస్‌డిపిఐ కంపెనీ ఏర్పాటు కోసం గత కొన్ని నెలలుగా సంప్రదింపులు జరుపుతున్నా ప్రభుత్వం నుంచి ఆదిశగా సహకారం లభించడం లేదన్నారు. విశాఖలో ఎస్‌డిపిఐ కార్యకలాపాలు నిర్వహణ కోసం 15వేల గజాలు, లేదా 30 చదరపు అడుగుల భవనాలు అవసరం అన్నారు. ఆర్ఐఎన్ఎల్ కోసం కేంద్ర ప్రభుత్వం 20 కోట్ల నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని అయితే రాష్ట్ర ప్రభుత్వ వాటా రెండు కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడం కారణంగా నిధులు వెనక్కు వెళ్ళిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ నగర పరిధిలో అగనంపూడి, ఆనందపురంల వద్ద జాతీయ రహదారిలో రెండు టోల్ గేట్లు ఉండడం నిబంధనలకు విరుద్ధమని దీనిపై తాను ఎన్‌హెచ్ఐఏ అధికారులతో చర్చలు జరుపుతున్నామన్నారు. విశాఖలో ప్రధాన సమస్యలపై తాను దృష్టి సారించానని ఇప్పటికే తాను పార్లమెంటులో పోర్టు కాలుష్యం, ఈఎస్ఐ ఆస్పత్రి సమస్యలపై ప్రస్తావించానన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై బారతీయ జనతాపార్టీ దృష్టి సారించిందన్నారు. గత నెలలో ప్రధాని విశాఖ పర్యటనతో విశాఖ రైల్వేజోన్ పనులు ప్రారంభమయ్యాయన్నారు. విశాఖ విమానాశ్రయంలో విమానాల రాకపోకలపై నేవీ అధికారులతో వస్తున్న ఇబ్బందులపై త్వరలో నేవీ అడ్మిరల్‌తో చర్చలు జరుపుతానని స్పష్టం చేశారు. విశాఖకు త్వరలో ముఖ్యమైన ప్రాజెక్టులు రానున్నాయని జీవీఎల్ చెప్పారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. విష్ణుకుమార్‌రాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు మేడపాటి రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.



ఆదివారం విశాఖలో మీడియాతో మాట్లాడుతున్న జివిఎల్ నరసింహారావు

# పేదలకు వైద్యం

>>బయోలాజీ, ఫోరోన్సిక్ మెడికల్ విభాగంలో వైదు ్యలకు ఇంటర్వ్యూలు జరుగుతాయి.ఈ నెల 16న జరిగే ఇంటర్వ్యూల్లో అనస్టీషియా, గైనకాలజీ, ఈఎన్‌టి, పాథాలజీ డాక్టర్‌లను ఎంపిక చేస్తారు.19వ తేదిన ఆర్థోఫిడిక్, ఫీడియాట్రిక్స్, ఆప్తాల్మజీ,రేడియాలాజీ డాక్టర్లను ఇంటర్వ్యూలు ద్వారా ఎంపిక చేస్తారు.మొత్తం వాకిన్ ఇంటర్వ్యూ ద్వారా 250 మంది వైద్యులను ఎంపిక చేస్తారు. ఆరోగ్యశ్రీ పరిధిలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీకార్డులను క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నామని సిఎం జగన్ తెలిపారు,అందులో ఆ వ్యక్తికి సంబంధించిన అన్ని రిపోర్టులు ఉంటాయన్నారు. కాబట్టి ఆస్పత్రులు వారి రిపోర్టులను ప్రత్యేకంగా తీసుకోవాల్సిన పనిలేదన్నారు.రాష్ట్రంలో 1.42 కోట్ల కుటుంబాలకు ఈ కార్డులు ఇస్తున్నామన్నారు. నాడు,నేడు పరిధిలో ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటి హెల్త్ సెంటరుల్లో పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు,దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన పథకంగా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున ్న రోగికి,వైద్యులు సూచించినంత కాలం రోజుకు రూ.225 చొప్పున,నెలకు రూ.అయిదువేలు గరిష్టంగా ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారరా ష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసే 16 వైద్యకళాశాలతో కలిపి మొత్ ్తం 27 మెడికల్ కాలేజీల్లోను క్యాన్సర్ నివారణరు రెండేసీ చొప్పున లైనాక్ మిషన్ ఉండే విధంగా ఉండేలా బ్లూప్రింట్ సిద్ధం చేయాలన్నారు.వీటితో పాటుగా పార్వతీపురం మన్యం జిల్లాలో వైద్యకళాశాల ఏర్పాటు చేయాలన్నారుస.ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా కార్యక్రమాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిటికి వైద ్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఆరోగ్యశ్రీ కింద ప్రతి నెలా రూ.270కోట్లు వరకు వ్యయం చేస్తున్నామన్నారు.ఆరోగ్య ఆసరా కింద నెలకు కనీసంగా రూ.37కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో ఆరోగ్యమిత్రలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు,నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో వారికి కేటాయించిన శిబిరాల్లో కచ్చితంగా ఉండి పథకం పరిధిలో నమోదులు సరిగ్గా చేయాలన్నారు.సేవల అందుతున్న తీరు పరిశీలన చేయాలన్నారు. ఆస్పత్రుల్లో జరిగే ఈ ఏ ప్రసవానికైనా తల్లికి రూ.5వేలు ఆరోగ్య ఆసరా కింద ఇస్తామన్నారు. సహజ ప్రసవమైనా,సిజెరియన్నైనా తల్లి సంరక్షణ కోసం ఈ మొత్తం ఇస్తామన్నారు. నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు. దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు.అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు.24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు.అత్యావసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు. వైద్య ఆరోగ్య సేవల విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది కూడా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తే సత్ఫలితాలు సాధించొచ్చన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఆరోగ్యశ్రీ రోగులకు అందుతున్న వైద్యంపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటూండాలన్నారు. పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని చెప్పారు. దీనివల్ల పేద రోగులకు మెరుగైన వైద్యం అందే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు.వైద్యరంగంలో ప్రభుత్వం చేస్తున్న కృషికి ఫలితంగా జాతీయ స్థాయిలో మన రాష్ట్రానికి మూడు అవార్డులు లభించాయని తెలిపారు.విలేజీ క్లినిక్‌లు గ్రామాల్లో ప్రతి రెండు వేల జనభా ఒక్కటి ఏర్పాటు అవుతున్నాయన్నారు.వీటి వలన ప్రతి కుటుంబానికి ఇంటికిదగ్గరలో వైద్యశాలలు అందుబాటులో ఉంటాయన్నారు.విలేజీక్లినిక్‌లో 14 రకాల వైద్యపరీక్షలు,26 వరకు వైద్యసేవలు అందుబాటులో ఉంటాయన్నారు.రాష్ట్రంలోని కర్నూల్‌లో రూ. 125కోట్లతో కర్నూలులో రాష్ట్రస్థాయి క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం పూర్తయిందని తెలిపారు. దీంట్లో తొలిదశలో రూ.53.60కోట్లుతో పరికరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రూ.30కోట్ల వ్యయంతో హైఎండ్ డ్యూయల్ ఎనర్జీయాక్సిలరేటర్‌ను ఏర్పాటు చేసామన్నారు. త్వరలోనే ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

# భవానీ దీక్ష విరమణలకు ప్రత్యేక ఏర్పాట్లు

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం భవానీ దీక్షలను పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆలయ ఇవో దర్బముళ్ల భ్రమరాంబ మాట్లాడుతూ ఈ నెల 15 నుండి 19 వరకు నిర్వహించబడే అమ్మవారి భవానీ దీక్షా విరమణ మహోత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశమున్నందున భక్తులకు కల్పించుచున్న ఏర్పాట్లను తెలిపారు. ఆ క్రమంలో 15న ఉదయం 6 గంటలకు అమ్మవారి దర్శనం ప్రారంబించబడుతుందని, 6.30 గంటలకు హోమ గుండములు అగ్ని ప్రతిష్టాపన, తదుపరి ప్రతిరోజు ఉదయం 3 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు దర్శనం కల్పించబడుతుందన్నారు. 19న ఉద యం 10 గంటలకు మహాపూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలియచేశారు. గత సంవత్సరం కంటే భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, వినాయకుడి గుడి నుండి ప్రారంభమయ్యే క్యూలైన్లు ద్వారా ఘాట్ రోడ్డు మీదుగా దేవస్థానమునకు చేరుకొని, అమ్మవారిని దర్శించుకొని, శివాలయం మెట్ల మార్గం ద్వారా క్రిందకు చేరుకొని, హోమగుండం ఎదురుగా ఏర్పాటు చేసివున్న ఇరుముడి పాయింట్లు వద్ద భక్తులు ఇరుముడులు సమర్పించవచ్చని తెలిపారు. భక్తుల సౌకర్యార్ధం రూ.100, 300, 500ల టికెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రూ.500 టికెట్ కలిగిన భక్తులకు విఎంసి హోల్డింగ్ ఏరియా, మోడల్ గెస్ట్ హౌస్ నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ఓం టర్నింగ్ వద్ద రూ.500ల ప్రత్యేక క్యూలైన్ ద్వారా దర్శనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో రానున్నందున ప్యాకెట్ల రూపకముగా అన్నదానం జరపబడుతుందని ప్రసాదముల కొరకు కనకదుర్గా నగర్ నందు 10 కౌంటర్లు, బస్టాండ్ నందు-1, రైల్వే స్టేషన్‌లో-1, కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, సుమారు 20 లక్షల లడ్డు తయారు చేస్తున్నట్లు మరియు సుమారు 15 లక్షల వాటర్ ప్యాకెట్‌లు అందుబాటులో ఉంచే విధంగా ఏర్పాట్లు చేపడతున్నామని, దేవస్థానం నందు నిర్వహించే ప్రత్యక్ష ఆర్జిత సేవలు అన్నియు భక్తుల సౌకర్యార్ధం పరోక్షముగా వారి గోత్ర నామాలతో నిర్వహించబడుతుందని భవానీ భక్తుల సౌకర్యార్ధం 3 ప్రదేశాల్లో సీతమ్మవారి పాదాలు, భవానీ ఘాట్, పున్నమిఘాట్‌లలో 3 షిఫ్ట్‌లలో మొత్తం 800 పైగా నాయీ బ్రాహ్మణులు అందుబాటులో ఉంచుతామన్నారు. సీతమ్మవారి పాదాలు, భవానీఘాట్, పున్నమి ఘాటల యందు స్నానమునకు షవర్స్ (జల్లుస్నానం) ఏర్పాటు చేయనున్నామని, భక్తులు విడిచిన దుస్తులు ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన స్టాల్స్ నందు ఉంచవలసినదిగా కోరారు. పాదరక్షలు మరియు లగేజీ ఉంచుటు విఎంసి వారి ద్వారా ఉచితముగా కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. డిఎంహెచ్‌వో వారి ఆధ్వర్యంలో 20 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత 200 సిసి కెమెరాలతో పాటు మరో 50 సిసి కెమెరాలు ఏర్పాటు చేసి కలెక్టర్ కార్యాలయం, కంట్రోల్ రూమ్, మోడల్ గెస్ట్ హౌస్‌ల నుండి నిరంతర పర్యవేక్షణ జరుగుతుందన్నారు. రెడ్ క్రాస్ మరియు భవానీ భక్తుల సేవలు అన్నదానం మరియు ఇతర ప్రదేశముల యందు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఈ ఏర్పాట్లు 13 రాత్రికల్లా పూర్తి చేస్తామని ఆలయ ఇవో తెలిపారు. కార్యక్రమంలో ఆలయ వైదిక కమిటీ సభ్యులు ఆర్ శ్రీనివాస శాస్త్రి, ఈఇ కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, అసిస్టెంట్ ఇవో పి.సుధారాణి, ఎన్ రమేష్, బి.వెంకటరెడ్డి పాల్గొన్నారు.





ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ ఇవో భ్రమరాంబ, ఆలయంలో సూర్యోపాసన నిర్వహిస్తున్న ఆలయ అర్చక స్వాములు

# జన్మభూమి కమిటీల పేరుతో ప్రజాధనాన్ని అనుకూల వర్గాలకు దోచిపెట్టారు


## మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** జన్మభూమి కమిటీల పేరుతో ప్రజాధనాన్ని తన అనుకూలవర్గాలకు దోచిపెట్టిన ఘనత మాజీ ముఖ ్యమంత్రి చంద్రబాబుదేనని ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. దోచు కున్న వాళ్ళే దోచుకుంటూ ఒకే ఇంట్లో వివిధ పేర్లతో రేషన్‌కార్డులు.పెన్షన్‌లు,ఇతర రాయతీలు పొందారన్నారు. జగన్ ప్రభుత్వం అన్ని పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయన్నారు. రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందరికి వర్తింపచేస్తున్నారన్నారు.గ్రామీణ వ్యవస్థలో ఇంటి ముంగిటకే సంక్షేమం అందివచ్చేందుకు సచివాలయ పరిధిలో గ్రామ వాలంటీరులను అందుబాటులోకి తెచ్చామన్నారు.ప్రతి 50 కుటుంబాలకు ఒక గ్రామ వాలంటీర్లు ఉన్నారన్నారు.వారికి కూడా రాజకీయాలు అంటగట్టి ఏడుస్తున్నాడన్నారు.వచ్చే ఎన్నికలు చివరివంటూ చంద్రబాబు ప్రజల దగ్గర మోసలి కన్నీరు కారుస్తున్నాడన్నారు. అయినా స్పందన లేక పోవడంతో దుఃఖంతో అల్లాడిపోతున్నాడన్నారు. ప్రభుత్వం రాజకీయాలకతీతంగా సంక్షేమాన్ని అమలు చేస్తుందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం గురించి గ్రామవాలంటీర్లు తమ పరిధిలోని కుటుంబాలకు వివరించడం, ఎవ్వరైనా పెన్షన్,ఇతర లబ్దిదారులుంటే దాదాపు ప్రతి నెల1వ తేదిన అందిస్తున్నారన్నారు.వారిలో రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల అభిమానులున్నారన్నారు.వారికి తెలిసిందల్లా ప్రభుత్వ సంక్షేమాన్ని లబ్దిదారులకు అందించడమన్నారు. ఎవ్వరికైన అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకుంటే సదరు లబ్దిదారులకు వాటిని అందించడానికి కృషి చేస్తారన్నారు.జన్మభూమి కమిటీల పేరుతో రాజకీయాలు చేసిన చంద్రబాబు పచ్చ కామెర్లు వాడికి లోకమంతా పచ్చగా కన్పించినట్లు వ్యవహరిస్తున్నాడన్నారు.గ్రామ వాలంటీర్లను రాజకీయ వారసులుగా ప్రకటిస్తూ,తన అనుకూల మాధ్యమాల్లో విషప్రచారం చేస్తున్నాడన్నారు.చంద్రబాబు అమాయకుల ఊసురు ఎందుకు పోసుకుంటావు, వాలంటీర్లలో నీ పార్టీ అభిమానులున్నారు.చూస్కో అన్నారు. తమ పార్టీ వాలంటీర్లను ప్రభుత్వ పనులకే వినియోగిస్తుందన్నారు.చంద్రబాబు పాపం ఇప్పుడు వాలంటీర్లు మీద పడి గగ్గోలు పెడుతున్నారన్నారు.వాలంటీర్లు తప్పు చేస్తే ప్రభుత్వానికి ఫిర్యాదు చేయవచు ్చనన్నారు.తప్పు చేసిన వారిని ప్రభుత్వం ఉపేక్షించదన్నారు.పోలవం ప్రాజెక్ట ఆలస్యానికి చంద్రబాబే కీలక కారకుడన్నారు. వాలంటరీ వ్యవస్థపై కుహనా రాజకీయాలు చేయాలనుకుంటే చంద్రబాబు అతిగతి లేకుండా పోతాడన్నారు.



# సిమ్లాలో పాలు అమ్మిన వ్యక్తే ఇప్పుడు హిమాచల్ ముఖ్యమంత్రి!

**సిమ్లా, డిసెంబరు11:** హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఈ రోజు ప్రమాణస్వీకారం చేయబోతున్న సుఖ్వందర్ సింగ్ సుఖు నేపథ్యం సాధారణ కుటుంబమే! ఆయన తండ్రి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో డ్రైవర్‌గా పనిచేసేవారు. పదిహేడేళ్ల వయసులో సాధారణ కార్యకర్తగా సుఖ్వీందర్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్త నుంచి ముఖ్యమంత్రి దాకా ఎదిగిన సుఖ్వీందర్ చదువుకునే రోజుల్లో పాలు అమ్మారు. ఛోటా సిమ్లాలో ఒ పాల బూత్‌ను నిర్వహించారు. 1964 మార్చి 27న పుట్టిన సుఖ్వందర్ సింగ్ సుఖు హిమాచల్ ప్రదేశ్ యూనివర్సిటీ నుంచి ఎం.ఎ, ఎల్ఎల్‌బి పూర్తిచేశారు. విద్యార్థి దశలో ఎన్ఎస్‌యూఐలో చురుకుగా వ్యవహరించారు. సిమ్లా మున్సిపల్ కార్పొరేషన్‌కు రెండుసార్లు కౌన్సిలర్‌గా కూడా సుఖ్వీందర్ సేవలందించారు. అంచెలంచెలుగా ఎదిగారు. తర్వాత యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యారు. హమీర్‌పూర్‌లోని నాదౌన్ నుంచి 2003లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇటీవలి ఎన్నికల్లో అయిదోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2008లో పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, 2013 నుంచి 2019దాకా హెచ్‌పిసిసి చీఫ్‌గా ఉన్నారు. ప్రస్తుతం పార్టీ ప్రచార కమిటీ చైర్మన్గళ ఉన్న సుఖ్వందర్‌ను కాంగ్రెస్ అధిష్టానం హిమాచల్ ప్రదేశ్‌కు 15వ ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది.



# రెపోరేట్లు పెంచుతున్న బ్యాంకులు

## ఖాతాదారులకు ఇచ్చే రుణాలపై పెరగనున్న వడ్డీరేట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** రెపోరేట్ల పెంపుతో బ్యాంకులు ఖాతాదారులకు ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లు పెంచుతున్నాయి. ఇప్పటికే ప్రైవేట్ రంగ దిగ్గజ బ్యాంక్ హెచ్‌డిఎఫ్‌సి, ప్రభుత్వ రంగం బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణ రేట్లను పెంచాయి. అయితే తాజాగా మరో ప్రభుత్వ బ్యాంకింగ్ రంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా ఎంసిఎల్ ఆర్ రేటును 30 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. నవంబర్ నెలలో బిఒబి ఎంసిఎల్ఆర్ రేటును పెంచింది. అప్పుడు రేట్ల పెంపు 15 బేసిస్ పాయింట్లుగా ఉంది. ఈ రుణ రేటు పెంపు నిర్ణయం డిసెంబర్ 12 నుంచి అమల్లోకి రానుంది. బ్యాంక్ ఎంసిఎల్ఆర్ రేటు పెరగడం వల్ల హౌసింగ్, పర్సనల్ లోన్, వెహికల్ లోన్, ఎంఎస్ఇలోన్స్ వంటివి భారం కానున్నాయి. ఇప్పటికే లోన్ తీసుకున్న వారు రీసెట్ డేట్ నుంచి అధిక వడ్డీ చెల్లించుకోవాల్సి వస్తుంది. దీంతో బ్యాంకులకు కట్టే నెలవారి ఇఎంఐ పెరుగుతుంది. ఇక బిఒబి యేడాది ఎంసిఎల్ఆర్ రేటు 25 బేసిస్ పాయింట్లు పెంచడంతో వడ్డీరేటు 8.3 శాతానికి చేరింది. మూడు నెలల ఎంసిఎల్ఆర్ రేటు 7.75 శాతం నుంచి 8.05 శాతానికి చేరింది. ఓవర్‌నైట్ ఎంసిఎల్ఆర్ 7.25 శాతం నుంచి 7.5 శాతానికి ఎగసింది. ఆరునెలల ఎంసిఎల్ఆర్ 7.9 శాతం నుంచి 8.15 శాతానికి పెరిగింది.



12-12Pg6exHMNWJQE:Layout 1 12/12/22 12:24 AM Page 1



# కాణిపాకం దేవస్థానంలో 15 మంది హోంగార్డుల తొలగింపు

**కాణిపాకం, డిసెంబరు 11 ప్రభాతవార్త:** నకిలీ డీఓలతో ఉద్యోగంలో చేరి కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న 15 మంది హోంగార్డులను విధుల నుండి తొలగిస్తూ జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి శుక్రవారం ఉత్వర్తులు జారీ చేశారు. దినదినాభివృద్ధి చెందుతున్న కాణిపాకం ఆలయ భద్రత దృష్ట్యా 2008 సంవత్సరంలో 55 మంది హోంగార్డులను జిల్లా పోలీసు యంత్రాంగం కాణిపాకం ఆలయానికి కేటాయించింది. అప్పటి నుండి 55 మంది హోంగార్డులు మూడు షిఫ్టులలో ఆలయంలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో నకిలీ డీఓలతో హోంగార్డు ఉద్యోగంలో చేరినట్లు చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈమేరకు అనంతపురం రేంజ్ డీఐజీ దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని జిల్లా ఎస్పీని ఆదేశించడంతో సమగ్ర విచారణ చేపట్టారు. ఈమేరకు జిల్లా వ్యాప్తంగా 87 మంది నకిలీ డీఓలతో హోంగార్డులుగా ఉద్యోగంలో చేరినట్లు తేలడంతో వీరిపై జిల్లా ఎస్పీ వీరిపై చర్యలకు ఉపక్రమించారు. నకిలీ డీఓలతో ఉద్యోగంలో చేరిన 87 మందిని విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా కాణిపాకం దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న 15 మంది హోంగార్డులు నకిలీ డీఓలతో ఉద్యోగంలో చేరినట్లు విచారణలో తేలడంతో వారిని వెంటనే విధుల నుండి తొలగిస్తూ జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే వీరికి సంభందించిన జీతాలను సైతం చెల్లించరాదంటూ దేవస్థానంకు పంపిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీనితో శనివారం నుండే వీరిని విధుల నుండి తొలగిస్తూ ఆలయ ఈఓ వెంకటేశు ఉత్తర్వులు జారీ చేశారు. విధుల నుండి తొలగించిన హోంగార్డుల వివరాలిలా వున్నాయి. జి.విక్రమ్ (1019), బి.నాగార్జున (1612), కె.చిన్నబ్బ (1638), కె.నరేంద్ర (1658), కెఎస్.తిరుమలేష్ (1479), బి.మనోహార్ (1712), ఎం.సనత్‌కుమార్ (1419/ఏ), వి,కిరణ్‌బాబు (1651/ఏ), కె.వెంకటేష్ (1404), ఎం.ప్రసన్నకుమార్ (1478), పి.గోపీనాథ్ (1419), ఎం.రాజేష్ ( 1455), డి.రాజా(1635), కె.బాలాజీ( 1714), ఎ.రజని(1475) లను విధులను తొలగించాలని జిల్లా ఎస్పీ ఆలయ అధికారులకు పంపిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీనితో దేవస్థానం అధికారులు వీరిని విధుల నుండి తొలగించడంతో పాటు జీతాలను నిలుపుదల చేశారు.

# ఎసిబి వలలో బుక్కరాయసముద్రం సిఐ రాము

## ఎసీబీ కస్టడీలో సిఐ రాము,రైటర్ కరీమ్


సిఐ రాము

**బుక్కరాయసముద్రం డిసెంబరు 11 ప్రభాతవార్త:** బుక్కరాయసముద్రం పోలీసుస్టేసన్ లో విధులు నిర్వహిస్తున్న సిఐ రాము,రైటర్ కరీమ్, మల్లికార్జునరెడ్డి తో 25వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఎసీబీ అధికారులకు పట్టుపడినట్లు అవినీతి నిరోదకశాఖ డిఎస్పి శివనారాయణస్వామి తెలిపారు. ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్ సమీపంలో ఉన్న విజయభారతి డిఇడి (ప్రవేట్) కాలేజ్ బుక్కరాయసముద్రం గ్రామానికి చెందిన కొండారెడ్డి కి చెందినది. ఈ కాలేజ్ మల్లికార్జునరెడ్డి కి లీజుకు? ఇవ్వడం జరిగింది కాలేజ్ 2026 సంవత్సరం వరకు డాక్యుమెంట్ రాసుకున్నారు. ఈ క్రమంలో కొండారెడ్డి కి సంబందించిన కాలేజ్ తోపాటు ఇతర ఆస్తులను మల్లికార్జునరెడ్డి కొండారెడ్డి సంతకం ఫోర్జరీచేసి ఆస్తులను కాజేస్తున్నారని కొండరెడ్డి 16-5-2022న పోలీసుస్టేషన్ లో ఫిర్యాదుచేసినారు మల్లికార్జునరెడ్డి పై చీటింగ్‌కేస్ నమోదుచేసి క్రైమ్ నంబర్ 145 నమోదుచేసింది, బిల్డింగ్ ఓనర్ కొండారెడ్డి కాలేజ్ కి సంబందించిన బ్యాంకు అకౌంట్ పుస్తకాలను దొంగలించి 8 లక్షలరూపాయలు బ్యాంకు నుండి డ్రాచేశారని మల్లికార్జునరెడ్డి ఇదే పోలీసుస్టేషన్‌ల్లో పిర్యాదు చేశారు. ఇరువురి కేసులు పోలీసుస్టేషన్ల నమోదుచేసి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో మల్లికార్జురెడ్డి, వారి భార్య సంబందించిన వారిని పోలీసులు అరెస్టుచేసి రిమాండుకు పంపారు, కొద్దిరోజుల తరువాత మల్లికార్జురెడ్డికి సంబందించిన వారికి హైకోర్టు బైయిల్ మంజూరుచేసింది. అనంతరం స్టేషన్ బైయిల్ కూడ తీసుకో వాలని కోర్టు ఆదేసించింది. ఈ క్రమంలో స్టేషన్ బైయిల్ కొరకు 75 వేలరూపాయలు ఒప్పందం కుదుర్చుకొని 50వేల రూపాయలు ఇచ్చారు. మిగిలిన 25వేల రూపాయల కొరకు సిఐ రాము ఒత్తిడిచేశారు. ఇది భరించలేక మల్లికార్జునరెడ్డి అవినీతి నిరోదకశాఖను సంప్రదించారు. వారు కేసు నమోదుచేసుకొని వారి ఫిర్యాదు మేరకు లంచం తీసుకుంటుండగా ఎసీబీ అధికారులు సిఐ రాము, ఆయనకు సహకరించిన రైటర్ కరీమ్‌ను అరెస్టుచేసి కర్నూల్ ఎసీబీ కోర్టుకు తరలించారు.



**కాణిపాకం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయం ఆదివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. ఆలయంలో సాధారణంగా వారాంతపు రోజులు శని, ఆదివారాల్లో తీవ్ర స్థాయిలో భక్తుల రద్దీ వుంటుంది. ఈమేరకు కార్తీకమాసం

# కాణిపాకంలో భక్తుల రద్దీ

చివరి ఆదివారం కావడంతోపాటు సంకట హర గణపతివ్రతం కావడంతో ఆలయ దర్శనార్థం వివిధ ప్రాంతాలనుండి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు స్వామివారికి మొక్కుబడులు తీర్చుకునేందుకు కాణిపాకం ఆలయానికి పెద్దఎత్తున తరలివచ్చారు. దీనితో ఉదయం నుండి రాత్రి వరకు భక్తజన సందోహంతో కాణిపాకం ఆలయం కిక్కిరిసింది. ఆలయం లోపుల క్యూలైన్లు, సర్వదర్శనం కంపార్ట్‌మెంట్ పూర్తిగా నిండిపోవడంతో బయట క్యూలైన్లలో వేచివుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. రద్దీ కారణంగా స్వామి దర్శనంకోసం సుమారు మూడు నుండి నాలుగు గంటల పాటు క్యూలైన్లలో భక్తులు వేచివుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే భక్తులు వచ్చిన వాహనాలతో ఆలయ పరిసరాలన్ని నిండిపోయాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

# అభివృద్ధికి పెద్ద పీట: సంప్రదాయాలకు ప్రాధాన్యత

## వన మహోత్సవంలో అంజూరు శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఎంతో కాలంగా అభివృద్ధికి నోచుకోలేదని యువ నాయకుడడు శాసన సభ్యుడుబియ్యపు మధుసూధనరెడ్డి సారధ్యంలో ప్రణాళికా బదద్ధంగా అభివృద్ధి చోటు చేసుకుంటుందని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఆదివారం ఇక్కడి భరదద్వాజ తీర్థంలో శ్రీకాళహస్తీశ్వర క్షేత్ర పరిరక్షణ సమితి సారధ్యంలో వనభోజన మహోత్సవం ఏర్పాటు చేసారు. ముఖ్యఅతిధిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. సమావేశానికి క్షేత్ర సమితి అట్ల పురుషోత్తం గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలు దేవాలయంతో ప్రపంచ దేశాల్లో గణతికెక్కిందన్నారు. ఇక్కడ దేవస్థానంతో పాటు స్వచ్ఛంద సేవా సంస్తలు అందిస్తున్న సేవలు అనిర్వచనీయం అన్నారు. అందులో క్షేత్ర పరిరక్షణ సమితి ఒకటని ఇందులో ఆదినుంచి తాను సభ్యుడుగా ఉండటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు వివరించారు. ఇక శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా నియమించబడటం తన పూర్వ జన్మ సుకృతమన్నారు. దేవస్థానం అభివృద్ధికి సంప్రదాయాల ఆచరణకు పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు. తమకు సలహాలివ్వటంలో క్షేత్ర సమితి ఎప్పటికప్పుడు జాగృత పరుస్తున్నారని తెలిపారు. ఇక్కడకు దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సదుపాయాలు కల్పించుటకు పెద్దపీట వేస్తున్నామని వివరించారు. శ్రీకాళహస్తికి చెందిన సింగరాజు ప్రకాశంశాస్త్రి సారధ్యంలో ఏర్పరచుకున్న సంస్థ క్షేత్ర పరిరక్షణ సమితి అన్నారు. పవిత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంప్రదాయాలకు అత్యధిక ప్రాధన్యత ఇస్తున్నామన్నారు. దదేవస్థానం నిర్వహించు సంప్రదాయ కార్యక్రమాల్లో ఏ లోపాలు ఉన్నా, వచ్చిన భక్తులకు అన్యాయం జరిగినా సహించేది లేదన్నారు. అయితే ఇక్కడ జరిగే లోపాలను సీనియర్‌అయిన సింగరాజు నిఖ్ఖచ్చితంగా తమ దృష్టికి తీసుకురావాలని చైర్మెన్ పిలుపు నిచ్చారు. క్షేత్ర సమితి సూచించిన మేరకు ఇక్కడకు వచ్చే భక్తులకు పలు భాషల్లో సేవలు, సదుపాయాలకు సంబందించిన సూచిక


క్షేత్ర పరిరక్షణ సమితి ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న శ్రీనివాసులును సత్కరిస్తున్న దృశ్యం

బోర్డులను వెంటనే ఏర్పాటు చేసామని తెలిపారు. ఇక స్థానికుల దర్శనాలకు సంబంధించి ఎటువంటి ఆటంకం లేకుండా నిర్వహించామన్నారు. దేవస్థానంకు అనుబంధమైన ఆలయాల జీర్ణోద్ధారణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఆలయం ఆదాయాలతో పాటు ఆచార వ్యవహారాలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇక సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ అనుబంధ ఆలయాలన్నింటికి కుంభాభిషేకం జరిపించామని శ్రీనివాసులు వివరించారు. భక్తులకు సుదర్శనంతో పాటు సత్వర దర్శనానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందుకు మాస్టర్‌ప్లాన్ అమలుకు వత్తిడితెస్తున్నామని శ్రీనివాసులు వివరించారు. స్థానికులు ఏ సమయంలో అయినా ఆధార్‌కార్డు తీసుకొని దర్శనం చేసుకోవచ్చునని కూడా నిర్ణయం తీసుకున్నట్లు శ్రీనివాసులు సభలో ప్రకటించారు. ఈ కార్యక్రమాలకు సమితి అధ్యక్షుడు అట్ల పురుషోత్తం గౌడ్ అధ్యక్షత వహించగా లోబావిలో వెలసిన భరద్వాజేశ్వరునికి విశేష పూజలను సింగరాజు ప్రకాశం శాస్త్రి సూచన మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సంస్థ సభ్యులు బూడిదవాకం వెంకయ్య, కుసుమ గణేష్, పి.రమేష్, నాగరాజశెట్టి, ఉదయగిరి మోహన్, చంద్రశేఖర్, పరమేశ్వరయ్య, రమణయ్య, జక్కాల దుర్గా ప్రసాద్, శ్రీరాములు, గుర్నాథం, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ,సామాజిక సేవల కోసం లా చాంబర్ ఏర్పాటు

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయసేవల కోసం నందిగామలో న్యాయవాది బర్రె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లా చాంబర్‌ను ఏర్పాటు చేసారు. ఈ చాంబర్ ద్వారా న్యాయ,సామాజిక సేవలను అందిస్తారు, కొదాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎస్.శ్యామసుందర్, స్థానిక బార్‌అసోషియేషన్ అధ్యకుడు కన్నెకంటి జీవరత్నం ప్రారంభించారు. ఎన్టీఆర్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జల్లి అనిల్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా సచివాలయాల్లో పనిచేయని ఆధార్ కేంద్రాలు

## ఆగస్టు నాటికి అందరికీ కొత్త ఆధార్ అప్‌గ్రేడ్ లక్ష్యం నేరవేరేనా..

**రాజవొమ్మంగి, డిసెంబరు 11, ప్రభాతవార్త:** ప్రతీ మనిషి పుట్టుక నుండి మరణం వరకూ ఆధార్‌తో జీవనం ముడిపడి ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 73 సచివాలయాల్లో ఆదార్ సెంటర్లు పనిచేయడం లేదని జిల్లా సచివాలయ కోఆర్డినేటర్ సునీల్‌ను ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా వెల్లడించారు. 2010సం నుండి 2016 సం. మధ్యలో ఆదార్ పొందినవారు అప్పుడు ఏవిధమైన ఆధారాలు లేకుండా పొందటం జరిగింది. కాని ఇప్పుడు ప్రూఫ్ ఆఫ్ ఐడెంటీ, ప్రూఫ్ ఆఫ్ అడ్రస్ అనే రెండు పద్ధతుల్లో ఆదారాలతో మరలా ఆధార్ చేయించుకోవాల్సి ఉంటుంది. ఓటరు కార్డు, బ్యాంక్ పుస్తకం, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డు ఏమీలేకపోతే పంచాయతీ సెక్రటరీ ధ్రువీకరణతో నూతనంగా ఆధార్ పొందాలి. ఇలా ప్రక్రియ జరుగకపోవడం వలన అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్‌లో 1లక్షా 70 వేలు ఆధార్ కార్డులు ఉపయోగపడని స్థాయికి చేరాయని సమాచారం. ఇప్పుడు చదువుతున్న విద్యార్థులు, కొత్తగా ఆదార్ పొందినవారు మాత్రమే కొత్తగా ఆధార్ చేయించుకోవాల్సిన అవసరం లేదు. సచివాలయాల్లో ఆధార్ సెంటర్లు పనిచేయడానికి ఎల్.1 స్థాయి నుండి ఎల్..2 కోడ్ మార్పు డిల్లీలో గల యూనిక్ ఐడెంటిపికేషన్ ఆఫ్ ఇండియా వారి నుండి మార్పు జరిగి వస్తే సచివాలయాల్లో ఆధార్



సెంటర్లు పనిచేసే అవకాశం లేదు. ఇప్పటికే రైతుబరోసా చాలా మంది పొందటానికి ఆధార్ అప్‌డేషన్ కు గడువు ఇచ్చారు. సచివాలయాల్లో ఉన్న డిజిటల్ అసిస్టెంట్లు వేలిముద్రలతో ఆధార్ కొనసాగేది. ఇప్పుడు మరలా మార్పు డిల్లీ స్థాయి చేసి రావాలి. డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ అవసరం. ప్రస్తుతం రంపచోడవరం డివిజన్‌లో కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి అనుమతితో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పర్యవేక్షణలో ఆధార్ సెంటర్లు పనిచేస్తున్నాయి. వైరామవరం మండలం కోట, మారేడుమిల్లి, రంపచోడవరం, రాజవొమ్మంగి, గంగవరం మండల విద్యాశాఖ కార్యాలయాల్లో ఆధార్ సెంటర్లు కొనసాగుతున్నాయని రంపచోడవరం డివిజన్ కోఆర్డి నేటర్ దేవిడ్ అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఆధార్ చేస్తున్నామని వివరించారు. రోజుకు 30 మంది మాత్రమే డాక్యుమెంట్లుతో తమ సిబ్బంది ఆధార్ చేస్తున్నారన్నారు. డాక్యు మెంట్లతో ఆధార్ అప్‌డేట్ వలన ఒక్కసారి కం ప్యూటర్ ఆగిపోతుందని దేవిడ్ అన్నారు. సచివాలయాల్లో ఆధార్ సెంటర్లు వినియోగంలోకి రావాలి. అప్పుడు సచివాలయాలకు రాలేని కొండల్లో ఉన్న మారుమూల ప్రాంతాలకు వెళ్ళి ఐటిడిఏ వారు నిర్వహిస్తున్న ఆధార్ కేంద్రాల సిబ్బంది వెళ్ళి ఆధార్ అప్‌డేట్ చేస్తే వచ్చే ఏడాది అగష్టు నాటికి లక్ష్యం పూర్తి అవుతుందని దేవిడ్ ఫోన్‌లో అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. సచివాలయాల్లో ఆధార్ సెంటర్ల శాంకేతిక సమస్య వస్తే ఆన్‌లైన్‌లో మాత్రమే సలహాలను ఇస్తున్నారని, స్వయంగా వచ్చి సమస్యను పరిష్కరించే ఏర్పాటు చేయాల్సి ఉంది. ఢిల్లీ స్థాయిలో లెవిల్ 2 సచివాలయాల ఆధార్ మార్పుకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రత్యేక దృష్టి సారించాలని గిరిజనులు కోరుతున్నారు.

# వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## వైఎస్సార్సీ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి


సమావేశంలో మాట్లడుతున్న మంత్రి రామచంద్రా రెడ్డి

**బుక్కరాయసముద్రం డిసెంబరు 11 ప్రభాతవార్త:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో 175 స్థానాలకు 175 గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికునిలాగ పని చేయాలని రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్‌చార్జి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి అన్నారు. ఆదివారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని ఎస్ఆర్ఐటిఐ కాలేజ్‌నందు శింగనమల నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారితో పాటు ముఖ్య అతిథులుగా జిల్లా మంత్రి ఉషచరణ్, ఎంపి తలారిరంగయ్య, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ప్రభుత్వ సలహాదారులు సాంబశివారెడ్డి, జిల్లాపరిషత్ చైర్మెన్ బోయగిరి జమ్మ, నాటకఅకాడమి చైర్మెన్ హరితరాజగోపాల్, చిత్తూరు ఎంపి రెడెప్ప, నియోజకవర్గం పరిశీలకులు రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగ పలువురు నాయకులు మాట్లడుతు వైకాపా అధికారంలోకి వచ్చి 3సంవత్సరాల 6 నెలలు అయింది. అందులో కరోనాతో రెండు సంవత్సరాలు కార్యకర్తలకు ఏమిచేయలేకపోయాం వాటిని మరచి పోయి ప్రతి కార్యకర్త పార్టీకోసం పనిచేయాలన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు ఎవరికైన ఏమైన సమస్యలు ఉంటే మీ ఎమ్మెల్యే, నా దృష్టికి తీసుక రావాలన్నారు. ఇక్కడ ఒక సెంటిమెంటు ఉంది శింగనమల నియోజకవర్గంలో ఏ పార్టీ గెలుపొందితే ఆ పార్టీ అదికారం చేపడుతుందన్నారు. శింగనమల నియోజక వర్గం 2024లో జరుగు ఎన్నికల్లో అదిక మెజారిటితో గెలుపొంది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కి కానుకగా అందిస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగ అర్హులైన వారందరికి అందించడం జరుగుతుందన్నారు. గడప గడప కార్యక్రమంలో ప్రజలే స్వచ్ఛందంగ ముందుకు వచ్చి అందిన సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తున్నారు. శింగనమల నియోజకవర్గంలో అనేక సమస్యలను పరిష్కరించామన్నారు. ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న శింగనమల చెరువు లోక్‌లైజేషన్ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చలువతో లోక్‌లైజేషన్ చేశామన్నారు. ఇలా అనేక సమస్యలు పరిష్కరించామన్నారు.

ఈ కార్యక్రమానికి శింగనమల నియో జకవర్గం 6 మండలాలనుండి ఎంపిపిలు, జడ్పి టీసీలు, సర్పంచులు, ఎంపిటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పోరాట పటిమ జగన్‌ది! కుట్రలు కుతంత్రాలు చంద్రబాబువి!

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి


ఎమ్మెల్యే పెద్దారెడ్డి, యువనాయకుడు హార్షవర్ధన్‌రెడ్డిలతో చర్చిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**తాడిపత్రి, ప్రభాతవార్త:** సాధారణంగా పోరాట పటిమనేది వైఎస్ జగన్‌లాంటి నాయకునికి ఉంటుందని, కుట్రలు, కుతంత్రాలు చంద్రబాబులాంటి ప్రతినాయకునికి ఉంటాయని గనులు, పర్యావరణ శాఖా మంత్రి, వైకాపా ప్రాంతీయ సమన్వయకర్త పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో ఆదివారం జరిగిన నియోజకవర్గ వైకాపా నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన పార్టీ కేడర్‌కు పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతపురం జిల్లా అంతటా పార్టీ పరిస్థితి ఒక ఎత్తైతే, తాడిపత్రిలో ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. నియోజకవర్గ కార్యకర్తలకు, ప్రజలకు ఇక్కడి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నిత్యం అందుబాటులో ఉండే నాయకుడని, ఎప్పటికప్పుడు ఇక్కడి పరిస్థితులు ఆయన నా దృష్టికి తెస్తుంటారని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. 2019 నాటి పోరాట పటిమని 2024 ఎన్నికల్లో కూడా ఇక్కడి నాయకులు, కార్యకర్తలు ప్రదర్శించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తాడిపత్రి నియోజకవర్గ వైసీపీకి పెద్దారెడ్డే సరైనోడని ఆయన వ్యాఖ్యానించారు. 175కు 175 సీట్లు సాధించాలంటే ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాల్సిందేనని, మరోసారి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ఎంతైనా ఉందని ఆయన విశదీకరించారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకొని పోయిన ఘనత వైఎస్ జగన్‌దేనని, ఇలాంటి సందర్భంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో గెలుపు ఎందుకు సాధ్యం కాదని ఆయన తెలిపారు. చంద్రబాబు సొంత నియోజకవర్గమైన కుప్పంలో ఆయన ఇంటింటికి పోయి ప్రాధేయపడినా ఆ మున్సిపాలిటీని మన పార్టీ సొంతం చేసుకోగలిగిందని, అక్కడి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మన పార్టీయే విజయం సాధించగలిగిందని కార్యకర్తలు, నాయకుల్లో మంత్రి విజయోత్సాహం నింపే ప్రయత్నం చేశారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఏ కార్యక్రమం చేపట్టినా తన మద్ధతు పూర్తిగా ఉంటుందని, రాబోయే ఎన్నికల్లో కూడా పెద్దారెడ్డిని గెలిపించి తమ సత్తా చాటాలని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. తాడిపత్రిలో జరిగే ఎన్నికల పోటీ రామ, రావణ యుద్ధాన్ని పోలి ఉంటుందని, ఇందులో రావణుడి లాంటి జేసీ ప్రభాకర్‌రెడ్డికి ఈ సారి కూడా పరాభవం తప్పదని నిరూపించడానికి నియోజకవర్గ ప్రజలు ఆతృతగా ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఎంపీ తలారి రంగయ్య, వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే ప్రశాంత పాలన సాధ్యం

## ఏలూరు జిల్లాలో తగ్గుముఖం పట్టిన నేరాలు

## రోడ్డు ప్రమాదాల నివారణకు మొదటి ప్రాధాన్యత

## కోడిపందాల నివారణకు పటిష్ట చర్యలు

## 'ప్రభాతవార్త' ఇంటర్వ్యూలో ఎస్పీ శర్మ వెల్లడి



**ప్రభాతవార్త-ఏలూరు:** ఎక్కడైనా..ఎప్పుడైనా ప్రశాంత వాతావరణంలో పరిపాలన సాగాలన్నా.. శాంతి భద్రతలు పరిరక్షించాలన్నా ప్రజల సహకారం ఎంతో అవసరం..అదే సమయంలో అధికారులు కూడా ప్రజలకు అందుబాటులో వుంటూ నిర్ణీత సమయంలో సమస్య పరిష్కారానికి చొరవ చూపడంతో పాటు మర్యాద పూర్వకంగా నడుచుకుంటే సగం సమస్య పరిష్కారమైనట్లే.. అటువంటి సంస్కృతి ఏలూరు జిల్లాలో నడిచే విధంగా అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నాం..రోడ్డు ప్రమాదాల నివారణకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నాం..ఒక్క ప్రాణం పోవడం అంటే ఆ బాధితుడి కుటుంబం పెద్దదిక్కును కోల్పోయినట్లే..ఆ బాధ మాటల్లో వర్ణించలేము..అందుకనే రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక రకాలుగా చర్యలు తీసుకుని నివారణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం ప్రమాదాల నివారణపై ప్రతీ గ్రామంలో అవగాహన కలిగేలా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు..పోలీసులు చేసే ప్రయత్నానికి ప్రజలు కూడా తమ సంపూర్ణ సహకారం అందించాలి..అలాగే రాబోయే సంక్రాంతి పండుగలను దృష్టిలో వుంచుకుని కోడిపందాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని ఏలూరు జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ చెప్పారు. ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రభాతవార్త ప్రతినిధి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో జిల్లాలో శాంతి భద్రత పరిరక్షణ, సిబ్బంది సంక్షేమం, ప్రమాదాల నివారణ, కేసుల పురోగతి, నేరాల అదుపునకు తీసుకుంటున్న చర్యలను ఎస్పీ శర్మ వివరించారు. ఏలూరు జిల్లాలో గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది నేరాలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయన్నారు. ప్రధానంగా జాతీయ రహదారులు విస్తరణ జరుగుతుండటం రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటిని కూడా నియంత్రించేందుకు పటిష్ట చర్యలు చేపట్టామని ఎస్పీ చెప్పారు. విజయవాడ నుండి ఏలూరు వచ్చే జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతుండటంతో పాటు ఏలూరు కలపర్రు చెక్‌పోస్ట్ వద్ద నుండి గుండుగొలను వరకు జాతీయ రహదారికి ఇరువైపులా విస్తరణ పనులు జరుగుతుండటం వంటి వాటి కారణంగా రాత్రి వేళలో ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ఆ ప్రమాదాలను నివారించడానికి జాతీయ రహదారి విస్తరించి వున్న పోలీస్ స్టేషన్ల పరిధిలో బ్లాక్‌స్పాట్‌లు గుర్తించడంతో పాటు రేడియం స్టిక్కర్ కలిగిన ప్రమాద హెచ్చరిక బోర్డులు, క్రాస్ లైన్ బోర్డర్లు, ఇతరత్రా వాటి ద్వారా ప్రమాదాన్ని గుర్తించే విధంగా అనేక చర్యలు తీసుకున్నామన్నారు. రాత్రి వేళలో హైవే పెట్రోలింగ్ నిరంతరం కొనసాగుతుందన్నారు. రాత్రి సమయాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ఉపేక్షించవద్దని అధికారులను ఆదేశించడం జరిగిందని, పదే పదే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వచ్చే కేసుల్లో వ్యక్తులకు జైలు శిక్ష విధించే విధంగా చర్యలు తీసుకుని తద్వారా మార్పునకు కృషి చేస్తున్నామన్నారు. మైనర్ల మిస్సింగ్ కేసులను ఒక ఛాలెంజింగా తీసుకుని ఛేదిస్తున్నామని, ఇందులో భాగంగానే కైకలూరు సర్కిల్ పరిధిలో మిస్ అయిన ఒక మైనర్ బాలికను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముంబయ్‌లో కనుగొని ఒక ప్రత్యేక బృందం ద్వారా జిల్లాకు తీసుకువచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింద న్నారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ నిర్మూ లనకు ఒక ప్రత్యేక బృందం పనిచేస్తుందని, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదును 2 నెలల పరిధిలోనే ఛార్జిషీటు వేసి న్యాయస్థానంలో హాజ రుపరిచేలా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలో కోడిపందాల నివారణకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు శర్మ చెప్పారు. ఇప్పటికే జిల్లాలో కోడి కత్తులు తయారు చేసే కర్మాగారాలపై దాడులు నిర్వహించడంతో పాటు కోడికత్తులు తయారు చేసే వ్యక్తులను బైండోవర్లు చేసుకుంటున్నామన్నారు. కోడిపందాల సమాచారం అందుకున్న వెంటనే స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు ఆయా ప్రాంతాలను చేరుకుని చర్యలు తీసుకుంటున్నారన్నారు. జిల్లాలో కోడి పందాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాలో సిబ్బంది సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా సిబ్బంది పిల్లలకు విద్యా రుణాలు అందిస్తుండటంతో పాటు ఎస్‌బిఐలో సహకార రుణాలు ఇప్పించే ఏర్పాట్లు చేశామన్నారు. కోవిడ్‌లో మృతి చెందిన ప్రతీ ఒక్క పోలీసులకు ప్రభుత్వం నుండి అందే రాయితీలను ఆయా కుటుంబ సభ్యులకు అందించామన్నారు. అలాగే వైద్యపరంగా అన్ని చర్యలు తీసుకున్నా మని, క్లాస్-4 ఉద్యోగులకు సైతం రాయితీలు అందజేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. ఇటీవలె క్లాస్-4 ఉద్యోగుల పిల్లలకు బొంబాయిలోని బిట్స్ బిలానిలో ఐఐఐటిలో సీటు లభించిందని, మరొకరికి వైద్య కళాశాలలో సీటు లభించిందన్నారు. ఈ విధంగా సిబ్బంది సంక్షేమానికి సైతం ప్రత్యేక చొరవ చూపుతున్నామన్నారు. భవిష్యత్‌లో కూడా ఏలూరు జిల్లాలో శాంతి భద్రతలకు పెద్దపీట వేస్తూ అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొం దించి అమలు చేస్తామని ఎస్పీరాహుల్‌దేవ్ శర్మ స్పష్టం చేశారు.

# ఎపి ప్రజా రోగ్య వైద్య ఉద్యోగుల సర్వజన మహాసభ

**విజయవాడ, డిసెంబరు 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రజా రోగ్య వైద్య ఉద్యోగుల రి.నెం. 3194, 29వ సర్వజన మహాసభను ఆదివారం నిర్వహించడం జరిగినది. ఏపిజిఈఎ కార్యాలయంలో శనివారం జరిగిన రాష్ట్ర వైద్య ఉద్యోగుల ఎన్నికలు నామినేషన్ ప్రక్రియలో భాగంగా 32 పోస్టులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే వచ్చినందున రాష్ట్ర అధ్యక్షులుగా జి.ఆస్కార్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె బాబా సాహెబ్ (అనంతపురం)తో పాటు 36 మంది 2 సం॥ల పదవీ కాలపరిమితి గల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి జి.నాగసాయి కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ తెలిపారు. ఎన్నికల అనంతరం జరిగిన సర్వ జన మహాసభలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న జి.సంజీవరెడ్డి, కెఆర్ సూర్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అధ్యక్షులు బి.వెంకటేశ్వరరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస కుమార్ ప్రసంగిస్తూ అసంబంద్ధం, అశాస్త్రీయ పద్ధతిని వ్యతిరేకిద్దామని, క్షేత్రస్థాయి సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు విధానం సరిపడదని ఎఫ్ఆర్ఎస్ విధానం ద్వారా మూడు పూటలా హాజరు వేయాలని పేర్కొన్నారు.

ఆరోగ్య సేవలను మొబైల్ యాప్, కంప్యూటర్ యంత్రాల ద్వారా యాంత్రికం చేసిన ప్రభుత్వ అమానవీయ విధానాన్ని వ్యతి రేకిస్తూ, చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్న కాం ట్రాక్టు సిబ్బందిని తక్షణమే రెగ్యులర్ చేయాలని, జీవో నెం.143ద్వారా ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వ్యవస్థను అస్థిరపరచే కేడర్ సంబంధ సర్దుబాటును తీవ్రంగా వ్యతిరేకించాలని, వైద్య ఆరోగ్య సిబ్బందిపై అవగాహన లేని ఇతర శాఖల పెత్తనాన్ని వ్యతికించాలని అన్నారు.

కరోనా మహిళా వారియర్ ఏఎన్ఎమ్ / ఎంఎ హెచ్ఎ(ఎఫ్) వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌ల సర్దుబాటులో కౌన్సిలింగ్‌లో జరిగిన అన్యాయాలను సరిచేసి, తక్షణమే ఎంపిహెచ్ఎస్(ఎఫ్)లుగా పదోన్నతులు కల్పించాలని తదితర డిమాండ్‌లు చేయడం జరిగింది.

## డిప్యూటీ సీఎంను కలిసిన మాడుగుల నియోజకవర్గం పరిశీలకులు



దేవరాపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడుని దేవరాపల్లి తారువ గ్రామంలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాడుగుల నియోజకవర్గానికి నూతనంగా నియమితులైన పార్టీ పరిశీలకులు ఊరుకూటి అప్పారావు, పార్టీ నాయకులు సుంకకర శ్రీనివాసరావు, గోర్లె అప్పలనాయుడు ఈ సందర్భంగా నియోజకవర్గం పరిధిలో మంత్రి ముత్యాల నాయుడు సహకారంతో పార్టీ క్యాడర్ మరింత బలోపేతం చేసేందుకు ఒక్కొక్క సచివాలయం పరిధిలోను ముగ్గురు కన్వీనర్లను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు సిద్ధం చేస్తున్నామని పార్టీ పరిశీలకులు అప్పారావు అన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆశయాలు ప్రజలకు నిత్యం చేరేవిధంగా ముగ్గురు కన్వీనర్లలో ఒకరు మహిళ ఇద్దరు పురుషులు ఉంటారని, వాలంటీర్ పరిధిలో ఇద్దరు గృహ సారదులను ఏర్పాటు చేయనున్నట్లు అందులో ఒక మహిళ ఒకరు పురుషుడు నియమించి మిగతా 11లో

## విశాఖ విమానాశ్రయంలో నిరీక్షణ

### బ్యాగేజీల కోసం పడిగాపులు పడుతున్న ప్రయాణీకులు



బ్యాగేజీల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణీకులు(ఫైల్‌ఫోటో)

గోపాలపట్నం, డిసెంబరు 11, ప్రభాతవార్త

అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతున్న విశాఖలోని అంతర్జాతీయ విమానాశ్రయం ప్రయాణీకులను సమయాభావానికి గురిచేస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెక్‌ఇన్ బ్యాగేజీ అందుకునేందుకు గంటల కొద్దీ సమయాన్ని వెచ్చించాల్సి వస్తుందని పలువురు ప్రయాణీకులు వాపోతున్నట్టు తెలుస్తుంది. నిర్ణీత సమయానికే సుదూర ప్రాంతాల నుంచి విమానంలో విశాఖకు చేరుకున్నప్పటికీ విమానాశ్రయం వెలుపలకు వచ్చేందుకు దాదాపుగా ప్రయాణం చేసినంత సమయాన్ని వెచ్చించాల్సి వస్తుందన్న వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. సరాసరిన రోజుకు 5 వేల మంది ప్రయాణీకులు రాకపోకలు సాగించే విశాఖ విమానాశ్రయంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడమే దీనికి కారణమన్న ఆరోపణలు గుప్పిస్తున్నారు. నిత్యం సుమారుగా 70 జాతీయ, అంతర్జాతీయ సర్వీసులను కొనసాగిస్తున్న విమానాశ్రయంలో అధిక శాతం ప్రయివేటు విమానయాన సంస్థలే తమ సర్వీసులను కొనసాగిస్తున్నాయి. వారు ఆడిందే ఆటగా పాడిందే పాట అన్న చందాన వ్యవహరిస్తూ ప్రయాణీకుల బ్యాగేజీలను ఇష్టారాజ్యంగా హేండిల్ చేస్తున్నట్టు, అందువల్ల బ్యాగేజీలలోని వస్తువులు కూడా దెబ్బతింటున్నట్టు ప్రయాణీకులు చెబుతున్నారు. సాధారణంగా డొమెస్టిక్ విమానం నుంచి దిగిన తర్వాత ప్రత్యేక బస్సులలో విమానాశ్రయం ఆవరణలోకి తీసుకువస్తుంటారు. ఆనక చెక్‌ఇన్ బ్యాగేజీలను తీసుకునే ప్రత్యేక కేంద్రం వద్దకు వెళ్ళాల్సి వుంటుంది. దీనికి గాను పట్టే సమయంలోనే ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా చెక్‌ఇన్ బ్యాగులు సదరు కన్వేయర్ బెల్టు సదుపాయాల ద్వారా ప్రయాణీకులకు అందుబాటులోకి రావాల్సి వుంది. విమానయాన సంస్థల సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తీవ్ర జాప్యం జరుగుతున్నట్టు తెలుస్తుంది. దీనివల్ల ప్రయాణీకులు అధిక సమయం వెచ్చించాల్సి వస్తుంది. సమయాభావాన్ని తగ్గించుకునేందుకు విమానాలను ఆశ్రయించే ప్రయాణీకులు ఈ మిగతా 11లో

## బీసీ జనగణన బిల్లుపై ఆలోచనే రాలేదా?

### ట్వీట్టర్ వేదికగా చంద్రబాబును ప్రశ్నించిన విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

బీసీ జనగణన బిల్లు అంశం ఎప్పుడూ ఆలోచనే రాలేదా? అంటూ వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి, చంద్రబాబును ప్రశ్నించారు. ట్వీట్టర్ వేదికంగా విజయసాయిరెడ్డి వ్యంగ్యాస్త్రాలను సంధించారు. 40+ ఇండస్ట్రీ విజనరీ బొల్లి నాయుడుకి బీసీ జనగణన బిల్లు గురించి ఎప్పుడూ ఆలోచనే రాలేదా? బీసీ జనగణన జరిగితేనే వారికి రాజ్యాంగపరమైన హక్కులు కలుగుతాయని తెలియదా? ఇస్త్రీ పెట్టే, రెండు కత్తెర్లిచ్చి ఇంకేమైనా అడిగితే బీసీల తోకలు కత్తిరిస్తానంటాడు చంద్రం! అంటూ పేర్కొన్నారు. మరో ట్వీట్‌లో 'బొల్లినాయుడుకి పిచ్చి ముదిరింది! హైదరాబాదు సీసీఎంబి డైరెక్టర్ డాక్టర్ లాల్జీసింగ్ 1991లోనే డిఎన్ఎ ఫింగర్ ప్రింటింగ్ సాంకేతికతను అభివృద్ధి చేశారు. కోర్టు కూడా దాని ప్రామాణికతను అంగీకరించింది. అప్పుడు చంద్రం బొచ్చెలు కడుగుతున్నాడు. సిగ్గుండాలి అన్నిటికి 'నేనే' అని పచ్చి అబద్ధాలు చెప్పడానికి.' అంటూ విజయసాయిరెడ్డి వివరించారు.

## ఉత్తర నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీలోకి జనసేన, బిజెపిల నుంచి చేరికలు

### - అన్ని వర్గాలకు మేలు చేసేలా పథకాలు : టీటీడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి





అల్లిపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త




రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి అన్ని వర్గాల వారు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని టీటీడీ చైర్మన్ వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి చెప్పారు. ఆదివారం విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని జనసేన, బిజెపీల నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన కార్యకర్తలను మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాల వారికి మేలు చేకూర్చేలా పథకాలు ప్రవేశపెడుతున్నారని ప్రశంసించారు. ప్రతి ఇంటికి ఆసరా ఇచ్చేలా చేపడుతున్న సంక్షేమానికి తమ వంతుగా ప్రజలు 175 స్థానాల్లో మిగతా 11లో

### అక్షరాస్యతపై అవగాహన... మహిళా సాధికారతకు మద్దతుగా చేపట్టిన

## 'రన్ టు రీడ్' విజయవంతం







ప్రభాతవార్త, విశాఖపట్నం

అక్షరాస్యతపై అవగాహనతో పాటు మహిళా సాధికారతకు మద్దతుగా రోటరీ ఇన్‌స్టిట్యూట్-2022 ఆధ్వర్యంలో ఆదివారం బీచ్ రోడ్డులో చేపట్టిన 'రన్ టు రీడ్' విజయవంతం అయింది. మిజోరం గవర్నర్ కె. హరిబాబు, రోటరీ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ సిహెచ్ కిషోర్ కుమార్‌లు జెండా ఊపి ప్రారంభించారు. సుమారు ఏడువేల మంది గ్రీన్ టీ షర్టులతో బీచ్ రోడ్డులో పరుగెత్తడంతో బీచ్ రోడ్డు పచ్చటి సముద్రంలా మారింది. వైజాగ్ డైమండ్స్ ప్రెసిడెంట్ రోటేరియన్ రాంబాబు మాట్లాడుతూ నగరానికి చెందిన పలువురు రొటేరియన్ల సహకారంతో విజయవంతంగా నిర్వహించామన్నారు. రన్ టు రీడ్ కార్యక్రమంలో ఏయూ, ఇండియన్ నేవీ, కోస్ట్‌గార్డ్, ఐటి కంపెనీ ఉద్యోగులు, సిఐఎస్ఎఫ్‌కు చెందిన పలువురు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర జిల్లాలపై జగన్ ఫోకస్

### సర్వేల ఆధారంగా సీట్లు...గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మక ఎత్తుగడ

విశాఖపట్నం, డిసెంబర్ 11 ప్రభాతవార్త



విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. విశాఖపట్నం జిల్లాలో ఉన్న నియోజకవర్గం వైసీపీకి పట్టు ఉన్నట్టు కనబడుతున్న వాస్తవంగా విశాఖపట్నం జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీకి పట్టుకున్నట్లు కనబడుతుందని గమనించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నం జిల్లాపై ఫోకస్ పెట్టినట్లు తెలుసో ంది. గత ఎలక్షన్‌లో కూడా విశాఖపట్నం జిల్లాలో ఎక్కువ స్థానాలు టీడీపీ పార్టీ గెలవడం వల్ల ఈ సారి కూడా అలాంటి అవకాశం ఇవ్వకూడదని గమనించి విశాఖపట్నం జిల్లాపై ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. కావున ఈ సారొ కొత్త అభ్యర్థులను వెతుకుతున్నట్లు సమాచారం. ఈ జిల్లాలో మూడు నాలుగు సార్లు సర్వేలు చేయించుకున్న ముఖ్యమంత్రి విశాఖపట్నం జిల్లాపై ఎక్కువ ఫోకస్ చేసినట్లు సమాచారం. సరైన అభ్యర్థుల గురించి వేట ప్రారంభించడం జరుగుతుంది. అభ్యర్థులు ఎవరనేది ఇప్పటికే సర్వే చేయించుకున్నట్లు తెలుస్తుంది. ఈ విశాఖపట్నం జిల్లాలో తెలుగుదేశానికి గట్టిపట్టు ఉన్నట్లు సర్వే చేయించుకున్న ముఖ్యమంత్రి దీనికి గల కారణాలు ఏమిటన్నది తెలుసుకున్నారు. ఇక్కడ సరైన నాయకత్వం లేనట్లు గుర్తించిన అధినాయకుడు సుబ్బారెడ్డిని ఈ ఉత్తరాంధ్ర జిల్లాలకు ఇన్‌చార్జిగా పెట్టడం జరిగింది. అప్పట్నుండి ఇప్పటివరకు ఈ మధ్యకాలంలో సర్వే చేయించుకుని తెచ్చుకున్న ముఖ్యమంత్రి వైసీపీ గ్రాఫ్ పెరిగినట్లు సర్వేలు చెబుతున్నాయి. ఆయన ఒక నిర్ణయానికి వచ్చినట్లు వచ్చే ఎలక్షన్లో కొత్త అభ్యర్థులు అవకాశం ఇస్తున్నట్లు తెలిసింది. ఆ కొత్త ముఖాలు ఎవరిని కొద్ది రోజుల్లో బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. విశాఖపట్నం జిల్లాలో ముఖ్యంగా సౌత్ నార్త్ వెస్ట్ ఈస్ట్ భీమిలీ గాజువాక నియోజకవర్గాల్లో అభ్యర్థులను గుర్తించినట్లు తెలుస్తోంది. వీటిలో రెండు నియోజకవర్గాల్లో పాతవారికి అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. మిగతా వాటిలో కొత్త అభ్యర్థులను పెడుతున్నట్లు తెలుస్తోంది. అనకాపల్లి జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గంలో పాయకరావుపేట నర్సీపట్నం మాడుగులు అనకాపల్లి చోడవరం, పెందుర్తి యలమంచిలి ఉన్నాయి. గత ఎన్నికల్లో గట్టిపట్టు ఉన్నట్లు తెలిసిన ఈసారి వైసీపీ గ్రాఫ్ తగ్గినట్లు సర్వేలు చెప్తున్నా ఆ నియోజకవర్గాలు ఏమన్నది ముఖ్యమంత్రి తన దగ్గరికి తెచ్చుకున్నటు్ల సమాచారం. పాయకరావుపేట నర్సీపట్నం, అనకాపల్లి, యలమంచిలి, పెందుర్తి, చోడవరం ఈ నియోజకవర్గాల్లో వైసీపీ గ్రాఫ్ తగ్గినట్లు ముఖ్యమంత్రి తన సర్వేలు చేయించుకున్నట్లు తెలుస్తుంది. ఒక మాడుగుల నియోజకవర్గం వైసీపీకి బాగా పట్టుఉన్నటుతన మిగతా 11లో

## నేరాల నియంత్రణకై పోలీస్ నిఘా

### -అనుమానాస్పద ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు - 33 మంది డ్రంక్ అండ్ డ్రైవర్లపై కేసులు నమోదు



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలో నేరాలను నియంత్రించేందుకు నగరమంతా పోలీసులు విస్తృత తనికీలు నిర్వహిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టి ప్రజాశాంతికి భంగం కలుగజేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది ఈనెల 10వ తేదీన మిగతా 11లో



## తుపాకీ గురిపెట్టినప్పుడు ఏకాగ్రతను కోల్పోకూడదు

### - ప్రతి ఒక్క బుల్లెట్టు లక్ష్యం వైపే పడే విధంగా తర్ఫీదు పొందాలి - వార్షిక ఫైరింగ్ శిక్షణా కార్యక్రమంలో సీపీ శ్రీకాంత్

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

తుపాకీ గురిపెట్టినప్పుడు ఏకాగ్రతను కోల్పోకూడదని విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ సిబ్బందికి సూచించారు. విశాఖ నగర పోలీస్ అధికారులకు ఈనెల 10, 11వ తేదీల్లో గ్రే హౌండ్స్ ఫైరింగ్ రేంజ్‌లో వార్షిక ఫైరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీపీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పోలీస్ అధికారులు తమ ఆయుధాలతో పాల్గొని నైపుణ్యాన్ని మెరుగుపరుచుకొన్నారు. ఈ సందర్భంగా సీపీ శ్రీకాంత్ మాట్లాడుతూ పోలీసులకు శిక్షణ సమయంలో నేర్చుకున్న అన్ని మెళకువలను సదా గుర్తు పెట్టుకోవడానికి ఏటా గ్రే హౌండ్స్ ఫైరింగ్ రేంజ్‌లో ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ శిక్షణ ఇస్తున్నట్టు పేర్కొన్నారు. వీఐపి సెక్యూరిటీ అధికారులు, పోలీసు అధికారులు, ప్రజామిగతా 11లో

## పిఆర్ఎస్ఐ చైర్మన్‌గా డాక్టర్ పిఎల్‌కె మూర్తి




అల్లిపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

ప్రసిద్ధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థల ప్రజాసంబంధాల అధికారులు సభ్యులుగా ఉన్న భారత ప్రజాసంబంధాల సంఘం (పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా) విశాఖపట్నం శాఖ చైర్మన్‌గా డాక్టర్ పి.ఎల్.కె.మూర్తి ఆదివారం ప్రముఖ హోటల్ నందు జరిగిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు ఆదివారం జరిగిన పిఆర్ఎస్ఐ కార్యవర్గ ఎన్నికల ఫలితాలను ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కె.రామారావు ప్రకటించారు. జర్నలిజం మాస్ మిగతా 11లో

## అకాల వర్షం - ఆందోళనలకు గురైన అన్నదాతలు

### -:- తడిచిన వరిపంట - తరలిస్తున్న రైతులు





## వైనాట్ వైజాగ్' లక్ష్యంగా ముందుకు

### 30 రోజుల్లో.. ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ చార్జిషీట్-ఏపీలో ఐటీ అభివృద్ధి సున్నా !-విశాఖ నగర పరిధిలో రెండు టోల్ గేట్లు ఎందుకు ?



ప్రభాతవార్త, విశాఖపట్నం

దేశంలోనే ఆదాయార్జనలో 9వ స్థానం, అతిపెద్ద నగరాల్లో 3వ స్థానంలో ఉన్న విశాఖనగరం అభివృద్ధి విషయంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి పరచడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారతీయ జనతాపార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ఆరోపించారు. ఆదివారం బీచ్ రోడ్డులోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ కమీషన్ల కక్కుర్తికి రాష్ట్ర ప్రగతి బలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఐటి అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. విశాఖ అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం తీరు తదితర అంశాలపై 30 రోజుల్లో 'వైజాగ్ చార్జ్‌షీట్' విడుదల చేస్తామని ఆయన ప్రకటించారు. విశాఖ అభివృద్ధే అజెండాగా బీజేపీ ముందుకెల్తుందన్నారు. కొత్త కంపెనీలు రావడం అట్టుంచి ఉన్న కంపెనీలు ప్రభుత్వ తీరుకు భయపడి పారిపోతున్నాయన్నారు. ముఖ్యంగా మిగతా 11లో

## వడ్లపూడిలో ఆలయాలకు శంకుస్థాపన



గాజువాక, డిసెంబర్11, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి గ్రామంలో వడ్లపూడి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రామాలయంలో వినాయకుడు, శివాలయం, సాయిబాబా మొదలైన దేవా లయాలకు ధ్వజస్తంభం నిర్మాణం కొరకు శంకుస్థాపన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల పూడి వెంకటరామయ్య, గాజువాక నియోజ కవర్గ వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, సింహాద్రి ప్రొపరైటర్ ఎస్.రవి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్, అలాగే వార్డు వైసీపీ నాయకులు పాల్గొని పూజలు నిర్వ హించి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో 87వ వార్డు వైసీపీ ఇంచార్జి కోమటి శ్రీనివాస్, నాయకులు బొడ్డ గోవింద్, ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, ఆడారి శ్రీనివాస్, వడ్లపూడి గ్రామ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



## విశాఖ జిల్లా రజక పిక్నిక్ బ్రోచర్ విడుదల

గాజువాక, డిసెంబర్11, ప్రభాతవార్త.



ఈనెల 18వ తారీఖున జరిగే విశాఖ జిల్లా రజక పిక్నిక్ సంఘం పిక్నిక్ బ్రోచర్‌ను 58వ వార్డు కార్పొరేటర్ గులివిందల లావణ్య వార్డు అధ్యక్షులు గులివిందల కృష్ణ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగాలావణ్య మాట్లా డుతూ రజకులందరూ పిక్నిక్‌కు పెద్ద ఎత్తున హాజరవ్వాలని కోరారు. కార్యక్రమంలో పొన్నాడ మోహన్‌రావు, తోకాడ రాము, జయనాథు, కొనాడ సత్తిరాజు, అడ్డురి శ్రీను, వెంకటరావు పాల్గొన్నారు.

## 668వ రోజు దీక్షలో పాల్గొన్న టీఎన్‌టీయూసీ నాయకులు

గాజువాక, డిసెంబర్11, ప్రభాతవార్త



ఉక్కు సత్యాగ్రహి టి.అమృతరావు చిత్రపటానికి పూలమాలలు వేసి విశాఖ ఉక్కు శ్రామిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీవీఎస్ మూర్తి యాదవ్ ప్రారంభం చారు. ఈ శిబిరాన్ని ఉద్దేశించి మూర్తి యాదవ్ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో 32మంది ప్రాణత్యాగాలతో దక్షిణ భారతదేశానికి తలమానికంగా ఏర్పాటయిందని 26వేల ఎకరాల భూమి 64గ్రామాల రైతులు పరిశ్రమలు వస్తే తమ పిల్లల బతుకులు బాగుపడతాయనే ఉద్దేశ్యంతో ప్రభుత్వానికి ఇచ్చారని విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటైందని సొంత గనులు లేకపోయినా ఉత్పత్తి ఉత్పాదకతలో ఉరకలు వేస్తూ ముందుకు సాగుతున్నటువంటి కర్మాగారం అమ్మేయాలని నిర్ణయం వెంటనే వెన్కి తీసుకోవాలని డిమాండు చేశారు.కార్యక్రమంలో ఆదినారాయణ, కెఎస్ఎన్ రావు, నీరుకొండ రామచంద్రరావు, యు.రామస్వామి, వరసాల శ్రీనివాస్, జెఆర్‌కె నాయుడు, పాండురంగ జయరాజ్, వైటి దాస్, కరణం సత్యారావు, బొడ్డు రమణ, జె.జాన్, గొందేశి వేణురెడ్డి, కె.రాజు, వి.సన్యాసిరావు, నెల్లి అప్పలరాజు, అవతారం, కోమటి శ్రీనివాసరావు, టీఎన్‌టీయూసీ నుండి కారి రమణ, భాస్కర్‌రావు, చట్టి అప్పారావు, హెచ్.సతీష్, గొడు లావణ్య, రాజేశ్వరి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## రజకుల సమస్యను పరిష్కరించిన యువశ్రీ

గాజువాక, డిసెంబర్11, ప్రభాతవార్త



పెందుర్తి మండలం వేపగుంట దగ్గర ఉన్న అప్పన్నపాలెం సింహపురి లేఅవుట్‌లో గఅల ప్రభుత్వంలో పంచకర్ల రమేష్‌బాబు ద్వారా రజకులకు ఇచ్చిన దోభీఘాట్‌కు స్థలం ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఆ స్థలంలో షెడ్ నిర్మాణం పనులు చేస్తూ ఉండగా రెవెన్యూ అధి ఆరులు అభ్యంతరం తెలుపుతున్నారని ఆంధ్రప్రదేశ్ రజక కార్పొరేషన్ డైరక్టర్ యువశ్రీ, విశాఖ జిల్లా వైసీపీ కార్యాలయంకి వెళ్లి పంచకర్లకు తెలపగా వెంటనే స్పందించి రెవెన్యూ అధికారులతో మాట్లాడి రజకుల సమస్యకు పరిష్కారం చూపించారు. దీంతో సమస్యతో వచ్చిన రజకులందరూ యువశ్రీకి కృతజ్ఞతలు తెలిపారు.

## పిలకవానిపాలెంలో అమ్మవార్లను ఊరేగించిన భవానీలు

గాజువాక, డిసెంబర్11, ప్రభాతవార్త



పిలకవానిపాలెం శ్రీ నవదుర్గ ఆలయంలో చండి దీక్షలో భాగంగా గురుభవాని గిన్ని శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పిలకవానిపాలెం గ్రామ దేవతలకి పసుపు కుంకుమ సమర్పించే కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ మార్కెట్ కమిటీ డైరక్టర్ చుక్కా వరలక్ష్మి పాల్గొన్నారు. తన శిరస్సు పై అమ్మవారిని ఊరేగించడం తన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భవానీ భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## లబ్బర్తిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం

రాజవొమ్మంగి, డిసెంబరు 11, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం లబ్బర్తి గ్రామంలో ఆదివారం అరకు పార్లమెంట్ టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు ఆధ్వర్యంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని మండలంలో మొదటిగా ప్రారంబించారు. గ్రామంలో 100 గృహాల్లో ఇంటింటా సర్వేలో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు పెంపు, రహదారులు, త్రాగునీరు, విద్యుత్ చార్జీలు పెంపు, మహిళలు భద్రతలో ప్రభుత్వం చేస్తున్న పలు అంశాలపై టిడిపి శ్రేణులు ప్రజాభిప్రాయ సేకరణలో నమోదు చేసారు. సర్వే నివేదికను పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పంపుతామని పెద్దిరాజు అన్నారు. ఈకార్యక్రమంలో దంతులూరి శివరామచంద్రరాజు, గొల్లపూడి పెద్దిరాజు, టిడిపి మాజీ యంపిటిసిలు మాతిరెడ్డి సోమినాయుడు, ఈకా ఆదినారాయణ, లబ్బర్తి ఉపసర్పంచ్ రాజేశ్వరి, వార్డుమెంబరు సూరిశెట్టి కుమారి, పంచాయతీ పార్టీ అద్యక్షులు సూరిశెట్టి సురేష్, జెట్టి మధు, మట్టా సత్యనారాయణ, మరిచట్ల శ్రీను, మరిసే సత్తిబాబు, పెట్ల అప్పలరాజు, పసగడుగుల తేజ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..

## వైద్యసేవలు పొందుతూ విఆర్ఏ మృతి



రాజవొమ్మంగి, డిసెంబరు 11, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం శరభవరం విఆర్ఏ నడిగట్ల ఎండయ్య (64) గాయాలుతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ 10 తేదీ ఉదయం మరణించినట్లు రాజవొమ్మంగి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 9 తేదీన ఎండయ్య తహాశీల్దారు కార్యాలయానికి వెళ్ళి వస్తూ అంబేద్కర్ బొమ్మ సమీపంలో కళ్ళు తిరిగి రోడ్డుపై పడిపోవడంతో తలకు గాయాలు అయ్యాయని అన్నారు. రాజవొమ్మంగి పిహెచ్‌సికి తరలించగా ప్రాధమిక చికిత్స చేసి రంపచోడవరం రిఫర్ చేసారన్నారు. అక్కడ నుండి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని వైద్యసేవలు పొందుతూ మరణించినట్లు వెల్లడించారు. ఎండయ్య సుగర్, బిపి వ్యాధులతో బాధపడుతున్నాడని ఎస్ఐ తెలిపారు. ఆసుపత్రిలో కుటుంబీకులు, రాజవొమ్మంగి విఆర్ఓ భారతి, దూసరపాము విఆర్ఏ రాజబాబు సమక్షంలో శవపంచనామాను నిర్వహించి పోస్ట్‌మార్టమ్ తదుపరి ఎండయ్య మృతదేహాన్ని బంధువులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, కానిస్టేబుల్ డి.రమణ, కుటుంబీకులు పాల్గొన్నారు. ఎండయ్య మృతి పట్ల ఇన్‌చార్జి తహాశీల్ధారు అల్లు సత్యనారాయణ ఆద్వర్యంలో రెవిన్యూ ఉద్యోగులు సంతాపం తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందించాల్సిన అంత్యక్రియలు ఆర్థిక సహాయంలో భాగంగా రూ.15 వేలును కుటుంబీకుల విఆర్ఓ సీతారపు నానాజీ ద్వారా అందించడం జరిగిందని అల్లు సత్యనారాయణ అన్నారు. 2003 సం. నుండి విఆర్ఏగా ఎండయ్య పనిచేస్తున్నట్లు డిటి సత్యనారాయణ తెలిపారు.

## తుపాను ప్రభావంతో చలిగాలులతో వృద్ధుల ఇబ్బందులు

పాయకరావుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మాండూస్ తుపాన్‌తీవ్ర వాయుగుండంగా మారడంతో ఈతుపాన్‌ప్రభావం వల్ల ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు పేటప్రాంతప్రజలు తప్పనిసరిఅయితే తప్ప బైటకురాని పరిస్థితులలో ఇళ్ళల్లోనే ఉండిపోయారు. లోతట్టుప్రాంతాలలో నీరుచేరడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలిగా లుల ప్రభావంతో వృద్ధులు ఇబ్బందులు వర్ణనాతీతంగాఉన్నాయి. రోడ్లమీదనుంచి వర్షం నీరు తటస్థంగా నిలిచిపోవడంతో బాటసారులు వాహనదారులు అనేకఅవస్థలు పడ్డారు. రోడ్లమీద ఉన్న గోతులలో నీరుచేరడంతో కనపడని గోతులకారణంగా ఇబ్బందికరపరిస్థితులు ప్రత్యక్షంగా ఉన్నాయి. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సముద్రంలోనికి వేటకు వెళ్ళరాదని అధికారులు తెలియచేసారు. వరిపైరును రైతాంగం ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్తలు పాటించాలనివరికోతలను తాత్కాలికంగా వర్షాలు తగ్గుముఖంపట్టేవరకూ వాయిదా వేసుకోవాలని అధికారులు తెలిపారు.

## 16ఏళ్ళయినా మా హక్కులు నెరవేర్చలేదు

### ఎంపి సత్యవతమ్మకు వినతిపత్రం



ఎస్‌రాయవరం, డిసెంబర్ 11 ప్రభాతవార్త

అనకాపల్లిజిల్లా ఎస్‌రాయవరం మండలం ఎన్ఎఒబి నిర్వాసితులైన వాకపాడుపంచాయితీబంగా రమ్మపాలెం, వాకపాడు కాపులవాతాడ గ్రామాలస ర్పంచ్ మైలపల్లిశ్రీను, మాజీఎంపీటీసీలుమైలపల్లిరా జారావు, చోడిపల్లికోదండరావు, వైకాపానాయకులు కార్యకర్తలు పార్లమెంటుసభ్యురాలు సత్యవతమ్మకు అందచేసిన వినతిపత్రంద్వారా తమసమస్యలు తెలియచేసారు. ఎన్ఎఒబి నిర్మాణం 2005లో ప్రారంభించిన అప్పట్లో మాహక్కులు నెరవేరుస్థామని హామీలుఇచ్చారని 2010వరకూ నెరవేర్చలేదని దీంతో గ్రామస్థులమంతా ఏకమై 72రోజులపాటుశాంతియుతధర్నాచేసామని అయితే 73వరోజున ఎన్ఎఒబి నిర్మాణంనుండి విశాఖపట్నంకలెక్టర్ కార్యాలయం వరకూ 90కిలోమీటర్లు పాదయాత్రచేస్తే మాకు 14హక్కులను అప్పటి కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంఎల్‌సి సంభందిత అధికారులు గ్రామప్రజలు నాయకులసమక్షంలో నెరవేరుస్థామని చెప్పి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే దాదాపునేటికి 16ఏళ్ళపూర్తయినా ఎన్ఎఒబి నిర్మాణం 80శాతం పూర్త య్యిందని కానీ మాహక్కులుఒక్కటీకూడా నేటివరకూ నెరవేరలేదన్నారు. మాహక్కులను సాధించుకోవడానికి మరలాగ్రామప్రజలంతా కలసి ధర్నాచేసేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం మాజీవనం గడవడం దినదినగండంగా ఉందన్నారు. మాకు మూలాధారమైన శారదా,వరాహ నదులను పూర్తి ఆధీనంలోనికి తీసుకున్నట్లు తెలిపారు. మిగిలిన సముద్రమార్గాన్నికూడా డ్రెడ్జింగ్ పనులు మొదలుపెట్టి మాకు దక్కకుండా చేస్తున్నారని పేర్కొన్నారు.మాసమస్యలపై స్పందించి నిర్వాసితులై ఉపాధికోల్పోయిన మాయొక్క హక్కులనునెరవేర్చాలని కోరుతున్నట్లు తెలిపారు. జెట్టీనిర్మాణం పూర్తయ్యేవరకూ నెలసరిబృతిచెల్లించాలని, చేపలు అమ్ముకునే మహిళలకు పురుషులతో పాటుగా సమానంగాఆర్థికసహాయాన్ని ప్రకటించాలని, ప్రతికుటుంబానికి ఆర్‌కార్డుజారీచేసి శాశ్వత ఉద్యోగాలుకల్పించాలని, మత్స్యకారుల జీవనాధారమైన శారదా, వరాహ నదులను స్వాధీనంచేసుకున్నందుకుప్రతికుటుంబానికి 5లక్షలు నష్టపరిహారం కల్పించాలని, లేబర్ కాంట్రాక్టుపనులు స్థానికులకే కేటాయించాలని, నిర్వాసితగ్రామాల్లో సామాజిక అభివృద్ధికి మౌళికవసతులుకల్పించాలన్న తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపి సత్యవతమ్మకు అందచేసారు.

## ఫార్మాసిటి, ఎన్టీపిసిల్లో అనర్హులకు ఉద్యోగాలంటూ

### ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌పై ఆరోపణలతో పార్టీ మండల అధ్యక్ష పదవికి చిన్నారావు రాజీనామా

పరవాడ, డిసెంబర్11, ప్రభాతవార్త



ఫార్మాసిటిలో భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాసాలు కల్పించకుండా స్థానికేతురులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారంటు ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌పై ఆరోపణలు చేస్తు పరవాడ మండల వైసిపి అధ్యక్షులు బొద్దపు చిన్నారావు తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. ఈమేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేసారు. తాను వైఎస్సార్ పార్టీ భలోపేతానికి అత్యధిక కృషి చేసానని అయితే పార్టీని నమ్ముకున్న వారికి తగిన ఉపాది కల్పించలేకపోయానని అన్నారు. ఇటీవల ఫార్మాసిటిలో నూతన అగ్నిమాపక వాహాణం రాంకీకి వస్తె ఎమ్మెల్యే తరుపున పనిచేస్తున్న వారు నిర్వాసిత యువకులకు కాకుండా స్థానికేతురులకు ఉపాది కల్పించారని ఆరోపనలు చేసారు.పార్టీలో ఇంత కాలం పనిచేసిన తాను ఫార్మా, ఎన్టీపిసి నిర్వాసితులకు ఎటువంటి ఉపాది కల్పించలేక వారి కోసం ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు ఎన్నిసార్లు చెప్పిన వినలేదని అన్నారు. మండలంలో కొందరు ఎమ్మెల్యే అనుచరులమంటు పరిశ్రమల్లో స్థానికులకు కాకుండా స్థానికేతురులకు ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని వీటిపై తాను మనస్థాపం చెంది నిర్వాసితులు న్యాయం చేయలేని పార్టీ పదవి వద్దు అంటు పదవికి రాజీనామా చేస్తున్నానని అన్నారు.

## పరవాడ మండల నూతన వైసిపి అధ్యక్షునిగా రామారావు



పరవాడ, డిసెంబర్11, ప్రభాతవార్త

మండల నూతన వైయస్ఆర్ పార్టీ అధ్యక్షనిగా కోన రామారావును నియమించినట్లు పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ కార్యాలయం నుండి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసారు.జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మశ్రీ అదేశాలుతో మండల నూతన అధ్యక్షునిగా కోన రామారావును నియమిస్తున్నట్లు ఇకపై పార్టీ కార్యక్రమాలు అన్ని రామారావు ఆద్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## 'ఖాకీ'చాకచక్యం.. దొంగలకు శ్రీకృష్ణజన్మస్థానం

### చోరీ ఫిర్యాదు అందుకున్న 24 గంటల్లో చేధించిన 'పోలీసులు'

కొయ్యూరు, డిసెంబర్11, ప్రభాతవార్త



చోరీజరిగి తన నగదు అపహారణకు గురైనట్టు ఓ బాధితుడు ఫిర్యాదుచేసిన 24గంటలు గడవకముందే పోలీసులు ఎంతోచాకచక్యంగా వ్యవహరించి దొంగలను పట్టుకుని అరెస్టుచేసిన సంఘటన వివరాలిలా ఉన్నాయి. ఏజన్సీప్రాంతంలో కిరాణావ్యాపారం చేసే నర్సీపట్నం కొత్తవీధికి చెందిన ఎల్లవుగోవిందరావు అనేవ్యక్తి ఈనెల6న వ్యాపారనిమిత్తం ఉదయం 6గం,ల సమయంలో రూ.1,50,000ల నగదుతో నర్సీపట్నంలో బయలుదేరి మండలంలోని డౌనూరుగ్రామంవద్దకు వచ్చాక బైక్‌ను ఆపి, ఓ హోటల్‌లో టిఫిన్‌చేయడానికి వెళ్లగా అతనిని అప్పటికే ఫాలో అవుతూవస్తున్న దొంగలు గోవిందరావు హోటల్‌వద్ద బైక్ ఆపి టిఫిన్‌కు వెళ్లడంచూసి, గోవిందరావు బైక్‌లో రూ.1,50,000ల నగదుతో ఉన్నబ్యాగును అపహరించి అక్కడినుండి బైక్‌లపై పరారైపోయారు. అటుపై నగదు చోరీకి గురైనట్టు గుర్తించిన బాధితుడు గోవిందరావు చుట్టుప్రక్కల గ్రామాల్లో దొంగలకై వెతికి ఫళితంలేకపోవడంతో ఈనెల9న కొయ్యూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేసాడు. దీనితో కేసునమోదుచేసిన కొయ్యూరుసిఐ ఎ.స్వామినాయుడు, ఎస్ఐ రాజారావు ఎంతోచాకచక్యంగా వ్యవహరించి, నర్సీపట్నం, డౌనూరుమద్యగల సిసికెమేరాల పుటేజీల్లో లభ్యమైన అనుమానితుల ఫోటోలను, కేడిపేట, నర్సీపట్నం పోలీసుస్టేషన్లకు పంపించడం జరిగింది. దీనితో అన్నివైపులనుండి పోలీసులు చక్రబంధంచేసి, ఎట్టకేలకు కేడిపేట ఎస్ఐ, కానిస్టేబుల్స్ దుర్గప్రసాద్, కూర్మారావు, ప్రసాద్‌ల సహకారంతో 10వతేదీన మండలంలోని కొండగోకిరిగ్రామశివారులో కొయ్యూరు సిఐ స్వామినాయుడు, ఎస్ఐ రాజారావు, సిబ్బంది పట్టుకోవడం జరిగింది. నిందితులు కేడిపేటకు చెందిన గంటారవీంద్ర(రవి), వడ్డాదిమాడుగులకు చెందిన గంటాభీమరాజు, అలాగే కొత్తవలసకు చెందిన ఎలియాకుమార్‌లుగా గుర్తించి, వారివద్దనుండి రూ.1,50,000లు నగదు, రెండుబైక్‌లు, రెండు మొబైల్‌ఫోన్లు స్వాధీనంచేసుకుని సీజ్‌చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించారు. కాగా ఫిర్యాదు అందుతున్న 24గంటలు గడవకముందే నిందితులను పట్టుకున్న పోలీసులు పలువురి అభినందనలు పొందుతున్నారు.

## ఈ కల్వర్టుకు 'మోక్షం' కలిగేదెన్నడో..?

### చింతలపూడి-గింజర్తి మధ్య రాకపోకలు కట్



కొయ్యూరు, డిసెంబర్11, ప్రభాతవార్త

మండలంలోని చింతలపూడి పంచాయితీ, చింతలపూడి, గింజర్తి గ్రామాలమద్యనున్న కల్వర్టు పూర్తిగా శిధిలమైపోవడంతో ఈ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంపై ఒక్క చింతలపూడి, గింజర్తి గ్రామాల ప్రజలకేకాక మండలకేంద్రానికి వచ్చే కంఠారం, కొమ్మిక, బాలారం, ఆడాకుల, బకులూరు పంచాయితీలకు చెందిన ఎన్నోగ్రామాల ప్రజలు రాకపోకలకు అధారపడిఉన్నారు. అయితే ఈ కల్వర్టు శిధిలమై ఏళ్లగడుస్తున్నా మర్మతుపనులకు నోచుకోవడంలేదు. ఈ కల్వర్టు శిధిలమైపోవడంతో ప్రత్యమ్నాయంగా లొద్దిపాకలు, సింగరాళ్లపాడు గ్రామాలమీదుగా అదనపుదూరంతో ప్రయాణం సాగించాల్సి వస్తోంది. ఎన్నిమార్లు వినతులు అందించినా ఈ కల్వర్టు నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టలేదన్న విమర్శలు వినబడుతున్నాయి. దీనితో ఈ కల్వర్టుకు మోక్షం కలిగేదెన్నడో?నంటూ ఈ ప్రాంతప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## రావణాపల్లిల్లో జగనన్న కాలనీ పరిశీలన

### ఎంపిడీఓ ఎస్ డేవిడ్‌రాజు

గొలుగొండ డిసెంబర్ 11,ప్రభాతవార్త



రావణాపల్లి గ్రామ పంచాయితీలో నిర్మాణం జరుగుతున్న జగనన్న కాలనీ పనులను ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజు పరిశీలించారు. లబ్ధిదారుల నిర్మించుకుంటున్న ఇల్లును సంద్సించి వారితో మాట్లాడారు. త్వరత గతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాని అన్ని విధాల ప్రభుత్వం సహకారం అందిస్తుదన్నారు. ఇబ్బందులు ఏమైనా ఉంటే సిబ్బంది దృష్టికి తీసుకుకావాలని,కాలనీకి అన్ని వసతులు సమకూర్చడం జరిగిందనిన్నారు. అలాగే ఇంటి నిర్మాణాలు ప్రారంభించని అబ్ధిదారుల పట్టాలు రద్దుచేస్తామని.తక్షణం నిర్మాణం ప్రారంభించాలని సూచించారు. హౌసింగ్ అధికారులు సూచనలు ప్రకారం నిర్మిస్తున్న ఇల్లుకు బిల్లులు చెల్లింస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు,ఎఎంసి చైర్మన్ కోల్లు సత్యనారాయణ,హౌసింగ్ ఎయి మదు,పంచాయితీ కార్యదర్సి అప్పారావు,స్కూలు చైర్మెన్ చిరంజీవి,కోల్లు లోవరాజు,సచివాయం సిబ్బంది మంగ,నవీన్,గ్రామ వాలంటీర్లు,అబ్ధిదారులు పాల్గోన్నారు.

## సంపద కేంద్రాలకు ట్రై సైకిళ్ల పంపిణీ

### ఇఓపిఆర్‌డి లాలం సీతయ్య



గొలుగొండ డిసెంబర్11,ప్రభాతవార్త

గ్రామ పంచాయితీల్లో నిర్వహణలో ఉన్న సెత్తనుండి సంపద కేంద్రాలకు ప్రభుత్వంమంజూరు చేసిన ట్రై సైకిళ్ళును పంపినీ చేస్తున్నట్లు ఇఓపిఆర్‌డి లాలం సీతయ్య తెలిపాయి. సోమవారం అయా పంచాయితీల కార్యదర్సులకు స్థానిక ప్రజా ప్రతినిదులు సర్పంచ్‌లు చేతులుమీదిగా అందజేయడం జరుతుందని అన్నారు. ఈ పంపినీకి క్లాప్ మిత్రాలను తీసుకురావాలని కార్యదర్సులకు అదేశించామన్నారు. సంపద కేంద్రాలు నిర్వహణతో పాటు గ్రామ పంచాయితీలు స్వచ్ఛ పర్యవేక్షణలో బాగాంగా ఈ ట్రై సైకిళ్ళు అందజేస్తున్నట్లు తెలియజేసారు.

## 19న సంగులోయలో మెగా వైద్యశిబిరం

జి.మాడుగుల, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలో లువ్వాసింగి పంచాయితీ సంగులోయ గ్రామంలో ఈ నెల 13న జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంజీవని మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. పిల్లల డాక్టర్ ఆడవారి కోసం మహిళా డాక్టర్, కళ్ల సమస్యల డాక్టర్, సాధారణ వైద్య నిపుణులు విచ్చేస్తున్నారని ఆయన వైద్య శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని అన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు, సహాయకులకు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. గిరిజన ప్రజలందరు మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జాన్ వెస్లీ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ప్రభాతవార్త, విశాఖపట్నం

ఏపీ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ నేతృత్వంలో ఏలూరు పట్టణంలోని కార్మెల్ మినిస్ట్రీస్ నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పండుగ సందర్భంగా భక్తులకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్యంగా పాల్గొన్న జాన్ వెస్లీ క్రిస్మస్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం జాన్‌వెస్లీని కార్మెల్ మినిస్ట్రీస్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్మెల్ మినిస్ట్రీస్ వ్యవస్థాక అధ్యక్షులు రెవరెండ్ టి.ఎబినేజర్ శాస్త్రి మాట్లాడుతూ సంఘ కార్యకలాపాలను విరించారు. కార్యక్రమంలో ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ భర్త పెదబాబు తదితరులు మాట్లాడుతూ క్రిస్టమస్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు.

## విశాఖకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కూన కాళిదాసుకు గౌరవ డాక్టరేట్

### విజయవాడ పున్నమి ఘాట్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డాక్టరేట్‌ను అందజేసిన అమెరికా గుర్తింపు పొందిన హెచ్ఎస్‌సి యూనివర్సిటీ - హర్షం వ్యక్తం చేస్తున్న పలు సంస్థలు

విశాఖపట్నం, డిసెంబర్ 11 ప్రభాతవార్త



విజయవాడ పున్నమి ఘాట్‌లో జరిగిన యూనివర్సిటీ జాతీయ అవార్డుల స్నాతకోత్సవ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కూన కాళిదాస్‌కి అమెరికా గుర్తింపు పొందిన హోలీ స్పిరిట్ క్రిస్టియనిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసి ఘనంగా సన్మానం చేశారు. ఈహెచ్ఎస్‌సి యూనివర్సిటీ నేషన్ అసోసియేషన్ ఫర్ థియలాజికల్ అసోసియేషన్ (నాటా), ఇండియా, డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ, టెక్ససెస్, యూఎస్ఎలకు గుర్తింపు ఉంది. సమాజ హితమే పరమావధిగా కొన్ని దశాబ్దాలుగా గ్రామీణ, ఆదివాసీ సమస్యలపై అనేక కథనాలను, ఇంటర్వ్యూలను కాళిదాసు రాస్తున్నారు. ముఖ్యంగా తన కలాన్ని, గళాన్ని ప్రజల సమస్యల సాధన దిశగా అంకిత భావంతో పనిచేస్తున్నందుకు, బెస్ట్ సోషల్ సర్వీస్ విభాగంలో సోషల్ జర్నలిజానికి ఈ గౌరవ డాక్టరేట్ను ఇస్తున్నామని హెచ్ ఎస్‌సి యూనివర్సిటీ అధికార ప్రతినిధులు తెలిపారు. కన్నుల పండుగగా జరిగిన ఈ స్నాతకోత్సవం యూనివర్సిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ఆనందకుమార్, రిజిస్ట్రార్ డా.సుమన దయాల్, రాష్ట్ర కో-ఆర్డినేటర్ డా.వరప్రసాద్, డా.జి.శ్యామ్యూల్ జాన్, డా.ప్రేమానందం, ఎంఎస్ దయానంద్, అడ్మినిస్ట్రేటర్ కె.శాంతిప్రియలు ఈ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. కో ఆర్డినేటర్ శ్వేత ఆధ్వర్యంలో ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను సభికులను అలరించాయి. డా.కూన కాళిదాస్‌కు ఈ గౌరవ డాక్టరేట్ రావడం పట్ల కుటుంబ సభ్యులు బెండి అరుణ, కూన వర్షిణి, బెండి శ్రీనివాస్, దవిల అనిత, దవిల మణి, పలు సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పదో తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



విశాఖపట్నం, డిసెంబర్ 11, (ప్రభాతవార్త)

ముడసర్లోవ పార్క్‌లో ఆదివారం ఎన్ఎంసిహెచ్ స్కూల్ 87-88 బ్యాచ్ 5వ వార్షికోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. కొంతమంది విద్యార్థులు పాటలు పాడి వారి ప్రతిభా పాటవాలను చాటుకున్నారు. లక్కీడిప్, అంత్యాక్షరి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు రాయుడు వెంకటరమణ, పలివెల సూర్యప్రకాష్, జి.సత్యనారాయణ, కండిపిల్లి శ్రీను, సీతిన నరసింహమూర్తి, అబ్రహాం, సుదేష్, కిలాని రాంబాబు, కెవిఎల్ నరసింహం, జి.శ్రీనివాసరెడ్డి, రామరాజు, రాజారావు, కె.మధు, ఆనందకుమార్, రాజు, శ్రీను, సుదర్శన్, వెంకటరావు, జగదాంబ, వి.విజయ, కె.విజయ, తదితర విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 175 స్థానాలతో సీఎంని ఆశీర్వదించాలి

## అన్ని వర్గాలకు మేలు చేసేలా పథకాలు

## టిటిడి చైర్మన్, వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి



ప్రభాతవార్త, విశాఖపట్నం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి అన్నివర్గాల వారు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని టిటిడి చైర్మన్, వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి చెప్పారు. విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గంలోని వివిధ పార్టీల నుంచి వైయస్సార్‌సీపీలో చేరిన కార్యకర్తలను ఆదివారం మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాల వారికి మేలు చేకూర్చేలా పథకాలు ప్రవేశపెడుతున్నారని ప్రశంసించారు. ప్రతి ఇంటికి ఆసరా ఇచ్చేలా చేపడుతున్న సంక్షేమానికి తమ వంతుగా ప్రజలు 175 స్థానాల్లో విజయాలనిచ్చి ముఖ్యమంత్రిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు, ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, మాజీ శాసన సభ్యులు తైనాల విజయ్‌కుమార్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ సుజాత, పార్టీ అదనపు కార్యదర్శి రవిరెడ్డి, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ, కార్పొరేటర్ బాణాల శ్రీనివాసరావు, కంపా హానోక్, అనిల్ కుమార్ రాజు, ఉషశ్రీ రెయ్యి వెంకటరమణ, శశికళ, బర్కత్ అలి, వావిల ప్రసాద్, పార్టీ నాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ, పేడాడ రమణకుమారి, పిల్లా వెంకటలక్ష్మి, బిఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉత్తేజాన్ని పెంపొందిస్తాయి

## షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన కె కె రాజు

అల్లిపురం డిసెంబర్ 11, ప్రభాతవార్త



క్రీడలు మానసిక ఉత్తేజాన్ని పెంపొందిస్తాయని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఈమేరకు అల్లూరి సీతారామరాజు 125వ జయంతోత్సవ సందర్భంగా ఎఫ్ కె వై ఎస్ ఆధ్వర్యంలో వైజాగ్ క్షత్రియ యూత్ వింగ్, క్షత్రియ సంక్షేమ సమితి వారి సహకారంతో ఐఎస్ఎన్ రాజ షటిల్ కోర్టు ఆదివారం ఉదయం ఏర్పాటుచేసిన షటిల్ బ్యాడ్మింటన్



టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామరాజు గెరిల్లా పోరాటం ద్వారా వెనుకబడిన వర్గాల గిరిజనలను బ్రిటిష్ వారి కబంధహస్తల నుండి విముక్తి కల్పించిన ఘనత అల్లూరి సీతారామరజుకే దక్కుతుందన్నారు. స్వాతంత్ర్య సాధనకు అల్లూరి సీతారామజుజే ఏరకంగా సాంప్రదాయ పద్ధతిలో బ్రిటిష్ వారిని గడగడలాండించే విధంగా పోరాటం చేశారో అందరికీ తెలిసిన విషయమే అన్నారు. ఆ మహనీయుడి ఆలోచన ధోరణిని పోరాట ప్రతిభను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పి విష్ణుకుమార్‌రాజు, 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, ప్రవీణ్, పృధ్వి, కిషోర్, సతీష్, కిరణ్,రాజు, క్షత్రియ సంక్షేమ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామూహికంగా సహస్రగళ గీతాపారాయణం

అల్లిపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త



శ్రీ గీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ గీతా ప్రచార సమితి స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆర్కేబీచ్ పాంగురంగాపురం శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామిదేవస్థానం సన్నిధిలో శ్రీగీతాప్రచార సమితి వారి సాధ్యంలో భక్తులచే సామూహికంగా



సహస్ర గళ గీతా పారాయణం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆచార్య వేదుల స్బుమణ్యశాస్త్రి, దేవస్థానం చైర్మన్ మట్టపల్లి హనుమంతరావులు జ్యోతిని వెలగించి ప్రారంభించారు. తదుపరి ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి మాట్లాడుతూ భగవద్గీతతోనే ఆత్మస్థైర్యం మానసిక శాంతి కలుగుతుందన్నారు. ముఖ్యఅతిధిగా శ్రీకళాహస్తి సుఖబ్రహ్మ ఆశ్రమం పీఠాధిపతి సంపూర్ణా నందగిరి స్వామి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ భగవద్గీత విశ్వమంతటికీ ఆదర్శనీయమైన గ్రంధంగా ప్రఖ్యాతిని పొందటం విశేషమని అన్నారు. శ్రీ రామకృష్ణ మిషన్ స్వామీజి స్వసమవేద్యానంద పాల్గొని సర్వజనావళికి మార్గదర్శకంగా నిలిచినటువంటి భగవద్గీత విశిష్టతను భక్తులకు తెలిపారు. సామూహిక పారాయణలో పాల్గొన్న భక్తులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వై కృష్ణమూర్తి, అధ్యక్షులు బావలి విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు పి జగన్‌మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎం వనజాదేవి, జనరల సెక్రటరీ జివిఆర్ ప్రసాద్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేఖర్, కోశాధికారి ఈశ్వరుడు మహిళా సభ్యులు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. శ్రీ గీతా మాత వేషధారణలోకి జగదీశ్వరి భక్తులను ఆకట్టుకుంది అనంతరం తీర్థప్రసాదములు అందజేశారు.

# చారిటీ బాక్సు ఆధ్వర్యంలో నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

అల్లిపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త



చారిటీ బాక్సు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అల్లిపురం దగ్గరలోని భీమ్‌నగర్లో ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలోని నిరాశ్రయులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. చారిటి బాక్సు సభ్యురాలు ఉమాకుమారి ఈ దుప్పట్లుకు ఆర్థిక సాయం చేశారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ ప్రతి ఏడాది చలికాలంలో దుప్పట్ల పంపిణీ ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆ పరంపరను కొనసాగిస్తూ ఈ ఏడాది చారిటీ బాక్సు ఆధ్వర్యంలో దుప్పట్లు పండ్లు పంపిణీ చేశామని తెలిపారు. చేసే సాయం చిన్నదైనా నిబద్ధతతో చేస్తున్నామని తెలిపారు. ఈసందర్భంగా చారిటీ బాక్సు సభ్యులు దౌలూరి శంకరరావు వురిటి శ్రీనివాసరావు కత్తుల భీమారావు, మాట్లాడుతూ చారిటీ బాక్సును ఏదో ఒక ప్రాంతానికి పరిమితం చేయకుండా వివిధ జిల్లాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రతినెలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అమలాపురంలో కొప్పుల భాస్కరరావు, ఆధ్వర్యంలో నెలలో రెండు సార్లు అన్నదానం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొంతం శివాజీప్రసాద్, లక్కోజు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ రిక్రూట్‌మెంట్ ఉచిత శిక్షణకు నిర్వహించిన అర్హత పరీక్ష

## -సుమారు 200 మంది అభ్యర్థులు హాజరు

## -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌బాబు

అల్లిపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త



విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల అర్హులైన యువతి యువకులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ప్రకటించబడిన పోలీస్ రిక్రూట్మెంట్ (ఎస్సై మరియు కానిస్టేబుల్) శిక్షణ కొరకు ఉచితంగా శిక్షణ ఇచ్చుట కొరకు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, విశాఖపట్నం నియోజకవర్గం వారి



ఆధ్వర్యంలో ఆడారి తులసిరావు ట్రస్ట్ (ఏటిఆర్) వారి సౌజన్యంతో విజయశ్రీ, విమ్స్ కోచింగ్ సెంటర్ల వారి సహకారంతో ప్రవేశపరీక్ష నిర్వహించగా 200 మందికి పైగా అభ్యర్థులు పాల్గొన్నారు. ప్రవేశపరీక్షలో అర్హత పొందిన విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వబడునని ఆడారి ఆనంద్‌కుమార్ తెలిపారు.

# గండి బాబ్జీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

అల్లిపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 31వ వార్డులోని బూత్ నంబర్ 215,216లో గల గొల్లల పాలెం, రామాలయం వీధుల్లో ఇంటింటికీ వెళ్ళి ప్రజలు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. బాబ్జి మాట్లాడుతూ ప్రజలు ఈ ప్రభుత్వం పట్ల



విసిగిపోయారని చెత్త పథకాలు ఇచ్చినట్టు ఇచ్చి పనుల రూపంలో లాగేస్తున్నాడు, అని చెత్త మీద పన్నులు ఏరుకునే చెత్త ప్రభుత్వం ఇదని మహానుభావుడు జగన్ ఒక్క అవకాశం అని అడుక్కుంటే పోనీలే ఒకసారి చూద్దాం అని ఓట్లు వేశామని మా ఖర్మ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సారిపల్లి మహేష్, వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి వానపల్లి ఫణికుమారి, పల్లు నగేష్, నియోజకవర్గం ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మొహ్మద్ ఇలియాస్ రమా, రామకృష్ణ వార్డు అధ్యక్షులు క్లస్టర్ ఇన్‌చార్జిలు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండోరోజు ప్రారంభమైన రాష్ట్రస్థాయి బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్

## 30వ రాష్ట్రస్థాయి బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్ ఈనెల 10, 11 తేదీల్లో నిర్వహణ

అల్లిపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త



బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యమిచ్చిన గూడూరు పట్టణం ముఖ్యఅతిధిగా మంత్రి రోజా పాల్గొన్నారు. గూడూరు పట్టణం ఆదిశంకరకాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి (ఆప్‌కాస్ట్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్-2022 కార్యక్రమ ంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర పర్యాటక సంస్కృతిక, క్రీడా యువజన అభ్యున్నతి శాఖ మంత్రి ఆర్కేరోజా పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా గూడూరు పట్నం ముస్తాబైంది. శాస్త్రీయ పరిజ్ఞానాన్ని జనానికి చేరువ చేసే దిశగా పలు ప్రదర్శనలు, సదస్సులు, సమావేశాలు జరిగాయి. ఈ



కార్యక్రమంలో ఆప్ కాస్ట్ మెంబర్ సెక్రటరీ అపర్ణ, ఆదిశంకరకాలేజ్ చైర్‌పర్సన్ పెంచలయ్య, జడ్పీ చైర్మన్ అనం అరుణమ్మ, సైన్స్ సిటీ సిఈఓ డాక్టర్ కె జయ రాంరెడ్డి, ఎస్‌సిఈఆర్‌టి డైరెక్టర్ బి ప్రతాప్‌రెడ్డి, అప్ కాస్ట్ సిబ్బంది, విద్యార్థులు 30వ బాలల సైన్స్ కాంగ్రెస్ లో 17 ప్రాజెక్టులకు గాను రాష్ట్ర స్థాయిలో గెలిచిన జిల్లా వారీగా విద్యార్థులకి బహుమతి సర్టిఫికేట్, మెడల్ బహుకరించి విద్యార్థులను మంత్రి రోజా అభినందించారు.

# కార్‌షెడ్ జంక్షన్లో ట్రాఫిక్‌ను పర్యవేక్షించిన ఏడిసిపి అరిఫ్ ఉల్లా

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)



నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏడిసిపి అరిఫ్ ఉల్లా ఆదివారం ట్రాఫిక్‌ను పర్యవేక్షించారు. ట్రాఫిక్ అధికారులతో మధురవాడ, కార్‌షెడ్ జంక్షన్‌ను సందర్శించారు.



రద్దీ వేళల్లో ట్రాఫిక్ క్రమబద్దీకరణ, వాహనాల రద్దీలపై చర్చించారు. పాదచారులు, రోడ్డు దాటేటప్పుడు ఎదురౌతున్న సమస్యలు, ఇతర ట్రాఫిక్ అంశాలను గమనించారు. కార్‌షెడ్ జంక్షన్లో పాదచారులు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేలా తగు ప్రణాళికలు రూపొందించి నగర కమిషనర్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నారు.

# రోటరీ ఫౌండేషన్, రోటరీ క్లబ్స్, ఎన్జీవోలు కార్పొరేట్ దాతలు అండగా నిల్చిన

## ప్లాస్టిక్ వేస్ట్ రీసైక్లింగ్ ప్రాజెక్టు ప్రారంభం

## -ప్లాస్టిక్ వేస్ట్ రీసైక్లింగ్ ప్లాంట్ కోసం రోటరీ క్లబ్ 25 లక్షలు విరాళం

## -విరాళం ఇచ్చిన అరబిందో ఫార్మా ఫౌండేషన్

అల్లిపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

రోటరీ ఫౌండేషన్ అమెరికాలోని నేపర్ విల్లే సన్‌రైజ్, అరోరా, డారియన్, బ్రాడ్లీబోర్బొనైస్ ఓక్ పార్క్ రివర్ ఫారెస్ట్ సోనామా వ్యాలీ రోటరీ క్లబ్‌ల సహకారంతో భారతీ తీర్థ నార్త్ సౌత్ ఫౌండేషన్ వంటి ప్రభుత్వేతర సంస్థలతో, ఆరబిందో ఫార్మా ఫౌండేషన్ విహాన్ కియా సీఎస్ఆర్ విరాళాలతో కలిసి రోటరీ క్లబ్ ఆఫ్ లేక డిస్ట్రిక్ట్ మొయినాబాద్ డిసెంబర్ 11న వైజాగ్ కాపులుప్పాడ, మున్సిపల్ డంపింగ్ యార్డ్‌లో ప్లాస్టిక్ వేస్ట్ రీసైక్లింగ్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. ప్రపంచ వ్యాప్తంగా రోటరీ ఫౌండేషన్, రోటరీ క్లబ్‌లల మద్దతుతో ఈ క్లబ్ సుదూరం ప్రాంతాలలో ఉంటూ ప్రాథమిక అభివృద్ధి అంతగాలేని అవకాశాలను యాక్సెస్ చేయడంలో ఇబ్బంది పడే ప్రాంతాల్లో సురక్షిత నీరు అక్షరాస్యత, విద్య ఆరోగ్య సంరక్షణ, ప్రాజెక్టులను అమలుచేస్తుంది. ఈప్రాజెక్టు ఇండియా యూత్ ఫర్ సొసైటీ పర్యావరణ పరిరక్షణ రంగంలో చురుగ్గా పనిచేస్తున్న ఎన్జీవో ద్వారా అమలు చేయబడుతుంది. జిల్లా గవర్నర్ ఆర్‌టిఎన్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నేడు ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ ప్రాజెక్ట్ కోసం 25లక్షల విరాళ సహకారం పర్యావరణ సుసంపన్న కార్యక్రమాలలో కొత్త అధ్యాయాన్ని సూచిస్తుందన్నారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ సహకారం అందించిన కొన్ని ముఖ్యమైన రంగాలలో కమ్యూనిటీ హెల్త్ ప్రోగ్రామ్‌లు, మహిళా సాధికారత కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు అట్టడుగు దివ్యాంగులకు ప్రయోజనం చేకూర్చే సామాజిక అభ్యున్నతి కార్యక్రమాలు ఉన్నాయి.

# వాలంటీర్ వ్యవస్థపై తప్పుడు కథనాలు సిగ్గుచేటు, చంద్రబాబు కోసమే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

## రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

అనకాపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త



తప్పుడు కథనాలు, రాతలు ఇకనైనా మానుకోవాలని వాస్తవాలు ప్రచురించకుండా ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రముఖ పత్రికలు చేసే ప్రయత్నాలు ప్రజలు గమనిస్తున్నారని, చిట్టిఫండ్స్ మోసాలు బట్టబయలు కాకుండా ప్రజలను మోసం చేస్తున్న ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు. పక్క రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్న వాలంటీర్ వ్యవస్థపై తప్పుడు రాతలు భావ్యం కాదని, ప్రతినెల ఒకటో తేదీన వృద్ధులకు, వికాలాంగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వచ్ఛంద సేవ చేస్తున్న వారిపై ఈ రాతలు అమానుషమని వాలంటీర్ వ్యవస్థపై పొరుగు రాష్ట్రాలు ప్రశంసలు కురిపిస్తున్నాయని ఆయన అన్నారు. తెదేపా పార్టీ నాయకుల ఇళ్ళకు సైతం వాలంటీర్ నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని ఆయన అన్నారు. జన్మభూమి కమిటీల ద్వారా సమాజంలో పేరుకుపోయిన అవినీతికి చరమగీతం పడినందుకే ఈ కక్షపూరితంగా రాతలు, జన్మభూమి కమిటీలు రౌడీలను తయారు చేసినప్పుడు ఆ పత్రికలు ఎక్కడున్నాయి అని ప్రశ్నించారు. సంక్షేమం ప్రజలకు వెతికి వెతికి చేస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో వాలంటీర్ వ్యవస్థ జవాబుదారీతనం తెచ్చిందని త్వరలోనే తప్పుడు రాతలకు, తెదేపా నాయకుడు చంద్రబాబునాయుడు మోసాలకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. తెదేపా ప్రభుత్వం వ్యవస్థను గాడి తప్పిలే చేశారని వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సమూల మార్పుల దిశగా గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు, సచివాలయ భవనాలు, విలేజ్ హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీ వంటి వాటిని ఏర్పాటు చేశామని, గడప గడపకు వెళ్ళి ప్రజలకు సేవ చేసిన ఆనవాళ్లు తెదేపా హయాంలో ఎన్నడూ చూడలేదని తెదేపా పాలనలో పథకాలను అమ్ముకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్ల ద్వారా పార్టీలకతీతంగా పథకాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు.

# 96వ ఉచిత కంటి వైద్యశిబిరం

## -బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

## -ఆరోగ్య కింద 350 మందికి పైగా కంటి పరీక్షలు

అల్లిపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త



బ్రాండిక్స్ ఇండియా అపెరల సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి 400మంది హాజరుకాగా 378 మందికి కంటిచూపు పరీక్షించారు. ఇందులో 20మంది చిన్నారులు కూడా వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు సాధారణ చికిత్సలతో పాటుగా 251కి ఉచిత అద్దాలను అందించి మిగతా 80మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ




సందర్భంగా 41మందికి కేటరాక్ట్ సర్జరీ, 6 గురుకి ఇతర కంటి శస్త్ర చికిత్సలు చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. మిగిలినవారికి 97వ శిబిరానికి టోకెన్లు ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్యశిబిరం శంకర్ ఫౌండేషన్ విశాఖ వారితో కలిసి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిగ, పలహారాలు, భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల సిటీ ఇండియా పార్టనర్ దొరస్వామి పాల్గొని ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా బ్రాండెక్స్ ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ ఇతర సిబ్బంది ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైజాగ్ ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ ట్రోఫీ ప్రారంభం

## కార్యక్రమంలో పాల్గొన్న పేడాడ రమణికుమారి

అల్లిపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త



సౌత్ ఇండియా వుడోకాయ్ కరాటే దు అసోసియేషన్ సిహెచ్ సతీష్ ఆధ్వర్యంలో పోర్టు స్టేడియంలో వైజాగ్ ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ ట్రోఫీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, ఆళ్ళ శివగణేష్, నర్సింగరావు, బొడ్డేటి కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# 18న ఏయూ గోల్డెన్ జూబ్లీ గ్రౌండ్లో ధ్యానంతో శాంతి, దైవత్వం

అల్లిపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

ధ్యానంతో శాంతి, దైవత్వాన్ని పొందేందుకు ఉద్దేశించిన అనుభవ జ్ఞానోదయంలోకి అనే కార్యక్రమం ఈనెల 18వ తేదీన ఆంధ్రా యూనివర్సిటీ అవుట్ గేట్ సమీపంలోని గోల్డెన్ జూబ్లీ గ్రౌండ్లో జరగనుంది. ఏకం నుంచి ముక్తి గురువులు ప్రీతాజీ, శ్రీ కృష్ణాజీ వేలాది మంది సాధకులను శాంతి కోసం అనుభవం జ్ఞానోదయంలోకి నడిపించనున్నారు. జీవితంలో ఒడిదుడుకులు నష్టాలు, లాభాలు పొగడ్తలు, అవమానాలతో సంబంధం లేకుండా అచంచలమైన శాంతి స్థితిని జ్ఞానదం అంటారని పేర్కొన్నారు. ఒత్తిళ్లు మనల్ని ఒత్తిడికి గురిచేయాలేని సమస్థితలో ఉండడమేనన్నారు. ఏకం సహ-సృష్టికర్తలైన ప్రీతాజీ కృష్ణాజీ ప్రపంచవ్యాప్తంగా ప్రయాణిస్తూ వివిధ నగరాల్లోని లక్షలాది మంది అన్వేషకులను అనుభవ జ్ఞానదోయంలోకి నడిపిస్తున్నారు. కమెదడు శరీరం, మానవ స్పృహ నిజమైన సంభావ్యతపై లోతైన అంతర్దృష్టులను పంచుకుంటారు. వైజాగ్‌లోని అనేకమంది పెద్దలు ప్రముఖులు భావశీలులు, బ్యూరోక్రాట్లు, వేలాది మంది విద్యార్థులు, ప్రజా సభ్యులు ప్రీతాజీ,కృష్ణాజీతో అనుభవం పాల్గొనడానికి ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎవరైనా పాల్గొనవచ్చును ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు.

# గంజాయి నేరస్తులపై బెల్ట్ తీసిన టాస్క్‌ఫోర్స్

## - ద్వారక, కంచరపాలెం పోలీస్‌స్టేషన్ల పరిధిలో దాడులు

## - గంజాయి రవాణా అమ్మకాలకు అడ్డుకట్ట

## - ముగ్గురు అరెస్ట్ - 27.5 కేజీల గంజాయి స్వాధీనం

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)



గంజాయి నేరస్తులపై విశాఖ నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు బెల్ట్ తీశారు. ద్వారక, కంచరపాలెం, పోలీస్ స్టేషన్ల పరిధిలో నిఘా వేసి గంజాయి రవాణా, విక్రయాలకు అడ్డుకట్ట వేశారు. పోలీస్ కమిషనర్ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి గంగాధరం ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ త్రినాథ్‌రావు సూచనల ప్రకారం విశ్వసనీయ సమాచారంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు.

### ద్వారకా పిఎస్ పరిధిలో...

ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాటాకీస్ దరి



కావేరి ట్రావెల్స్‌లో గంజాయి రవాణా జరుగుతుందన్న సమాచారంతో దాడి చేసి తమిళనాడు రాష్ట్రానికి చెందిన మురుగన్ నిత్యానందన్ (17) అనే యువకుడ్ని అదుపులోకి తీసుకొని అతని నుంచి 26 కేజీల గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడ్ని ద్వారకా పోలీసులకు అప్పగించారు.

### కంచరపాలెం పరిధిలో...

కంచరపాలెం పిఎస్ పరిధి కప్పరాడ, ఎస్టీ బాయ్స్ హాస్టల్ ప్రాంతంలో గంజాయి విక్రయాలపై నిఘా పెట్టి దాడి నిర్వహించారు. ఈమేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు వ్యాలీకి చెందిన పూజారి సుభాష్ (18), దుంబ్రిగుడకు చెందిన బురిడి సోమేష్ కుమార్ (16)లను అదుపులోకి తీసుకొని వారి నుంచి 2.5 కేజీల గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కంచరపాలెం పోలీసులకు అప్పగించారు.

## 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**అరకులోయ, డిసెంబర్ 11, ప్రభాతవార్త**



అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 1989లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల బృందం ఆదివారం ఆత్మీయంగా కలుసుకొని ఒకరోజు పాటు ఆనందంగా గడిపారు. దీనిలో భాగంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం నాటి విద్యార్థి ఎంఎస్ నాయుడు ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా జొన్నాడ గ్రామ సమీపంలోని మామిడి తోటల వద్ద జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, స్నేహితుల యోగక్షేమాలు తెలుసుకొని, ఎవరెవరు ఏఏ రంగాల్లో స్థిరపడ్డారో అడిగి తెలుసుకున్నారు. 33 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్నేహితులందరూ ఒకే చోట కలవడం మరువలేని సంఘటనగా వారు పేర్కొన్నారు. కాగా 1989లో పదవ తరగతి చదివిన వారిలో కొందరు ఉపాధ్యాయులు, మరి కొందరు ఇతర రంగాల్లో స్థిరపడగా, ఇంకొందరు విదేశాల్లో ఉద్యోగం నిమిత్తం వెళ్లి అక్కడ స్థిర పడ్డారు. ఆత్మీయ సమావేశంలో పూర్వ విద్యార్థులు కాపుగంటి హరిబాబు, సుందరావు, శ్యాం, మణి కుమార్, బంగార్రాజు, రవిబాబు, సిహెచ్ హరిబాబు, మోహన్‌రావు, రామారావు, ప్రేమ్ సాగర్, పెద్దిరాజు, రామునాయుడు, వై.శ్రీను, రాం నాయుడు, శివ రామకృష్ణతో పాటు ముఖ్య అతిథులుగా వెంకట స్వామి, వాసు దేవరావు పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగులను సస్పెండ్ చేయడం సరికాదు

### -గిరిజన సంఘం, గిరిజన సమాఖ్య డిమాండ్

**హుకుంపేట/పాడేరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త**



పెదబయలు మండలం తహశీల్దార్ ఆత్మహత్య పై సమగ్రమైన విచారణ నిర్వహించకుండానే అమాయకమైన గిరిజన ఉద్యోగులను సస్పెండ్ చేయడం సరైనది కాదని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొమ్మ పృథ్వీరాజ్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ ప్రభుత్వ అధికారుల వైఖరిని వారు తీవ్రంగా ఖండించారు. ఆదివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తహశీల్దార్ ఇటీవల కాలంలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని తహశీల్దార్ భార్య పేర్కొన్నారు. హత్య జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేస్తామని మీడియా ముందు ప్రకటించారు. తహశీల్దార్ మృతిపై గిరిజన ప్రజా సంఘాలు సమగ్ర విచారణకు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఐటిడిఏ పిఓను రక్షించడం కోసం పెదబయలు మండలంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహశీల్దార్, సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయడం అన్యాయమని వాపోయారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో ఇటీవల కాలంలో నిర్వహించిన సమావేశంలో పెదబయలు తహశీల్దార్‌పై తీవ్ర పదజాలంతో పాడేరు ఐ.టి.డి.ఏ పిఓ గోపాలకృష్ణ మందలించడం జరిగింది. ఐటిడిఏ పిఓ ప్రయోగించిన పదాలతో మనస్థాపానికి గురి అయిన పెదబయలు తహశీల్దార్ ఆత్మహత్య చేసుకుని ఉంటాడని ఐటిడిఏ పిఓ ఈ రకంగా తిట్టడం నా సర్వీస్‌లో ఎదురుకాలేదని, తీవ్రమైన మనోవేదనకు, సంఘర్షణకు గురవుతూ ఆత్మహత్య చేసుకునే ముందు తన సిబ్బందితో పేర్కొన్నట్లు అనేక ఆరోపణలు, విమర్శలు వినిపిస్తున్నాయని అన్నారు. ఇటువంటి నేపథ్యంలో గిరిజన ఉద్యోగులను సస్పెండ్ చేయడం, గిరిజన ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు తప్పుడు సంకేతాలు ఇస్తూ సక్రమంగా విధులు నిర్వహించకపోవడం వలన గిరిజన ఉద్యోగస్తులను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇటువంటి చర్య గిరిజన ప్రాంతంలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తుల పట్ల గౌరవ ప్రదమైనది కాదని, కుటుంబాలను వదిలేసి గిరిజన ప్రాంతంలో విధులు నిర్వహించడానికి వస్తున్న అధికారులకు మనోధైర్యం ఆత్మ అభిమానాన్ని గౌరవించేలా ఉన్నతాధికారులు వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తహశీల్దార్ మృతిపై సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## అనాథ బాలికలకు భోజనం ఏర్పాటు

**చింతపల్లి డిసెంబరు11 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో ఉన్న అనాథ బాలికల(బాలసాధన) వసతిగృహంలో జి.కే వీధి వంచుల పంచాయితీ కార్యదర్శి గుత్తల రాజ్యలక్ష్మి లోవరాజు దంపతుల కుమార్తె పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు భోజనాలు సమకూర్చారు. అనంతరం పిల్లల సమక్షంలో కేకు కట్ చేయించారు. ఈ పిల్లలు సమక్షంలో తమకుమార్తె పుట్టిన రోజు జరుపుకోవడం, వాళ్ళకు భోజనం సమ కూర్చడం తమకు ఆనందంగా ఉందని ఈ దంపతులు తెలిపారు. హెల్పింగ్ హెండ్స్ అధ్యక్షుడు దూనబోయిన రమణ, సభ్యులు రాజెష్, గిరి, రమణ, శేఖర్ పాల్గొన్నారు.

## కారం సురేష్ బాబు అధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమం

**రంపచోడవరం డిసెంబర్ 11 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ రంపచోడవరం మండలంలో తాటివాడ పంచాయితీ పరిధిలో గోగుమిల్లి, బూరుగుబంధ, తాటివాడ పరిసరాల ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి సూచనల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా వైసిపి అనైతిక విధానాలు ఇంటింటికి వెళ్లి రంపచోడవరం మండల అధ్యక్షులు కారం సురేష్‌బాబు టీంతో వివరించడం జరిగింది. గ్రామాల్లో సంక్షేమ అభివృద్ధి పక్కదారి పట్టించి నవరత్నాల పేరు చెప్పి 100 ఇచ్చి 200 ప్రజల నుండి వైసీపీ ప్రభుత్వం లాక్కుంటుందని అదేవిధంగా రాష్ట్రానికి రాజధాని లేదని పేదవాడికి ఒక్క ఇల్లు కూడా కట్టలేదని ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని ప్రజలు తెలియజేస్తున్నారని రాబోయే రోజుల్లో ఒక్క అవకాశం అని వచ్చిన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపే దానికి ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని రంపచోడవరం టిడిపి మండల అధ్యక్షులు కారం సురేష్‌బాబు తెలియజేయడం జరిగిందన్నారు. అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు కారం సింహాచలం, ఎంపీటీసీ సభ్యులు చంద్రు వసంతకుమారి, నిరంజని దేవి, మాజీ సర్పంచ్ సోమన్న దొర, గ్రామ కమిటీ అధ్యక్షులు శీర్షం అబ్బులుదొర, కారం అబ్బాయి దొర, చక్రపాణి, బాబి, నాగన్న దొర, ఐటీడీపీ కోఆర్డినేటర్ పండు, యూనిట్ ఇన్‌చార్జి బాపన్న ధర, తదితరులు పాల్గొన్నారు.

## భవాని, అయ్యప్పస్వామి భక్తులకు భోజనాలు ఏర్పాటు

**పాడేరు, డిసెంబర్11, ప్రభాతవార్త**



బ్రహ్మకుమారి సంస్థ నిర్వాహకులు విజయ అక్కయ, శారద అక్క ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు, భవాని మాలధారులకు ఆదివారం పాడేరు టీటీడీ కళ్యాణ మండపంలో భిక్ష (భోజనం) ఏర్పాటు చేశారు. అనంతరం 2023 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర మాస్టారు, సుబ్రమణ్యం, ఉప్పల వెంకటరత్నం పాల్గొన్నారు.

## గుండె ఆపరేషన్‌కి సహాయం చేసిన మనం చారిటబుల్ ట్రస్ట్

### మనం చారిటబుల్ ట్రస్ట్ సేవలను ప్రశంసించిన ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా

**యలమంచిలి, డిసెంబర్ 11 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం, పిసిసీకాడ గ్రామంలో నివాసం ఉంటున్న మొల్లేటి గణేష్, అరుణ దంపతుల చిన్న కుమారుడు భార్గవ్ గత ఐదు సంవత్సరాల నుండి గుండె, కాలేయ, రక్త సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. భార్గవ్ తండ్రి నిరుపేద, కూలి పని చేసుకొని భార్గవ్‌కి చికిత్స చేస్తూ వస్తున్నారు. అయితే అనిల్ నీరుకొండ హస్పిటల్‌లో బాబు గుండెకి ఆపరేషన్ చేస్తే బతుకుతాడని చెప్పడంతో డబ్బులు లేక నిస్సహాయ స్థితిలో ఉండగా, ఈ విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న మనం చారిటబుల్ ట్రస్ట్, భార్గవ్ ఆపరేషన్‌కి విరాళాలు అడగటం, ఆ విరాళాలు సేకరణలో, విరాళాలు ఇవ్వడంలో ఉపాధ్యాయ వర్గం ముఖ్య పాత్ర పోషించడం జరిగింది. ఈ విధంగా వచ్చిన మొత్తం రూ.20,000లను మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బోదెపు గోవింద్, యలమంచిలి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అర్రెపు గుప్తా చేతుల మీదుగా భార్గవ్ తండ్రికి చెక్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మనం చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ మురుకుర్తి గోపి, సెక్రటరీ పండూరి సురేష్, ట్రస్ట్ సభ్యులు కర్రి వీరు నాయుడు మాస్టారు, అనపర్తి మణి కుమార్, గారా సత్తిబాబు, సీతా వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలందరికి యూనివర్సల్ హెల్త్ కవరేజ్ చెయ్యాలి

### ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు

**మాధవధార, డిసెంబర్ 11 ప్రభాతవార్త**



భారతదేశ ప్రజలందరికీ ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా అవసరమైన అన్ని ఆరోగ్య సేవలు ఎల్ల వేళలా అందుబాటులో ఉంచాలని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. ఐక్యరాజ్య సమితి 2012 డిసెంబర్ 12 యూనివర్సల్ హెల్త్ కవరేజ్ తీర్మానం ఇప్పటి వరకు అమలులో లేదని అన్నారు. ఆరోగ్య సేవలను పొందే హక్కును ప్రజల ప్రాథమిక హక్కుగా గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం చేయాలని ప్రజారోగ్యానికి నిధులు 3 నుంచి 5 శాతానికి పెంచాలని, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని మూల వెంకట్రావు కోరారు. దశల వారిగా మద్యం వాడకాన్ని తగ్గించాలని, మందులు, వైద్య పరికరాలపై జి.ఎస్.టి ఎత్తివేయాలని కోరారు. గిరిజన, కొండ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య చర్యలు తీసుకోవాలని, ఔషధ రంగంలో దోపిడీని అరికట్టాలని, వైద్యులంతా జనరిక్ మందులనే సూచించాలని అన్నారు. ఆరోగ్య ప్రణాళిక రూపకల్పనలో, వ్యవస్థల నిర్వహణలో, పర్యవేక్షణలో ప్రజల భాగస్వామ్యం అద్భుతమైన పరిష్కారం చూపుతుందని అన్నారు. మన పొరుగున ఉన్న శ్రీలంక, బంగ్లాదేశ్, చైనా వంటి దేశాలు అన్ని రకాల సేవలను ఉచితంగా అందించే దిశగా ప్రయాణిస్తే మనం ఇంకా ఎంపిక చేసిన చికిత్సలనే ఉచితంగా ప్రజలకి అందిస్తున్నామని అన్నారు. ఏ దేశ అభివృద్ధి అయినా అక్కడ ప్రజల ఆరోగ్య పరిస్థితి మీద ఆధారపడి ఉంటుందని ప్రభుత్వాలు గమనంలో ఉంచుకోవాలని అన్నారు. కావున దేశ ప్రధాన మంత్రి ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్మెంట్ తరపున రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అభ్యర్థిస్తున్నానన్నారు.

## బోయవాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చితే ఆదివాసులకు నష్టం

### ఆదివాసి ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు మధుకర్ ఉయికే

**పాడేరు,డిసెంబర్11,ప్రభాతవార్త**



అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు మధుకర్ ఉయికే బోయవాల్మీకి, ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చితే ఆదివాసులు నష్టపోతారని అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు మధుకర్ ఉయికే అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎఎస్సార్ జిల్లా కేంద్రమైన పాడేరు సిఎహెచ్ స్కూల్ మీటింగ్ హాల్‌లో జరిగిన ఎఐఎఈఎఫ్ జాతీయ సమావేశంలో పాల్గొన్న మధుకర్ ఉయికే బోయవాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ డిసెంబర్ 30న జరగనున్న ఆదివాసి గర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బోయవాల్మీకి కులాలను చేర్చడానికి 52 జీవో ద్వారా కమిషన్ ను నియమించిందని, 5 షెడ్యూల్డ్ నాన్ ట్రైబల్‌కు పట్టాలు ఇవ్వడానికి ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జీ.ఓ.3 రద్దు, కాంట్రాక్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయపో వడం వలన తెలుగు రాష్ట్రాల ప్రజలపై తీవ్ర ప్రభావం పడుందన్నారు. పై అంశాలపై ప్రభుత్వం పునరాలోచించాలని ఆయన కోరారు. పాడేరులో నిర్వహించిన జాతీయ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి ఉద్యోగుల 100 మంది జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. బోయవాల్మీకి నకిలి బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం, జీవో నెంబర్.3 రద్దు, షెడ్యూల్ ప్రాంతాలలో నాన్ డ్రైవర్స్‌కు ఇల్లు పట్టాలు జారీ, బోగస్ కుల ధృవీకరణ పత్రాల రద్దు అంశాలు చర్చించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రాజా మార్కండేయ సభాధ్యక్షులతో వహించగా చిట్టాపులి ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పడాల్ సోమేలి సింహాచలం అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు గదవారి సోంబాబు రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర మల్లేశ్వర రావులు సమావేశం నిర్వహించగా జాతీయ ప్రధాన విజయ్ కోకోడే, మహారాష్ట్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవా పవర్ (మహారాష్ట్ర) సాదేసింగ్ కొమ్రే (ఛత్తీస్‌గఢ్), ఈశ్వర్ దుర్వే కోశాధికారి (మహారాష్ట్ర) జితేందర్ దుర్వే ఒడిస్సా, లక్ష్మణ్ బాగా గుట్కార్ వివిధ రాష్ట్రాల ప్రతినిధులు రాష్ట్ర జిల్లా కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాడేరు పట్టణంలో ఇదేమి ఖర్మ కార్యక్రమం

**పాడేరు, డిసెంబర్11,ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పట్టణంలో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మన రాష్ట్రానికి ఇదేమీ ఖర్మ అనే కార్యక్రమం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. సింహాచలం మాట్లాడుతూ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై అవలంభిస్తున్న తీరు చూస్తుంటే గత తెలుగుదేశం ప్రభుత్వం సన్న, చిన్నకారు, నిరుపేద, అన్ని వర్గాలవారికి ఎన్నెన్నో సంక్షేమ పథకాలు పెట్టి ఆదుకున్నారని ఆయన తెలిపారు. పట్టణంలో ఉన్న ఇంటింటికీ ప్రజల దగ్గరకు వెళ్లి రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అనే 14 అంశాలతో కూడిన సమస్య లతో ఉన్న కరపత్రాలు ఇచ్చి వారిలో అవగాహన తీసుకువచ్చామని సింహాచలం తెలిపారు. మాకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే మేం మళ్ళీ కోలుకుంటాం అని, అభివృద్ధి చెందుతామని, ప్రజలు చెపుతున్నారని రాష్ట్ర ఎస్‌టిసెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం పేర్కొన్నారు.

## సింగర్భ, కంబాలుబయలు గ్రామాల్లో ప్రవాస్ యోజన కార్యక్రమం

**పాడేరు/జి.మాడుగుల డిసెంబర్11,ప్రభాతవార్త**



అల్లరి సీతారామరాజు జిల్లా పాడేరు, జీ. మాడుగుల మండల సింగర్భ పంచాయితీ కంబాలు బయలు గ్రామాలో ప్రవాస్ యో జన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలతో సంపర్క చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు నందోలి ఉమామహేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లకే బాలయ్యదొర, జీ.మాడుగుల మండల అధ్యక్షులు వసాధి సుబ్బారావు నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరంలో 200మందికి పరీక్షలు

**యలమంచిలి, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

మండలంలో బయ్యవరం సచివాలయం వద్ద ఆదివారం పద్మనాభరాజుపేట సర్పంచ్ గొన్నబత్తుల శివలక్ష్మి, శివ దంపతుల ఆధ్వర్యంలో విశాఖకు చెందిన అను హాస్పిటల్, అనపర్తి డాక్టర్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం, ఉచిత కంటి వైద్య శిబిరాలకు విశేష స్పందన లభించింది. ముందుగా ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వైసీపీ సీనియర్ నేత గొన్నాబత్తుల శివ ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన ఈ శిబిరానికి సుమారు 200 మంది రోగులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం రోగులకు వైద్యులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగ్గా గోవిందరావు, ఆర్తమూరి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

**యలమంచిలి, డిసెంబర్ 11 ప్రభాతవార్త**



మండలంలో గల కొక్కిరాపల్లి జాతీయ రహదారి వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే తుని నుంచి అనకాపల్లి వైపు వెళ్తున్న లారీ అదే మార్గంలో వెళ్తున్న ఆర్టీసీ బస్సును, పక్కనే ఆగి ఉన్న ఆటోను గుద్దడంతో ఆటోలో ప్రయాణిస్తున్న 5 గురులో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరిని అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. తీవ్రంగా గాయపడిన వారిలో ఎం.వరలక్ష్మి, పి నూకరత్నాలు ఉన్నారు. ఈ ప్రమాదం లో ఆర్టీసీ బస్సు ముందు భాగం దెబ్బతింది.

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీకి ఎంపికైన క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు

**యలమంచిలి, డిసెంబర్11 ప్రభాతవార్త**

బెంగళూరులో జరుగుతున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హాకీ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనే ఆంధ్ర యూనివర్సిటీ హాకీ జట్టుకు యలమంచిలి క్రీడాకారులు ఆరుగురు ఎంపికైనందుకు ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, ఎంపీపీ గోవింద్ వైస్ చైర్మన్ గుప్తా, నాగేశ్వరరావు, యలమంచిలి హాకీ అసోసియేషన్ సభ్యులు లెజెండరీ హాకీ క్లబ్ చైర్మన్ ఆడారి వీరి నాయుడు, యలమంచిలి సీనియర్ హాకీ క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా దుర్గమ్మ వారి శూలాలోత్సవం, అగ్నిగుండం

**యలమంచిలి, డిసెంబర్ 11 ప్రభాతవార్త**



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో భవాని మాలధారణ భక్తులు ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవారి ఘటాల ఊరేగింపు, శూలాలోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు భవానీల ఆధ్వర్యంలో దుర్గమ్మకి ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారి ఘటాలను ధర్మవరం వీధిలో ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద నుంచి పట్టణ ప్రధాన రహదారి వైపుగా పుర వీధుల్లో ఘనంగా ఊరేగించారు. అనంతరం ఆదివారం రాత్రి అగ్నిగుండం నిర్వహించారు. ఈ ఊరేగింపులో సుమారు 300మంది భవానీ, శివ భక్తులు పాల్గొన్నట్లు గురు భవానీలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గురు భవానీలు టి.చిన అప్పారావు (చిన్ని), కనక భవానీ, బాబురావు భవానీలు అధిక సంఖ్యలో భవానీ మలధారణ భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా అభయంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలు

**గూడెంకొత్తవీధి డిసెంబర్ 11 ప్రభాతవార్త**



గూడెంకోత్తవీధి మండల పరిధిలోని దమనాపల్లి పంచాయితీ పిప్పల దొడ్డి దామనపల్లి, లింగవరం, సంకాడ, పంచాయితీ చిత్త మామిడి, గండేంపల్లి, చెలకవీధి, పెదవలస పంచాయితీ మద్దిలవీధి, కొక్కిత పాడు గ్రామాలలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వార్షికోత్సవం వేడుకల్లో గిరిజన అర్చక బృందం పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని జికేవీధి గిరిజన అర్చకుల సంక్షేమ సేవా సంఘం మండల అధ్యక్షుడు ఒంద్రంగి సత్యనారాయణ తెలిపారు. కోపూరు లక్షణారావు, కిల్లో సింహాచలం, మామిడి సత్యనారాయణ, వీరాస్వామి, పరామేష్, చిన్నారావు, చెంబెల శేఖర్, మహిళ మూర్తులు పాల్గొన్నారు.

## వీఆర్వో సంఘం జిల్లా అధ్యక్షునిగా వెంకట అప్పారావు

**ఆనందపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త**



గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా పోతన వెంకట అప్పారావు ఎన్నికయ్యారు. ఆనందపురం మండలం, పెద్దిపాలెం గ్రామానికి చెందిన పోతిన వెంకట అప్పారావు ఉమ్మడి జిల్లాగా ఉన్న కాలంలో సుమారు 12 సం.లు జిల్లా అధ్యక్షులుగా సేవలు అందించారు. జిల్లాల విభజన అనంతరం 2025 వరకు జిల్లా కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. గ్రామ రెవెన్యూ అధికారుల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఈర్ల శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో సబ్బవరంలో జరిగిన కార్యక్రమంలో వెంకట అప్పారావుని జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా డి ఆదిత్య వర్మ, ప్రధాన కార్యదర్శిగా కె అప్పారావు, సహాయ కార్యదర్శిగా దేవరాజు, కోశాధికారిగా కె రామ నాయుడు, సభ్యులుగా జి వరలక్ష్మి ఎన్నుకున్నారు. వెంకట అప్పారావు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన అధికారులకు సహచర సిబ్బందికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

## దళిత మహిళలపై అత్యాచారాలు అరికట్టాలి

**నర్సీపట్నం, డిసెంబర్ 11 ప్రభాతవార్త**



మహిళా రక్షణ కోసం కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా అవి సక్రంగా అమలు కాకనే నేరాలు అధికమవుతున్నాయని నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో జరిగిన మహిళ సమావేశంలో రెల్లి మహిళా హక్కుల సాధన కమిటీ జిల్లా మహిళా కార్యదర్శి యర్రం శెట్టి మౌనిక ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం శెట్టిపల్లిలో జరిగిన సమావేశంలో మౌనిక మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం ఎన్నో కఠిన చట్టాలు గృహహింస వరకట్నం చట్టం దిశా చట్టం 100 కాల్ ఉన్న అవి అమలు చేయడంలో విఫలమవుతున్నాయని అన్నారు. మహిళల కోసం గృహహింస చట్టం వరకట్న చట్టం అమలులో ఉండేవని చట్టాలు ఉన్నా అవి సక్రంగా అమల కానందున నేరాల అధికమవుతున్నాయని అలాగే మహిళా రక్షణ కోసం 100 కాల్ దిశ చట్టం ఎంతో పటిష్టంగా అమలు చేయాలని ఈ చట్టాలను మహిళ పోరాటాలతో చట్టాలు తీసుకువస్తే ఆ చట్టాలను కొంతకాలానికే పరిమితం చేస్తున్నారన్నారు. దిశా చట్టం 100 కాల్ మహిళలకు ఎప్పుడు ఎక్కడ ఏదైనా కష్టం వచ్చినప్పుడు రక్షణ కోసం ఉపయోగపడుతుందని అన్నారు. పోలీలు అనేక విధాలుగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు కానీ ఈ చట్టాలు కొన్ని సందర్భాలలోనే స్పందన కరువైందని, రక్షించడంలో ఫోన్ చేసిన వెంటనే స్పందించాలని కానీ స్పందించకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. చట్టాలు ఎన్ని వచ్చినా కాపాడవలసింది పోలీసులేనని కొన్ని ఒత్తిళ్ల కారణంగా చట్టాలు చుట్టాలుగా మారుతున్నాయని మహిళ బాధితులకు అండగా చట్టాలు అమలు చేసినప్పుడు మాత్రమే నేరాలు ఘోరాలు చేసే వారికి భయం పుడుతుందని మౌనిక తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యవతి కనక లక్ష్మీ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి అమర్నాథ్‌ను కలసిన వైకాపా ప్రతినిధులు





**నక్కపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

రాష్ట్ర పరిశ్రమల ఐటీ శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్‌ను నక్కపల్లి మండలం చెందిన వైకాపా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా అనకాపల్లిలో కలిశారు. ఈ మేరకు ఇటీవల పిఎసిఎస్ అధ్యక్షులుగా నియమితులైన యలమంచిలి తాతబాబులతోపాటు వేంపాడు, గోడిచర్ల సొసైటీలకు చెందిన అధ్యక్షులు బాధ్యులు ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఆధ్వర్యంలో సూరకాసులు గోవిందు, బొల్లం బాబ్జిలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీలను అభివృద్ధి చేసే విషయంలో కృషి చేయాలని, తాతబాబుతో పాటు పలువురికి మంత్రి సూచించారు. మంత్రిని కలిసిన వారిలో సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, వైకాపా నాయకులు లోడగల చంద్రరావు, సీరం నరసింహమూర్తి, నల్లల రామకృష్ణ గొర్ల బాబురావు, కరణం ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ కార్యక్రమాల సమన్వయకర్తగా శ్రీనివాస్

**మాడుగుల డిసెంబర్ 11 ప్రభాతవార్త**



వాసవి క్లబ్ అంతర్జాతీయ కార్యక్రమాల సమన్వయకర్తగా మాడుగుల వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ శ్రీనాథ్ శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈనెల 9,10 తేదీల్లో హైదరాబాదులో జరిగిన అంతర్జాతీయ వాసవి క్లబ్ సమ్మేళనంలో జరిగిన ఎన్నికల్లో ఈయన ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా ఎంపికయ్యారు. దీంతో అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులు పాత సుదర్శన్ శాలువతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. రీజియన్ చైర్మన్‌గా ఆయన అందించిన సేవలను కొనియాడారు. విశాఖ జిల్లా గవర్నర్ ఎస్ శ్రీను తదితరులు అభినందించారు.

## ఉత్తమ గవర్నర్‌గా శ్రీనాథ్

**మాడుగుల డిసెంబర్ 11 ప్రభాతవార్త**

వాసవి క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో విశాఖ జిల్లా గవర్నర్ ఎస్ శ్రీను ఉత్తమ గవర్నర్గా ఎంపికయ్యారు. ఈ నెల 10,11 తేదీల్లో హైదరాబాదులో జరిగిన అంతర్జాతీయ వాసవి క్లబ్ సమ్మేళనంలో శ్రీనుకు ఈ అవార్డు దక్కింది. మొత్తం 35 మంది గవర్నర్లలో విశాఖజిల్లా గవర్నర్ అన్నింట ముందుండి విశేష సేవలందించి ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు గాను అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షుడు పాతా సుదర్శన్ చేతుల మీదుగా ఉత్తమ గవర్నర్ అవార్డు అందుకోవడంతోపాటు సత్కరించి అభినందించారు. తనకు జరిగిన సత్కారానికి శ్రీను కృతజ్ఞతలు తెలుపుతూ ఇందుకు కారణం జిల్లాలో నా వెనుక ఉండి నన్ను నడిపించిన తోటి వాసవి క్లబ్ ల ప్రతినిధి లేనని వారికి ధన్యవాదాలనీ చెప్పారు. శ్రీను ఉత్తమ గవర్నర్గా ఎంపిక కావడం పట్ల ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్ శ్రీనివాసరావు తదితరులు హర్షం చేశారు.



## మానవత్వం చాటుకున్న అరకు ఎంపీ దంపతులు

### అనారోగ్యంతో బాధపడుతున్న దామనపల్లి ఎంపీటీసీ సతీమణికు ఇరవై వేలు ఆర్థిక సహాయం

గూడెంకొత్తవీధి డిసెంబర్ 11 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెంకొత్త వీధి మండలంలో దమనపల్లి సెగ్మెంట్ ఎంపీటీసీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్ర భీమరావు సతీమణి మంగమ్మ గత కొన్నిరోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ ఓ ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి ఆపరేషన్ చేయించుకున్న విషయం విధితమే. ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాల్లో ఉన్న అరకు ఎంపీ గొడ్డేటి మాధవికి నాయకులు ఫోన్‌లో విషయాన్ని తెలుపగా ఆమె వెంటనే స్పందించి ఆమె తన భర్తకి తెలపడంతో ఆయన నేను సైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్‌కి తెలిపారు. వెంటనే ఆయన స్పం దించి హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని, ఆమెను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసి, కుటుంబ సభ్యులను మనో ధైర్యాన్ని కల్పించి, వైద్య ఖర్చులు నిమిత్తం రూ.20,000 వేలు ఆర్థిక సాయం అందించారు. తాము అండగా ఉంటామని హామీ ఇస్తూ మానవత్వం చాటుకున్నా రు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సుర్ల లోవరాజు పాల్గొన్నారు.

## మాండుస్ తుపాన్ ప్రభావంతో జీకేవీధిలో కుండపోత వర్షం

గూడెంకొత్తవీధి డిసెంబర్ 11 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో వాతావరణ పరిస్థితులు మార్పులు కారణంగా మాండుస్ తుఫాను ప్రభావంతో భారీ కుండపోతవర్షం కురిసింది. సుమారు 3గంటలపాటు ఏకాధాటిగా వర్షం కురవడంతో ప్రయాణీకుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం.. సేవా కార్యక్రమాలపై చర్చ




ఆనందపురం డిసెంబర్ 11 ప్రభాతవార్త

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆనందపురం భారతి విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించారు. 1990-91 పదవ తరగతి జామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సుమారు 50 మంది ఒక్కచోట చేరి పూర్వపు, ప్రస్తుత అనుభవాలను నెమరు వేసుకున్నారు. భారతీయ విద్యా నికేతన్ పాఠశాల అధినేత దొంతల రామారావు మాట్లాడుతూ 32 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు అంతా ఒకే చోట చేరి వారి వారి వృత్తులు అనుభవాలను తోటి మిత్రులతో పంచుకోవడం అభినందనీయమన్నారు. రకరకాల వృత్తులలో నిష్ణుమైన అందరూ ఒకచోట కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అందరం ఐక్యంగా ఉండి తమవంతు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సభ్యులు చర్చించుకున్నామన్నారు. గత మూడు సం.గా ప్రతి ఏడాదికి ఒకసారి కలుసుకొని వారి వారి సమస్యలు అనుభవాలను పంచుకుంటున్నామన్నారు. అంతేకాకుండా ఐక్యంగా పలు సేవా కార్యక్రమాలు కలిసి నిర్వహిస్తున్నామన్నారు. కొత్త భీమసింగ్ చెందిన ఒక పేద పాపకు గుండె ఆపరేషన్‌కు స్నేహితులందరూ కలిసి రూ.27 వేలు ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. పలు జాతరలలో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా తమ గ్రూపు సభ్యులు ఎవరికైన సమస్యలు వచ్చినా చేయూతనందిస్తామన్నారు. అనాధలకు సహాయం చేయాలన్న ఐక్యమత్యంగా ఎవరికి చేతనైనంత వారు ఆర్థిక సాయంతో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందవరపు శ్రీను, బసవరాజు, మజ్జి హరికృష్ణ, బాలాజీ, మన్మధ, సూర్యారావు, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పద్మనాభ మండలంలో పలు ప్రారంభోత్సవాలు

పద్మనాభం డిసెంబర్ 11, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో సోమవారం అనంతవరం జంక్షన్‌లో ఉన్న బస్ షెల్టర్, మద్ది గ్రామపంచాయితీలో నిర్మించిన కళ్యాణ మండపం, పాండ్రంగి గ్రామపంచాయితీలో ఉన్న అంగన్వాడి భవనాలను, మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు జరుగుతాయని పద్మనాభ మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు కె.లక్ష్మణ తెలిపారు. ఈ ప్రారంభోత్సవాలకు మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయితీల పార్టీ ప్రెసిడెంట్లు ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## స్టేట్ అసెస్మెంట్ సెల్ రిక్రూట్మెంట్ నియామక పరీక్ష

భీమునిపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

స్టేట్ అసెస్మెంట్ సెల్ రిక్రూట్మెంట్ టెస్ట్ 2022 నియామకంలో భాగంగా ఆదివారం ప్రభుత్వం జిల్లా విద్యా శిక్షణా సంస్థ భీమునిపట్నం పరీక్షా కేంద్రం నందు నియామక పరీక్ష నిర్వహించడమైనది. ఈ కేంద్రానికి మొత్తం 34 మంది కేటాయించగా 17 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరిండెంట్‌గా డైట్. ప్రిన్సిపాల్ యు.మాణిక్యం నాయుడు, రాష్ట్ర పరిశీలకులగా దండె పాల్ ఎస్‌సిఇఆర్‌టి నుండి హాజరయ్యారు. పి.పి.1, క్లాస్-2 పరీక్ష ఉదయం 10 గం.ల 30 నిమిషాల నుండి 12 గం.ల వరకు, విషయ నిపుణులు పరీక్ష ఉదయం 10 గం.ల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1:30 వరకు ప్రశాంతంగా ముగిసింది. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి ఎస్.వి.ఎస్.రమేష్ పి.ప్రభాకర్ ఇన్విజిలేటర్లుగా వ్యవహరించారు.

## డ్రోన్ సర్వే చిత్రాలను డిజిటలైజేషన్

నర్సీపట్నం, డిసెంబర్ 11 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న శాశ్వత భూ హక్కు రక్షా పథకంలో భాగంగా చేపట్టిన రీ సర్వే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ జయరాం ఆధ్వర్యంలో డిఐ రమణ, బంగారు దేవి పరివేక్షణలో సర్వేయర్లు డ్రోన్ కెమెరా ద్వారా చిత్రీకరించిన చిత్రాలను కంప్యూటర్లలో డిజిటలైజేషన్ చేస్తున్నారు. గతంలో మాన్యువల్గా గీసిన చిత్రాల ద్వారా కాకుండా డిజిటల్ రూపంలో వీటికి రూపకల్పన చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత భూహక్కు కల్పించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం దశలవారీగా నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో జయరాం తెలిపారు. నర్సీపట్నం తహశీల్దార్ వివి రమణ ఉన్నారు.

## హక్కుల సాధనకు పోరాడుదాం



నర్సీపట్నం, డిసెంబర్ 11 ప్రభాతవార్త

హక్కులు సాధించుకునేందుకు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు పోరాడుదామని రాష్ట్ర అధ్యక్షురాలు పరంజ్యోతి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక నర్సీపట్నం రోటరీ హాల్ నందు బీఎస్పీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొట్టా నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు జి.పరంజ్యోతి మాట్లాడుతూ బహుజనులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలంతా బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన రాజ్యాంగ హక్కులు సాధించి రాజ్యాధికారం చేపడితేనే దేశంలో, రాష్టంలో బహుజనులకు స్వేచ్ఛ వస్తుందని, అగ్రకులాల పార్టీలతో కుల, మత పేరిట వివక్షత పెరిగి మనమధ్య విద్వేషాలు రెచ్చగొట్టి, విడగొట్టి అగ్రకులాల వాళ్ళు మాత్రమే రాజ్యాధికారంలోకి వస్తూ, వాళ్ళు మాత్రమే బాగుపడుతున్నారని అన్నారు. బహుజనులు ఇంకా ఇంకా వెనకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్, కాన్షిరాం వంటి మేధావులు వేసిన బాటలో నడచి, రాజ్యాధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం తిరుపతిరావు, విశాఖ జిల్లా అధ్యక్షులు బోని కృష్ణ, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు చిన్నారావు, విశాఖజిల్లా ఉపాధక్షులు రాజు, నర్సీపట్నం నియోజకవర్గ నాయకులు గంగాధర్, చిరంజీవి, సంజీవ్, పోలోజు నాగేశ్వరరావు, అప్పలనాయుడు, శేషగిరి, సూర్యచంద్ర, సూరిబాబు, వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిఎఫ్ఒను కలిసిన స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు

నర్సీపట్నం, డిసెంబర్ 11 ప్రభాతవార్త



ఇటీవల డిఎఫ్ఒగా బాధ్యతలు చేపట్టిన రాజారావును నర్సీపట్నంకు చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు డిఎఫ్ఓ రాజారావు ప్రతినిధులతో మాట్లాడుతూ భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణపై కార్యక్రమాలు చేయాలని, దీనికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. డీఎఫ్ఓ రాజారావు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవ సంస్థలు చేస్తున్న కార్యక్రమాలు ముఖ్యంగా అదివాసి గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణ ఆరోగ్యం, విద్య, ఉపాధిపై పనిచేస్తునందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సిరి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి గెడ్డం విజయలక్ష్మి, శ్రామిక రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యదర్శి మోపాడ రమణ, వికాసవాణి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి రెల్లు జగ్గారావు, ప్రగతి సిరి ఏపిఒ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మూడు రోజులు ముప్పేట తిప్పలు.. కానరాని ఆచూకీ... ఏమైడబ్బా..

మాడుగుల, డిసెంబర్ 11 ప్రభాతవార్త



వరుసగా మూడు రోజులు పాటు పెద్దేరు జలాశయంలో రాత్రి పగలు వెతికిన అతడి ఆచూకీ కాన రాలేదు. చివరకు రెండు రోజులు పాటు ఎన్డీఆర్ ఆఫ్ దళాలు కూడా 35 అడుగుల లోతులో వెతికిన ఫలితం దక్కలేదు. దీంతో ఏం జరిగిందోనని అటు రెవెన్యూ అధికారులు ఇటు పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. మాడుగుల మండలం కే వల్లాపురం గ్రామానికి చెందిన దామరవుతూ శ్రావణ్ కుమార్ కుటుంబ తగాదాల మూలంగా పెద్దేరు జలాశయంలో దూకుతున్నట్లు ఈనెల తొమ్మిదో తేదీ తెల్లవారుజామున 4 గంటలకు కుటుంబ సభ్యులకు సెల్ఫోన్ ద్వారా మెసేజ్ పెట్టి తనేటన్నతెచ్చిన మోటార్ సైకిల్, సెల్ ఫోను, చెప్పులు జలాశయం ఒడ్డున పెట్టాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు అక్కడికి చేరుకొని జలాశయంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఇటు పోలీసులకు, అటు రెవెన్యూ, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందడంతో ఎవరికివారు గాలింపు చర్యలు ప్రారంభించారు. చివరకు రెండు ఎన్డీఆర్ఎఫ్ దళాలు కూడా అక్కడికి చేరుకొని జలాశయంలో 35 అడుగులు లోతుకి కూడా వెళ్లి గాలించారు. జలాశయం గేట్లు ముఖ్య ప్రదేశాల్లో కూడా ప్రత్యేకంగా గాలింపు చేపట్టారు. అయినప్పటికీ ఆదివారం రాత్రి కూడా అతడి ఆచూకీ కాన రాకపోవడంతో ఏమయ్యి డబ్బా అంటూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అసలు వాడు జలాశయంలోకి దుకాడ లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ గురించి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దామోదర్ నాయుడు ఆదివారం రాత్రి తెలిపారు.

## విశాఖ విమానాశ్రయంలో నిరీక్షణ

7వ పేజీ తరువాయి

పరిస్థితుల వల్ల అసౌకర్యానికి గురవుతున్నారు. దీంతో పాటు వృద్ధులు, వికలాంగుల వంటి వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై విమానాశ్రయ అధికారులు దృష్టి సారించి సంబంధిత విమానయాన సంస్థలకు తగిన ఆదేశాలు జారీచేయాలని ప్రయాణీకులు డిమాండ్ చేస్తున్నారు.

**ఆకాశంలోకి విమాన టిక్కెట్ ధరలు:**

కోవిడ్ తర్వాత విమన టిక్కెట్ ధరలు ఆకాశాన్నంటే రీతిన అమాంతం పెరిగిపోయాయి. గతంలో విశాఖ నుంచి హైదరాబాదుకు కేవలం 2 వేల రూపాయల లోపు టిక్కెట్ ధర వుండేది. ఇప్పుడు అది కాస్తా 5 నుంచి 6 వేల రూపాయలకు పెరిగిపోయింది. బెంగుళూరు నగరానికి సుమారుగా 3 వేల రూపాయలు వుండే టిక్కెట్ కూడా 5 నుంచి 6 వేల రూపాయలు పలుకుతోంది. ఇదే విధంగా అన్ని నగరాలకు ఎయిర్ టిక్కెట్ ధరలను అమాంతం పెంచేసారు. అయినప్పటికి ప్రయాణీకులు ఎక్కడా తగ్గకుండా అధిక ధరలు వెచ్చించి టిక్కెట్లు కొనుగోలు చేస్తున్నారంటే కేవలం సమయం ఆదా అవుతుందనేది ప్రధాన కారణం. చెక్ఇన్ బ్యాగేజీ అందుకోవడం కోసం దాదాపుగా గంట సమయాన్ని వెచ్చించాల్సి రావడం వారిని తీవ్ర అసహనానికి గురిచేస్తోంది. విమానం ఎక్కాలంటే రెండు గంటల ముందుగా విమానాశ్రయాని కి చేరుకోవాల్సి వుంది. అంటే ప్రయాణ సమయానికి మూడు గంటల ముందు నుంచే ఇంటి నుంచి బయలుదేరాల్సి వుంటుంది. దీంతో పాటు ప్రయాణానికి సమయం వెచ్చించడంతో పాటు నిర్ణీత గమ్యానికి చేరుకున్నాక కూడా బ్యాగేజీలను అందుకునేందుకు అధిక సమయం వేచి చూడడం వంటి కారణాల వల్ల హైదరాబాదు వంటి నగరాలకు రాకపోకలు సాగించేందుకు రమారమి 5 గంటల సమయాన్ని కేటాయించాల్సి వస్తుంది. ఈ లెక్కన రైలు ప్రయాణానికి విమానా ప్రయాణానికి పెద్ద తేడా లేదన్న వాదనలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు చేపట్టి సమయాభావాన్ని కలిగించకుండా విమాన ప్రయాణీకులకు కాసింత వెసులుబాటు కలిగించేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

**సలహామండలి సభ్యుని వివరణ**

దీనిపై విశాఖ విమానాశ్రయ సలహా మండలి సభ్యుడు ఓ.నరేష్‌కుమార్‌ను వివరణ కోరగా ప్రయాణీకుల ఇబ్బందులు తమ దృష్టికి వచ్చాయని చెప్పారు. వారికి వెసులుబాటు కలిగించేలా ఎయిర్‌పోర్టు అధికారులతో సంప్రదించి తగిన చర్యలు చేపడతామన్నారు.

## తుపాకీ గురిపెట్టినప్పుడు ఏకాగ్రతను కోల్పోకూడదు

7వ పేజీ తరువాయి



ప్రతినిధులకు అంగరక్షకులుగా పనిచేస్తున్న సిబ్బంది ఈ ప్రాక్టీస్‌లో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం ఫైరింగ్ ప్రాక్టీస్ చేసే సిబ్బందితో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు. వార్షిక ఫైరింగ్ జరుగుతున్న నేపధ్యంలో ఫైరింగ్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్‌పై అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క బుల్లెట్టు టార్గెట్ (లక్ష్యం) వైపే పడేవిధంగా తర్ఫీదు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ డిసిపి1 సుమిత్, సునీల్, డిసిపి2 ఆనందరెడ్డి, క్రైమ్స్ డీసిపి నాగన్న, ట్రాఫిక్ ఏడిసిపి అరిఫ్ ఉల్లా, ఏఆర్ ఏడిసిపి సుబ్రమణ్యం, ఏసీపీలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.


## నేరాల నియంత్రణకై పోలీస్ నిఘా

7వపేజీ తరువాయి

ఇసుక, మద్యం, ఎన్‌డిపిఎస్ కేసులు, పేకాట వంటి గేమింగ్ల టౌన్ న్యూసెన్స్ కేసులు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా అండ్ ఆర్డర్, క్రైమ్ బీట్స్, మొబైల్స్‌తో గస్తీ నిర్వహించి 294 వెహికల్స్‌ను తనిఖీ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో 60 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజాశాంతికి భంగం కలిగించిన 99మందిపై కేసులు నమోదు చేశారు. నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 33 మందిపై కేసులు నమోదు చేశారు. ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన 1254 మందిపై కేసులు నమోదు చేశారు. ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 39 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు, విజిబుల్ పోలీసింగ్, దిశా పెట్రోలింగ్, బీచ్ సాండ్ బందోబస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్, లోన్ యాప్స్, ఓటిపి ఫ్రాడ్స్, తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## విసన్నపేట భూములను ఎందుకు పరిశీలించడం లేదు?

### మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



కశింకోట డిసెంబర్ 11,ప్రభాతవార్త

విస్సన్నపేట భూముల కుంభకోణంలో రెవెన్యూ అధికారుల పాత్ర ఉందని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. కూత వేటు దూరంలో వందల ఎకరాల భూ కుంభకోణం జరుగుతున్నా జిల్లా కలెక్టర్ ఎందుకు పరిశీలించడం లేదో అంతుచిక్కడం లేదని అన్నారు. పేదవాడు ఒక్క సెంటు భూమాలో ఇల్లు కట్టుకుంటే కూల్చేసే రెవెన్యూ అధికారులు ఇప్పుడు ఎందుకూ నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఆదివారం తాళ్ళపాలెంలోని పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి అధ్యక్షతన జరిగిన కశింకోట మండల పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఒక్క మిస్డ్ కాల్‌తో వైకాపా పై టీడీపి చేస్తున్న పోరాటానికి ప్రజలందరూ తమ మద్దతు పలకాలని కోరారు. పదవులు అలంకార ప్రాయంగా ఉండకూదని, పనిచేస్తేనే పదవులకు వ్యక్తులకు గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇదేం ఖర్మ మన రాష్టానికి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు ప్రధాన కార్యదరి ్శ ఉగ్గిన రమణ మూర్తి, పార్టీ నాయకులు వేగి గోపీకృష్ణ, సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, సిద్ధిరెడ్డి సూర్యనారాయణ, కుంద్రపు అప్పునాయుడు, బుద్దిరెడ్డి గంగయ్య, కరణం గోవిందా తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యను ఆంధ్రా మత్స్యకార జేఏసి రాష్ట్ర అధ్యక్షులు కంబాల అమ్మోరయ్య కలిసి మత్స్యకార సమస్యలను వివరించిన దృశ్యం. (నక్కపల్లి - ప్రభాతవార్త)



## అకాల వర్షం - ఆందోళనలకు గురైన అన్నదాతలు

### తడిచిన వరిపంట - తరలిస్తున్న రైతులు

నక్కపల్లి, డిసెంబర్11,ప్రభాతవార్త



ఊహించని విధంగా మాండూస్ తుఫాను ప్రభావంతో ఒక్కసారిగా చేతికందు తుందనుకున్న వరిపంటపై తీవ్ర ప్రభావం చూపడం వల్ల అన్నధాతలు ఆందోళనకు గురైన పరిస్థితి. అనకాపల్లి జిల్లాలో అన్నిచోట్ల శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు తుఫాను ప్రభావం చూపించడంతో అన్నధాతలు ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. మూడురోజుల నుండి మాండూస్ తుఫాను ప్రభావం ఉందని, అంతగా ఈ ప్రాంతాలకు ప్రభావం చూపదని ఊహించిన రైతులకు ఒక్కసారిగా మబ్బులు చుట్టు ముట్టడంతో ఆందోళనకు గురయ్యారు. ఒక పక్క కోత కోయాల్సిన పంట, మరొక పక్క కోసిన పంట పొలాల్లో గట్లుమీద ఉండిపోవడంతో ఏటూ తోచని పరిస్థితి అన్నదాతకు ఎదురైంది. ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం నుంచి మద్యాహ్నం వరకు కుండపోతగా వర్షం కురవడంతో అన్నధాతలు పొలాల వైపు పరుగులు పెట్టారు. చేతికి అందివచ్చిన పంట తడిచిపోవడంతో ఆరుగాలం శ్రమించే రైతులు దిగాలుగా పంటను ఏవిధంగా కాపాడుకోవాలనే ప్రయత్నంలో నానా యాతన పడ్డారు. అనకాపల్లి జిల్లాలో అన్ని మండలాలతో పాటు యలమంచిలి పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాల్లో పూర్తిగా పంట తడిచిపోయింది. ఏం చేయాలో తోచని పరిస్థితి రైతులకు ఎదురైంది. ఒక్కసారిగా కోసిన



పణాలు పూర్తిస్థాయిలో తడిచిపోయాయి. ఇది ఒక భాగమైతే మరొక పక్క ఈ మాండూస్ తుఫాను ఆదివారం రోజున మంచి ముహూర్తాలు ఉండటంతో అనేకమంది కుటుంబాల్లో విందు వినోదకార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ అకాల వర్షం కారణంగా ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. అయితే వినోదాల మాట దేవుడెరుగు గాని చేతికందొచ్చిన వరిపంట వర్ష ప్రభావంతో తడిచిపోవడం వల్ల రైతులకు కన్నీరు మిగిలింది. ఇంకొక్క వారం రోజులు ఆగితే పండిన పంట చేతికందుతుందని ఆశించిన రైతులకు ఈ అకాలవర్షం ఆలోచనకు గురిచేసింది. ఇదిలా ఉండగా నక్కపల్లి మండలంలోని గొడిచర్ల, దేవవరం, వేంపాడు, జి.జగన్నాధపురం, పాయకరావుపేట మండలం పెంటకోట, సత్యవరం, మంగవరం, గుంటపల్లి, గోపాలపట్నం తదితర ప్రాంతాల్లో వరిపంట వరా ్షలకు తడిచింది. ఇన్ని రోజులు శ్రమించిన రైతుల గుండెల్లో ఈ అకాలవర్షం కంగారుపెట్టించింది. పొలాల్లో ఉన్న పణాలు కొంతమంది ఒడ్డుకు చేర్చే ప్రయత్నం చేశారు. కొంతమంది కుప్ప పెట్టుకునేటట్లు ప్రయత్నించినప్పటికి వర్షం మాత్రం ఆగలేదు. ఈ పరిస్థితి మధ్య ఆ మాండూస్ తుఫాను చివరి నిమషంతో కన్నీరు మిగిల్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు తడిచిన వరిపంట విషయంలో గింజలు మొలకెత్తకుండా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై వ్యవసాయాధికారులు పలు సూచనలు చేస్తున్నారు. కోతకు ముందు వర్షాలు వస్తే వరికంటెల మీద 5శాతం ఉప్పునీరు, లీటరు నీటికి 50 గ్రాముల ఉప్పను కలిపి పిచికారీ చేయాలని, ఈవిధంగా పలు సూచనలు చేస్తున్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన మాడుగుల నియోజకవర్గం పరిశీలకులు

7వపేజీ తరువాయి

పార్టీ కార్యకలాపాలు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు వీరిని వాధులుగా నియమించనునున్నట్లు ఆయన తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు వీరి సేవలను పార్టీ వినియోగించుకోనుంది. ఈనెల 20 లోగా మడుగులలో కన్వీనర్ నియామకం పూర్తి చేయనున్నట్లు అప్పారావు తెలిపారు.

## ఉత్తర నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీలోకి జనసేన, బిజెపిల నుంచి చేరికలు

7వ పేజీ తరువాయి

విజయాలనిచ్చి ముఖ్యమంత్రిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్‌చైర్మన్ కె కె రాజు, వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర జిల్లాలపై జగన్ ఫోకస్

7వపేజీ తరువాయి

సర్వేలో తెలుస్తుంది. ఇక్కడ మాడుగుల నియోజకవర్గంలో వైసీపీకి ఎక్కువ మెజార్టీ రావడానికి ముఖ్య కారణం ఉంది. ఇక్కడ టీడీపీకి సరైన నాయకత్వం లేకపోవడం కూడా వైసీపీకి బాగా కలిసి వచ్చినట్లు ఆ సర్వేలో కూడా వైసీపీకి మాడుగుల నియోజకవర్గంలో ఎక్కువ మెజార్టి వస్తున్నట్లు సమాచారం. అధినాయకత్వం అనకాపల్లి జిల్లాలో ఏం చేస్తుందని ఏం చెబుతుంది అనేది రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేలతో మీటింగ్‌లో ముఖ్యమంత్రి ఈ విషయం గురించి ఆ నియోజకవర్గం ఎమ్మెల్యేలతో చర్చిస్తున్నట్లు తెలుస్తుంది. తను సర్వేలు తెచ్చుకుని ఆ ఎమ్మెల్యేల ముందు పెట్టి దీనికి గల కారణాలు కూడా చెప్తారని తెలుస్తోంది.

## వైనాట్ వైజాగ్' లక్ష్యంగా ముందుకు

7వపేజీ తరువాయి


విశాఖ ఐటి అభివృద్ధికి వీలుగా మౌలిక సదుపాయాలు లేక పోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తోందన్నారు. విశాఖ ఐటి సెజ్‌లో ఉన్న మూడు ఐటి హిల్స్ అభివృద్ధికి దూరంగా ఉన్నాయన్నారు. విశాఖ – నెల్లూరు జిల్లాల మధ్యలగల ప్రాంతంలో సుమారు 5 లక్షల మంది ఐటి ఉద్యోగులు వర్క్ ఎట్ హోం ప్రాతిపదికన పనిచేస్తున్నారని, వీరు గాక లక్షల మంది యువత బెంగుళూరు కేంద్రంగా ఐటి కంపెనీల్లో పని చేస్తున్నారని వివరించారు. ఉద్యోగుల సౌకర్యార్థం ఇన్ఫోసిస్ వంటి సంస్థలు విశాఖలో కార్యకలాపాలు నిర్వహించడానికి ముందుకు వచ్చాయి తప్ప రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం మాత్రం కాదన్నారు. ఉన్న కంపెనీలు ఇక్కడ నెలకొన్న ప్రతికూల పరిస్థితుల కారణంగా ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయని విమర్శించారు. రాయలసీమ జిల్లాల్లోని శ్రీ సిటీ ఎలక్ట్రానిక్స్ రంగంలో ఏవిధంగా అభివృద్ధి చెందిందో అంతకంటే విశాఖ ఐటి రంగంలో అభివృద్ధి చెందాల్సి ఉన్నా అందుకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం కరువవడం కారణంగా తిరోగమనంలో ఉందన్నారు. పారిశ్రామిక కంపెనీల్లా ఐటి కంపెనీల నుంచి ముడుపులు రాని కారణంగానే విశాఖలో ఐటి అభివృద్ధికి ప్రభుత్వం మోకాలడ్డుతోందన్నారు. మిలినియం టవర్స్ గత కొన్ని సంవత్సరాల నుంచి ఖాళీగా ఉంచారని ఆరోపించారు. ఐటి టవర్స్‌పై కూడా ప్రభుత్వం కన్నేసి కొన్నింటిని స్వాధీనం చేసుకోవడానికి యత్నించిందని ఆరోపించారు. ఆంధ్రా యూనివర్సిటీలో ఎస్‌డిపిఐ కంపెనీ ఏర్పాటు కోసం గత కొన్ని నెలలుగా సంప్రదింపులు జరుపుతున్నా ప్రభుత్వం నుంచి ఆదిశగా సహకారం లభించడం లేదన్నారు. విశాఖలో ఎస్‌డిపిఐ కార్యకలాపాలు నిర్వహణ కోసం 15వేల గజాలు, లేదా 30 చదరపు అడుగుల భవనాలు అవసరం అన్నారు. ఆర్ఐఎన్ఎల్ కోసం కేంద్ర ప్రభుత్వం 20 కోట్ల నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని అయితే రాష్ట్ర ప్రభుత్వ వాటా రెండు కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడం కారణంగా నిధులు వెనక్కు వెళ్ళిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ నగర పరిధిలో అగనంపూడి, ఆనందపురంల వద్ద జాతీయ రహదారిలో రెండు టోల్ గేట్లు ఉండడం నిబంధనలకు విరుద్ధమని దీనిపై తాను ఎన్‌హెచ్ఐఏ అధికారులతో చర్చలు జరుపుతున్నామన్నారు. విశాఖలో ప్రధాన సమస్యలపై తాను దృష్టి సారించానని ఇప్పటికే తాను పార్లమెంటులో పోర్టు కాలుష్యం, ఈఎస్ఐ ఆస్పత్రి సమస్యలపై ప్రస్తావించానన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై బారతీయ జనతాపార్టీ దృష్టి సారించిందన్నారు. గత నెలలో ప్రధాని విశాఖ పర్యటనతో విశాఖ రైల్వేజోన్ పనులు ప్రారంభమయ్యాయన్నారు. విశాఖ విమానాశ్రయంలో విమానాల రాకపోకలపై నేవీ అధికారులతో వస్తున్న ఇబ్బందులపై త్వరలో నేవీ అడ్మిరల్‌తో చర్చలు జరుపుతానని స్పష్టం చేశారు. విశాఖకు త్వరలో ముఖ్యమైన ప్రాజెక్టులు రానున్నాయని జీవీఎల్ చెప్పారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. విష్ణుకుమార్‌రాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు మేడపాటి రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.

## పిఆర్ఎస్ఐ చైర్మన్‌గా డాక్టర్ పిఎల్‌కె మూర్తి

7వపేజీ తరువాయి

కమ్యూనికేషన్స్‌లో పిహెచ్‌డి చేసిన డాక్టర్ పి ఎల్ కె మూర్తి పిఆర్ఎస్ఐ చైర్మన్‌గా ఎన్నిక కావడం వరుసగా ఇది రెండోసారి కాగా పిఆర్ఎస్ఐ వైస్ ఛైర్మన్‌గా ఆర్‌పి శర్మ, కార్యదర్శిగా ఎ.గోవిందరావు, సంయుక్త కార్యదర్శిగా ఎమ్ కె వి ఎల్ నరసింహ, కోశాధికారిగా ఎన్ వి నరసింహం , ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎమ్ వి రాజశేఖర్, బి వి విజయప్రసాద్, వై శ్రీనివాసకుమార్, వై.ప్రభాకర్, డి సుబ్బారావు, బిఆర్ విక్రమ్‌కుమార్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ పిఎల్‌కె మూర్తి సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ ప్రజాసంబంధాల బలోపేతానికి ప్రభుత్వ, ప్రైవేటు సంస ్థలలో కృషిచేస్తామని తెలిపారు. సామాజిక చైతన్య కార్యక్రమాలు, యువతకు వర్క్ షాప్‌ల వంటివి నిర్వహిస్తామన్నారు. అనంతరం ఈనెల 25 నుంచి మధ్యప్రదేశ్‌లోని భోపాల్ పట్టణంలో జరగనున్న జాతీయ సంస్థ పిఆర్ఎస్ఐ సమావేశాలలో విశాఖ ప్రాతినిధ్యంపై చర్చించారు.

## విజయనగరం జిల్లాలో చంద్రబాబు పర్యటన ఖరారు



**విజయనగరం (ప్రభాత వార్త) :**
విజయనగరం జిల్లాలో చంద్రబాబు పర్యటన ఖరారైందని తెలుగుదేశం పార్టీ వర్గాలు తెలిపాయి. మొత్తం 3 రోజులు పర్యటన ఉంటుందని తెలిపారు. ఈ నెల 22న రాజాం, 23న బొబ్బిలి, 24న విజయనగరం నియోజకవర్గాల్లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొంటారని... రాజాం, బొబ్బిలి, విజయనగరం పర్యటించి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలలో మరింత ఉత్సాహం నింపేందుకు వస్తున్నట్లు పార్టీ నాయకులు చెప్పారు. కార్యకర్తలు అందరూ ఈ పర్యటనను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## జగన్ పరిపాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం



**గంట్యాడ, డిసెంబర్ 11 ప్రభాతవార్త :**
ప్రస్తుత అధికార పార్టీ అధ్యక్షుడు జగన్ పరిపాలన అస్తవ్యస్తంగా ఉండడంతో రాష్ట్రం అధోగది పాలైందని మండల దేశంపార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర నాయుడు అన్నారు. మండలంలోని జగ్గాపురం గ్రామంలో ఆయన అధ్యక్షతన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్బడి ముబ్బడిగా ధరలో పెంచేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ఇదేం కర్మ మన రాష్ట్రానికి పోస్టర్లు ఆవిష్కరించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ నినాదాలు చేశారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కార్యకర్తలకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి



**పాచిపెంట, డిసెంబర్ 11 ప్రభాతవార్త :**
పార్వతీపురం మన్యం జిల్లాలో ఈనెల 13, 14 తేదీల్లో జరుగునున్న 10వ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు విలేకరులకు తెలి పారు. రెండు రోజులపాటు జరిగే జిల్లామహాసభల కోసం కార్మికులు ఉద్యోగులు స్కీం వర్కర్లు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కాంట్రాక్టు ఉద్యోగులు శ్రామిక మహిళలంతా కదిలి జయప్రదం చేయాలని సిఐటియు పాచిపెంట మండల నాయకులు చింత పోలిరాజు, కోరాడ ఈశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా పాచిపెంట ఆర్టీసీ కాంప్లెక్స్ గాంధీ బొమ్మ ఆవరణలో ఆదివారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలు అనుకూలమైన కార్మిక చట్టాలను తీసుకొచ్చి కార్మికులను వీధుల్లోకి నెట్టే ప్రమాదకరమైన పరిస్థితిని తీసుకొచ్చిందని దీనికి కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని అన్నారు. తమ హక్కులు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. మన జిల్లాలో జూట్ చక్కెర పరిశ్రమ ఫెర్రోలైసు వంటి అనేక పరిశ్రమలు మూతలు పడ్డాయని దీని కారణంగా కార్మికులు వలసలు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడదని ఆయన అన్నారు. భద్రత లేని బతుకులు బతుకుతున్నారని ఇప్పటికైనా మూసి ఉన్న పరిశ్రమల తెరిపించి జిల్లా అభివృద్ధి కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం ఆటో కార్మికులు చుట్టాల కార్మికులు హమాలీ కార్మికులు జిసిసి కార్మికులు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు అన్ని రంగాల్లో ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరి సమస్యల మీద చర్చలు జరుగుతాయని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలు విజయవంతనికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు దీసరి బుచ్చియ్య రైతు సంఘం నాయకులు ఎల్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## మాండస్ తుఫాన్ ప్రభావంతో ఆందోళనలో అన్నదాత



**గరుగుబిల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :**
బంగాళాఖాతంలో ఏర్పడిన మాండస్ తుఫాన్ ప్రభావంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం రైతులు వరి పంటలు కోతలు దాదాపుగా పూర్తికావచ్చాయి. అదేవిధంగా ఈ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో కోసిన వరి పంటలు పూర్తిగా ఆరకముందే ముందే పంట పొలాల్లో కుప్పలుగా వేశారు. గడిచిన కొద్ది రోజుల నుంచి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రారంభమయ్యాయి. అయితే ఈ తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో రైతులు ధాన్యంపై తార్పాలిన్లు కట్టారు. ఎన్నో వ్యయప్రయాసులకోర్చి వరి పంటలు పండిస్తున్న అన్నదాతలకు ఇబ్బందులు తప్పడం లేదని రైతుల అంటున్నారు. పలు గ్రామాల్లో కొంతమేర వరకు పంట కోతలు చేపట్టాల్సి ఉంది. ఈ మాండస్ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో వరి పంట కోతలను నిలుపుదల చేశారు.

## ఉపకరణాల గుర్తింపు శిబిరం

**రామభద్రపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో గల భవితసెంటర్లో రామభద్రపురం, బాడంగి తెర్లాం, బొబ్బిలి మండలాల పరిధిలోగల 1 నుంచి 18 సంవత్సరాలోపు ప్రత్యేక అవసరాల గల పిల్లలకు ఉపకరణాలు అందించేందుకు వైద్య నిర్ధారణ శిబిరం నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి ఆమిటి తిరుమల ప్రసాద్ తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని అర్హులైన ప్రత్యేక అవసరాలు గల పిల్లలు వినియోగించుకోవాలని ఈ శిబిరంలో ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు, సిపి చైర్స్ వినికిడి యంత్రాలు రొలేటర్లు వంటి ఉపకరణాల ఎంపిక కోసం ప్రత్యే నిర్ధారణ పరీక్షలు చేయనున్నారని శిబిరానికి వచ్చేవారు సదరం, ఆధార్, రేషన్‌కార్డు, నాలుగు ఫొటోలు తీసుకుని ఉదయం పది గంటలకు హాజరు కావాలని తెలిపారు.

## అదిష్టానం ఆదేశాలా? లేక కొత్త ఎత్తు గడలా?



**శృంగవరపుకోట, డిసెంబర్ 11 ప్రభాతవార్త :**
శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలకు ఏడాది పైగా సమయం ఉంది. అయితే ఎన్నికల హడావుడి మాత్రం అప్పుడే ఊపందుకుంది. అయితే ముందస్తు ఎన్నికలు జరుగుతాయో లేదోగానీ, పలు పార్టీలలో ఊహగానాలు మాత్రం గట్టిగానే వినిపి స్తున్నాయి. ఇక అధికార పార్టీతో సైతం దాదాపు అన్ని పార్టీలలో ఎన్నికల వేడి జోరందుకుం దనడంలో ఎటువంటి సందేహం లేదు. అయితే రాష్ట్రంలో ఎన్నికల వేడి ఎలా ఉన్నా ఎస్.కోట నియోజకవర్గంలో మాత్రం ఎన్నికల హడావుడితో పాటు అప్పుడే కొత్త పరిచయాలు ప్రారంభమైనట్లు తెలుస్తుంది. నియోజకవర్గంలో పార్టీల అభ్యర్థుల ఎంపిక వేట కూడా చాపకింద నీరులా జరుగుతున్నట్లు తెలుస్తుంది. అది ఏపార్టీ అయినా సరే ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉన్నప్పటికీ అభ్యర్థుల ఎంపిక వేట మాత్రం జోరుగా సాగుతున్నట్లు సమాచారం. అంతే కాకుండా అయా పార్టీల అదిష్టానం కూడా ఎస్ కోట నియోజకవర్గంలో అభ్యర్థుల ఎంపిక విషయంలో ఈసారి గెలుపు గుర్రాలకు టిక్కెట్లు కేటాయించే దానిపై లోతుగా సర్వే నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే లోలోపల ఏం జరుగుతుందో గాని, పార్టీల అదిష్టానం నుంచి ఆదేశాలు రహస్యంగా వచ్చాయో లేదోగాని ఎస్ కోట నియోజక వర్గంలో అప్పుడే కొత్త పరిచయాలు ఏర్పడుతున్నట్లు, రంగప్రవేశాలు జరుగుతున్నట్లు తెలు స్తుంది. మరి ముమ్ముందు పలు పార్టీల నుంచి కొత్త పరిచయాలు ఇంకెన్ని రంగప్రవేశాలు జరుగుతాయో తేలాల్సి ఉంది. ఇక ఎస్ కోట నియోజకవర్గంలోని పలు పార్టీలలో ఉన్న పాత పరిచయాల విషయానికి వస్తే వారి పరిస్థితిలు ముమ్మందు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే. అయితే ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉంది కాబట్టి, మరి కొత్త, పాత పరిచయాలు సంగతి గురించి మాత్రం అంతవరకు అందరూ వేచి చూడక తప్పదు.

## వైసీపీ కన్వీనర్ల నియామకం ఓ పాలిగాళ్ల వ్యవస్థ




**విజయనగరం (ప్రభాత వార్త) :**
వైసీపీ కన్వీనర్ల నియామకం ఓ పాలెగాళ్ల వ్యవస్థ అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకటరావు పేర్కొన్నారు. పోలింగ్ బూత్‌లను తమ ఆధీనంలోకి తెచ్చుకోడానికి పన్నిన పన్నాగమే వైసీపీ సమన్వయకర్తల నియామకమని పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రూ.3 వేలు పింఛన్ ఇస్తానన్న జగన్ మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల ధాన్యం కొనే దిక్కులేదన్నారు. బీసీల ద్రోహి జగనమోహన్‌రెడ్డి అని, మూడున్నరేళ్ల అనంతరం మొసలికన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. బీసీల గురించి మాట్లాడే అర్హత కూడా జగన్‌కు లేదని, రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్ తగ్గించి 16500 మందిని పదవులకు దూరం చేసిన ఘనత వైసీపీది కాదా అని ప్రశ్నించారు. గత 40 ఏళ్లలో ఏ ముఖ్యమంత్రి కూడా రిజర్వేషన్లు తగ్గించలేదని, మొదటిసారిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 33 శాతం ఉన్న బీసీల రిజర్వేషన్‌ను 23 శాతానికి తగ్గించి అనేక మందిని రాజకీయాలకు దూరం చేశారన్నారు. తాను బీసీలను ఉద్దరిస్తున్నానంటూ 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, పదవులు ఇచ్చి ఇప్పటివరకు చిల్లిగవ్వ నిధులు, వారికి అధికారం కానీ ఇవ్వలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీల అభ్యున్నతి కోసం రూ.36 వేల కోట్లు ఖర్చు చేశారని, ఆదరణ పథకం ద్వారా బీసీలకు పనిముట్లు అందించి వారి అభ్యున్నతికి, అదేవిధంగా విదేశీ విద్యకు రూ.10 లక్షలు అందించామని వివరించారు. అధికారంలోకి వచ్చాక జగన అన్నీ రద్దు చేసి, తాను బీసీలకు ఏదో చేస్తున్నానంటూ ఎన్నికలు వస్తున్న వేళ వారి జపం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగనకు బీసీలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బీసీ సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టి అభ్యున్నతికి ప్రత్యేక నిధులు కేటాయించి పాటుపడాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో 50 శాతం నిధులు కేటాయించాలన్నారు. అదేవిధంగా గురుకుల బీసీ హాస్టళ్లలో ఆరు నెలలైనా బిల్లులు అందక విద్యార్థులకు కనీసం నాణ్యమైన భోజనం, సరైన వసతి కూడా కల్పించని ఘనత జగనకే దక్కుతుందన్నారు. బీసీలు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటారని, ఆ విషయాన్ని గుర్తించాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు ఒరిగింది శూన్యమని మండిపడ్డారు. టీడీపీ ద్వారానే బీసీలు ఉన్నతస్థానాలకు ఎదిగారని పేర్కొన్నారు. బీసీలు అమాయకులు కాదని, ప్రభుత్వం చేస్తున్న అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నారన్నారు. ఎన్నికలు జరిగితే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

## ఉల్లాసంగా ఉత్సాహంగా జేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్



**విజయనగరం (ప్రభాత వార్త) :**
అయోధ్య మైదానంలో వైభవంగా జగనన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఉల్లాసంగా ఉత్సాహంగా అంగ రంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బొత్స ఝాన్సీ లక్ష్మి, జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), శాసన మండల సభ్యులు ఇందుకూరి రఘురాజు, ఉమ్మడి విజయనగరం జిల్లా డిసిఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవునపు భావన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవునాపు విక్రమ్, శృంగవరపుకోట వైస్ ఎంపీపీ సుధా రాజులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొండ రాజీవ్ గాంధీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాళ్ల గౌరీశంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం క్రికెట్ పోటీలు ప్రారంభ సూచిక బెలూన్లు, పావురాలు ఎగరవేసి అతిధులు ప్రారంభించారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు బ్యాటింగ్ చేయగా శాసనమండలి సభ్యులు రఘురాజు బౌలింగ్ చేసి ప్రారంభించారు. వైసీపీ నాయకులు అవనాపు విక్రమ్, ఉమ్మడి విజయనగరం జిల్లా డిసిఎంఎస్ చైర్‌పర్సన్ అవనాపు భావన దంపతుల సౌజన్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ 50వ పుట్టినరోజు సందర్భంగా ఈ పోటీలను ఏర్పాటు చేశారు. విజయనగరంలోని 50 కార్పొరేషన్ డివిజన్ల నుంచి 50 టీములు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యువతను క్రీడలలో ప్రోత్సహిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జగన్ పుట్టినరోజు నేపథ్యంలో అవనాపు విక్రమ్, భావన దంపతులు యువతను ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున 50 టీములతో పది రోజులపాటు కొనసాగేలా పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ రాజీవ్ గాంధీ మాట్లాడుతూ యువతను ప్రోత్సహిస్తూ విక్రమ్ దంపతులు క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. క్రీడాస్ఫూర్తితో ఆడి పోటీలను విజయవంతం చేయాలన్నారు. వైసీపీ నాయకులు అవనాపు విక్రమ్ మాట్లాడుతూ వైసీపీ ప్రారంభం నుంచి తమకు ముఖ్యమంత్రి జగన్‌తో అనుబంధం ఉందన్నారు. అన్ని రంగాల్లో దేశంలోనే ఉత్తమంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి జగన్ గుండెల్లో నిలిచారన్నారు. జగన్ జన్మదిన వేడుకల సందర్భంగా ఈ పోటీలను నిర్వహించడం సంతో షంగా ఉందన్నారు. తక్కువ సమయంలో నగరంలోని యువ క్రీడాకారులు స్పందించి 50 టీములు పోటీలకు వచ్చాయని వారికి అభినందనలు తెలుపుతున్నానన్నారు. క్రీడాకారులు గెలుపోటములను పక్కకు పెట్టి క్రీడా స్ఫూర్తితో ఆహ్లాదకర వాతావరణంలో ఆడి విజయ వంతం చేయాలని కోరారు. డిసిఎంఎస్ చైర్‌పర్సన్ అవనాపు భావన మాట్లాడుతూ యువతలో వ్యక్తిత్వాన్ని, క్రమశిక్షణను, పోటీ తత్వాన్ని మానసిక శారీరక ఉల్లాసాన్ని క్రీడలు ఇస్తాయన్నారు. సుహృద్భావ వాతావరణంలో పోటీల్లో పాల్గొని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని కోరారు. మొదటిరోజు జరిగిన పోటీల్లో 8 జట్లు పాల్గొన్నాయి. 20వ డివిజన్ నుంచి వెస్ట్ లెవెల్స్, 35వ డివిజన్ స్టార్ లెవెల్స్ మధ్య మొదటి పోటీ జరగగా స్టార్ లెవెల్స్ విజయం సాధించింది మొదటి బ్యాటింగ్ చేసిన వెస్ట్ లెవెల్స్ 8 ఓవర్లలో 55 పరుగులు చేయగా స్టార్ లెవెల్స్ 56 పరుగులు చేసి విజయం సొంతం చేసుకుంది. స్టార్ లెన్స్ బ్యాట్స్‌మెన్ శివ అద్భుతంగా బ్యాటింగ్ చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సొంతం చేసుకున్నాడు. రెండో మ్యాచ్ మూడో డివిజన్ వజ్రపు లెవెల్స్, 21 డివిజన్ హాస్టల్స్ టీమ్స్ మధ్య జరగగా వజ్రపు లెవెల్స్ విజయం సాధించింది. మొదటి బ్యాటింగ్ చేసిన హాస్టల్ టీం ఎనిమిది ఓవర్లో 50 పరుగులు సాధించగా వజ్రపు లెవెల్స్ 51 పరుగులు చేసి విజయం సొంతం చేసుకుంది. అద్భుతంగా బ్యాటింగ్ చేసిన వజ్రపు లెవెల్స్ బ్యాట్స్‌మెన్ అప్పన్న మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. మూడో మ్యాచ్ 22వ డివిజన్ డీకే యూత్, 13వ డివిజన్ విక్టరీ బాయ్స్ మధ్య రసవత్తరంగా సాగింది. ఈ పోటీలో డీకే యూత్ విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన విక్టరీ బాయ్స్ 8 ఓవర్లలో 61 పరుగులు చేయగా డీకే యూత్ 63 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. డీకే యూత్ బ్యాట్స్‌మెన్ వినయ్ అద్భుత బ్యాటింగ్‌ను కనబరిచే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. నాలుగో మ్యాచ్ 23వ డివిజన్ విక్కీ లెవెన్స్, 28వ డివిజన్ వినయ్ లెవెన్స్ మధ్య జరగా వినయ్ లెవెల్స్ విజయాన్ని సొంతం చేసుకున్నారు. మొదటి బ్యాటింగ్ చేసిన విక్కీ లెవెల్స్ 8 ఓవర్లలో 66 పరుగులు సాధించారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన వినయ్ లెవెల్స్ 6.4 ఓవర్‌లోనే 68 పరుగులు సాధించి విజయాన్ని అందుకున్నారు. బ్యాట్స్‌మెన్ నిఖిల్ 41 పరుగులు సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు వెదుళ్లవలస విద్యార్థులు



**గరివిడి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :**
మండలంలోని వెదుళ్ళవలస ఉన్నత పాఠశాల విద్యార్థులు స్కూల్ గేమ్స్‌లో సత్తా చాటారు. ఎనిమిది మంది విద్యార్థులు అండర్ -14,17 విభాగాల్లో సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ ఆటల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 20,21,22 తేదీల్లో తూర్పుగోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నారు. గంట మణికంఠ, మడపాన దుర్గా ప్రసాద్, కోన జశ్వంత్, బి.గణేష్, కోండ్రోతు కిరణ్‌కుమార్, పడాల ఈశ్వరమ్మ, పడాల ఝాన్సీ, ఎన్.మోహన లక్ష్మి, రాష్ట్రస్థాయి పోటీకలు ఎంపికయ్యారు. తమ పాఠశాల విద్యార్థులు ఎంపిక పట్ల హెచ్.ఎం సి.హెచ్. వెంకటరావు, ఇన్‌చార్జి హెచ్.ఎం టి.విజయకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్.సూర్యనారాయణ హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
సోమవారం, 12 డిసెంబర్ 2022

## జిల్లాలో అన్ని స్థానాలు మళ్లీ కైవసం చేసుకుంటాం

- సంక్రాంతి తర్వాత భోగాపురం ఎయిర్ పోర్టుకు శంఖుస్థాపన
- వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశంలో ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి





**విజయనగరం (ప్రభాత వార్త) :**
విజయనగరం జిల్లా సర్వతో ముఖా భివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మో హన్ రెడ్డి కట్టుబడి ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని అన్ని అసెంబ్లీ, లోక్ సభ స్థానాలను కైవసం చేసు కుంటామని టిటిడి చైర్మన్, వైఎస్ఆర్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. విజయనగరంలో ఆదివారం జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ అందించి పేదల కంట నీరు తుడిచిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని చెప్పారు. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు సంక్రాంతి తర్వాత శంకుస్థాపన చేయనున్నామని, జలజీవన స్రవంతి పథకం కింద జిల్లాలో రూ.850 కోట్లతో చేపట్టనున్న తాగునీటి పథకానికి తొందర్లోనే టెండర్లు పిలవనున్నట్టు తెలిపారు. పేదల కోసం జిల్లాలో లక్ష ఇళ్ళ నిర్మాణం చేస్తున్నామన్నారు. పెండింగ్ బిల్లులు సంక్రాంతి లోపు క్లియర్ అయ్యేట్టు చూస్తామని హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో ప్రకటించిన 98 శాతం హామీలు నెరవేర్చామని, 2 వేలకు పైగా రుగ్మతలను ఆరోగ్యశ్రీలో చేర్చి ప్రజారోగ్యానికి భరోసా కల్పించామన్నారు. అమ్మఒడి, ఆసరా, విద్యా దీవెన, రైతు భరోసా లాంటి పథకాల ద్వారా ప్రతి ఒక్కరికీ తమ ప్రభుత్వం చేరువైందని చెప్పారు.

**అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం :**
అభివృద్ధి ఫలాలు అన్ని ప్రాంతాలకు అందించాలనే తమ ప్రభుత్వ విధానమని సుబ్బారెడ్డి ఉద్ఘాటించారు. తన సొంత సామాజిక వర్గం కోసం చంద్రబాబు నాయుడు అమరావతిలో రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని విమర్శించారు. సంక్షేమ పథకాల వల్ల శ్రీలంకలో మాదిరిగా ఆంధ్రాలో ఆర్థిక సంక్షోభం వస్తుందని ప్రచారం చేస్తున్న చంద్రబాబు, తెలుగుదేశం అధికారంలోకి వస్తే ఇంకా ఏమైనా మిగిలిపోయిన పథకాలు కూడా అమలు చేస్తామని రెండు నాలుకల ధోరణి అవలంబిస్తున్నారని దుయ్యబట్టారు. పచ్చ మీడియా అభూత కల్పనలతో ముందుకు వెళ్తున్న చంద్రబాబు రాబోయే ఎన్నికల్లో అభాసుపాలవక తప్పదని జోస్యం చెప్పారు.

**సమాంతర పార్టీ వ్యవస్థ నిర్మాణం :**
రాష్ట్రంలో బూత్ కమిటీల మాదిరిగా గృహ సారథులతో సమాంతర పార్టీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నామని, ఈ వ్యవస్థను బలోపేతం చేసుకోవాల్సిన బాధ్యతను నాయకులందరూ తీసుకోవాలని సుబ్బారెడ్డి కోరారు. పార్టీకి ఈ వ్యవస్థ ఊపిరిగా ఉంటుందని, ప్రతి 50 ఇళ్లకు ఇద్దరు గృహ సారథులు ఉంటారని ఆయన చెప్పారు. దీనిపై నియోజకవర్గ ఇంచార్జిలతో తొందర్లో ముఖ్యమంత్రి సమావేశం అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పి.రాజన్నదొర, మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పి చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను), ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీలు రఘురాజు, సురేష్‌బాబు, పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, సంబంగి చినఅప్పలనాయుడు, కంబాల జోగులు, కడుబండి శ్రీనివాసరావు, మేయర్ విజయలక్ష్మి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం శూన్యం : కోళ్ల



**వేపాడ, డిసెంబర్ 11 ప్రభాతవార్త :**
వైఎస్సార్‌సిపి ప్రభుత్వం హయాంలో రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమం శూన్యమని, రాక్షస పాలన కొనసాగు తోందని తద్వారా ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. వేపాడ మండలం చినగుడిపాల, నల్లబిల్లి గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షఉలు గొంప వెంకటరావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న అవినీతి ప్రభుత్వ పాలన మహిళలకు భద్రత లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువులు ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ మోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీకి అధికారం కట్టబెట్టే విధంగా కృషి చేసి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనకు ప్రజలు చరమగీతం పాడాలని కోరారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు వారి వారి సమస్యలను, ఇబ్బందులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ, టిడిపి నేతలు వేచలపు రామకృష్ణ, జగ్గుబాబు, నాయకులు, కార్య కర్తలు యువత, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనకు కాలం చెల్లింది

- టిడిపి సీనియర్ నాయకుడు రవిశేఖర్ విమర్శ
- మధుపాడలో 'ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి'



**నెల్లిమర్ల, డిసెంబరు 11 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పాలనకు కాలం చెల్లిందని టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు సువ్వాడ రవిశేఖర్ అన్నారు. మండలంలోని మధుపాడ గ్రామంలో సర్పంచ్ నల్లం అప్పారావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం 'ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సువ్వాడ రవిశేఖర్‌తో పాటు మండల టిడిపి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ , పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ పాలనా తీరు గురించి ఆరా తీశారు. అలాగే వారి నుంచి అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా వైసిపి ప్రభుత్వ తీరుపై గ్రామస్తులు అసంతృప్తి ని వెళ్లగక్కారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ మాట్లాడుతూ వైసిపి పాలనపై ప్రజలు పెదవి విరుస్తున్నారని అన్నారు. మంత్రులు విశ్వాసం కోల్పోయారని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వ పతనం ఖాయమని అన్నారు. ఎన్నికల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్‌తో పాటు సర్పంచ్ నల్లం అప్పారావు, నల్లం శ్రీనివాసరావు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, మాజీ సర్పంచ్ తోట అచ్చుతరావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిపై ఆందోళన వద్దు



**గరుగుబిల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** కుష్టు వ్యాధిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యారోగ్య శాఖ ఏపీఎంఒ యోగిరెడ్డి బలరాంనాయుడు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టి వ్యాధికి సంబంధించిన అవసరమైన వస్తు సామాగ్రిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జి ఎం ఎల్ ఎఫ్ చిలకల పరిధిలోని స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని పది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో కుష్టు వ్యాధి రోగులకు మెరుగైన సేవలను అందిస్తున్నామన్నారు. గతంలో 143 మందిని గుర్తించగా ప్రస్తుతం 25 మందిని గుర్తించడం జరిగిందన్నారు. కుష్టు వ్యాధి అంటువ్యాధి కాదని ఈమేరకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు వ్యాధి నివారణకు ప్రత్యేక చికిత్సలు సేవలు అందిస్తున్నామ న్నారు ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టు దాసరి మృత్యుంజయరావు, ఉదయకుమారి పాల్గొన్నారు.

# రహదారి నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు



**గంట్యాడ, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** గంట్యాడ మండలం కొండ తామర పల్లి జంక్షన్‌లో గంట్యాడ ఎస్ఐ కిరణ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో విస్తృత వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను మీసేవ కేంద్రాల ద్వారా చెల్లించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ రాంబాబు మాట్లాడుతూ వాహనం సాధకులు తప్పనిసరిగా వాహన నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. 48 చలనాలు గాను 9850 అపరాధ రుసుములో కట్టించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహన చోదకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు గుండెకోత

**పాచిపెంట, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటలు చేతికొచ్చిన సమయానికి ప్రకృతి వైపరీత్యంతో ఏడాది అన్నదాతకు గుండెకోత మిగిల్చింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభించినప్పటి నుంచి రైతులు తమ భూముల్లో విత్తనాలు వేసి వ్యయ క్రియాసులకు గురై వేసిన పంటలు పత్తి మొక్కజొన్న, వరి పంటలు చేతికి వచ్చిన సమయానికి తుఫాన్ కారణంగా పండిన పంటను నేలపాలు కావడంతో ఏడాది అన్నదాతలకు కన్నీరు మిగిల్చిన సంఘటనలు ఎన్నె న్నో చెప్పరానివి. పత్తి మొక్కజొన్న పంటలు చేతికొచ్చిన సమయానికి ఏకదాటిగా రెండు నెలలుగా వర్షాలు రోఉలు విడిచి రోజు పడటం వలన పత్తిపంట కుళ్లిపోయి మొక్కజొన్న కంకెలు మెలకలు నాటడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అధిక వర్షాలు వలన పత్తి మొక్కజొన్న పంటలు దిగుబడి తగ్గడంతో కొద్దిపాటి పంట కూడా సకాలంలో వ్యాపారులు రాక కొనుగోలు చేయకపోవడం వలన కనీసం పెట్టుబడులు రాకపోవడం రైతులను మరింత కుంగతీసింది. అదేవిధంగా వరిచేలు పండినప్పటికీ కోత సమయంలో గత మూడు రోజులుగా తుఫాన్ ప్రభావంతో వర్షం పడుతుండటం వల్ల వరి పంట రైతులు గుండెల్లో రైతు పరుగెడు తున్నాయి. ఈ ఏడాది రైతన్నలకు పెట్టుబడులు రాక చేసిన అప్పులుకు వడ్డీ కట్టలేని పరిస్థితి ఉందని పలువురు రైతులు వాపోయారు. ఏదిఏమైనప్పటికీ రైతులు అన్ని విధాలుగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆదుకునే నాధుడే కరువైందని రైతులు వాపోయారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఏడాది రైతులు ఆదుకోవాలని కోరుతున్నారు.

# ఇదేమి ఖర్మ కార్యక్రమం ప్రారంభం



**కురుపాం, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో టిడిపి మండల పార్టీ అద్యక్షులు కె.వి.కొండయ్య, మండల నాయకులు కోలా రంజిత్‌కమార్, రమేష్ చంద్రపండా, ఆకుల రమేష్ తదితర కార్యకర్తల మధ్య ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రైతులు సర్వనాశంన చేసింది వైసిపి ప్రభుత్వమే

## – మాజీ మంత్రి కళావెంకటరావు విమర్శ



**పాలకొండ, డిసెంబర్ 11 ప్రభాతవార్త** రైతులను సర్వనాశంన చేసింది ఇప్పటి వైసిపి ప్రభుత్వమేనని, కీనసం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పించడంలో విఫలమైందని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, రాష్ట్ర పొలిట్‌బ్యూరోసభ్యులు కిమిడి కళా వెంకటరావు ఘాటుగా విమర్శించారు. ఆదివారం పాలకొండ వచ్చిన సందర్భంగా స్థానిక షిరిడిసాయి కళ్యాణమండపంలో విలేకర్లతో మాట్లాడారు. ఎలాంటి సబ్సిడీలు ఇవ్వకుండా రైతులను మభ్యపెడుతున్నారని, కరెంటు ఎప్పుడు వుంటుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడుతున్నా పంట కాలువల్లో చుక్క నీరు కూడా లేదన్నారు. నలుగురు మంత్రులు, 30 మంది ఎంఎల్ఎలు వున్నా వీరంతా ప్రజలకోసం ఏమి చేస్తున్నారో చెప్పాలన్నారు. పంట అమ్మినా సకాలంలో రైతులకు డబ్బులు ఇవ్వని దుస్థితిలో ప్రభుత్వం వుందన్నారు. రంగుమారిన ధాన్యాన్ని కొనాలని ఆయన డిమాండ్ చేశారు. రోడ్ల పరిస్థితి చూస్తే అగమ్య గోచరంగా వుందని, ప్రమాదాలు సంభవించి ప్రాణాలు హరించుకుపోతున్నా ప్రజా ప్రతినిధులకు సిగ్గురావడం లేదని, చలనం లేదని దుయ్యబట్టారు. సంక్రాంతి ముందు రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి వారికి చెల్లింపులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర మొత్తం దివాళా తీసిందని అందుకే ప్రభుత్వ ఉద్యోగులకు కనీసం జీతాలు చెల్లించని పరిస్థితిలో రాష్ట్రం వుందని ఆరోపించారు. అన్ని వర్గాల వారికి డబ్బులు ఎరచూపి మోసపూరితమైన పాలన చేస్తున్నారని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ, అరకు పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షులు పల్లా కొండలరావు, మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు క్రిష్ణమూర్తి నాయుడు, మండల అధ్యక్షులు గండి రామి నాయుడు, పట్టణ అధ్యక్షులు గంటా సంతోష్, జిల్లా నాయకులు కర్నేన అప్పలనాయుడు, పాలకొండ నాయకులు సుంకరి అనిల్, అంపోలు శ్రీనివాసరావు, కౌన్సిలర్ ప్రతినిధి అడపా బాబ్జీనాయుడు తదితర దేశం నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం తగదు

**వంగర, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం చేస్తున్నందున ఈనెల 16న పార్వతీపురం కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్లు రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తెలియజేశారు. రైతు కూలీ సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో సమావేశమై ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ ఈనెల 16వ తేదీన పార్వతీపురంమన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం జరుగు రైతుల ధర్నాలు జయప్రదం చేయాలని నిర్ణయిస్తూ కరపత్రం విడుదల చేశారు. ప్రభుత్వం గత రెండు నెలలుగా గ్రామ,గ్రామాన భారీ ప్రచారం చేస్తూ ఆర్‌బికే కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుచేస్తామని మీరు నిబ్బరంగా ఉండాలని రైతులకు భరోసా ఇస్తూ వచ్చిందిన్నారు. తీరా రైతులు వరి పంట కోతలు పూర్తి చేసుకుని పొలాలలో బడిపెలు వేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు తెరుస్తారా మరుక్షణమే నూర్పులు చేసి ధాన్యం అమ్ము కుందామని ఎదురుచూస్తుండగా, అధికారులు మాత్రం కొనుగోలు కేంద్రాలు తెరిపించి చర్యలు నామ మాత్రంగానే ఉన్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, రైతు సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు బంటు దాసు, రైతు కూలీ సంఘం (ఆ.ప్ర)జిల్లా నాయకులు పి శ్రీను నాయుడు, విశ్వేశ్వరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, జి సూరయ్య,రంజిత్ కుమార్ (గిరిజన సంక్షేమ సంఘం) తదితర నాయకులు పాల్గొన్నారు.

# వే(టు)ట మొదలైంది..!!

**వార్త ప్రభావం** –బినామీ పారిశుద్ధ్య కార్మికుల ప్రక్షాళన

**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** విజయనగరం నగరపాలక సంస్థలో గత కొన్నేళ్ళుగా సాగుతున్న బినామీ పారిశుద్ధ్య కార్మికుల ఏరివేతకు కమిషనర్ శ్రీరాములునాయుడు నడుంబిగించారు. ఈ మేరకు మూడు రోజుల క్రితం కంటోన్మెంట్ పార్క్‌లో 5,6 సర్కిళ్ళ పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం నిర్వహించారు. పారిశుద్ధ్య పనుల్లో బినామీ కార్మికులను పెట్టుకున్న పర్మినెంట్ కార్మికులను గుర్తించే ప్రక్రియను ప్రారంభించారు. అనారోగ్య కారణాలతో బాధపడుతున్న రెగ్యులర్ కార్మికులను మినహాయించి, ఆరోగ్యకరంగా ఉన్న రెగ్యులర్ కార్మికులు తమకు బదులుగా బినామీ కార్మికులతో పనులు చేయిస్తే సహించే ప్రసక్తేలేదని కమిషనర్ శ్రీరాములునాయుడు హెచ్చరించారు. అతి తక్కువ వేతనాలకు బినామీ కార్మికులను పెట్టుకుని పనులు చేయించు కోవడం తగదన్నారు. ఇక నుంచి ఆరోగ్యకరంగా ఉన్న పారిశుద్ధ్య కార్మికులు తమ బాధ్యతలను తామే నిర్వర్తించుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా నగరంలో ఎనిమిది సర్కిళ్లలో సమావేశాలు నిర్వహించి పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని నిర్ణయించారు. నగరపాలక సంస్థలో బినామీ కార్మికులపై 'వార్త'లో వచ్చిన వార్తపై తీవ్రంగా స్పందించిన కమిషనర్ శ్రీరాములునాయుడు రంగంలోకి దిగారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రతీయేటా కోట్లాది రూపాయలు ఖర్చువుతున్నా ఆశించిన మేరకు పారిశుద్ధ్య పనులు జరగడం లేదు. దీంతో ప్రజల నుంచి కూడా తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపర్చేందుకు కమిషనర్ చేపడుతున్న ప్రక్షాళన చర్యలు పట్ల కొంతమంది కార్మిక సంఘాల నాయకులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఏదిఏమైన పారిశుద్ధ్య విభాగాన్ని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసేందుకు కమిషనర్ శ్రీరాములునాయుడు ప్రత్యేకంగా దృష్టిసారించారు.

# బాల్య వివాహాలను నిరోధించాలి

## లింగ వివక్షను రూపుమాపాలి : జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ



**విజయనగరం (ప్రభాత వార్త) :** సమాజం అభివృద్ధి చెందాలంటే లింగ వివక్ష ఉండరాదని మగ పిల్లలను, ఆడ పిల్లలను సమానంగా చూడాలని జిల్లా సామాజిక, పరివర్తన సమాచార వ్యవస్థ (ఎస్‌బిసీసీ) జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ అన్నారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశాల మేరకు ఆదివారం పూసపాటిరేగ మండలంలోని కెజిబివి పాఠశాల విద్యార్థులకు లింగ వివక్ష, బాల్య వివాహాల నిర్మూలన, జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు, రక్తహీనత, పౌష్టికాహారం, మంచి అలవాట్లు, ఉన్నత లక్ష్యాలు తదితర అంశాల గురించి వివరించారు. మన రాష్ట్రంలో లింగ వివక్ష వల్ల లింగ నిష్పత్తి తగ్గుముఖం పట్టడం ఆందోళన కలిగించే పరిణామమన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రం సుస్థిర అభివృద్ధి సాధించాలంటే బాల్య వివాహాలు, రక్తహీనత వంటి వాటిని అరికట్టాలన్నారు. రాష్ట్రంలో బాల్యంలోనే గర్భందాల్చిన వారిలో 59 శాతం మంది మహిళలు కేవలం రక్తహీనతతో మరణిస్తున్నారని వివరించారు. అలాంటి మరణాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలంటే బాల్యవివాహాలను నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం అమ్మాయిలకు కనీస వివాహ వయస్సు 18 ఏళ్ల అనే నిబంధన ఉందన్నారు. కాగా, అబ్బాయి, అమ్మాయిల మధ్య లింగ వివక్ష ఉండకూడ దన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం అమ్మాయిల వివాహ కనీస వివాహ వయస్సు 21 ఏళ్లకు పెంపుదల చేస్తూ పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశ పెట్టిందన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే అమ్మాయిలు 21 ఏళ్ల తరువాతనే వివాహం చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 112 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. ప్రతిరోజు మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనత రాకుండా కాపాడుకోవచ్చన్నారు. ప్రధానంగా ఆహారంలో కార్బోహైడ్రేట్లు, మాంసకృత్తులు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజ లవణాలు, పీచు పదార్థం ఉండేలా చూడాలన్నారు. రోజుకు కనీసం నాలుగు లీటర్ల నీరు తాగాలన్నారు. మన వయస్సుకు తగిన మోతాదులో రక్తం ఉండాలన్నారు. సాధారణంగా ప్రతి మనిషిలో 5 నుంచి 6 లీటర్ల రక్తం ఉంటుందన్నారు. రక్తంలో ఇనుము లోపించిన, హీమోగ్లోబిన్ 12 శాతం కంటే తక్కువ ఉన్న రక్తహీనతగా గుర్తెరగాలన్నారు. రక్తహీనత ఉన్న విద్యార్థులు వేగంగా అలసటకు గురి కావడం, నీరసం వంటి లక్షణాలు కలిగి ఉంటారన్నారు. హీమోగ్లోబిన్ 7 శాతం కంటే తక్కువ ఉంటే తీవ్ర రక్తహీనతగా గుర్తించి డాక్టర్ల సలహా మేరకు మందులు తీసుకోవాలన్నారు. జంక్‌ఫుడ్ గురించి మాట్లాడుతూ పానీపూరి, పిజ్జా, బర్గర్ వంటిలో టేస్టింగ్ సాల్ట్ పదార్థం వాడుతున్నారని దానివల్ల కాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందన్నారు. అందువల్లనే చైనా, జపాన్ దేశాలు టేస్టింగ్ సాల్ట్‌ను నిషేధించాయని వివరించారు. ఇదిలా ఉండగా సమాజంలో మహిళల పట్ల హింస అనేది కొనసాగుతుందని, దానిని రూపుమాపాలన్నారు. ఆడపిల్లల ఆశలు నెరవేరకుండా బాల్యంలోనే వివాహాలు చేయడం కూడా హింస కిందకే వస్తోందన్నారు. అలాగే తల్లి దండ్రులు అబ్బాయి, అమ్మాయి పట్ల వ్యత్యాసం చూపడం కూడా వివక్ష కిందకే వస్తుంద న్నారు. ఈ వివక్ష తొలగిపోవడానికి సమాజంలో అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ ఎ.భారతి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# మన్యంలో పర్యాటకులు సందడి



**సీతంపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** సీతంపేట మన్యంలోని పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల సందడి నెలకొంది. వీకెండు ఆదివారం జిల్లాల్లోని అనేక ప్రాంతాల నుండి పర్యాటకులు మన్యం ప్రాంత అందాలను తిలకించేందుకు విచ్చేసారు.పర్యాటక ప్రాంతాలైన ఆడలీ వ్యూ పాయింట్,సున్నపుగెడ్డ,మెట్టుగూడ జలపాత అందాలతో పాటు ఎన్‌టిఆర్ అడ్వంచర్ పార్క్‌లో పర్యాటకులు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ముఖ్యంగా చిన్నారులు,మహిళలు ఎన్‌టిఆర్ అడ్వంచర్ పార్క్‌లోని సాహసో పేతమైన క్రీడల్లో పాల్గొని ఆనందంగా గడిపారు.పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పార్క్ సిబ్బంది ఏర్పాట్లు చేసారు.

# బాలికల సమీకృత భవనం పూర్తయ్యేదెప్పుడో..!



**వీరఘట్టం డిసెంబర్ 11 ప్రభాతవార్త :** వీరఘట్టం మండల ప్రజాపరిషత్ కార్యాలయం పక్కన సుమారు రెండు కోట్లు రూపాయల వ్యయంతో నిర్మించిన బాలికల సమీకృత భవనం పూర్తయ్యే దెప్పుడని పలువురు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వం హయంలో 2019లో ఇక్కడ బాలికల సౌకర్యార్థం కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి భవన నిర్మాణపనులు చేపట్టారు. సుమారు నాలుగేళ్లు కావస్తున్నా నేటి వరకు భవన నిర్మాణ పనులు పూర్తి కాలేదు. ప్రస్తుతం గోడలకు ప్లాస్టింగ్ పనులు పూర్తి చేసుకుని ద్వారాలు, కిటికిలు కూడా అమర్చారు. ఫ్లోరింగ్ పూర్తి కావల్సి ఉంది. ఈ భవనం పూర్తయితే బాలికలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవన నిర్మాణపనులు పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకు రావాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# మద్దతు ధర రైతుకు అందాలి!

**సంతకవిటి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ బిజెపి విజయనగరం జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అద్యక్షులు పాలవలస సింహాచలం జిల్లా రైతాంగానికి, రైతుల నుంచి ధాన్యం సేకరణ, కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతుకు అందేటట్లు అధికారులు కృషి చేయాలి. రైతులు రవాణా చార్జీలు, గోనెసంచులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంచాలి, బాధ్యతగా ఎన్నిబస్తాలు రైతు నుంచి ముట్టినవి రశీదు రైతులకు ఇవ్వాలి, సంతకవిటి మండలంలో చాలా మంది రైతులు మొక్కజొన్న పంట వేశారు. వరి క్షేత్రస్థాయిలో పంటలు పరిశీలించి తగు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు.

# అశోక్ గజపతిరాజుకి పిచ్చి ఏమైనా పట్టిందా? : మంత్రి బొత్స



**విజయనగరం (ప్రభాత వార్త) :** గ్రామ, పట్టణ వార్డులలో సమన్వయకర్తల నియామకాలు త్వరగా పూర్తి చేయాలని మంత్రి బొత్స సత్యన్నారాయణ వ్యాఖ్యానించారు. విజయనగరంలో ఆదివారం పార్టీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒకొక్క సచివాలయానికి ఒక మహిళలతో పాటు ముగ్గురిని సమన్వయకర్తలుగా నియమించాలన్నారు. ఎమ్మెల్యేలు ఫోన్లు ఎత్తడం తొలుత నేర్చుకోవాలని, కమ్యూనికేషన్ గ్యాప్ రాకూడదన్నారు. ప్రభుత్వ బాకీలన్నీ కొన్ని రోజుల్లో చెల్లిస్తామని చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సీఎం జగన్మోహన్‌రెడ్డి అందించినంత గౌరవం గతంలో ఏ ముఖ్యమంత్రి అందించలేదన్నారు. ఈ మధ్య టీడీపీ నేత అశోక్ గజపతిరాజు మాటలు వింటుంటే ఆయనకు పిచ్చి ఏమైనా పట్టిందా? అనిపి స్తోందన్నారు. ఓ మూడు చానళ్ల మాటలు వింటే మనం దెబ్బైపోతామని మంత్రి బొత్స సత్యన్నారాయణ వ్యాఖ్యానించారు. పది మంది ఆస్తుల కోసం.. కోట్లాది ప్రజల ఆస్తులు అమరావతిలో కుమ్మరించాలా? అని ప్రశ్నించారు. విశాఖ రాజధాని అశోక్ గజపతిరాజుకు ఇష్టంలేదంటూ పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా ఉండి ఎయిర్‌పోర్టు నిర్మించలేదని బొత్స విమర్శించారు. సీఎం జగన్‌ను ఓడించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని.. అసత్యాలతో చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ బొత్స మండిపడ్డారు. ఈనెల 16 లేదా 17వ తేదీన వైసీపీ ఎమ్మెల్యేలతో సీఎం జగన్ ప్రత్యేకంగా వర్క్ షాప్ నిర్వహి స్తారని బొత్స పేర్కొన్నారు. రానున్న ఎన్నికలకు కార్యకర్తలను సమాయత్తం చేసుకోవడానికి విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా పార్టీ బలోపేతం కోసం సీఎం జగన్ పలు చర్యలు తీసుకుంటున్నారని.. అభిప్రాయ భేదాలను పక్కన పెట్టి వైసీపీ నేతలందరూ సమిష్టిగా పని చేయాలంటూ సూచించారు.

# 13న ఉచిత ఉపకరణాల పంపిణీకై విద్యార్థుల ఎంపిక

**కురుపాం, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** కురుపాం భవిత కేంద్రంలో కురుపాం, జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం మండలాల లోని దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు పంపిణీకి సంబంధించి ఈ నెల 13న ఉచిత ఉపకరణాలు ఎంపిక, నిర్ధారణ శిబిరం జరుగుతుందని మండల వద్యాశాఖాధికారి ఎస్.సత్యనారాయణ, ఐఈఆర్‌పి రమణమ్మ తెలిపారు. మన్యం జిల్లా సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిబిరానికి ఐదు నుంచి 18 సంవత్సరాలు వయస్సు కలిగిన దివ్యాంగ విద్యార్థులు అర్హులన్నారు. వీరు ఉదయం 10 గంటలకు కురుపాం ఎమ్మార్సీలో గల భవిత కేంద్రంనకు హాజరు కావాలని తెలిపారు. హాజరయ్యే దివ్యాంగ విద్యార్థులు వారి ఆధార్ కార్డు, సదరం సర్టిఫికేట్, రేషన్‌కార్డు, రెండు పాసుపోర్టుసైజ్ ఫోటోలు కూడా తీసుకు రావాలని కోరారు. ట్రైసైకిళ్ళు, వీల్‌చైర్స్, వినికిడి యంత్రాలు తదితర పరికరాలు అందించేం దుకు ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు.

# నేటి నుండి క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు



**పాలకొండ, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** పాలకొండ నగరపంచాయతీ పరిధిలోని ఈనెల 12 నుండి 18 వరకు క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పాలకొండ నగరపంచాయతీ కమిషనర్ సాముంచి సర్వేశ్వరరావు తెలిపారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ 12, 13 తేదీల్లో క్లస్టర్ వారీగా సచివాలయ సెక్రటరీలు, వాలంటీర్లు, ఆశావర్కర్లు, మెప్మాసిబ్బంది, విద్యాసంస్థలు వారితో వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో క్లస్టర్ల వారీగా కరపత్రాల పంపిణీ, డస్ట్‌బిన్‌ల నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే చెత్తసేకరణలో మూడు రకాల డస్ట్‌బన్‌లను వినియోగించే పద్ధతి, హోంకపోస్టింగ్, యూజర్ చార్జీల పై అవగాహన చేస్తామన్నారు. 18వ తేదీన క్లీన్ సిటి, క్లీన్ ఆంధ్రప్రదేశ్ ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. ఈ క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

# మండలంలో రూ.9.83 కోట్లుతో నాడు-నేడు పనులు



**వీరఘట్టం, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** వీరఘట్టం మండలంలోని 9.83 కోట్ల రూపాయలతో నాడు-నేడు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు నాడు నేడు ఎఇ వావిలపల్లి రామకృష్ణనాయుడు శనివారం విలేకర్లకు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 60లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. ఈ నిధులతో ఇప్పటికే పనులు చురుగ్గా జరుగుతున్నాయని, కాలేజీని సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. నాణ్యత ప్రమాణాలు విషయంలో అన్ని చర్యలు చేపట్టామన్నారు. అలాగే కళాశాలతో పాటుగా మరో 29 పాఠశాలలను రెండవ ఫేజ్‌లో గుర్తించానన్నారు. ప్రస్తుతం ఈ పనులు జరుగుతున్నాయన్నారు. మంచినీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్మాణం, ప్రహరీగోడ ఏర్పాటు, విద్యుత్ వంటి పది రకాల పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పనులు నాణ్యతతో చేపట్టడంతో పాటు ఏడాది కాలంలోగా నిర్మాణాలు పూర్తి చేయనున్నట్లు రామకృష్ణనాయుడు తెలిపారు.

# సంబరంగా పూర్వ విద్యార్థుల కలయిక



**నెల్లిమర్ల, డిసెంబరు 11 ప్రభాతవార్త :** వారంతా 28 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలలో కలిసి చదువు కున్నారు. పదో తరగతి పాఠశాల విద్య పూర్తి చేసి కళాశాల విద్య కోసం బయటకు వెళ్లి, అనంతరం ఉద్యోగాల నిమిత్తం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. వారంతా నెల్లిమర్లలో గ్రామ దేవత పూడమ్మ వనం గుడి వద్ద ఆదివారం కలుసుకుని సంబరాలు చేసుకున్నారు.1993-94 విద్యా సంవత్సరంలో నెల్లిమర్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశారు. అనంతరం ఇప్పుడు కలుసుకుని ఒకరి యోగక్షేమాలు వేరొకరు తెలుసుకుని ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఆటపాటలు, గీతాలాపనతో కార్యక్రమం సందడిగా సాగింది. ఇక నుంచి ఈ బ్యాచ్ విద్యార్థులు అంతా కలిసి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాచ్ కు చెందిన మహంతి రాంబాబు, భోగాపురపు నాగేశ్వరరావు, ఆల్తి వెంకటరావు,కెల్ల కోటేశ్వరరావు, వెంకటపతిరాజు, బూర సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు రగ్గుల పంపిణీ



**శృంగవరపుకోట, డిసెంబర్ 11 ప్రభాతవార్త :** మండలంలోని మూలబొడ్డవర, కిల్తంపాలెం, పెదఖండేపల్లి, ముషిడిపల్లి పంచాయతీల పారిశుద్ధ్య కార్మికులకు ఎస్.కోట 'స్నేహ స్వచ్ఛంద సంస్థ' ఆధ్వర్యంలో ఆదివారం రగ్గుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సొండి సోమేశ్వరరావు, కిల్తంపాలెం సర్పంచ్ సుంకర ఈశ్వరరావు, స్నేహ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఎం.సుబ్బారావు, రామానారాయణరావు, మల్లా రామకృష్ణ, అప్పలరాజు, దర్మవరం జిల్లా పరిషత్ పి.డి పి.శ్రీరాములు, ఎంపిటిసి బోదల దేముడు, వైసిపి నాయకులు సుంకర బుల్లిబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.



## 'వీరసింహారెడ్డి' నుంచి 'సుగుణ సుందరి' లిరికల్

నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'వీరసింహారెడ్డి',. ఇందులోబాలకృష్ణ పవర్‌ప్యాక్ట్ పాత్రలో కన్పించనున్నారు.. మాస్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో పాటుఎమోషన్స్ డ్రామా,వినోదం, ఫ్యామిలీస్‌ని అలరించే అన్ని అంశాలు ఈ చిత్రంలో ఉంటాయి..బాలకృష్ణ సరసన శ్రుతిహాసన్‌నటిస్తోంది.ఈనెల 15న విడుదల కానున్న 'సుగుణ సుందరి' రెండో సింగిల్‌లో లీడ్‌పెయిర్ కన్పించనుంది.. బాలకృష్ణ బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో స్టైలిష్‌లుక్‌లో అదరగొట్టగా, శ్రుతిహాసన్ స్టన్నర్‌గానిలిచింది. దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.. సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందిస్తున్నారు. ఈచిత్రంలో చివరి పాటను షూట్ చేయటంతో మేకర్స్ త్వరలోనే చిత్రీకరణను పూర్తిచేయనున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. జనవరి 12న ఈచిత్రం భారీ అంచనాల మధ్య ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'పుష్ప'-2 షూటింగ్‌కు ఏర్పాట్లు



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప' ది రైజ్‌తో పాన్ ఇండియా స్టార్ హీరోల జాబితాలో చేరారు. ఈచిత్రం మొదటి భాగం ప్రపంచ వ్యాప్తంగా రికార్డుస్థాయి విజయాలను అందుకోవ టంతో పుష్ప2 పై దేశవ్యాప్తంగా అంచనాలు పెరిగాయి..ఈ అంచనాలకు తగ్గట్టుగా సీక్వెల్ ఇపుడు పట్టాలెక్కబోతోంది.. ఇందుకోసం దర్శ కుడు సుకుమార్ అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. డిసెంబర్ 12న ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభంకానుంది. కాగా ఫిల్మ్‌ఫేర్‌లో 7 అవార్డులు సొంతం చేసుకున్న ఈమూవీ ఇపుడు ప్రతిష్టా త్మక సైమా అవార్డుల్లోనూ మరో 7 అవార్డులు గెల్చుకుంది. కాగా ఈచిత్రానికి మరో గౌరవం దక్కింది.. ప్రఖ్యాత జీక్యూ మెన్ మ్యాగజైన్ 2022కి గానూ జీక్యూ మెన్ ఆఫ్ ది ఇయర్ 2022 అవార్డును అల్లు అర్జున్‌కు అందజేసినట్టు తెలిసింది.. తాజాగా హైదరాబాద్‌కు వచ్చిన జీక్యూటీం పుష్పరాజ్‌కు ప్రత్యేక పార్టీ ఇచ్చింది.. ఇదే సందర్భంలోబన్నీకి ఈ అవార్డు అందజేసినట్టు తెలిసింది.

## '18 పేజీస్' తాజా సమాచారం

నిఖిల్ సిద్ధార్థ , అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన తాజా చిత్రం '18 పేజీస్'.. జీఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు.. బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి పాన్‌ఇండియా దర్శకుడు సుకుమార్



కథను అందించారు.. ఆయన శిష్యుడు సూర్యప్రతాప్ పల్నాటి దర్శకత్వం వహిస్తున్నారు.. తాజాగా ఈచిత్రానికి సంబంధించి సిద్ శ్రీరామ్ ఆలపించిన ఏడు రంగుల వాన పాటను అల్లు అరవింద్ విడుదల చేశారు. గోపీసుందర్ సంగీతం అందించారు. ఈ పాటను శ్రీమణి రచించారు. కార్యక్రమంలో నిఖిల్ సిద్ధార్థ, హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్, చిత్ర దర్శకుడు సూర్యప్రతాప్ పల్నాటి, నిర్మాత బన్నీవాసు, సంగీత దర్శకుడు గోపీసుందర్ తదితరులు మాట్లాడారు.

## యాక్షన్ పీరియాడిక్ డ్రామా 'పులి'



సిజు విల్సన్ ప్రధాన పాత్రలో కాయాదు లోహర్‌హీరోయిన్‌గా తెరకెక్కిన మలయాళ యాక్షన్ పీరియాడిక్ డ్రామా మూవీ పాథోన్పథం నూట్టండు' . వినయన్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం మలయాళంలో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈసినిమా హక్కులను ప్రముఖ సీనియర్ నిర్మాత సిహెచ్ సుధాకర్ బాబు దక్కించుకున్నారు.. ఆల్ ఇండియా ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని పులి అనే టైటిల్‌తో తెలుగులో విడుదల చేస్తున్నారు. తాజాగా ఈచిత్రానికి సంబంధించి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఫస్ట్ లుక్‌లో సిజు విల్సన్ కథనరంగంలో ఖడ్గవీరుడిగా కన్పించారు. తెలుగు హక్కులు దక్కించుకున్న నిర్మాత సిహెచ్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ, మలయాళంలో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుందని, త్వరలో ఈచిత్రాన్ని తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నామని తెలిపారు. మంచి కథ, కథనంతో గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చిత్రమన్నారు. తెలుగు ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామన్నారు.ఎస్‌కె రామచంద్ర నాయక్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. అనూప్ మీనన్, పూనమ్ బజ్వా,ఇతర ముఖ్యపాత్రలో కన్పించనున్నారు.

# పవన్‌కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్‌సింగ్' ప్రారంభం






పవన్‌కళ్యాణ్, హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో మరో సంచలనం సృష్టించటానికి వీరిద్దరూ చేతలు కలిపారు. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన గబ్బర్ సింగ్ చాటిన రికార్డులను ఇది బద్దలు కొట్టేలా ఉంటుందని అన్నారు. వీరిద్దరి కలయికలో రానున్న రెండో చిత్రానికి 'ఉస్తాద్ భగత్‌సింగ్' అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. ఆదివారం ఈచిత్రం లాంఛనంగా ప్రారంభ మైంది. ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. కాగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పవన్‌కళ్యాణ్, దర్శకుడు హరీశ్ శంకర్, నిర్మాతలు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ దర్శకుడు వివి వినాయక్, కె.దశరథ్, మలినేనిగోపీచంద్, బుచ్చిబాబు,నిర్మాతలు ఎఎం రత్నం, దిల్‌రాజు, శిరీష్, విశ్వప్రసాద్, వివేక్ కూచిభట్ల, సాహు గారపాటి, రామ్ ఆచంట, కిలారు సతీష్ హాజరయ్యారు. దిల్ రాజు క్లాప్ ఇచ్చారు. ఎఎం రత్నం కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలి సన్నివేశానికి వివి వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు. రామ్ ఆచంట, విశ్వప్రసాద్, గోపీచంద్ మలినేని, బుచ్చిబాబు స్క్రిప్టును అందించారు. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై వై.రవిశంకర్, నవీన్ యెర్నేని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఆదివారం షూటింగ్ ప్రారంభం సందర్భంగా ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో 'ఈసారి కేవలం వినోదం మాత్రమే కాదు',, 'మనల్ని ఎవడ్రా ఆపేది' అనే క్యాప్షన్‌న ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈచిత్రం త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది..



## సొగసరికి ఆఫర్లు నిజంగా లక్కీనే.

బ్యూటీ ఐశ్వర్యా మీనన్... మలయాళ మూలాలున్నా అమె మాత్రం పెరిగింది తమిళ నాటలోనే.. తమిళంలోనే నటిగా మారింది. 2012లో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. తమిళనాట సినిమాలు చేస్తూనే యంగ్ హీరో నిఖిల్ సరసన 'స్పై'చిత్రంలో అవకాశం అందిపుచ్చు కుంది.. తెలుగులో సత్తాచాటుకోవాలని ప్రయత్నిస్తూ ఉంది.. చాలా గ్యాప్ తర్వాత ఈ భామకు తెలుగులో అవకాశం వచ్చింది. నిఖిల్‌తో చేస్తున్న ఈ మూవీపాన్‌ఇండియా మూవీగా రూపొందు తోంది..తెలుగులో ఆమెకు ఛాన్సులు నిజంగానే లక్కీనేఅంటున్నారు. సినిమాలతోపాటుఈ భామ ఫొటోషూట్స్‌తో అభిమానులకు టచ్‌లోనే ఉంటుంది.. తాజాగా షిప్‌లో వయ్యారాలు ఒలికిస్తూ అదరగొట్టేలా కెమెరాకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఇవి సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## అందరూ చూడాల్సిన 'శాసన సభ'

శాసన సభ చిత్రాన్ని పాన్‌ఇండియా స్థాయిలో రూపొందించామని ప్రముఖ నిర్మాతలు తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని అన్నారు. సాబ్రో ప్రొడక్షన్స్ పతాకంపైఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇంద్రసే, ఐశ్వర్యరాజ్ జంటగా నటిస్తున్నారు. తెలుగు, కన్నడ, తమిళ, మల



యాళ, హిందీ భాషల్లో తెరకెక్కించిన ఈచిత్రానికి వేణు మడికంటి దర్శకత్వం వహిస్తు న్నారు. ఈనెల 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఆదివారం హైదరాబాద్‌లో యూనిట్ మీడియాతో మాట్లాడింది. దర్శకుడు మాట్లాడుతూ, చిన్నబడ్జెట్‌తోప్రారంభమైన ఈచిత్రం నిర్మాతలు అందించిన ప్రోత్సాహంతో పాన్‌ఇండియా మూవీగా మారిందన్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారని అన్నారు. ఇంద్రసేన యాక్షన్ హీరోగా ఆకట్టుకుంటారన్నారు. పవిత్రమైన శాసన సభ గౌరవాన్ని పెంచితే బాగుంటుందనే ఆలోచన నుంచే ఈ కథ పుట్టిందన్నారు. అందరినీ ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందని, ప్రతిపౌరుడూ చూడాల్సిన సినిమా అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాత ఎన్‌వి ప్రసాద్‌విడుదల చేస్తున్నారని నిర్మాతలు తెలిపారు.

## 'వాలెంటైన్స్ నైట్' ట్రైలర్

సునీల్ , చైతన్యరావు మదాడి ప్రధాన పాత్రల్లో స్వాస్ మూవీస్ సమర్పణలో ఫన్ సాగ బ్యానర్‌పై అనిల్ గోపిరెడ్డి దర్శకత్వంలో యూనిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కినచిత్రం 'వాలెంటైన్స్ నైట్'..తృప్తి పాటిల్, సుధీర్ యాళంగి, మహేందర్ నారల నిర్మాతలు.. ఈచిత్రం ట్రైలర్ లాంచ్ ఘనంగా నిర్వహించారు. ప్రముఖ రచయిత, నటుడు హర్షవర్ధన్ ట్రైలర్‌ను విడుదల చేశ్యారు. లైఫ్‌లో అన్నీ సడన్‌గానే వస్తాయి ప్రియా.. సడన్‌గానే పోతాయి.. మన ప్రేమలాగ అని చైతన్యరావు డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ ఆకట్టుకుంది.. సునీల్ ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుగా టెర్రిఫిక్‌గా కన్పించారు. కార్యక్రమంలో హర్షవర్ధన్ ,చైతన్యరావు, దర్శకుడు అనిల్ గోపిరెడ్డి, లావణ్య,నిర్మాత సుధీర్,లోబో, ముక్కు అవినాష్,. కార్తీక్, చరణ్, స్వాతి రాపేటి తదితరులు మాట్లాడారు.

## ఫార్ములా రేస్‌లో కన్పించిన చరణ్‌జోడీ





తాజాగా హైదరాబాద్‌లో జరుగుతున్న ఫార్ములా రేసులో చరణ్, ఆయన సతీమణి ఉపాసన కొణిదెల సందడిచేశారు. చరణ్ బ్లాక్ జాకెట్‌లో చాలా స్టైలిష్‌గా కన్పించారు.. దీనికి సంబంధించి ఫొటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

## 'ధమాకా' థియేట్రికల్ ట్రైలర్ డేట్



రవితేజ, త్రినాధరావు నక్కిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్'ధమాకా'.. పాటలకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా మేకర్స్ ఈచిత్రం థియేట్రికల్ ట్రైలర్ విడుదల తేదీని ప్రకటించారు. ఈనెల 15న ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ట్రైలర్ పోస్టర్‌లో రవితేజ క్లాస్ అవతార్‌లో సూట్‌లో కళ్లజోడుతో కన్పించారు.. క్లాస్, మాస్ అవతార్‌లలో రవితేజ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. సినిమాలో యాక్షన్ ఇతర అంశాలుంటాయని తెలిపారు. శ్రీలీల హీరోయిన్‌గా టిస్తోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతోంది.. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఈనెల 23న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'శబరి' చిత్రీకరణ పూర్తి

టాలీవుడ్ హ్యాపెనింగ్ లేడీ వరలక్ష్మీ శరత్‌కుమార్ ప్రధానపాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'శబరి'.. మహా మూవీస్ పతాకంపై మహర్షి కూండ్ల సమర్పణలో మహేం ద్రనాథ్ కూండ్ల నిర్మిస్తున్నారు. అనిల్‌కాట్జ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో రూపొందుతున్న ఈమూవీ చిత్రీకరణ పూర్తయింది.. ఈసందర్భంగా వరలక్ష్మీ శరత్‌కుమార్ మాట్లాడుతూ, మా 'శబరి' పూర్తయింది.. మహేంద్రగారి నిర్మాత లభించటం మా అదృష్టం.. సినిమా కోసం ఆయన చాలా ఖర్చు చేశారు. చాలా లొకేషన్లలో షూటింగ్ చేశాం.. సినిమా బాగా వచ్చిందన్నారు. శబరిలో ప్రధానపాత్ర పోషిం చటం చాలా సంతోషంగా ఉంద న్నారు. రెండు మూడు రోజుల్లో డబ్బింగ్ ప్రారంభిస్తామని తెలిపారు. త్వరలో ఈసినిమాను థియేటర్లలో విడుదల చేస్తున్నామన్నారు. నిర్మాత మహేంద్రనాథ్ మాట్లాడుతూ, స్ట్రాంగ్ ఎమోషనల్ థ్రిల్లర్ మూవీ అన్నారు. చిత్ర దర్శకుడు అనిల్ మాట్లాడుతూ, కొత్త కథను తీసుకుని కమర్షియల్ హంగులతో తెరకెక్కించామన్నారు. స్వతం త్ర భావాలున్న ఆధునిక మహిళ పాత్రలో వరలక్ష్మీ శరత్‌కుమార్ గారు బాగా నటించారన్నారు.





# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

కొత్తూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త





రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలైన ఘటన కొత్తూరు మండల సరిహద్దు గ్రామం కర్లెమ్మ కెనాల్ బ్రిడ్జ్ రోడ్డు మలుపు వద్ద శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో జరిగింది. స్థానిక ఎస్సై ఎం.గోవింద తెలిపిన సమాచారం మేరకు మృతుడు భామిని మండలం చిన్నదిమిలి గ్రామానికి చెందిన వాడవలస శ్యాంసుందరరావు (38) కొత్తూరులోని విశాఖ డెయిరీ షాపులో గత రెండు నెలలుగా పని చేస్తున్నట్లు తెలిపారు. రోజువారీ తన సొంత గ్రామం చిన్నదిమిలి నుంచి వస్తూ ఉండడం జరుగుతోంది. ఇదిలా ఉండగా శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో సీతంపేట మండలం బగ్గ మర్రిపాడు నుంచి వడ్డీ డబ్బులు కలెక్షన్‌కు వెళ్లి ఇంటికి తిరుగు ప్రయాణంలో స్పీడుగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా వస్తూ ద్విచక్ర వాహనాన్ని అదుపు చేసుకోలేక కర్లెమ్మ కెనాల్ బ్రిడ్జ్ మలుపు వద్ద వాహనం స్కిడ్ అయి ప్రమాదానికి గురైనట్లు, అయితే ఈ ప్రమాదంలో తన భర్తకు ఎడమ చెంపకు బలమైన గాయమై నోటి నుంచి ముక్కు నుంచి రక్తస్రావం జరిగి వాంతి అయి అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై గోవింద తెలిపారు. అదే సమయంలో అటుగా వెళ్లిన కర్లెమ్మ గ్రామస్తులు రోడ్డుపై పడి ఉన్న తన భర్తను చూసి 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయడంతో పాటు తనకు కూడా సమాచారం ఇచ్చినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఇదిలా ఉండగా అంబులెన్స్ సాయంతో కొత్తూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా విధుల్లో ఉన్న డ్యూటీ డాక్టర్ చూసి అప్పటికే ఆయన చనిపోయినట్లు తెలిపినట్లు మృతుని భార్య పేర్కొన్నారు. అప్పటికే కొంత మంది గ్రామస్తులతో ఆసుపత్రికి చేరుకున్న భార్య భర్తను చూసి చేసేదేమి లేక భర్త మృతి పట్ల స్థానిక కొత్తూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మృతుని భార్య అనుదీప్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తూరు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విలేకర్లకు తెలిపారు.

# సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో 10వ స్నాతకోత్సవం





శ్రీకాకుళం, డిసెంబర్ 11 ప్రభాతవార్త

సెంచూరియన్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ 10వ స్నాతకోత్సవాన్ని గౌరవ అతిథి ఒడిశా గవర్నర్ గణేషిలాల్, ప్రొఫెసర్ ఇయాన్ మార్టిన్, డీకిన్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్, ఆస్ట్రేలియా మరియు గౌరవ అతిథి పీటర్ వఫ్లీ, ఫౌండర్ మరియు చైర్మన్, ఎలియా ఫౌండేషన్ ఫర్ ఎతిక్స్ ఇన్ గ్లోబలైజేషన్, స్విడ్జర్లాండ్, పర్లాకిమిడి వద్ద ఉన్న మదర్ క్యాంపస్‌లో వేడుకల ప్రారంభోత్సవంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సుప్రియా పట్నాయక్ నివేదికను సమర్పించారు. ఆమె మాట్లాడుతూ గ్రాడ్యుయేటింగ్ విద్యార్థులను ఉద్యోగ సృష్టికర్తలుగా వ్యవస్థాపకతను పెంపొందించడానికి వారి అభ్యాసం మరియు పరిశ్రమ అనుభవాన్ని వర్తింపజేయాలని ప్రోత్సహించారు. గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థులను అభినందించారు, అలాగే బాగా నిర్మాణాత్మకమైన విద్యా కార్యక్రమాల ద్వారా డైనమిక్ వర్క్‌ఫోర్స్‌ను నిర్మించడానికి సెంచూరియన్ యొక్క అవిశ్రాంత ప్రయత్నాన్ని ప్రశంసించారు. ప్రొఫెసర్ ఇయాన్ మార్టిన్ మాట్లాడుతూ సెంచూరియన్ యూనివర్శిటీతో డీకిన్ యూనివర్శిటీకి ఉన్న సంబంధాన్ని మరియు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి మరియు స్థిరమైన అభివృద్ధిపై దృష్టిపెట్టడానికి భాగస్వామ్య లక్ష్యాలను ప్రశంసించారు. 131 మంది విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేశారు. కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ లింగరాజ్ పాండా సమక్షంలో కాన్వొకేషన్ వేడుక జరిగింది. ప్రొఫెసర్ ముక్తి కాంత మిశ్రా, ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డిఎన్.రావు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అనిత పాత్ర, రిజిస్ట్రార్ మరియు సెంచూరియన్ విశ్వవిద్యాలయంలోని అన్ని పాఠశాలల డీన్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాండూస్‌తో రైతులకు ఇబ్బందులు

గార, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మాండూస్ తుపాన్‌తో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పంటలు కోయని వరి చేను, అలాగే వాణిజ్య పంటలైన మిరప, పెసర, మినుము దెబ్బతిన్నాయి. దీంతో రైతులు నానా కష్టాలు పడి పండించిన పంటను జాగ్రత్త చేసుకోవడానికి నానా అవస్థలు పడ్డారు. ఆదివారం కూడా మబ్బులు చినుకులుతో రైతు గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. దీంతో రైతులు అప్పులు చేసి పండించిన పంటపై ఆశలు నిరాశలయ్యాయి.

# శ్రీషిరిడిసాయి ఆలయంలో ఘనంగా మహాన్నప్రసాద వితరణ

కొత్తూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త



కొత్తూరు మండలం పారాపురం గ్రామంలోని శ్రీషిరిడిసాయి ఆలయంలో బాబావారి పునరుజ్జీవణ మహోత్సవ వేడుకలు సందర్భంగా ఆదివారం ఘనంగా మహాన్నప్రసాద వితరణ గావించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పునరుజ్జీవణ మహోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 4.45 నిమిషాలకు ఆలయ ప్రధాన అర్చకులు మామిడి హరికృష్ణ నేతృత్వంలో బాబా వారి సుప్రభాతసేవ, కాగడ హారతి, అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు జరిపినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే మధ్యాహ్నం 12.05 హారతి అనంతరం మహాన్నప్రసాద వితరణ చేపట్టారు. మహాన్నప్రసాద వితరణకు గ్రామంలోని భక్తులతో పాటు చుట్టుప్రక్కల గ్రామస్తులు వందల సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటలకు సహస్ర దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. సహస్ర దీపారాధనకు పెద్దఎత్తున మహిళలు హాజరయ్యారు. మహాన్నప్రసాద వితరణకు హాజరైన వారంతా సాయిబాబాను దర్శించుకుని బాబా వారి ఆశీస్సులు తీసుకుంటూ స్వామివారి దివ్యాశీస్సులు పొందుతూ తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వందలాది మంది భక్తులు పాల్గొన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# 13న మందస మండలంలో సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు

మందస, డిసెంబర్ 11 ప్రభాతవార్త



మండలంలో హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 13న మంగళవారం నాడు మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు నిర్వహించబడునని మండల విద్యాశాఖ అధికారి మర్రిపాటి లక్ష్మణరావు తెలిపారు. మండల పరిధిలో గల అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కెజీబీవీ మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలలు విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ పరికరాలను మరియు ప్రాజెక్టులను ప్రదర్శించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖాధికారి సూచించారు. ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా ఐదు అంశాలు ప్రదర్శించబడునని అవి పర్యావరణం, ఆరోగ్యం, పరిశుభ్రత, వాతావరణం, సాఫ్ట్‌వేర్ అని ఎంఇఒ మర్రిపాటి లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రధానోపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

# సమస్యల పరిష్కారం కోసమే రచ్చబండ

ఆమదాలవలస, డిసెంబర్ 11 ప్రభాతవార్త



సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసమే రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైసిపి నియోజకవర్గ నాయకులు కోట గోవిందరావు అన్నారు. ఆదివారం మండలంలోని నిమ్మ తొర్లాడ, కలివరం పంచాయతీల్లో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నది లేనిది ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఎటువంటి అవినీతి లేకుండా వాలంటీర్ల ద్వారా ప్రతి 50 ఇళ్లకు సంక్షేమపథకాలను ప్రజల ముంగిటకు చేరవేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల ఒరవడిని దేశం మొత్తం ఆసక్తిగా చూస్తుందని అన్నారు. తన పాదయాత్ర ద్వారా ప్రజల ఈతిబాధలను స్వయంగా తెలుసుకుని ముఖ్యంగా బలహీన వర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వాలు బీసీలకు మాయమాటలు చెప్పి పబ్బం గడుపుకునేవని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బీసీలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేశారని అన్నారు. గోవిందరావు నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వైసిపి నాయకులు కొయ్యన అన్నంనాయుడు, పట్ల ప్రసాదరావు, ఊట రాంబాబు, కొయ్యాన కృష్ణ, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఉత్పత్తులపై క్రోమా ఆకర్షణీయమైన డీల్స్

సరుబుజ్జిలి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

భారతదేశంలో మొట్టమొదటి అత్యంత విశ్వసనీయమైన ఓమ్నీ ఛానెల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్, టాటా గ్రూప్‌కు చెందిన టాటా గ్రూప్ ఈ వింటర్ సీజన్ కోసం భారీ డీల్స్‌ను అత్యంత ఆకర్షణీయమైన ఆఫర్లతో కూడిన ఆఫర్లను ఎలక్ట్రానిక్స్, ట్రావెల్ అవసరాలపై తీసుకువచ్చింది. ఈ సేల్ డిసెంబర్ 8వ తేదీ నుంచి అన్ని స్టోర్లతో పాటుగా క్రోమా డాట్‌కామ్ పై ప్రారంభమైంది. అసలు వదులుకోలేనట్టి ఈ ఆఫర్లు ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాలు, బ్లూటూత్ స్పీకర్లు, ఏసీలు, పవర్ బ్యాంక్‌లు, ఎయిర్ ప్యూరిఫైయర్లు, మరెన్నో విభాగాలపై లభిస్తాయి. శీతగాలులను అధికంగా తీసుకు వచ్చే ఈ డిసెంబర్ ఆహ్లాదకరమైన స్టేకేషన్స్ తీసుకు రావడంతో పాటుగా ఉద్విగ్న భరితమైన గేట్‌వేలను సైతం తీసుకు వస్తుంది. క్రోమా అన్ని విభాగాల్లోనూ అత్యంత ఉత్సాహపూరితమైన ఆఫర్‌లతో తమ విలువైన వినియోగదారులకు ట్రావెల్ ఆఫర్లను సైతం అందించడానికి సిద్ధంగా ఉంది.

# ఘనంగా మామిడి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

మెళియాపుట్టి, డిసెంబర్ 11 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ జన్మదినం సందర్భంగా శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి సవర ఆదినాయుడు పాల్గొని మాట్లాడుతూ పార్టీ కార్యకర్త కష్టకాలంలో కూడా నేను ఉన్నానని భరోసా కల్పించే నాయకుడు మామిడి శ్రీకాంత్ గుర్తు చేశారు. ఇటువంటి నాయకత్వ లక్షణాలు ఆదరించవల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని అన్నారు. కేక్ కటింగ్‌కు ముందు మామిడి శ్రీకాంత్ పేరుతో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉర్లాన హంసమ్మ, ఎంపిటిసి ప్రతినిధి ఉర్లాన రుషి, జన్ని నాగేష్, సర్పంచ్‌లు బొంతు అప్పారావు, పెద్దింటి చంద్రరావు, భాస్కరరావు, గౌరేష, రేఖన వాసు, ఎస్.రంగారావు, పార్టీ కార్యకర్తలు వాబజగన్, రింపి బైరాగి, చిరంజీవి, గేదెల ధర్మారావు, ఎస్.బాలరాజు, గాలి రామారావు, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో 'ఇంటింటికి సిరిపురం'

పాతపట్నం, డిసెంబర్ 11 ప్రభాతవార్త



కొత్తూరు మండలం పుల్లగూడ పాత ఇరపాడు మరియు వివిధ గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటికి సిరిపురం కార్యక్రమంలో సిరిపురం తేజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడి వారికి పారిశ్రామిక విధానంలో గల మెలకువలు, స్వయం ఉపాధికి వివిధ మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పడాల షన్ముఖరావు, పడాల తిరుపతిరావు, పైల భాస్కరరావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు

# కాంతారావుకు ఆన్‌లైన్ ఆర్ట్ కాంపిటీషన్ పోటీల్లో దక్కిన అవార్డు

పాతపట్నం, డిసెంబర్ 11 ప్రభాతవార్త



పాతపట్నం మండలం బడ్డుమర్రి పంచాయతీ రాజన్నపేటకు చెందిన మల్లీపురం కాంతారావు ఇటీవల జరిగిన ఆలిండియా ఆన్‌లైన్ ఆర్ట్ కాంపిటీషన్-2022 (కాట్రేనికోన-కాకినాడ) డ్రాయింగ్ పోటీల్లో ఆర్ట్ ౧ అవార్డు దక్కింది. క్రియేటివ్ ఆర్ట్స్ ప్రెసిడెంట్ అంజి అకౌండి చేతుల మీదుగా కాంతారావుకి సర్టిఫికేట్, మెమెంటో అందించారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడాలి





సంతబొమ్మాళి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

టెక్కలి నియోజకవర్గంలో వైసిపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పని చేసి రానున్న ఎన్నికల్లో దువ్వాడ శ్రీనివాస్ గెలుపు కోసం కష్టపడి పని చేయాలని నియోజకవర్గం పరిశీలకులు వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని బోరుభద్రలో ఆదివారం సాయంత్రం పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న రాష్ట్రంలో టెక్కలి, కుప్పం నియోజకవర్గాల టార్గెట్‌గా పెట్టుకున్నారని ఇందు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల దృష్ట్యా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ బోరుభద్ర గ్రామంలో ఇంత ఆదరణ లభించడం మన పార్టీ విజయానికి శుభ సూచికమన్నారు. గత 20 ఏళ్లుగా ఎన్నికల్లో ఏజెంట్ ఫారాలు ఇచ్చేందుకు కార్యకర్తలు దొరకని ఈ ప్రాంతంలో వైసిపి ప్రభంజనం కనిపిస్తుందన్నారు. ఈ సందర్భంగా బోరుభద్ర గ్రామంలో సుమారు 70 కళంగ వైశ్య కుటుంబాలు నియోజకవర్గం పరిశీలకులు దువ్వాడ సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఏసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు, పార్టీ మండల కన్వీనర్ కోత సతీష్, వైసీపీ నాయకులు చింతాడ చిన్నారావు, ఎన్ని మన్మధరావు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీముఖలింగేశ్వరస్వామిని దర్శించుకున్న కళావతి

జలుమూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని శ్రీముఖలింగేశ్వరస్వామిని పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి ఆదివారం స్వామిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వారిక పేరున గోత్రనామాలు చదివి పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. ఆలయ విశిష్టతను తెలియజేశారు. ఈకార్యక్రమంలో పురోహితులు పెద్ద లింగన్న, నాయుడుగారి రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# బలగ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ

జలుమూరు/నరసన్నపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త



ఇటీవల కాలంలో స్వర్గస్తులైన పార్టీ సీనియర్ నాయకులు, పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షులు బలగ నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు పరామర్శించారు. ఆయన చిత్రపటం వద్ద పూలతో నివాళులు అర్పించి ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, మాజీ పిఏసిఎస్ కోటబొమ్మాళి అధ్యక్షులు కింజరాపు ప్రసాద్, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టించుకోండి బాబూ... ఇంకెన్నాళ్లు ఈ ఇబ్బందులు పడతాం

సారవకోట, డిసెంబర్ 11 ప్రభాతవార్త



బైదలాపురం వంతెన 2019 సంవత్సరంలో కూలిపోయి నేటికి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం సరిగా పట్టించుకోకపోవడం వలన రాకపోకలు, రవాణా అనేక విషయాలలో ఈ రెండు గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ధాన్యం అమ్మకం గురించి పెద్ద కిట్టాలపాడు గ్రామ వంతెన మీదుగా ఏడు కిలోమీటర్లు దాటి రవాణా చేయాల్సి వస్తుంది. ద్విచక్ర వాహనాలతో వెళ్లాలంటే ఇదే పరిస్థితి. ప్రమాదవశాత్తు సంఘటనలు జరిగినప్పుడు, ఆరోగ్య పరిస్థితులు బాగులేనప్పుడు ఆసుపత్రికి సమయానికి చేరుకోలేకపోతున్నారు. సారవకోట మండల సర్వసభ్య సమావేశం గత నెలలో నిర్వహించగా బద్రి ఎంపిటిసి డాక్టర్ బాల చంద్రనాయుడుఈ విషయాలపై ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు దృష్టికి తీసుకు రాగా వారం రోజుల్లో కలెక్టర్ చేతిలో ఉన్న ప్రత్యేక నిధులు నుండి పనులు ప్రారంభిస్తారని హామీ ఇచ్చారు. గాని పనులు ప్రారంభం కాలేదు. దీనికి ఒక కోటి 26 లక్షలు కలెక్టర్ మంజూరుకు రెడీ చేస్తున్నట్లు మెగా కంపెనీ సంస్థ వారికి అప్పజెప్పినట్లు స్థానికుల సమాచారం చెప్పిన వివరాలు గాని ఆ సంస్థ వారు నిధులు చాలవని ముందుకు రావడం లేనట్లుగా సమాచారం. ఇంకెన్నాళ్లు ఈ నిరీక్షణతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందో తెలియని పరిస్థితి. ఈ రెండు గ్రామాల్లో 150 కుటుంబాలు అందరికీ వ్యవసాయం ఉంది. ప్రస్తుతం ధాన్యం పండించే రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

# ఓణీల విందు కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు ఎమ్మెల్యేలు

కొత్తూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాతపట్నం గిరిజన భవన్‌లో కొత్తూరు ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న లోకొండ ఈశ్వరరావు సతీమణి బి.చిన్నమ్ముడుల ఏకైక పుత్రిక సాక్షి ఓణీల విందు కార్యక్రమంలో ఆదివారం పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిలు కలిసి సంయుక్తంగా ఓణీల విందుకు హాజరై కుమారి సాక్షిని ఆశీర్వదించారు. ఓణీల విందులో ఇలా ఇరువురు ఎమ్మెల్యేలు కలిసి రావడం పట్ల ఎంపీడీఓ బి.చిన్నమ్ముడు దంపతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఓణీల విందులో ఎంపిడీఓ చిన్నమ్ముడు కుమార్తెతో కలిసి ఇరువురు ఎమ్మెల్యేలు ఫోటో దిగడం విశేషం. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, ఏఎంసి చైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాదరావునాయుడు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, జెడ్పీటిసి కామక భాగ్యవతి, కొత్తూరు ఎంపిటిసి ప్రతినిధి గండివలస ఆనందరావు, మొజ్జాడ చక్రపాణి, పంకజ్‌దాస్ తదితరులు ఉన్నారు.

# ఆశా వర్కర్ పోస్టు కొరకు ధరఖాస్తు ఆహ్వానం

బూర్జ, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని బూర్జ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న డొంకలపర్ధ గ్రామంలో ఆశా వర్కర్ నియామకం కొరకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆశా వర్కర్ కోసం ధరఖాస్తు చేయాలంటే 10వ తరగతి ఉత్తీర్ణత చెందాలి, 25 నుంచి 45 సంవత్సరాల వయస్సు ఉండాలని, డొంకలపార్ధ గ్రామానికి చెంది లీడర్‌షిప్ క్వాలిటీ ఉన్నవారు అర్హులన్నారు. ఈ నెల 13వ తేదీలోగా సచివాలయంలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

శ్రీకాకుళం వార్త

25 Glorious years


# సర్పంచ్ అనుమతి లేకుండా పంచాయతీలో వేలు పెడితే ఉపేక్షించేది లేదు



బూర్జ, డిసెంబర్ 11 ప్రభాతవార్త

పంచాయతీల్లో సర్పంచ్‌లు అనుమతి లేకుండా ఎవరైనా వేలు పెడితే ఉపేక్షించేది లేదని పిఎల్‌దేవిపేట సర్పంచ్ మజ్జి ద్రోణగిరి ఎంపిడిఓ సురేష్‌కుమార్‌పై ధ్వజమెత్తారు. ఆదివారం బూర్జ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఇన్‌చార్జ్ ఎంపిపి బుడుమూరు సూర్యారావు అధ్యక్షతన మండల సమావేశం, పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల శిక్షణ జరిగింది. పిఎల్‌దేవిపేట పంచాయతీకి సంబంధించి డబ్లుపిసి నిర్మాణ పనులు ఏజెన్సీల పేరుతో ఎంపిడిఓ ఇతరులకి అప్పజెప్పడం చట్టప్రకారం తగదని సర్పంచ్ సమావేశంలో ఆగ్రహించారు. అధికారులు రాజకీయం చేస్తే మేమేం చేయాలని ఆయన నిలదీశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం సక్రమంగా అందడం లేదని గుత్తావల్లి, పిఎల్‌దేవిపేట సర్పంచ్‌లు ప్రశ్నించారు. వాలంటీర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎంపీడీఓ పట్టించుకోవడం లేదని సింగన్నపాలెం సర్పంచ్ దుయ్యబట్టారు. ఎఓ రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి గిట్టుబాటు ధర కల్పించిందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు ఇచ్చినట్లయితే 21 రోజుల్లో నగదు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఎఓ తెలిపారు. ఎపిఎం రాము మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు 35 శాతం రాయితీపై రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంటింటా కొళాయిల కోసం 33 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ఎంవికెనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపిపి బుడుమూరు సూర్యారావు, జెడ్పీటిసి బెజ్జిపురం రామారావు, వైస్ ఎంపిపి కరణం కృష్ణంనాయుడు, ఈఎంసి మాజీ చైర్మన్, ఎంపిటిసి రాంబాబు, డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, సొసైటీ డైరెక్టర్ కర్నేని నాగేశ్వరరావు, ఎపిఓ రాజ్, ఎఇ మౌనిక, పశువైద్యాధికారి కరుణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలకు విశేష స్పందన



ఇచ్ఛాపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన 6511 పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ నేపథ్యంలో శిక్షణ నిమిత్తం నిర్వహించిన పోటీ పరీక్షలకు విశేష స్పందన లభించింది. సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థల ఆవరణలో ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఎస్సై, కానిస్టేబుల్ తదితర పోస్టుల కోసం అర్హత ఉన్న అభ్యర్థులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని సుమారు వెయ్యి మందిని ఎంపిక చేసి హైదరాబాద్‌లో గల ఐఎసిఇ శిక్షణ సంస్థతో ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారా శిక్షణ అందిస్తారు. ఉత్తరాంధ్రలో 21 కేంద్రాలు ఏర్పాటు కాగా స్వర్ణభారతి కేంద్రంలో జేడీ ఫౌండేషన్ నిర్వహించిన పరీక్షకు పెద్దఎత్తున విద్యార్థులు హాజరయ్యారు. స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి వీరికి సౌకర్యాలు కల్పించారు.

# సీజ్ చేసిన మద్యం ధ్వంసం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త



ఇటీవల వివిధ ఎక్సైజ్ కేసుల్లో సీజ్ చేసిన మద్యాన్ని రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ధ్వంసం చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పర్యవేక్షణలో రూరల్ ఎస్సై కె.రామకృష్ణ 73లీటర్ల మద్యం, 338 లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు.

# వైసిపి మండల పార్టీ నియామకంపై కుదరని ఏకాభిప్రాయం



ప్రభాతవార్త - ఇచ్ఛాపురం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్ష ఎన్నికపై గత మూడు నెలలుగా ఏకాభిప్రాయం కుదరక తాత్సారం జరుగుతుంది. ఆ పార్టీ ప్లీనరీ అనంతరం జిల్లా పార్టీ కార్యవర్గం రెండుసార్లు నియామకం జరిగింది. అనంతరం పట్టణ మండల పార్టీ కమిటీ నియామకంలో తీవ్ర జాప్యం ఎదురౌతుంది. నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో ఈ కమిటీల నియమాకానికి మొదట పరిశీలకునిగా కాళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్‌ను నియమించారు. ఆయన రాకుండానే మండల సమావేశం జరిగింది. అత్యధికంగా 12 మంది మండల అధ్యక్ష పదవి పట్ల ఉత్సాహం కనబరిచారు. వీరిలో పార్టీకి మొదటి నుంచి సేవలందిస్తున్న రాంపత్ని చిట్టిబాబు అధ్యక్ష పదవి ఆశించినప్పటికి భౌగోళికంగా అతని ఓటు నివాసం ఉండే ప్రాంతం కవిటి మండలం పరిధిలోకి రావడంతో అర్హత సాధించలేకపోయారు. పార్టీ నిబంధనల మేరకు పార్టీలో ప్రస్తుతం ఒక పదవి అనుభవిస్తున్న వారు ఒక కుటుంబానికి ఒకే పదవి. 60 ఏళ్లు పైబడిన వారు అనర్హులని చెప్పినప్పటికి అందరూ పదవులు ఉన్నవారే ఆశావహుల రేసులోకి వచ్చారు. ఏకంగా నియోజకవర్గ సమన్వయకర్త నివాసం వద్దనే సమావేశం ఏర్పాటు చేయగా పిట్ట మామయ్య, ఆశి కృష్ణారెడ్డి, రంగాల కృష్ణారెడ్డి, లోపింటి దీనబంధు, రంగాల జాని, పిట్ట ఆనంద్, నీలాపు జగదీష్, ఉమాశంకర్, నీలాపు చంద్రయ్య, గయా బెహరా, కారంగి త్రినాధ్, పాతిర్ల రాజశేఖర్ తదితరులు పదవులు ఆశించిన వారిలో ఉన్నారు. పట్టణ పార్టీ నుంచి రెండు వర్గాలు కావడంతో ఏకాభిప్రాయం కుదరక ఎటువంటి సమావేశాలు నిర్వహించక సాయిరాజ్ చేతులెత్తేయడంతో పట్టణ కేడర్ సమావేశం ఏర్పాటు చేసుకుని ఏకపక్షంగా పేర్లు అందించారనే విమర్శలు ఉన్నాయి. ఒక వర్గం మాత్రమే హాజరు కాగా రెండో వర్గం పరిశీలకునికి జాబితా అందించినట్లు తెలుస్తోంది. ఒక వర్గం అందించిన జాబితాలో పార్టీ నిబంధనల ప్రకారం ఎవరికి అర్హత లేదని తెలుస్తోంది. ఈ జాప్యం సుమారు మూడు నెలలు దాటడంతో ఇప్పటికి ముగ్గురు పరిశీలకులు మారారు. తిలక్ అనంతరం మాజీ డిసిసిబి చైర్మన్ మార్పు ధర్మారావు, ప్రస్తుత పరిశీలకునిగా టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్‌లు ఉన్నారు. అయినప్పటికి నియామకాలు జరగలేదు. మండల పార్టీ విషయానికి వస్తే అంతర్గతంగా గ్రూపులు ఉన్నప్పటికి ఏ ఒక్క కార్యక్రమైనా ఏకతాటిపై నడుస్తుంటారు. ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ సమన్వయంతో అందరి నేతలను కలుపుకుని వెళ్లి సమావేశాలను విజయవంతం చేస్తుంటారు. ఇటీవల ఆ పార్టీ పిలుపునిచ్చిన జయహో బిసి కార్యక్రమానికి మండలానికి ఒక బస్సు, మున్సిపాలిటీకి ఒక బస్సు కేటాయించగా మున్సిపాలిటీ నుంచి కేవలం ఒకరిద్దరు నేతలు మాత్రమే హాజరయ్యారు. దీంతో రెండో బస్సు కూడా మండలం నేతలే వెళ్లి పరువు కాపాడారు. పట్టణ నేతలకు జయహో బిసిపై ఎటువంటి కనీస సమాచారం లేదని తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఆ పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు కొంత మంది నేతలు మాత్రమే కీలకంగా ఉన్నారు. వీరందరూ పార్టీకి సీనియర్లు కాగా 2014 ఎన్నికల ముందు, 2019 ఎన్నికల ముందు పార్టీలో చేరినవారు అధికంగా ఉన్నారు. ముందు వచ్చిన చెవులు కంటే వెనుక వచ్చిన కొమ్ములు వాడి అని రేసులోకి చొచ్చుకు వస్తుండడంతో అసలైన పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందన్న ఆవేదన ఉంది. ముగ్గురు పరిశీలకులు మారినప్పటికి అధ్యక్షుని నియామకంలో జాప్యంపై సర్వత్రా విమర్శలు ఉన్నాయి. అటు మార్కెట్ కమిటీ నియామకంపై కూడా తాత్సారంపై గందరగోళం నెలకొంది. ఆశావహుల సంఖ్య తగ్గించడానికి రిజర్వేషన్ల మార్పు చేయడం సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కమిటీల నియామకం పూర్తి చేస్తే 2024 ఎన్నికలకు సన్నద్ధమయ్యేందుకు మార్గం సుగమమవుతుంది.

12-12Pg10exK:Layout 1 12/12/22 11:57 PM Page 1



# పదేళ్ల తర్వాత మళ్లీ టెస్ట్‌సిరీస్‌లోకి ఉనద్కట్



**న్యూఢిల్లీ:** జయదేవ్ ఉనద్కత్ ఈపేరు చివరిసారిగా 2010లో దక్షిణాఫ్రికాతో టెస్ట్‌మ్యాచ్ ఆడిన సందర్భంగా గుర్తుండిపోతాడు. ఈక్రికెటర్‌కు మళ్లీ ఇన్నాళ్ల తర్వాత లాంగ్ ఫార్మాట్‌లో ఆడే అవకాశం లభించింది. 12 ఏళ్ల క్రితం సెంచూరియన్‌లో ఏకైక టెస్ట్‌మ్యాచ్ ఆడిన జయదేవ్‌ను బంగ్లాదేశ్‌తోటెస్ట్‌సిరీస్ కోసం షమీకి రీప్లేస్‌మెంట్‌గా బిసిసిఐ ఎంపికచేసింది. ఇటీవల ముగిసిన విజయ్ హజారే ట్రోఫీలో సౌరాష్ట్రను గెలిపించిన జయదేవ్ టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డుసృష్టించాడు. వన్డే సిరీస్ ప్రారంబానికి ముందు షమీ గాయపడటంతో టెస్ట్ సిరీస్‌కు సైతం ఆతడు అందుబాటులో లేడు. దీనితో షమీకి బదులుగా లెఫ్ట్ ఆర్మ్ పేసర్ జయదేవ్ ఉనద్కట్‌ను బిసిసిఐ ఎంపికచేసింది. సౌరాష్ట్రకు విజయ్ హజారే ట్రోఫీని అందించిన ఉనద్కత్‌కు సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులో చోటు లభించింది. ఒకవేళ బంగ్లాదేశ్‌తో టెస్టుసిరీస్‌లో జయదేవ్ ఉనద్కత్ బరిలోకి దిగితే రెండు టెస్టులమధ్య సుదీర్ఘ విరామం ఉన్న భారతక్రికెటర్‌గా రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం ఈరికార్డు పార్థీవ్‌పటేల్‌పేరిట ఉంది. 2008 ఆగస్టులో టెస్ట్‌మ్యాచ్ ఆడిన పార్థీవ్ ఎనిమిదేళ్ల 107 రోజులబ్రేక్ తర్వాత 2016లో ఇంగ్లండ్‌పై మొహాలి వేదికగా టెస్టుమ్యాచ్ ఆడాడు. ఈ మధ్యకాలంలో భారత జట్టు 83 టెస్టులు ఆడింది. భారత్ బంగ్లాదేశ్‌మధ్య తొలి టెస్ట్ ఈనెల 14న ప్రారంభం అవుతుంది. రోహిత్ గాయం కారణంగా దూరం కావడంతో కెఎల్‌రాహుల్‌కెప్టెన్సీలో టీమిండియా బరిలోకి దిగనుంది. రెండో టెస్ట్ ఈనెల 22న ప్రారంభం అవుతుంది. రోహిత్ గాయంకారణంతో బంగ్లాదేశ్ ఏతో జరిగిన రెండుమ్యాచ్‌ల సిరీస్‌లో ఇండియా ఎజట్టుకు నాయకత్వం వహించిన అభిమన్యు ఈశ్వరన్‌ను బ్యాకప్‌గా బంగ్లాదేశ్‌లోనే ఉండాలని మేనేజ్‌మెంట్ సూచించింది. తొలిటెస్టుకు కెఎల్‌రాహుల్‌కెప్టెన్, శుభమన్‌గిల్, అభిమన్యు ఈశ్వరన్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్; రిషబ్‌పంత్, కెఎస్ భరత్ సౌరభ్‌కుమార్, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్, శార్దూల్‌ఠాకూర్, జయదేవ్ ఉనద్కత్, మహ్మద్‌సిరాజ్; ఉమేష్‌యాదవ్‌లు ఉంటారనిఅంచనా.

# మెస్సీ దోరణిపై ఫిఫా విచారణ?



**దోహా:** ఫిఫా ప్రపంచకప్ 2022లో అసాధారణప్రదర్శనతో తన జట్టునుసెమీఫైనల్‌చేర్చిన అర్జంటీనా కెప్టెన్ లియోనల్ మెస్సీ చిక్కుల్లోపడ్డాడు. నెదర్లాండ్స్‌తో క్వార్టర్‌ఫైనల్ విక్టరీ తర్వాత మెస్సీ ఆతని ఆటగాళ్లుచేసిన అతి వివాదంగామారింది. మెస్సీ టీమ్‌ప్రవర్తనకారణంగా క్వార్టర్‌ఫైనల్‌మ్యాచ్‌లో పూర్తిగా ఘర్షణ వాతావరణం తలపించింది.పెనాల్టీని సద్వినియోగంచేసి అర్జంటీనాను 2:0తో ఆధిక్యంలోకి నలిపిన మెస్సీ నెదర్లాండ్స్ డగౌట్ ముందు ఆగి ఆ జట్టు కోచ్ లూయిస్ వాన్‌గాల్‌ను వెక్కిరించాడు. మ్యాచ్ తర్వాతకూడా ఆతడు గాల్‌తో ఘర్షణకు దిగాడు. మీడియా సమావేశంలో నెదర్లాండ్స్ ఆటగాడిని దూషించాడు. మెస్సీనేకాదు ఆతని సహచరులు కూడా చాలామంది మ్యాచ్‌సందర్భంగా సహనం కోల్పోయారు. 88వ నిమిషంలో లియోనార్డో పరేదెస్ బంతిని నెదర్లాండ్స్ డగౌట్‌లోకి తన్నడంతో ఆజట్టు బెంచ్‌మైదానంలోకి దూసుకొచ్చింది. తర్వాత తోపులాటజరిగింది. మ్యాచ్ రిఫరీ ఆంటోనియో మాత్యూ ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి ఏకంగా 17 ఎల్లోకార్డులుచూపించారు. ఇదిప్రపంచకప్‌లోనే రికార్డు. మెస్సీ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఫిఫాక్రమశిక్షణ చర్యలకు సిద్ధమైంది. ఫిఫా నియమనిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రత్యర్థిజట్టు పట్ల అసభ్యంగాప్రవర్తిస్తూ ఆటగాళ్లను దూషించినకారణంగామెస్సీపై ఓమ్యాచ్ ఆడకుండా నిషేధం విధించే అవకాశం ఉంది. అదే జరిగితే అర్జంటీనా కెప్టెన్ క్రోయేషియాతోజరిగే కీలక సెమీఫైనల్‌కు దూరం అవుతాడు. మెస్సీదూరం అయితే అర్జంటీనా బలహీనపడుతుంది. క్వార్టర్‌ఫైనల్స్ ఘటనపై ఫిఫా విచారణచేపట్టింది. 12, 16 అధికరణాలకింద ఆటగాళ్లక్రమశిక్షణ నిబంధనలు ఉల్లంఘించారా అనేకోణంలో దర్యాప్తుజరుపుతోంది. ఇక అర్జంటీనా టీమ్‌తీరుపై నెదర్లాండ్స్ ఫిర్యాదుచేసిందని ఫిఫా ఒక ప్రకటనలో తెలిపింది. అయితేమ్యాచ్‌రిఫరీల తీరుపై మెస్సీ ఆగ్రహం వ్యక్తంచేసాడు. తనపై చర్యలవిషయమై మెస్సీ స్పందిస్తూ ఆవిషయం ఫిఫా చూసుకుంటుందని అన్నాడు. విశ్వవిజేతగా నిలవాలని ఆరాటపడుతున్న మెస్సీ ఇప్పటివరకూ ఒక్క కప్‌కూడా గెలవలేదు. ఈ సారి ఆకలనెరవేరాలని తపనపడుతున్నాడు.

# ముగిసిన ఇండియన్ రేసింగ్ లీగ్

### విజేతగా కొచ్చి టీమ్.. రన్నరప్‌గా హైదరాబాద్



**హైదరాబాద్, డిసెంబరు 11,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఎన్నో అవాంతరాలు నడుమ ప్రారంభమైన ఇండియన్ రేసింగ్ లీగ్ ప్రశాంతంగా ముగిసింది.. కొచ్చి టీమ్ టైటిల్ విజేతగా నిలిచింది. గట్టిపోటీ ఇచ్చిన హైదరాబాద్ జట్టు రెండోస్థానం దక్కింది. పోటీల్లో దేశంలోని వివిధ నగరాలకు చెందిన రేసర్‌లతో పాటు విదేశీయులుగా పాల్గొనగా417.5 పాయింట్లతో కొచ్చి మొదటిస్థానం. 385పాయింట్లతో హైదరాబాద్ రెండోస్థానంలో నిలిచాయి. 282 పాయింట్లతో గోవా మూడోస్థానం, 279 పాయింట్లతో చెన్నై నాలుగు, 147.5 పాయింట్లతో బెంగళూరు ఐదు, 141 పాయింట్లతో ఢిల్లీటీం ఆరుస్థానాల్లో నిలిచాయి. సాగర్ చుట్టూ మొత్తం 2.7కిలోమీటర్ల ట్రాక్ ఉండగా ..ఏడు ప్రాంతాల్లో ప్రేక్షకుల కోసం గ్యాలరీలు ఏర్పాటు చేశారు. చివరిరోజు ఆదివారం కావడంతో పోటీలను వీక్షించేందుకు సందర్శకులు తరలివచ్చారు. సినీనటులు రామ్‌చరణ్, నాగచైతన్య తదితరులు రేసింగ్‌ను వీక్షించారు.

# హ్యాపీ మ్యారేజ్‌డే డియర్ విరుష్క!



**ముంబయి:** అంతులేని ప్రయాణంలో ఐదేళ్లకాలం. నువ్వు దొరకడం నిజంగా నా అదృష్టం. నామనసంతా నువ్వే. నీపై నాప్రేమ అజరామరం అంటూ టీమిండియాస్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ తన భార్య అనుష్కశర్మపై ప్రేమను చాటుకున్నాడు. జీవితంలో తనకు దక్కిన గొప్ప బహుమతిగా అనుష్కను అభివర్ణించాడు. మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ బాలి వుడ్ హీరోయిన్ అనుష్కశర్మ నేడు పెళ్లిరోజు జరుపుకున్నారు. ఈ జంట వివాహ బంధానికి ఐదేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా సతీమణికి విషెస్‌చెపుతూ కోహ్లీ ఇన్‌స్టాలో ఇద్దరిఫోటోను పంచుకున్నాడు. విరుష్కజంటకు సోషల్‌మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ స్టార్‌జోడీకి సంబంధించినఫోటోలు పోస్టుచేస్తూ మీజంట ఎప్పటికీ ఇలాగే సంతోషంగా ఉండాలని విషెస్‌చెపుతున్నారు. ఇకఅనుష్కకూడా భర్త కోహ్లీతో ఉన్న ఫోటోలు పంచుకుంటూ తనదైన శైలిలో విషెస్ తెలిపారు. ఇందుకు కోహ్లీ స్పందిస్తూ మైలవ్ అంటూ బదులిచ్చాడు. ఈక్రమంలో విరుష్క జంటపేరు సోషల్‌మీడియాలోట్రెండ్ అవుతోంది. 2013లో ఒక యాడ్‌లో విరాట్‌కోహ్లీ అనుష్కశర్మలు కలిసి నటించారు. ఈక్రమంలో ఇద్దరికీ పరిచయం ఏర్పడింది. ఆ తర్వాతప్రేమలో పడ్డ విరుష్కజోడీ 2017 డిసెంబరు 11న ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్‌తో ఒక్కటయ్యారు. ఈ జంటకు ఒక కుమార్తె ఆమెకు వామిక అని పేరుపెట్టారు. ప్రస్తుతం కోహ్లీ బంగ్లాదేశ్‌టూర్‌లో ఉండగా అనుష్కశర్మ చక్దా ఎక్స్‌ప్రెస్ సినిమాతో బిజీగా ఉంది.

# ఫ్రాన్స్‌కు విక్టరీ అందించిన ఓలివర్ గిరౌడ్!

**దోహా:** ఫిఫా ప్రపంచకప్ 2022లో డిఫెండింగ్ ఛాంపియన్‌ఫ్రాన్స్ సెమీఫైనల్‌కు దూసుకువెళ్లింది. క్వార్టర్‌ఫైనల్‌లో ఫ్రాన్స్ 2:1తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తుచేసింది. హాట్‌ఫేవరేట్‌గా దిగిన ఇంగ్లండ్‌ను సెమీస్‌చేరకుండానే మాజీ ఛాంపియన్ ఇంటిదారిపట్టించింది. ఫ్రాన్స్ స్టార్ ఓలివర్ గిరౌడ్ కొట్టి గోల్ ఫ్రాన్స్ విజయానికి కీలకం అయింది. 78వ నిమిషంలో ఆంటోని గ్రీజ్‌మన్ నుంచి క్రాస్ అందుకున్న ఒలివర్ గిరౌడ్ అద్భుతరీతిలో గోల్‌కొట్టి ఫ్రాన్స్ ఆధిక్యాన్ని డబుల్‌చేసాడు. మరో గోల్ ఆరిలియన్ చోవమిని 17వ నిమిషంలో అందించగా ఇంగ్లండ్ తరపున 54వ నిమిషంలో హారికేన్ ఏకైకగోల్‌నమోదుచేసాడు. ఆట ప్రారంభంనుంచి రెండుజట్లు హోరాహోరీ తలపడ్డాయి. 17వ నిమిషంలో ఆంటోని గ్రీజ్‌మెన్ నుంచి పాస్ అందుకున్న ఆరెలియన్ చౌమెనీ అద్భుతంగా గోల్‌కొట్టిఫ్రాన్స్ శిబిరంలో సంతోషం నింపాడు. ఆ తర్వాత ఇంగ్లండ్ గోల్‌కోసం ప్రయత్నించినా ఫలితం లేదు. బంతినిపూర్తిగా తమ పట్టులో ఉంచుకున్నా ఫ్రాన్స్ డిఫెన్స్ సమర్థవంతంగా ఆడింది. దాంతో ఫస్టాఫ్ 1:0తో ముగిసింది. సెకండాఫ్‌ప్రారంభం అయిన వెంటనే ఇంగ్లండ్ గోల్‌చేసింది. 54వ నిమిషంలో లభించిన పెనాల్టీని హారికేన్‌గోల్‌గా మార్చాడు. దాంతో స్కోర్లు 1:1సమంగా మారాయి. మరోగోల్‌కోసం రెండుజట్లు పోటాపోటీగా ఆడాడయి. కానీ 78వ నిమిషంలో ఒలిర్‌గోల్‌కొట్టి ఫ్రాన్స్ హీరోగా వచ్చేఆడు. ఆగోల్స్‌తో 2:1 ఆధిక్యంతో ఫ్రాన్స్‌గెలిచింది. 84వ నిమిషం వద్ద ఇంగ్లండ్‌కు మరో పెనాల్టీ అవకాశం వచ్చినా తొలిపెనాల్టీని గోల్‌గా మార్చి, హ్యారీకేన్ రెండో సారి విఫలం అయ్యాడు.

# ఔట్ కాకపోతే మూడోసెంచరీ కూడా చేసేవాణ్ణి: ఇషాన్ కిషన్



**ఢాకా:** బంగ్లాతోజరిగిన మూడో వన్డేలో టీమిండియా యువ ఓపెనర్ ఇషాన్‌కిషన్ చెలరేగిన సంగతి తెలిసిందే. వన్డేక్రికెట్‌చరిత్రలోనే అత్యంత వేగంగా డబుల్‌సెంచరీ బాదాడు. అయితే ఔట్ కాకపోయి ఉంటే తాను కచ్చితంగా ట్రిపుల్‌సెంచరీ నమోదుచేసేవాడినని అన్నాడు. ఈ ఫార్మాట్‌లో తొలి త్రిశతకం చేసే ఛాన్స్‌మిస్ అయినందుకు కాస్త అసంతృప్తింగా ఉందన్నాడు. తన కెరీర్‌లో పదవ వన్డేమ్యాచ్ ఆడిన ఇషాన్ మూడో వన్డేలో అద్భుతంగా రాణించాడు. కేవలం 126 బంతుల్లోనే ద్విశతకం సాధించి ఇప్పటివరకూక్రిస్‌గేల్‌పేరిట ఉన్న రికార్డును తుడిచేసాడు. ఈ మ్యాచ్‌లో 210 పరుగులుచేసిన కిషన్ ఇన్నింగ్స్ 36వ ఓవర్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి ఔట్ అయ్యాడు. ఇన్నింగ్స్‌బ్రేక్‌మధ్యలోమీడియా ఛానల్‌తోమాట్లాడుతూ ఇంకా 15 ఓవర్లు మిగిలి ఉండగానే ఔట్ అయ్యాను. లేదంటే కచ్చితంగా 300 చేసేవాడినని అన్నాడు. బారత్ తరనపున ద్విశతకం బాదిన నాలుగో బ్యాటర్ ఇషాన్‌కిషన్‌కావడం విశేసం. ఇప్పటివరకూ రోహిత్‌వర్మ మూడుసార్లు డబుల్‌సెంచరీ సాధించగా వీరేంద్రసెహ్వాగ్ సచిన్ తెండూల్కర్ ఈజాబితాలోముందున్నారు. దీనిపై ఇషాన్‌మాట్లాడుతూ అంతటి లెజెండ్స్‌మధ్య నాపేరు గర్వంగా ఉందని బ్యాటింగ్‌చేసేందుకు పిచ్ ఎంతో సహకరించిందని చెప్పాడు.

# వాణిజ్యం

# వాహనబీమాలో ప్రీమియం కవరేజి వ్యవధి పెంపు

### కేంద్ర రవాణా శాఖ పరిధిలో ప్రతిపాదనలు

**ముంబై, డిసెంబర్ 11:** మోటార్ ఇన్సూరెన్స్ చట్టాల్లో సరికొత్త మార్పులకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీని ప్రకారం కార్ల యజమానులకు ప్రతి సంవత్సరం తమ కారు ఇన్సూరెన్స్ రెన్యూవల్ చేసుకోవడం చాలా ఇబ్బందికరంగా మారింది. ఎందుకంటే ఈ క్రమంలో కొన్ని సార్లు సమయానికి రెన్యూవల్ చేసుకోవడం మరచి పోవడం, యేడాది తర్వాత బీమా చేసుకోవడం మానేయటం చేస్తుంటారు. అయితే ఈ పరిస్థితిని మార్చేందుకు కొత్త ప్లాన్ ముందుకు వచ్చింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ ఐఆర్‌డిఎఐ వాహనాల ఇన్సూరెన్స్ కవరేజీ వ్యవధిని ఒక సంవత్సరం నుంచి పెంచే ప్రతిపాదనతో ముందుకొచ్చింది. ఈ స్కీమ్ ఆమోదం పొంది, అమల్లోకి వస్తే కార్ల యజమానులు ఒకేసారి మూడేళ్ల కవరేజ్ పాలసీలను, ద్విచక్ర వాహనదారులు ఏకంగా 5 యేళ్ల కవరేజ్ పాలసీలను దీర్ఘకాలం కోసం కొనుక్కోవచ్చు. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా థర్డ్-పార్టీ, సొంత-డ్యామేజ్ కవరేజీ రెండింటినీ కవర్ చేసే దీర్ఘకాలిక మోటారు ఇన్సూరెన్స్ ప్లాన్‌లను ప్రవేశపెట్టే ప్రణాళికలను ప్రకటించింది. ఇందులో భాగంగా ప్రైవేట్ కార్లకు మూడేళ్ల ఇన్సూరెన్స్ ప్లాన్, ద్విచక్ర వాహనాలకు ఐదేళ్ల ఇన్సూరెన్స్‌ప్లాన్‌తో పాటు మోటార్ థర్డ్ పార్టీ లయబిలిటీ ఇన్సూరెన్స్‌ను ఆఫర్ చేయాలని డ్రాఫ్ట్‌ను ప్రతిపాదించింది. తాజా స్కీమ్స్ ప్రకారం పాలసీ కవరేజ్ మొత్తం కాలానికి ప్రీమియం కొనుగోలు సమయం లో సేకరించబడుతుంది అంటే వాహనదారులు ఈ స్కీమ్ కింద ప్రతియేటా పాలసీ సొమ్మును చెల్లించ నక్కర్లేదు. పాలసీ కొనుగోలు సమయంలోనే సదరు కాలానికి పూర్తిగా చెల్లించాల్సిన మొత్తాన్ని ఇన్సూరెన్స్ కంపెనీలు వసూలు చేస్తాయి. దీనివల్ల ప్రతియేటా రెన్యూవల్ టెన్షన్ తగ్గడంతో పాటు పాలసీ చెల్లింపు మొత్తం కూడా తగ్గే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనికి సంబంధించి ప్రీమీయం లెక్కింపు, క్లెయిమ్ చెల్లింపులకు సంబంధించిన పూర్తి వివరాలను, ఫార్ములాలను ఐఆర్‌డిఎఐ తన ముసాయిదాలో ముందుగానే పేర్కొన్నట్లు సమాచారం. అయితే స్కీమ్‌పై డిసెంబర్ 22లోపు తమ అభిప్రాయాలను తెలియచేయాలని అన్ని పబ్లిక్ ఇన్సూరెన్స్‌లతో సహా వాటాదారులను ఐఆర్‌డిఎఐ ఆదేశించింది. వారి సూచనలను పరిగణలోకి తీసుకుని ముందుకు వెళ్లేందుకు ఇన్సూరెన్స్ రెగ్యులేటర్ యోచిస్తోంది.



# 99% క్షీణించిన ఆర్‌కామ్ షేర్లు!

**ముంబై, డిసెంబరు 11:** భారత టెలికం రంగంలో ఒకప్పుడు రిలయన్స్ కమ్యూనికేషన్స్ కంపెనీ సంచలనాలను సృష్టించింది. ఖరీదైన టెలికంసేవలను ప్రజలకు అందుబాటు ధరల్లోకి తెచ్చిన తొలి స్వదేశీ కంపెనీగా చరిత్రలో నిలిచిపోయింది. కానీ కంపెనీకి గడ్డుకాలం మొదలుకావడంతో ఇదంతా మాయమైపోయింది. 2008 జనవరిలో ఆర్‌కాం ఒక్కో షేర్ ధర రూ.820 వద్ద ఉంది. కానీ ఇప్పుడు స్టాక్ మార్కెట్లో దీని ధర రూ.2.10కి పడిపోవడం ఇన్వెస్టర్ల తలరాతను మార్చేసింది. స్టాక్ ధర దాదాపుగా 99శాతం క్షీణించడం ఇన్వెస్టర్లను పేదవారిగా మార్చేసింది. కంపెనీ షేర్లు దీర్ఘకాలంలో హోల్డ్ చేసిన వారు భారీ సంపద క్షీణతను చూడాల్సి వచ్చింది. 2006లో కంపెనీలో ఎవరైనా ఇన్వెస్టర్ కంపెనీ షేర్లలో రూ.లక్ష విలువైనవాటాలను కొనుగోలు చేస్తే, ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పెట్టుబడి విలువ రూ.700కి పడిపోయింది. ఇది నిజంగా చాలా దారుణం అని చెప్పుకోవాలి. అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్ కంపెనీ రిలయన్స్ కమ్యూనికేషన్స్ దివాలా ప్రక్రియ కొనసాగుతోంది. భారత టెలికం రంగంలోని దిగ్గజాల జాబితాలో కంపెనీ కూడా ఒకటి. అయితే టెలికం రంగంలో భారీ టారిఫ్ యుద్ధం ప్రారంభమైన తర్వాత, ఆర్‌కాం భారీ నష్టాలను చవిచూడడం ప్రారంభించింది. ఈ పోటీని తన అన్న ముఖేష్ అంబానీ స్వయంగా జియోని ప్రవేశపెట్టి ప్రారంభించారు. జియో ఉచితకాల్స్, చౌక డేటా దాదాపు ఆర్‌కామ్‌ను నాశనం చేసి, భారీ అప్పుల ఊబిలో కూరుకు పోయి కోలుకోలేని స్థితికి కారణమైంది. అప్పుల ఊబిలో కూరుకుపోయిన అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కేపిటల్ లిమిటెడ్ విక్రయ ప్రక్రియలోని ఈ-వేలం నిర్వహణకు సంబంధించిన నియమాలు, విధానాలను రుణ దాతలు ఖరారు చేశారు. ఈ నెల 19న ప్రారంభమవుతున్న ఈప్రక్రియలో వేలం బేస్ ప్రైస్ రూ.5,300 కోట్లుగా నిర్ణయించడం జరిగింది. అయితే ఈ కంపెనీని సొంతం చేసుకుందుకు ఇప్పటికే చాలా దేశీయ దిగ్గజాలు ఆసక్తి చూపుతూ ముందంజలో నిలిచాయి.



# నర్మదా జెలటైన్స్ 1000% డివిడెండ్

**ముంబై, డిసెంబరు 11:** నర్మదా జెలటైన్స్ తాజాగా కంపెనీ బోర్డు తన ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుపై రూ.100 స్పెషల్ డివిడెండ్ ప్రకటించింది. కంపెనీ ప్రకటన చేసిన తర్వాత గత వారం రోజులుగా స్టాక్ పెరుగుతూనే ఉంది. ఈ క్రమంలో షేర్లు 80శాతం పెరిగింది. గత 5 ట్రేడింగ్ సెషన్లలో నర్మదా జిలాటిన్స్ షేర్లు అప్పర్ సర్క్యూట్ తాకుతూ దాదాపుగా 53 శాతం పెరిగింది. నర్మదా జెలటైన్స్ షేర్లు గత 7 ట్రేడింగ్ సెషన్లలో పెరగడం ఇన్వెస్టర్లకు మంచి రాబడులను తెచ్చిపెట్టింది. డివిడెండ్ ప్రకటన తర్వాత ఈ షేర్లు జోరందుకున్నాయి. కంపెనీ ఇటీవల జరిగిన బోర్డ్ సమావేశంలో ఒక్కో షేరుపై 1000శాతం డివిడెండ్ అందించాలని నిర్ణయం తీసుకుంది. ఈ ప్రత్యేక మధ్యంతర డివిడెండ్ పొందటానికి కంపెనీ డిసెంబర్ 19ని రికార్డు తేదీగా నిర్ణయించింది. ఈ సవరణకు ముందు రికార్డు తేదీ డిసెంబర్ 15గా ఉంది. డివిడెండ్ డిక్లరేషన్ తేదీ నుంచి 30 రోజుల్లోపు కంపెనీ దాదాపు చెల్లిస్తుంది. ఎవరైనా ఇన్వెస్టర్ కంపెనీ నుంచి డివిడెండ్ ఆదాయాన్ని పొందాలంటే కంపెనీ ప్రకటించిన రికార్డు తేదీ నాటికి వారి డీమాట్ ఖాతాలో షేర్లను కలిగి ఉండాలి. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.46.38 కోట్లుగా నమోదైంది. ఈ క్రమంలో నికర లాభం రూ.2.84 కోట్లుగా ఉంది. ఇవి అంతకు ముందు త్రైమాసికం కంటే ఎక్కువ




కాగా ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ రూ.257 కోట్లుగా ఉంది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ 1961లో స్థాపించబడింది.

# అమెరికాను వెంటాడుతున్న మాంద్యం రిస్క్

**వాషింగ్టన్, డిసెంబరు 11:** ఆర్థిక మాంద్యం భయం సామాన్యులనే కాదు సంపన్నులను కూడా వెంటాడుతోంది. అప్పుడు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కూడా దీనిపై తన భయాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడించడం వ్యాపారవర్గాల్లో నెలకొన్న భయాలకు అద్దంపడుతోంది. మాంద్యం ఇప్పటికే అమెరికా, యూరప్‌తో పాటు మరికొన్ని దేశాలను ఆవరించింది. దీంతో అమెరికా దిగ్గజ కంపెనీల్లో ఆర్థిక కల్లోలం తారా స్థాయిలకు చేరుకోవడంతో చాలా కంపెనీ ఉద్యోగులను పీకేస్తూ వారి వ్యాపార ప్రణాళికలను మార్చుకుంటున్నాయి. అలా చాలా కంపెనీలు కొన్ని వ్యాపారాలను ఇప్పటికే మూసివేశాయి. అయితే ఇవి మరింత తీవ్రతరం అవుతాయా అనే అనుమానాలు చాలా మందిని ఆందోళనలకు గురిచేస్తున్నాయి. అమెరికాలో టోకు ద్రవ్యోల్బణంపై తాజా గణాంకాలు వెలువడ్డాయి. వీటి ప్రకారం గత నవంబర్‌లో టోకు ద్రవ్యోల్బణం 7.4శాతానికి తగ్గింది. టోకు ద్రవ్యోల్బణం తగ్గడం ఇది వరుసగా ఐదో నెల కావడం కొంత ఊరటను ఇచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. కానీ ఇప్పుడు సమస్య అమెరికన్ సెంట్రల్ బ్యాంకు రానున్న వారంలో ఏం నిర్ణయం తీసుకుంటుంది అన్నదే. దీనిపై ఇన్వెస్టర్ల నుంచి అమెరికన్ వ్యాపారవేత్తలు, సామాన్యులు, నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. ఈ యేడాది మార్చిలో అమెరికాలో టోకు ద్రవ్యోల్బణం గరిష్టంగా 11.7 శాతానికి చేరుకుంది. కానీ ఆ తర్వాత ఫెడ్ గట్టి చర్యల వల్ల క్రమంగా 5 నెలలుగా ఇది తగ్గుతూ వచ్చింది. అయితే ఈ సమయంలో వడ్డీరేట్లను తగ్గిస్తే మళ్లీ ద్రవ్యోల్బణం అదుపు తప్పవచ్చని కొందరు భావిస్తున్నారు. అందుకే ఈ సమావేశంలో కూడా ఫెడ్ ద్రవ్యోల్బణ నియంత్రణ చర్యల్లో భాగంగా వడ్డీరేట్ల పెంపుకు మొగ్గు చూపుతుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇటు భారత రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా రేట్లను పెంచినప్పటికీ, ఆ వేగాన్ని నెమ్మదించచేసింది. ఫెడ్ కూడా ఇదే ఫార్ములాను ఫాలో అయ్యే అవకాశం ఉన్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో నెలవారీ ప్రాతిపదికన అమెరికా నిర్మాత ధర సూచిక అక్టోబర్‌తో పోలిస్తే నవంబర్‌లో 0.3శాతం పెరిగింది. ఈ సూచి పెరగడం ఇది వరుసగా మూడో నెల కొనసాగింది. ఈ సూచిక వినియోగదారులకు చేరే ముందు ఉత్పత్తి ధర గురించి చెబుతుంది.




# గ్లోబల్ మార్కెట్‌లో 3.64 లక్షల కొత్త కొలువులు!

**ముంబై, డిసెంబరు 11:** గ్లోబల్ క్యాప్టివ్ సెంటర్స్ (జిసిసిఎస్)రానున్న 12 నెలల్లో దాదాపు 3.64 లక్షల మంది ఉద్యోగులకు ఉపాధి కల్పించనున్నట్లు ఎన్‌ఎల్‌బి సర్వీసెస్ ఇండియా క్యాప్టివేటింగ్ నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం జిసిసి సెక్టార్ 35.9 బిలియన్ డాలర్ల వద్ద కొనసాగుతోంది. 2026 నాటికి 60 నుంచి 85 బిలియన్ డాలర్లకు వృద్ధి సాధించాలనే లక్ష్యంతో తమ కంపెనీ వర్క్‌ఫోర్స్‌ను పెంచుకునే యోచనలో ఉంది. కీలక గ్లోబల్ మార్కెట్‌లలో సర్వీస్ డిమాండ్ 34శాతం పెరగడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. సబ్‌సెక్టార్ పరంగా ఐటి సాఫ్ట్‌వేర్ అండ్ కన్సల్టింగ్ 33శాతం, బిఎఫ్ఎస్ఐ 21శాతం, ఇంటర్నెట్ అండ్ టెలికం 16శాతం ఉద్యోగాలు పెరగనున్నాయి. దేశంలో కొత్త ఉద్యోగాలు సృష్టించే నగరాల్లో బెంగళూరు అగ్రస్థానంలో ఉంది. గ్లోబల్ జిసిసిల కార్యకలాపాల్లో భారత్ దాదాపు 45 శాతం వాటా కలిగి ఉంది. భవిష్యత్‌లో ఈ వాటా మరింత పెరగొచ్చని ఎన్‌ఎల్‌బి సర్వీసెస్ సిఇఒ సచిన్ అలుగ్ తెలిపారు.



ఈ రంగం నుంచి 2023లో 10.8 శాతం వృద్ధి నమోదు చేస్తుందన్నారు. ఈ క్రమంలో భారత్‌లో ట్యాలెంట్ ఉన్న వ్యక్తులకు డిమాండ్ పెరుగుతుందని అలుగ్ చెప్పారు. అపాక్ రిక్రూట్‌మెంట్ అండ్ బిజినెస్ లీడర్, ఎన్‌ఎల్‌బి సర్వీసెస్ సర్వే ప్రకారం, ప్రస్తుతం అభివృద్ధి బాటలో దూసుకుపోతున్న జిసిసి కంపెనీల్లో డేటా సైన్స్, డేటా అనలిటిక్స్, డేటా ఇంజినీరింగ్, స్టాటిస్టికల్ అనాలిసిస్, మెషిన్ లెర్నింగ్ నైపుణ్యాలకు అత్యధిక డిమాండ్ ఉంది. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ ఎన్‌సిఆర్, హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, పుణెలకు చెందిన దాదాపు 211 జిసిసి కంపెనీల్లో సర్వే చేసి ఈ విషయాన్ని వెల్లడించారు. సర్వే చేసిన కంపెనీల్లో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్(బిఎఫ్ఎస్ఐ), హెల్త్ కేర్ అండ్ షార్మాక్యూటికల్, ఇంటర్నెట్ అండ్ టెలికమ్, ఐటి సాఫ్ట్‌వేర్ అండ్ కన్సల్టెంగ్, మానుఫ్యాక్చరింగ్, ఆయిల్ అండ్ గ్యాస్, రిటైల్ రంగాలకు చెందిన కంపెనీలున్నాయి.

# షార్ట్ విడియో రంగంలోకి అంబానీ

### 'జియోప్లాట్‌ఫామ్' పేరు ఖరారు

**ముంబై, డిసెంబర్ 11:** చైనీస్ పాపులర్ యాప్ టిక్ టాక్‌ను భారత ప్రభుత్వం బ్యాన్ చేయడంతో దానికి ప్రత్యామ్నాయంగా అనేక దేశీయ సంస్థలు అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు ముందుకొచ్చాయకి. అయితే భారత సంపన్నుడు ముఖేష్ అంబానీ ఈ రంగంలోకి అడుగుపెట్టాలని నిర్ణయించుకున్నారు. దీనిలో భాగంగానే దేశంలో సార్ట్ విడియో సెగ్మెంట్‌లో కొత్త సేవను ప్రారంభించనున్నట్లు జియో ప్లాట్‌ఫారమ్‌లు కొన్ని నెలల క్రితం ప్రకటించింది. జియో విడియో క్రియేటర్ల కోసం ప్లాట్‌ఫామ్ పేరుతో సరికొత్త షార్ట్ విడియో యాప్‌ను మార్కెట్లోకి తీసుకొస్తోంది. ఇది మార్కెట్లో ఇప్పటికే ఉన్న ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్‌లతో పాటు మరిన్ని కంపెనీలకు పోటీదారుగా నిలువనుంది. రిలయన్స్ జియో ఆరంభం నుంచి ప్రస్థానాన్ని గమనిస్తే కంపెనీ మార్కెట్లోని ఇతర కంపెనీలను తన సేవల ద్వారా ఎలా కనుమరుగయ్యేలా చేసిందో మనందరికీ తెలిసిందే. ఇప్పుడు ఈ వ్యాపారంలో కూడా అదే ఫార్ములాలను వినియోగించి వాటిని వెనక్కి నెడుతుందా అనే విషయం వేచి చూడాల్సిందేనిన మార్కెట్ వర్గాలు అంటున్నాయి. ప్లాట్‌ఫామ్ పేరుతో అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో జనవరి 2023లో సేవలను ప్రారంభించనుంది. దీనిని ప్రారంభించేందుకు కంపెనీ ఇప్పటికే ప్రముఖ గాయకులు, సంగీతకారులు, నటులు, హాస్యనటులు, డాన్సర్స్‌తో పాటు ష్యాషన్ డిజైనర్లను దాటి ప్లాట్‌ఫారమ్‌కు కనెక్ట్ చేసేందుకు అవసరమైన ఒప్పందాలను కుదుర్చుకుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.